RNI No. APTEL/2003/12253

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

Vol : 19 Issue No. 4 Monthly April 2022 ISSN No. : 2456-4702 Rs. : 15/-



డా॥. చినమిల్లి సత్యనారాయణరావు



మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao

E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

Vol. 19 - Issue. 4 (1) - April 2022 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-

EDITORIAL BOARD

Chief Editor

Dr. PITTA SANTHI

M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu), Ph.D.,

C/o. Dr. Busi Venkataswamy

Holy Homes Apartment, Postal colony ,

4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
Associate Professor, Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., Ph.D.
HOD, Dept. of Telugu,
Hyderabad Central University, Hyderabad, Telangana.

ASSOCIATE EDITORS

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Associate Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
HOD, Dept. of Telugu
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.
6. **Prof. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr. D.ESWARA RAO,** M.A.,
Principal,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Vice Principal,
Govt. Degree College, Yemmiganuru.

14. **Dr. K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Govt. Degree College, Narayanapuram.

15. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
Govt. Arts College, Rajahmundry.

16. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Potti Sriramulu University, Bommuru.

17. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

18. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, Nellore.

19. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

20. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

21. **Dr. M. Prasad,** M.A., M.A.(San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

22. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

LEGAL ADVISER

Dr. A. GURAVAIAH, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

DTP & PRINTING

TENALI PRAKASH, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

డా॥. చినమిల్లి సత్యనారాయణరావు

డా॥. చినమిల్లి సత్యనారాయణరావు వృత్తిరీత్యా వైద్యులైనా ప్రవృత్తి రీత్యా ఉభయ గోదావరి జిల్లాల సామాజిక, సాహిత్య కళా, సాంస్కృతిక విద్య, వైద్య రంగాల్లో సేవలందిస్తున్నారు. విశేషంగా విద్యారంగంలో ప్రగతి పుష్పాలు పూయిస్తున్న తోటమాలి. చినమిల్లి ప్రతి ఆలోచన విద్యా ప్రగతి నిర్దేశాలు, సేవలు అనితర సాధ్యాలు, వీరి ప్రతి అడుగు ఔన్నత్యానికి ప్రతీకలు. విద్యా, సామాజిక, సాంస్కృతిక సేవలకు వీరి కృషి, పట్టుదల, కార్యదీక్షతలే విజయాలకు కారణం.

డా॥. చినమిల్లి సత్యనారాయణరావు కోనసీమ కొప్పర్రు గ్రామంలో అమ్మమ్మ వారింట 06-08-1940 సంవత్సరంలో శ్రీ చినమిల్లి వి.యస్.యన్. అప్పారావు, శ్రీమతి నవరత్నం గార్లకు జ్యేష్ఠ పుత్రుడిగా జన్మించారు. వీరు మొత్తం తొమ్మిదిమంది సంతానం. అందరికంటే పెద్దవారు చినమిల్లి. చినమిల్లి వారిని అందరు ముద్దుగా 'నానాజీ' అని పిలుచుకునేవారు.

వీరి ప్రాథమిక విద్య స్వగ్రామమైన కొప్పర్రులో ప్రారంభమైంది. ఎస్.ఎస్.ఎల్.సి నర్సాపురం మెయిన్ టేలర్ హైస్కూలులో పూర్తిచేశారు. వీరికి లెక్కలంటే ఎంతో ఇష్టం. అందుకే ఎం.పి.సి తీసుకోవాలనుకున్నారు. అయితే తండ్రి అప్పారావు నానాజీతో నువ్వు బై.పి.సి తీసుకుని డాక్టర్ కావాలని కోరారు. తండ్రి మాటను గౌరవించి బై.పి.సీ.లో ఉత్తీర్ణులై 1958 సంవత్సరంలో కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాలలో ఎం.బి.బి.ఎస్ చేరారు. వీరు రంగరాయ మెడికల్ కళాశాలకు మొదటి బ్యాచ్ స్టూడెంట్స్ కావడం విశేషం. ఆచార్యులతో సన్నిహితంగా ఉంటూ వారి వద్ద జ్ఞానాన్ని పెంపొందించుకుని ఉత్తమ వైద్యుడిగా కీర్తి గడించారు.

విద్యార్థి దశలోనే యూనియన్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. భారత్, చైనా యుద్ధ సమయంలో జాతీయ రక్షణనిధికి విరాళాలు సేకరించి విద్యార్థి దశలోనే తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఎం.బి.బి.ఎస్ పూర్తయిన వెంటనే సీనియర్ హౌస్ సర్జన్‌గా పనిచేసే సర్జరీలో అనుభవం గడించారు. వీరు మొదట భీమవరం, ఆ తరువాత నర్సాపురంలో ప్రాక్టీస్ ప్రారంభించారు. వీరి వైద్య సేవలకు అనతికాలంలోనే విశేష ప్రజాదరణ లభించింది. చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు వైద్యం కోసం వస్తుండేవాళ్ళు. చినమిల్లి వారు రోగులందరికి ఉచిత సేవలు అందించేవారు.

1983 సంవత్సరంలో శ్రీ వైయన్ కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్‌గా చినమిల్లి ఎన్నికయ్యారు. శ్రీ వై.ఎన్. కళాశాల యు.జి., పి.జీ., బి.ఇడి. కోర్సులు ప్రారంభించి 'స్వయం ప్రతిపత్తి' కళాశాలగా ప్రసిద్ధి గాంచింది. ఈ కళాశాలను అభివృద్ధి పథంలో నడిపించి నాక్ 'ఎ' గ్రేడ్ గుర్తింపు పొందింది. చినమిల్లి వారి తల్లిదండ్రుల పేరుతో నర్సాపురంలో ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'వశిష్ట స్కూల్' ప్రారంభించారు. ఒకవైపు వైద్య వృత్తిలో క్షణం తీరిక లేకుండా రోగులకు సేవలిందిస్తూ, మరోవైపు శ్రీ వై.ఎన్. కళాశాల పాలక మండలి సభ్యత్వ బరువు బాధ్యతలు మోస్తూ పలు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనేవారు. వీరు లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా నియమితులయ్యారు. ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు శ్రీ వై.ఎన్. కళాశాలలు, లయన్స్ క్లబ్, ఐ.ఎం.ఎ (ఇండియన్ మెడికల్

అసోసియేషన్) ద్వారా బాధితులకు సహాయాన్ని అందించారు. శరణార్థులందరికి ఉచితంగా బియ్యం నిత్యావసర వస్తువులను అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. కరోనా విజృంభణ వేళ రాష్ట్రవ్యాప్తంగా పలు స్వచ్ఛంధ సంస్థలు, వాణిజ్య సంస్థలు నుండి విరాళాలు సేకరించి పేదవారికి నిత్యావసర వస్తువులు అందించారు.

సొంత ఖర్చుతో అనేకమందికి కరోనా సమయంలో పేదవారి ఆకలి తీర్చి అన్నదాత అయ్యారు. 2012 సంవత్సరం మొదలుకొని 2014 వరకు నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. వీరికి తెలుగుభాష మీద అభిమానం మెండు. 1981 సంవత్సరంలో కౌలాలంపూర్‌లో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొన్నారు. మలేషియా, సింగపూర్, అమెరికా, కెనడా, మెక్సికో నగరాలను సతీసమేతంగా సందర్శించి తెలుగు ఘనకీర్తిని విదేశాల్లో ఎగురవేసి విశ్వమానవుడిగా నిలిచారు. ఆధ్యాత్మిక రంగంలో కూడా చినమిల్లి దంపతులు ధార్మిక జీవనం గడిపారు. ప్రతి వ్యక్తికి ఆధ్యాత్మిక చింతన అవసరమని నమ్ముతారు. వీరు అనేక పుణ్య క్షేత్రాలను దర్శించారు. వీరికి ఏమాత్రం సమయం దొరికినా సాహిత్యానికి సంబంధించిన అంశాల్లో పాల్గొనేవారు. వీరు సాహితీ ప్రియులు. సాహితీ సుమగంధాలు పరిమళింపజేసే విధంగా రచనలు చేశారు. వీరి రచనల్లో ..

1. నేటి బాలనే రేపటి పౌరులు - 2012

2. జీవన యానం (స్వీయకథ) - 2022

3. ప్రత్యేక సంచిక - చందనం - 2000,

4. 60 సంవత్సరాల వేడుక (షష్ఠిపూర్తి సంచిక)

5. లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా ప్రచురణలు, లయన్స్ డిస్ట్రిక్ట్ డైరెక్టరీ

6. విజయపథం - 2014, 7. గోదావరి సేవాతరంగిణి - 2014 - 2015

వీరి రచనలు సేవాతత్పరతలకు అనేక అవార్డులు, రివార్డులు అందుకున్నారు. ఎనిమిది పదుల వయసులో కూడా అలుపెరుగక నిత్యం ప్రజల సేవలకే అంకితమయ్యారు. నిరంతరం కృషి, దీక్షతో నిబద్ధతతో అనేక విజయాలు సత్ఫలితాలు సాధించిన ధన్యజీవి చినమిల్లి.

- సంపాదకవర్గం

Contents (విషయ సూచిక)

1. బి.పి. కరుణాకర్ రెల్లు కథ - సామాజిక చిత్రణ	- అల్లు వివేక్	6
2. రాసాని రచనలు - కుటుంబ సంబంధాలు - మానవీయత	- జి. నాగరాజు	9
3. జానపద గేయాలలో సామాజిక జీవనం	- బైరి నాగయ్య	12
4. హెబ్బిలి హైమావతి కథలు - భార్య భర్తల మధ్య సంబంధం	- పులి చిన్న బాబు	16
5. ఆవుల సాంబశివరావు - నవభావన	- రుత్తల శ్రీధర్	20
6. "అలనాటి రాయలసీమ రత్నాలు - ఒక అవలోకనం"	- డా॥. డి. సహదేవుడు	24
7. పద కవిత్వం - ఆత్మాశ్రయత్వం	- డా॥. డి.ఉదయకుమారి	28
8. పాటపై కరోనా మహమ్మారి ప్రభావం	- డా॥. జి.వెంకట రమణ	30
9. ఆలిస్ మన్రో ఆంగ్ల కథలు : మహిళా పాత్రల చిత్రీకరణ	- డా॥. కె. రేవతి	34
10. రంధి సోమరాజు గారి 'సిన్నమ్మ వొచ్చింది'	- డా॥. ఇ.కోన ప్రభ	42
11. పోలి కైఫీయత్తు విశేషాంశాలు	- డా॥. పొన్నంరెడ్డి కుమారి నీరజ	45
12. మరో 'మాల్గుడి డేస్' సత్యం శంకరమంచి 'అమరావతి కథలు'	- డా॥. ఎం. హరికృష్ణ	49
13. తెలుగు సాహిత్యం - ప్రజా కవిత్వం	- డా॥. ఎం. మునిరత్నం	55
14. బంజారా భాషపై మరాఠి భాష ప్రభావం	- డా॥. మంత్రి శ్రీనివాస్	60
15. పారిజాతాలను పరిమళింప చేసిన పూలతోట 'దార్లమాట'	- డా॥. పి. విజయకుమార్	68
16. జ్వలించే దళిత హృదయం 'ఊరబావి'	- డా॥. పల్లా కృష్ణ	71
17. జానపద భాషా సాహిత్యం	- డా॥. వి. గోపాల్	75
18. అల్లం రాజయ్య కథలు - స్త్రీ జీవిత చిత్రణ	- డా॥. వేల్పుల కుమారస్వామి	78
19. నవలానాయకునిగా డా॥ అక్కినేని పాత్రల విశ్లేషణ	- జి. ఎ. జె. ప్రకాశిని	83
20. ప్రాచ్య పరిశోధన సంస్థలోని అముద్రిత తెలుగు శతకాలు ...	- కె. సంతోష్ కుమార్	86
21. వి. ఆర్. విద్యార్థి కవిత్వం - శాంతి ప్రియత్వం	- పాశం శ్రీనివాస్	93
22. ప్రజాకవి సుంకర సత్యనారాయణ గేయ సాహిత్యం	- పాత శ్రీనివాసరావు	97
23. రజక వృత్తి విధానం ఆధునికత పరిణామం	- డా॥. వై. సుభాషిణి & - డా॥. బి. లక్ష్మిప్రియ	101
24. డా॥. చినమిల్లి సత్యనారాయణ సామాజిక సాంస్కృతికాంశాలు	- డా॥. పిట్టా శాంతి & - డా॥. బూసి వెంకటస్వామి	107
25. Complications of Language Maintenance and Language	- Dr. M. Prasad Naik	111
26. The History of Boya Caste in Medieval Andhradesa	- Dr. Surepalli Venkataratnam	118
27. Revisiting B. R. Ambedkar's work on Women's Rights	- Dr. DeepikaNayak & - Dr. Rani Susmitha	124
28. Subbarama Dikshitar - Conserver of Carnatic music	- Bindu J R & - Dr. V Janaka Maya Devi	129
29. Socio-Realities : The Portrayal of 'Sitara' in Kavery ..	- Prof. M. Neeraja	134
30. A Comparative Study of Yogangas in Yoga Upanishads	- Saibaba CH & - Dr. Ramesh Babu K	141
31. AcharyaPrafulla Chandra Ray : Some Reflections on ...	- SuchandrikaHazra	146
32. Emotional Intelligence of Higher Secondary Students...	- Rumti Das	157

BHAVAVEENA
Vol. 19, Issue. 4(1), April 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

బి.పి. కరుణాకర్ రెల్లు కథ – సామాజిక చిత్రణ

– అల్లు ఏసేక్, పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం.

హితేన సహితం సాహిత్యమ్ అనగా సమాజానికి కలిగించేదే సాహిత్యం. అటువంటి సాహిత్యం ద్వారా ఎందరెందరో మహానుభావులు తమ ప్రజ్ఞా పాటవాలతో సమాజ అభివృద్ధి కోసం ఎన్నో రచనలు చేసారు. ఉద్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించినవారు కొందరైతే తమ జ్ఞానం ద్వారా మేధోసంపత్తి ద్వారా సమాజంలోని మూఢనమ్మకాలను దురాచారాలను తమ రచనలు ద్వారా తెలియజేసి సమాజానికి ఎంతో మేలు చేకూర్చిన వారున్నారు. తెలుగు సాహిత్యంలో కథా ప్రక్రియ విభిన్నమయింది. కథా విషయానికొస్తే దానికొక ఎత్తుగడ కొనసాగింపు ముగింపు ఉంటాయి. కథ మొదలుపెట్టడంతోనే రచయిత ఏ సందర్భాన్ని తెలియ జేయాలనుకుంటున్నాడో తెలుస్తుంది. తెలుగు సాహిత్యంలో విభిన్నమయిన, విలక్షణమయిన అంశాలని ఎన్నుకొని కథలుగా మలిచిన కథా రచయితలలో విలక్షణమైన కథకుడు బి.పి. కరుణాకర్. తెలుగులో మంచి కథకు పేరెన్నిక గలవారు. రచయిత కథలకు పెట్టే పేర్లు కొత్తగా ఉంటాయి. రచయిత రాసిన రెల్లు కథా సంపుటిలో ఇరుకుపదును, కన్నీటి నురుగు, దోసెడు ఆకలి, నీటి ఉంగరం లాంటి కథాంశాలు శీర్షికలు ఎందుకు పెట్టారు. అనే కుతూహలం కలిగిస్తాయి. అటువంటి రెల్లు కథా సంపుటిలోని కుటుంబ జీవన విధానాలు, సమాజంలో స్త్రీ అణచివేయబడుతున్న సంఘటనలు, వ్యక్తుల మధ్య ప్రతీకారం వల్ల జరిగే అనర్థాలను తెలియజేసారు. ఈ వ్యాసంలోని రెల్లు కథాంశాన్ని తెలుసుకుందాం.

''రెల్లు'' కథ ఇతివృత్తం సామాజిక పరమైనటు వంటిదిగా పేర్కొనవచ్చు. ఈ కథలో ముఖ్యపాత్ర గిరిజన ప్రాంతానికి చెందిన వ్యక్తి. అతను బాల్యంలో కొంత సమయం దొడ్డమ్మ వాళ్ళింటిలో గడుపుతాడు. ఆ తర్వాత హైదరాబాద్‌లో ఉన్న వాళ్ళ తండ్రి దగ్గరకి వెళ్ళిపోతాడు. అయితే ఎనిమిది సంవత్సరాల తర్వాత తిరిగి వాళ్ళ దొడ్డమ్మ ఇంటికి వస్తాడు. హైదరాబాద్ నుండి వాళ్ళ దొడ్డమ్మ ఉన్నటువంటి గిరిజన తండాకి ఎనిమిది గంటల ప్రయాణం ఉంటుంది. అయితే అది పెద్ద దూరం కాక పోయినప్పటికీ రైలు సౌకర్యం విషయంలో శ్రద్ధ చూపించ లేదని అర్థమవుతుంది. అతను వాళ్ళ దొడ్డమ్మ ఇంటికి వచ్చిన తర్వాత తన చిన్నతనంలో జరిగిన అనుభవాలు అన్నీ కూడా గుర్తుకొస్తాయి. అతనికి చిన్నతనంలో స్నేహితులుండేవారు. శంభు, శివ, లింగ, నాయక్ వీళ్ళు నలుగురు ముఖ్యపాత్రతో కలిసి ఆనందంగా ఉండేవారు. కానీ ఆ సమయంలో గిరిజన ప్రాంతాలలో ఏ విధంగా ఉండేవంటే, కొంతమంది అన్నల్లో చేరిపోయే వారు చేరనటువంటి వారిని పోలీస్ కోవర్టుగా భావించి అన్నలే నడిరోడ్డు మీద చంపేసినటువంటి పరిస్థితులు ఉండేవి. అన్నల్లో చేరిపోయేటి వారిని పోలీసులు ఎన్‌కౌంటర్లలో చంపేసేవారు. ముఖ్యంగా ఆ కాలంలో ఆ ప్రాంతంలో పెరిగినటువంటి వారికి ఏదో విధంగా ప్రాణగండం ఉండేది. ఉదాహరణకి ముఖ్యపాత్ర మిత్రులు శంభు, శివ అన్నల్లో చేరిపోయారని పోలీసులు ఎన్‌కౌంటర్లలో చంపేస్తారు. నాయక్ కోవర్ట్‌గా ఉన్నాడని అన్నలే నాలుగు రోడ్ల కూడలిలో అందరూ చూస్తుండగా ఉరి తీస్తారు.

ఇక లింగ ఎవరికీ కనిపించదు, ఏమయ్యాడో కూడా తెలియదు. ఈ ఐదుగురు స్నేహితులు ఆ తండాలో పెరిగినటువంటివారు వాళ్ళలో నలుగురు తమ జీవితా లను అర్ధాంతరంగా ముగించుకోవల్సి వచ్చింది. ముఖ్య పాత్ర మాత్రం హైదరాబాద్ వెళ్ళిపోయాడు. కాబట్టి తన ప్రాణాలను నిలబెట్టుకోగలిగాడు అనే విషయం

పాఠకులకు రచయిత తెలియజేయడం ద్వారా ఆ కాలంలో గిరిజన ప్రాంతాలలో ఉన్నటువంటి యువకులు, ప్రజలు ఎటువంటి భయానక వాతావరణంలో జీవించే వారో రచయిత తెలియజేసినటువంటి తీరు విజ్ఞానవంతంగా ఉంది. ఒక వైపు గిరిజన తండా వాళ్ళ స్థితిగతులని వర్ణిస్తూనే మరొకవైపు రాజరత్నం, సరోజినిల ప్రేమ కథను ఎంతో రమ్యంగా వర్ణించాడు. రాజరత్నం మిలిటరీలో పని చేసి సరోజిని కోసం అర్ధాంతరంగా అక్కడి నుండి పారిపోయి వస్తాడు. సరోజిని కూడా ఎంతో అందమైన యువతి. ఆమె యొక్క వేషధారణ, ఆమె నడకలో ఆ హుందాతనాన్ని ఆమె ఒక ఉన్నతమైనటువంటి కుటుంబానికి చెందిన స్త్రీగా తెలుస్తోంది. వీళ్ళిద్దరు పరస్పరం. ప్రేమించుకొని, కుటుంబాలని విడిచిపెట్టి మారుమూల ప్రాంతమైన ముఖ్యపాత్ర ఉన్నటువంటి గిరిజన తండాలో నివాసం ఏర్పరుచుకుంటారు. రాజరత్నం అప్పుడప్పుడు వేటకు వెళ్ళేవాడు. ఈ విషయం సరోజినికి నచ్చేది కాదు ఎప్పుడైతే అతను వేటకు వెళ్ళేవాడో, ఆరోజు వాళ్ళిద్దరు తీవ్రంగా గొడవ పడేవారు. రాజరత్నాన్ని సరోజిని నోటికి వచ్చినట్టు తిట్టేది. ఆమెపై చేయి వేస్తే నరికేస్తాను అని బెదిరించేది. ఇంతగా గొడవ పడినప్పటికీ కూడా సాయంత్రం అయ్యేసరికి ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా గడిపేవారని ముఖ్యపాత్ర తెలియజేయడం. ఈ కలహాలు, కోపాలు అనేవి కేవలం పగటి సమయంలోనే ఉంటాయి. రాత్రి సమయంలో ఇవేవి ఉండవని రచయిత కథలో తెలియజేశారు. వారిద్దరి మధ్య ఉన్నటువంటి ప్రేమానురాగాలు మధ్యలో ఆ కోపతాపాలు అదే విధంగా అపార్థాలన్నీ కూడా తొలగిపోతాయి. వారిద్దరు ప్రేమ ద్వారా రచయిత వర్ణించిన తీరు ఎంతో సహజంగా తెలియజేయబడుతుంది.

ఈ కథలో ముఖ్యంగా గమనించవలసిన విషయమేమంటే రాజరత్నం సరోజినిల యొక్క ఇల్లు గిరిజన తండాకి కొంచెం దూరంగా ఉండేది. ఆ ఇంటికి దగ్గరలో ఒక సెలయేరు పారేది. సెలయేరు గట్టున రాళ్ళతో ఆ నీటిలో కొట్టినట్లయితే కప్పలన్నీ ఆ నీటిలోకి చేరి శబ్దం చేసేవి. ఆ శబ్దానికి సమీపంలోనున్న చెట్లపైన పక్షులు అరిచేవి ఈ దృశ్యం ఎంతో మనోహరంగా అన్పిస్తుంది. చదువుతున్నప్పుడు ఊహించుకున్న పాఠకుడికి ఎంతో మనోహరంగా అన్పిస్తుంది. కారణమేమంటే ఆధునిక నాగరికతకు అలవాటు పడినటువంటి మనిషికి పక్షుల కిలకిల రాగాలు, జలపాతాల జలజల ధ్వనులు మొదలైనవి అన్నీ కూడా ఎండమావులోని నీటి జాడలాగే దృగ్గోచరమయిపోయాయి. కాబట్టి ముఖ్యపాత్ర, అతని స్నేహితులు సరోజిని రాజరత్నంల ఇంటి దగ్గర ఎంతో ఆనందంగా గడిపేవారు. వాళ్ళు గడిపిన అనుభవాల్ని ఎనిమిది సంవత్సరాలు గడిచిపోయినప్పటికి కూడా ముఖ్యపాత్ర మరిచిపోడు. అతను హైదరాబాద్‌లో ఉన్నప్పటికీ కూడా ఎల్లప్పుడూ అక్కడ జరిగినటువంటి సంఘటనలే గుర్తుకొచ్చేవి. ముఖ్యంగా సరోజినిని తలచుకునేవాడు. రచయిత సరోజినీని వర్ణించిన తీరు అత్యద్భుతం ఆమె ఉన్నత కుటుంబానికి చెందిన స్త్రీ అయినప్పటికీ రాజరత్నాన్ని వివాహం చేసుకోడానికి సిద్ధపడింది. వారిద్దరు సహజీవనం చేస్తున్నారు కాని సరోజినికి ఇంతకు మునుపే పెళ్ళయింది. కానీ అతను ఆమెకు నచ్చలేదేమో అందుకే రాజరత్నంని ప్రేమించింది. కానీ వీరిద్దరూ గిరిజన తండాలో కలిసుండే సరికి అందరూ వీరిద్దరిని భార్యాభర్తలు అనుకున్నారు. కాని రాజరత్నం చనిపోయిన తర్వాత సరోజిని గురించి తెలుస్తుంది. అంటే ఈ రోజుల్లో ఈ విధంగా సరోజిని రాజరత్నాలు లాగ ఉండేవారు ఉంటారని రచయిత ఈ కథ ద్వారా పాఠకులకి తెలియజేశారు. ముఖ్యపాత్ర స్నేహితులు భార్యాభర్తలు కాదని చెప్పినా ముఖ్యపాత్ర నమ్మడు. వారిద్దరు అనోన్యంగా ఉండేసరికే ఎవరైనా భార్యాభర్తలు కాదని అంటే ఒకింత ఆశ్చర్యానికి గురవ్వచ్చు. రాజరత్నం సరోజినితో అలా ఉండటం సరోజిని ప్రేమపైన ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తుంది.

కేవలం కుటుంబాన్ని విడిచిపెట్టేసి ప్రేమను ఆనందించడంతో పాటు ముఖ్యపాత్ర హైదరాబాద్ వెళ్ళినప్పుడు ఒక అడ్రస్ ఇస్తుంది. ఆ అడ్రస్ తన కుటుంబా నికి సంబంధించినది. ఆ కుటుంబ సభ్యుల యోగ క్షేమాలు తెలుసుకోడానికి ఎంతో ఆరాటపడుతంది అంటే ఒక విషయాన్ని రచయిత తెలియజేశాడు. స్త్రీ ఎంతటి ప్రేమని భర్త నుండి పొందినప్పటికీ కూడా ఆమె కన్నవారి పట్ల, కుటుంబం పట్ల, అనురాగం ఏనాటికీ చావదు. ఎల్లప్పుడు తమ కుటుంబ సభ్యుల యోగక్షేమాలు గురించి ఆలోచిస్తుందనడానికి సరోజిని పాత్ర ఉదాహరణంగా చెప్పొచ్చు. ఈ విధంగా రచయిత "రెల్లు" కథలో గిరిజన ప్రాంతాలని వర్ణిస్తూ, అదే సమయంలో సరోజిని రాజరత్నంల ప్రేమను వర్ణించిన తీరు అత్యద్భుతం.

ముగింపు :

ఈ కథలో ముఖ్యపాత్ర చుట్టూ తిరుగుతుంది. ముఖ్యపాత్ర తన బాల్యం నుండి దొడ్డమ్మ వాళ్ళింట్లో ఉండడం తర్వాత కొన్ని సంవత్సరాలు తర్వాత హైదరాబాద్‌లో ఉన్న తండ్రి దగ్గర పెరగడం వలన ముఖ్యపాత్ర గ్రామాల్లో ఉండే మనుషుల స్వభావం గ్రామ వాతావరణం అలాగే నగరాలలో ఉండే మనుషుల స్వభావం నగర వాతావరణం యొక్క వ్యత్యాసం తెలుసుకుంటాడు. ప్రస్తుతం నగరాలలో అన్ని సౌకర్యాలుండటం గ్రామాల్లో సరియైన సౌకర్యాలు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి తెలుస్తుంది. ప్రభుత్వం గ్రామాల విషయానికొచ్చేసరికి రోడ్డు సదుపాయం ఉందా లేదా అని పట్టించుకోకపోవడం. నలుగురు స్నేహితులు యొక్క తీరు ఒకేలా ఉండదు అని తెలుసుకోవచ్చు. సహజీవనం చేసుకునే ఆడ-మగ భార్యాభర్తలు కూడా అంత అన్యోన్యంగా ఉండరేమో అనే విధంగా ఉండడం. అలాగే స్త్రీ పెళ్ళయిన తర్వాత కూడా తన కుటుంబం గురించి ఆలోచించడం గురించి రచయిత చెప్పిన తీరు అత్యద్భుతం.

ఆధార గ్రంథాలు :

1) రెల్లు - బి.పి. కరుణాకర్
2) డియర్ - బి.పి. కరుణాకర్

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 4(1), April 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

రాసాని రచనలు – కుటుంబ సంబంధాలు – మానవీయత

– జి. నాగరాజు, పరిశోధక విద్యార్థి, తెలుగుభాష & అనువాద అధ్యయనశాఖ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

సమాజంలో కుల మత వర్గాల పేరుతో ఆర్థికంగానూ, సామాజికంగానూ, అణిచివేయబడి దోపిడికి గురవుతున్న మానవ సమాజాన్ని తన సాహిత్యం ద్వారా అభివృద్ధి మార్గంలో నడిపించే ప్రయత్నం చేస్తున్న కవి డా॥ వి.ఆర్.రాసాని గారు. రచయిత తన రచనల ద్వారా సమాజంలో అట్టడుగు పొరల్లో పడి బ్రతుకుతున్న వారి బ్రతుకులను బాగు పరచడం కోసం తన సాహిత్యం ఎంతో మందిలో మార్పు తీసుకువచ్చి, నిద్రపోతున్న మానవత్వాన్ని నిద్ర మేల్కొల్పి అభ్యుదయ మార్గంలో పనయనించేలా చేసింది అనడంలో సందేహం లేదు.

విషప్పురుగు కథ – కుటుంబ సంబంధాలు:

ఈ కథలో సిద్ధయ్య. వెంకటస్వామి ఇద్దరు అన్నదమ్ములు. తాబేళ్లు, పూడు పాములు, కుందేళ్లు, నక్కలు సేకరించి వాటిని బలంగా తయారు చేసి కృష్ణప్ప అనే దళారీకి అమ్ముతూ ఉండేవారు. ఇలా చేయడం చట్టవ్యతిరేకం అని తెలిసినా, దొంగతనంగా ఇలాంటి పనులు చేసేవారు. వీరు గిరిజనులు అయినందున తన వంశం వారు అందించిన వృత్తినే సిద్ధయ్య వెంకటస్వామి ఎంచుకున్నారు. వీరిద్దరూ అన్నదమ్ములు అయినప్పటికీ ఒకరిని చూస్తే ఒకరికి పట్టదు.

"అడవి మొగదల ఉన్న ప్రాంతాలలో ఉన్న పూడు పాములకు, నక్షత్ర తాబేలు గిరాకీ పెరిగింది. వాటిని కొందరు స్మగ్లర్లు విదేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. వాటిని వాటితో ఏం చేస్తారో? ఎందుకు ఉపయోగిస్తారో? ఎవరికీ అర్థం కాకపోయినా వాటి వ్యాపారం మాత్రం గుట్టుచప్పుడు కాకుండా జరుగు తోంది....."

"ఈ ముండాకొడుకు ఎప్పుడు వస్తాడో? ఏమో? వీటిని అనుభవించలేక చస్తా ఉండా పైగా గేరిలో నేనంటే పట్టనోళ్లు చాలా మందే ఉంటారు. వోళ్ళల్లో ఏనాకొడుకైన పోలీసోళ్లకు ఉప్పందించినాడనుకో మనకు చిప్ప కూడు తప్పదు. గుడిసె ముందు కూర్చుని తీవ్రంగా ఆలోచిస్తున్నాడు సిద్ధయ్య. అప్పటికే పక్క గుడిసె సింగిరి వెంకటస్వామి రెండు సార్లు పెరట్లోకి నిక్కినిక్కి చూసి వెళ్ళాడు. అది చూసి సిద్ధయ్యకు లోపల భీతుపట్టుకున్నది పుట.34 (గిరిజన సంచార తెగల కథలు) వెంకటస్వామి పోలీసులకు ఈ విషయం తెలియజేస్తాడు. సిద్ధయ్య తెచ్చిన అడవి జంతువులను పట్టుకపోతారు. సిద్ధయ్యను అరెస్టు చేస్తారు. వెంకటస్వామి సోదరుడైనప్పటికి కొంచెం కూడా కరుణలేకుండా వ్యవహరిస్తాడు.

వెంకటస్వామి సిద్ధయ్యల మధ్య ఉన్న బంధం అన్నదమ్ముల బంధం అయినప్పటికీ ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే క్షణాల్లో తగలబడి బూడిద అయ్యేంత వైరం వారి మధ్య ఉన్నదని తెలుస్తోంది. గిరిజనులు ఆర్థికంగా, అక్షరాస్యత పరంగా, వెనుకబడిన వారే వారి అమాయకత్వం నాగరికత ప్రపంచానికి వారిని దోచుకునే విధంగా వీలును కల్పిస్తున్నది. ఇలాంటి వారు తెచ్చుకున్న నక్కలు, తాబేళ్ళు, పూడుపాములు వాటిని స్మగ్లర్లకు తక్కువ ధరలకు అమ్ముకునే వారు చట్టవ్యతిరేకమైన దొంగ చాటుగా బ్రతుకు దెరువు కొరకు ఇలాంటి పని చేయక తప్పలేదు. ప్రభుత్వం ఇలాంటి వారిని గుర్తించి ఇళ్ల స్థలాలు ఇచ్చి బ్రతుకు తెరువు చూపినట్లైతే అన్నదమ్ముల మధ్య సఖ్యతతో ఉంటూ, కుటుంబ బంధాలు అనేవి బలహీనం కాకుండా బలపడడానికి వారి బ్రతుకులు సాఫీగా ఆకలి కేకలు లేకుండా ఉండుటకు అవకాశం ఉంటుందని, ప్రకృతిలో దొరికే ప్రతి జంతువును వేటాడుతూ పోతే భవిష్యత్‌లో ప్రతి జంతువును వేరు వేరుగా జంతు ప్రదర్శనశాలలో చూసినట్లు, మానవులందరినీ బంధాలు లేని, మానవత్వం లేని మనుషులు గల

సమాజాన్ని చూడగలుగుతామని రచయిత ఈ కథలో మనకు తెలియజేసినట్లు తెలుస్తున్నది.

అదృశ్య విధ్వంసం కథ - కుటుంబ సంబంధాలు:

సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల్లో 'దొమ్మరాట' అనే కళాకారులు ఒకరు. వీరు ఒకప్పుడు ఒంటెద్దు బండిలో అన్నీ వేసుకొని పోయేవాళ్ళు పల్లెల్లో అయితే జనమంతా పిల్లలతో వచ్చి వీరి ఆటలు చూసి దుడ్లు, మిరపకాయలు, చింతపండు తెచ్చి వారికి అందించే టటువంటివారు. ఆధునికమైనటువంటి ప్రపంచీకరణ ప్రభావంతో సినిమాలు టీవీలు విస్తృతంగా వచ్చినప్పటి నుండి ఒకనాటి కులవృత్తిని నమ్ముకొని బ్రతికేటటువంటి కొన్ని వృత్తికళాకారులు సంచార జాతుల వారు పడే ఆవేదన ఎలా ఉంటుందనే విషయాన్ని డా॥ రాసాని గారు "అదృశ్య విధ్వంసం" అనే ఈ కథలో ఇలా తెలిపారు.

"అమ్మ! ఆకలే! ముద్ద తిని రెండ్రోజులయింది. నువ్వు పోసిన గంజి నీళ్లు సాలడం లా. కండ్లు తిరుగుతుండాయి. "రిక్షా బండిలో ముఖానికి అర్దాలం వేసుకొని లిప్టిక్ పూసుకున్న లక్షుముతో అంది ఏడేండ్ల జయ".

"ఓర్చుకో తల్లి, మన ఆట పూర్తయితే, ఇక్కడన్నీ దుడ్లు వస్తాయి. అయిపోగానే హోటల్‌లో ఇడ్లీలు తినిపిస్తా". ముఖం చూసుకుంటున్న అద్దం ముక్కను పక్కన పెడుతూ చెప్పింది లక్ష్ముము".

బిడ్డలకు కడుపునిండా తిండి పెట్టలేకపోతున్నాము. ఈ ఆటను నమ్ముకుంటే యింతే" మనసులోనే బాధపడింది లక్ష్ముము. పుట.111 (గిరిజన, సంచార తెగల కథలు) ఏ కుటుంబంలో అయినా ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలకు ఏ లోటూ రాకుండా చూసుకోవాలి. మంచి విద్యాబుద్ధులు అందించి స్థితిమంతులుగా చేయాలి అని కలలుకంటారు. అయితే సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన వారు చదువులకు ఆరామళ్ల దూరం ఉంటున్న కొన్ని సంచార తెగల వారి జీవితాలు ఎంత దుర్భలంగా ఉంటాయో అని జయ అనే ఏడేళ్ల బిడ్డ ఆకలి తీర్చలేమనే బాధ, ఆ తల్లిదండ్రులలో ఉంది. చదువుకోవాల్సిన వయస్సులో కుటుంబ పోషణభారాన్ని తలకెత్తుకున్న బాల్యం ఆకలి చావుకేకలు ఈ కథలో దర్శనమిస్తాయి.

"అయ్యలారా! అమ్మలారా! ఇది తిరగటం కాదు. బురకటం కాదు. మాయ. మంత్రం కాదు. తైతక్కలాట అసలేకాదు. ఇవి శక్తిస్వామర్థ్యాలు. మా వృత్తి నైపుణ్యాలు. ఆ నైపుణ్యంలోనే మా బిడ్డపైన ఆకాశంలో నడుస్తుంది. ఒక్కసారి చప్పట్లుకొట్టండి." పెద్ద కంఠంతో చెప్పాడు వెంకటస్వామి.... పుట.115 (అదృశ్యవిధ్వంసం కథ) గిరిజన, సంచార తెగల కథలు) తమ పూర్వీకుల నుండి అనవాయితీగా అనుసరిస్తున్న వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న దొమ్మరాట వారు ఇంటిల్లిపాది ఆకలి తీర్చుకోవడం కోసం పసిపిల్లలను సైతం తమ శక్తికి మించిన పనులను ప్రాణాలను పణంగా పెట్టి, వారు చేసే ఫీట్లతో పొట్ట పోసుకునే వారి మనుషుల్లో ఎలాంటి కల్మషాలు లేకుండా హాయిగా బ్రతుకును గడుపుతున్నారు. అయితే సాంకేతిక పరిజ్ఞానంలో వచ్చిన మార్పుతో కళలను పూర్తిగా చెరపకుండా ప్రతికళను బ్రతికించుకొనేలా ఇలాంటి వృత్తి వారిని ఆదరించాలని, వారిపట్ల సహృదయ భావంతో మానవ సమాజం ఆదుకోవాలని చూచించారు.

సాలెగూడు కథ - మానవత :

నేటి మానవ సమాజంలో మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే! అని కార్ల్‌మార్క్స్ అభిప్రాయపడినట్లుగా ఒకనాటి కాలంలో ప్రతి కుటుంబంలో తన శక్తి సామర్థ్యాల మేర స్వార్థం లేకుండా, దీన్ని ఆశించకుండా, అందరూ సంతోషంగా ఉండాలి. అందులో నేను ఉండాలి. అనేది ఒకనాటి ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. ప్రస్తుతం ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమై స్వార్థబుద్ధితో మనిషి తాను ఎదిగేకొద్దీ తానే ఒక ప్రపంచమనీ, తాత్కాలిక ఆనందం పొందుతున్న మానవుడికి సుఖం ఎక్కడ ఉంటుంది. "తన కోసం తన చుట్టూ సేవకులు

ఉండాలి కానీ తాను మాత్రం ఎవరికీ సేవకుడు కాదు'' అనేది నేటి మానవుడి ఆలోచన అని సాలెగూడు కథలో నేటి సమాజపు తీరుకు నిదర్శనంగా రచయిత ఇలా తెలిపారు.

''ఆమె మరి ముసలిది అయిపోవడంతో ఇప్పుడు ఆమెను ఇంట్లోకి రానివ్వరు. వరండాలో ఓ మూలె ఆమె జీవనం. ఆమెకు ప్రత్యేకంగా ఒక సత్తు గిన్నె, ఒక సత్తు గ్లాసు ఇచ్చారు. ఇప్పుడు ఆమెకు చిరిగిపోయిన ఒక పాత దుప్పటి ఒక గొనె సంచి మాత్రమే.... ''ఒకప్పుడు తన జీవితాన్నే త్యాగం చేసి సోదరసోదరీమణులకు బతుకు దెరువు చూపించిన అక్క వయస్సు మళ్లేసరికి బాధ్యత మరచి ఆమె పట్ల ప్రేమ లేకుండా జీవిస్తారు.

తమ్ముడి భార్య ఇష్టం వచ్చినప్పుడు ఆమె సత్తు గిన్నెలో అన్ని మెతుకులు రాల్చుతుంది. ఇష్టం ఉన్నా, లేకున్నా దాన్నే తినాలి. ఈ పరిస్థితిని తలుచుకున్నప్పుడల్లా తెగ బాధ వేస్తుంది. తను యుక్త వయస్సులో ఉన్నప్పుడు చంద్రం బావతో కలిసి వివాహం చేసుకొని ఉంటే తనకు ఈ కష్టం వచ్చి ఉండేది కాదని కన్నీళ్లు పెట్టుకునేది జానకి. దానికి తోడు ఉషతోబాటు అన్న కోడలు సైతం సూటిపోటి మాటలు అనేది. (పుట:106, సాలెగూడు కథ) పయనం కథల సంపుటి.

అంటూ జానకి అనే ఒక ముసలావిడ ఒక అన్న, వదిన, తమ్ముడి, చెల్లెళ్లు ఉండేవారు. విధి వక్రించి రోడ్డు ప్రమాదంలో తన అన్న అతని భార్య, పెద్దకొడుకు శివశంకర్, అతని భార్య అందరూ చనిపోయారు. దాంతో పిల్లలు అందరూ అనాథలు అయ్యారు. అప్పటి నుండి ఆ కుటుంబం వీధిన పడకుండా అన్నీ తానే అయి ఒక ప్రైవేటు కంపెనీలో టైపిస్ట్‌గా ఉద్యోగం చేస్తూ పిల్లలందరికీ తల్లి, తండ్రి, గురువును అయి వారికి అందరికీ పెళ్లిళ్లు చేసి, వారిని ఉద్యోగాల్లో స్థిరపడేలా చేసి సంతోషించింది. చివరకు ఆమెను ఎక్కడో ఒక మూలన పెట్టడం జరిగింది. ఈనాటి సమాజంలో మానవత్వాన్ని మరచి కుటుంబ బంధాలను బలహీన పరచుకుంటూ స్వార్థంతో మునిగిపోతూ ఉన్న మనిషి గురించిన నివేదన రచయిత ఈ కథ ద్వారా తెలిపారు.

ఈ విధంగా వెనకబడిన వర్గాల వారిలో సమాజం చూడని, సమాజానికి తెలియని కోణాలు ఎన్నో విభిన్నమైన పార్శ్వాలు ఉండేటువంటి కథలను డా. రాసాని గారి సాహిత్యంలో మనకు కనబడతాయి. కుటుంబ సంబంధాలకు పెద్దపీట వేస్తూ మానవత్వాన్ని కలిగి ఉన్నప్పుడే ప్రతి వ్యక్తిలో సంతోషం ఉంటుంది.

ఆధారగ్రంథాలు :

డా॥ వి.ఆర్. రాసాని - 1. పయనం - కథల సంపుటి.
2. విషప్పురుగు - గిరిజన, సంచార తెగల కథలు

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 4(1), April 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జానపద గేయాలలో సామాజిక జీవనం

- భైరి నాగయ్య, పరిశోధక విద్యార్థి, ఉస్మానియా విశ్వవిద్యాలయం.

జానపదులు అంటే సామాన్యంగా గ్రామీణులు లేదా నిరక్షరాస్యులు అని అనుకుంటారు. జనపదం అంటే గ్రామం కాబట్టి గ్రామంలో నివసించే వారు జానపదులు అనుకున్నారు. కానీ మారిన కాలాన్ని బట్టి, సామాజిక పరిణామాన్ని బట్టి జానపదులు అంటే ఏదైనా ఒక విషయంలో భాగస్వామ్యం గల జనసముదాయం అని చెప్పవచ్చు.

సమాజంలో అక్షరజ్ఞానం లేని సామాజికులు, గ్రామీణ, శ్రామిక సామాన్య జనం తమ శ్రమలో, ఆచారాల్లో, సంబరాల్లో అలవోకగా సృష్టించుకుని అలిఖితంగా తరతరాలుగా ఒక తరం నుండి మరొక తరానికి సంక్రమింప చేస్తూ వచ్చే కథలు, గాథలు, గేయాలు, పాటలు, పొడుపు కథలు మొదలైన వ్యామయం జానపద సాహిత్యం.

జానపద సాహిత్యం లిఖితరూపంలో లేదు. ఇది రాసిన వారు ఇదమిద్ధమని చెప్పడానికి వీలు లేదు. ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి, ఒక తరం నుండి మరొక తరానికి, ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి, ఒక దేశం నుండి మరొక దేశానికి ప్రచారానికి వచ్చింది. ఈ జానపద గీతాలు జనపదుల నుండి ఉద్భవించినవి. ఇవి భాషతో, మనుష్యులతో పాటు పుట్టి పెరుగుతుంటాయి.

ఆదిమానవుడు ప్రకృతిలోని లయాన్వితమైన శబ్దానికి అనుకరణగా తన గొంతు విప్పి సరిగమలు ఆలపించినప్పుడు ఆ రాగంలో ఇమిడే పదాలను పాదగ నేర్చినప్పుడు, ఆనందం పొందినా, ఆవేదన చెందినా, ఆ ఆవేశాన్ని తనకు తెలిసిన భాషలో భావయుక్తంగా పాడ నేర్పినప్పుడు జానపద గేయం ఆవిర్భవించింది. ఈ విధంగా జానపదులు వివిధ ఆచరాలను సంస్కృతిని, సంప్రదాయాలను, ఆహారం - అలవాట్లను గురించి చిత్రించడం జరిగింది.

శ్రామిక గేయాలలో సామాజిక జీవనం :

మానవుడు తన జీవిక కోసం అనేక రకాల వృత్తులను నిర్వర్తిస్తూ నిరంతరం శ్రమిస్తూ ఉంటాడు. ఈ శారీరక శ్రమను పోగొట్టుకునే క్రమంలో ఈ గేయాలు ఆవిర్భవించాయి.

వ్యవసాయ జీవనం :

కొయ్యండల్లా కొయ్యండీ కోసీ బణుపూ లెయ్యండీ
వానల వరదల వంగిన సేను వెన్నుల నీనిన వన్నెల సేను తిన్నగ దీసీ మొదలూ కోసీ పనలన్నీని పొంజెట్టావా
గింజలు బందలో పడిపోకుండా పొందుగ వెన్నులు కొయ్యండల్లా
కాలం సూతే సీతాకాలం కొడవలి పాటూ జాగర్తల్లా
కాలూ సెయ్యా ఆడింతేనే కుండలో కూడు కలిసొత్తాది

ఈ గేయంలో వరి కోత కోసే సమయంలో వర్షాలు సంభవిస్తే ఆ వరదలకు వరి వంగి పోతుంది. అలా అలా వంగిన వరి పైరును కోయడం కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. వరిని జాగ్రత్తగా తీసి వారి వెన్నులను జాగ్రత్తగా పాలంబందలో పడిపోకుండా కోయాలని చెప్పడం జరిగింది. ఈ వరికోతలు శీతాకాలంలో అయితే ఇంకా జాగ్రత్త వహించి కోత కోయాలి లేకపోతే కొడవలితో గాయమైతే శీతాకాలంలో గాయం మానడం కష్టమని, పేదవాళ్లకు కూలి చేసుకుని బతికే వాళ్లకు, చేతులు బాగుంటేనే జీవనం కొనసాగుతుందని చెప్పడం జరిగింది.

మోట పాట :

శ్రామిక గేయాలు మోట పాటలకు ప్రత్యేకత గలదు. ఈ మోట పాటలలో శ్రమ జీవనంతో పాటు మామ కొడుకు పైన ప్రేమ పెంచుకున్న మరదలి వేదన కూడా తెలియవస్తుంది.

చింతకిందిరో మోట వాడరా
చిగురు యామంచి ఎడ్ల జోడోయీ
నీ వలుపాటి ఎద్దూర వన్నెలాడోయీ
నీ దాపాటి ఎద్దోయీ ధర్మరాజోయీ
నీ మోకు పేరోయీ ఆకు తీగోయీ
నీ బొక్కెన పేరోయీ బొడ్డుగిన్నోయి

అంటూ మరదలు తన బావ యొక్క మోట గురించి , తన ఎడ్ల జోడు గురించి ఎంతో గొప్పగా వర్ణిస్తుంది. రైతు అరక కట్టెపుడు నాగలి ఇరువైపులా ఎడ్ల జోడును వలపల, దాపల అంటారు. వలపల అనగా కుడివైపు, దాపల అనగా ఎడమవైపు అని అంటారు. తన మోట ఎడ్ల బండి ఎద్దులు వన్నెలాడి, ధర్మరాజు అనుకుంటూ

నిన్ను జూడ నీళ్ళ కొస్తీరా
నీళ్ళు లేవూ నీవు లేపూరా
చెప్పరాని దుఃఖ మొచ్చేనూ
తన బావ కనబడకపోవడంతో దుఃఖితురాలై
కంటి శోకము కడువ నిండేనూ
కడువల నీరోయీ మడువ సాగేనూ
మడువ మలిపే మామకొడుకూరా
మడువకేసి నువు మళ్ళ గట్టోయీ

అంటే తన దుఃఖం ద్వారా వచ్చిన కన్నీరుతో కడవలు నిండి కన్నీరై, మడవ సాగుతుందని, ఆ నీరు పొలానికి మలిస్తే వంపులు, మిట్టలు వరదలుగా మారినాయని, జామ తోట, నిమ్మ తోట, అరటి తోట, మామిడి తోటలు కూడా పారాయని చెబుతుంది. ఇందులో లో విరహ వేదనతో పాటు ఆనాటి సేద్యం, పంటల గురించి కూడా తెలుస్తుంది.

శృంగార గేయాలు :

జానపద గేయాలలో ఎక్కువగా శృంగార రసమే ఉంటుంది. తమ ప్రేమను వ్యక్త పరచడంలో, ఇష్టమైన వారి గురించి చెప్పడంలో ఎలాంటి సమస్యలు లేకుండా చెబుతారు.

రాగి సెట్టేగేడు రాగాలు తీసేడు
రోగమన్న వచ్చి సావడేమి వీని
రాగాల మీద మన్ను బొయ్యా

అంటూ ఒక స్త్రీని తను ఇష్టపడ్డ వ్యక్తిని గురించి, తను మాత్రమే ఇష్టపడి తన ప్రియుడిగా భావించుకున్న వ్యక్తి గురించి చెప్పిన విధానం

వట్టిసేపల కూర వడిపిల్ల మెతుకులు
ఒక్క బుక్క వచ్చి తినడేమి వీని
వొక్కి మొఖం మీద మన్ను బొయ్య

ప్రేమగా వెండి చాపల కూర వండితే కనీసం ఒక్క బుక్క అయినా తినిపోతే బాగు అనుకుంటుంది. ఈ విధంగా సద్ద సేను దగ్గరకు వచ్చి సైగ అయినా చేస్తే బాగుండు, హొలీ పండగ నాడు, హొలీ అయినప్పుడే, కోలాటం వేసేటప్పుడు కొంగు అయినా పట్టి లాగడే అని బాధపడుతూ ఉంటుంది. ఈ విధంగా ఈ గేయంలో ఆ నాటి పనులు, పండగల గురించి తెలుస్తుంది.

స్త్రీల పాటలు :

జానపద గేయాలలో స్త్రీలకు సంబంధించి నటువంటి గేయాలను స్త్రీల పాటలు అని పిలుస్తాము. జానపద గేయాలలో ఎక్కువగా స్త్రీల పాటలే ఉంటాయి.

సాధారణంగా వివాహమైన తర్వాత భార్య వలన కొందరికి ధనం లేదా అదృష్టము కలిసివస్తుంది. ఆ సమయంలో భర్త తన భార్య గురించి ఇలా చెబుతాడు

నీతోనే లచ్చిమి నాకొచ్చినాదే మరుదాలా
నువు రాకముందమ్మా నాకేమి లేదు మరుదాలా
నువు వచ్చిన గడియ లచ్చిమొచ్చిందే మరుదాలా

అంటూ తన భార్య రావడంతో ధనము వచ్చింది, దొడ్డి పెరిగింది, ఇల్లు పెరిగింది అని చెప్పడం ద్వారా భార్య మీద ఉన్న ప్రేమ, గౌరవం తెలుస్తుంది.

వేరు పడడం :

భార్య తన మాట విని వేరు పడితే కుటుంబాన్ని

ఎలా నడపాలి, పొదుపు ఎలా చేయాలి అనే విషయాలను చెబుతూ

పాలు మాలక నీపు పాలుపంచుకుంటే
కూలినాలి జేసి నిన్ను కూర్చోబెట్టి
సోలబియ్యములోను సొరగొట్టి యొకగిద్ద

అని భర్తతో నీవు సొమరితనం వదిలి నీ భాగం నీవు పంచుకుంటే కూలీనాలీ చేసి నిన్ను కూర్చోబెట్టి ఇ పోషిస్తానని, సోలెడు బియ్యం లోనే తలగొట్టి ఒక గిద్ద మిగిలిస్తాను అని

గిద్దపెసరపప్పు గిన్నెతోడను వండి
వద్దు వద్దన నీకు వడ్డించి నేతినగ
ముద్దజేసికొంత మూలదాచిపెట్టి
ప్రొద్దున చద్దితో పాలముకే పంపింతు

గిద్దెడు పెసరపప్పు తోనే తన భర్తకు వద్దు వద్దు అన్నా వడ్డించి అందులోనే కొంత మిగిలించి పొద్దున్నే మరలా పాలానికి కూడా పంపిస్తానని చెప్పడం జానపద స్త్రీ పొదుపుకు ప్రతీక .

సంతానాపేక్ష :

గృహిణికి సంతానప్రాప్తి ఎక్కువగా ఉంటుంది. కానీ అట్టి సంతానంకు దూరం అయిన స్త్రీ పడే వేదన వర్ణించలేము

సంతులేని యిల్లు సావడి కొట్టము
పిల్లలులేనిల్లు పీర్ల కొట్టము

బాలలు లేని యిల్లు బందిఖానా అంటే ఇక్కడ సంతానం లేని ని చావడి కొట్టం వలె ఖాళీగా సందడి లేకుండా ఉంటుందని, పిల్లలు లేని ఇల్లు బందిఖానాలా ఉంటుందని చెప్పవచ్చు.

మంగళ హారతులు :

సెలవిచ్చి మాయమ్మ సెలవిచ్చినోము - చెలిగి మీ అత్తింట్లో బుద్ధిగలిగుండు
ఎవ్వరేమాడిన ఎదురు మాటాడకమ్మా - వీధిలో నిలుచుండి కురులిప్పకమ్మా
పలుమారు పలుదెరిచి నవ్వబోకమ్మా - పరమాత్మతో గూడి వెలుగుమాయమ్మ
వార్నిగాదని పూలు ముడువబోకమ్మా - పెద్దల గుట్టెరిగి నడువుమాయమ్మ
ఆకలి ఉంటేను అడుగబోకమ్మా - అత్తగారితో పోరు చేయబోకమ్మా
నాతోటి జేసిన మంకు పొరెల్ల - ఎరుగని అత్తింట్లో చేయబోకు మమ్మా

ఆడపిల్లను అప్పగింతల సమయంలో అత్తవారింట ఏ విధంగా నడుచుకోవాలి అనే విషయంలో తల్లి చెప్పిన బుద్ధులు వివరించబడ్డాయి. ఎవరు ఏమి అనినా ఎదురు మాట్లాడకు, వీధిలో నిలబడి జుట్టు విప్ప కూడదు, కలహాలు పెంచకూడదు, ఎక్కడపడితే అక్కడ నవ్వ కూడదు, అత్త వారితో పోరువద్దు, నాతో చేసిన మంకు తెలియని అత్తవారింట్లో చేయవద్దని చెబుతుంది.

హాస్య గేయాలు :

ఒక జారస్త్రీ తన భర్తతో ఒక విధంగా, ప్రియుడితో ఒక విధంగా ఉన్న విధానాన్ని ఈ గేయంలో చూడొచ్చు

యింటి మొగునికి నులకామంచం
పరాయి మొగుడికి పట్టేమంచం
నడుమ దిరిగే వో బొళ్ళమ్మకు
నగిషీ చేసిన నవారు మచం

ఈ గేయంలో తన సొంత మొగుడికి నులక మంచం, పరాయి మొగుడికి పట్టే మంచం వేసి వీరిద్దరి మధ్య ఉన్న ఆమెకు కు నగిషీ వేసి చెక్కించిన నవారు మంచం వేసి మర్యాద చేసిన విధం చూడవచ్చు.

వదిన మరదళ్ళ సరసపు హాస్యము ఈ గేయంలో చూడవచ్చు

వానగొడ్తందిజాన - వదినే వచ్చేనమ్మా
ఎట్లా పొమ్మందు వదినే - వానగొడ్తందిజాన అంటూ మరదలు తన వదినతో

చాప వేస్తామంటే - సందు కొంచెమాయె
కళ్ళు తీస్తమంటె - చెల్లని పైసాయె

తన వదినను ఇంట్లో ఉండనీయడం ఇష్టంలేక చాప వేద్దామంటే తగిన స్థలం లేదని, కళ్ళు తీసుకువచ్చి మర్యాద చేద్దామంటే పైసలు చెల్లనివి ఉన్నాయని చెబుతుంది.

కోడిని గోస్తా మంటే గుడ్ల మీద కోడి వదినే
వడ్లు దంచుదామంటే - ఇత్తనాల వడ్లు వదినె

అంటూ చెబుతుంది. ఇక్కడ ఈమెను చూస్తే కడుపులో లేనిది కొగలించుకుంటే వస్తుందా అన్న సామెత గుర్తుకు వస్తుంది. ఈ విధంగా జానపద గేయాలలో మనకు ఆనాటి జానవదుల జీవనం వ్యక్తమవుతుంది. జానపదులు ఆనందం, విచారం, సంతోషం వచ్చినవారు ఈ గేయాల ద్వారా వ్యక్త పరిచేవారు. ఈ జానపద గేయాల ద్వారా మనము ఆనాటి సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులను అర్థం చేసుకోవచ్చు.

ఆధార గ్రంథాలు :

1. తెలుగు జానపద గేయ సాహిత్యము - బిరుదురాజు రామరాజు
2. త్రివేణి
3. తెలుగు జానపద గేయ సాహిత్యము - స్త్రీల గేయాలలో సంప్రదాయము - చింతపల్లి వసుంధరా రెడ్డి

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 4(1), April 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

హెబ్బిలి హైమావతి కథలు – భార్య భర్తల మధ్య సంబంధం

– పులి చిన్న బాబు, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు.

సమకాలీన సమాజాన్ని బాగా ప్రభావితం చేసే రంగాలలో తెలుగు సాహిత్యం అతి ప్రధానమైంది. కథ కవిత్వం, నవల, నాటకం మొదలగు సాహితీ ప్రక్రియలు మానవాళిపై ఎంతో ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ప్రాచీన కాలం నుంచి ఎందరో సాహితీ వేత్తలు సమాజాన్ని సంస్కరించటానికి ఎంతో కృషి చేస్తున్నారు. సాంఘిక అంశాలను సంస్కరించటానికి రాజరామోహన్ రాయ్ విశేషమైన కృషి చేశారు. అదే విధంగా సాహితీ రంగంలో ఎంతో కృషి చేసినవారు మన కందుకూరి వీరేశలింగం పంతులుగారు వారి మొట్ట మొదటి కథ "దిద్దుబాటు"తో కథా సాహిత్య ప్రస్తావన ప్రారంభమైంది. ఆయన బాటలోనే ఎందరో సాహితీవేత్తలు విశేష కృషి చేశారు. వారిలో చింతా దీక్షితులు, ముక్కపాటి, శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి. చలం. కోడవటిగంటి, గోపీచంద్, బుచ్చిబాబు, పాల గుమ్మి, మల్లాది, బలివాడ, మధురాతకం మొదలగు ఎందరో రచయితలు అద్భుతమైన రచనల ద్వారా సమాజాన్ని ఎంతో ముందుకు నడిపించారు. వీరి అడుగు జాడలలోనే ఎందరో సాహితీవేత్తలు నడిచారు అలాంటివారిలో ఈ తరం సాహితీవేత్త ప్రముఖ రచయిత్రి పెబ్బిలి హైమావతి గారు ఒక్కరు. హెబ్బిలి హైమావతి గారు కథ, కవిత్వం, నవలా, నాటకం మొదలగు సాహితీ పక్రియలలో విశేష కృషి చేస్తున్నారు.

పెబ్బిలి హైమావతిగారి కథా ఇతివృత్తాలన్నీ ప్రస్తుత సమాజంలో మన చుట్టూ జరుగుతున్న చిన్న చిన్న సంఘటనలే ఇతివృత్తాలుగా స్వీకరించి ఎన్నో అద్భుతమైన రచనలు చేస్తున్నారు. పెబ్బిలి హైమావతిగారు తన రచనల ద్వారా సమాజాన్ని మేల్కోలిపి, చైతన్య పరుస్తున్నారు. ముఖ్యంగా ఆమె ఎంచుకున్న కథా ఇతివృత్తాలే ఆమెను ఓ మంచి రచయితగా నిలబెట్టాయి అని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు.

పెబ్బిలి హైమావతిగారు విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి సమీపంలో పాటిపల్లి అనే గ్రామంలో 1953 ఫిబ్రవరి 16వ తేదిన జన్మించారు యేన్నెటి అప్పన్న, పైడి తల్లి దంపతులకు ఆరవ సంతానం ఆమెకు ముగ్గురు అన్నయ్యలు, ఇద్దరు అక్కలు హైమావతిగారు ఆఖరి సంతానం కావడం వల్ల అన్నయ్యలు, అక్కలు ఎంతో అల్లారు ముద్దుగా చూసుకున్నారు. హైమావతి గారి సాంప్రదాయ బద్ధమైన రైతు కుటుంబం తెలుగు సంస్కృతి సాంప్రదాయాల ఆచార వ్యవహారాలకు విలువ నిచ్చే కుటుంబం. అనురాగం, ఆప్యాయతలకు ఆ ఇంట్లో కొదువలేదు. పెద్దన్నయ్య యేన్నెటి రామారావు గారు ఇంజినీరు రెండో అన్నయ్య అప్పారావు ఉపాధ్యాయుడు మూడో అన్నయ్య సత్యనారాయణ మూర్తి ప్రొఫెసర్ మరియు కవి రచయిత, ఇక పెద్దక్క ఇంజరపు అమ్మాజి, చిన్నక్క భాను మల్లేశ్వరి ఇరువురు గృహిణులు.

హైమావతి గారి బాల్యం అంతా పాటివల్లిలో ఆనందంగా గడిచిపోయింది. ఆమె ప్రాధమిక విద్యాభ్యాసం అనకాపల్లిలో లక్ష్మీదేవి పేటలోని ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో 1957సం॥లో పూర్తి చేసింది. తరువాత అనకాపల్లిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి వరకు చదువుకుంది.

ఆ సమయంలోనే హైమావతి గారికి రచనా వ్యాసంగం పై వ్యామోహం కలిగింది. ఆ సక్తితోనే 1967సం॥ "చెదిరిన మనస్సు" అనే కథను మొట్ట మొదటి సారిగా రాసింది. ఆమె రచనా ప్రస్తానంను ప్రారంభించింది. ఆమే ఇప్పటి వరకు 100కు పైగా కథలు, 21నవలు, 10 కవితలు, ఒక నాటకంను రచించారు. హైమావతి గారికి 9వ తరగతి చదువుతున్నప్పుడే వివాహం అయ్యింది. కావున తన చదువును మధ్యలోనే ఆపివేయవలసి వచ్చింది. తనకు

చదువు మీద ఎంతో ఆసక్తి ఉన్నప్పటికి చదువును కోనసాగించలేక పోయింది. కాని ఆమెకు చదువుపై ఉన్న ఆసక్తిని గమనించిన ఆమె భర్త వెంకట సుబ్బారావు గారు ఆమెను ఎంతగానో ప్రోత్సహించారు. భర్త ప్రోత్సహంతో 1969సం॥లో యస్.ఎల్.సిని పూర్తి చేసింది. తరువాత 1986 సం॥ ఆంధ్ర విశ్వవిద్యలయం నుండి బి.ఏ (పబ్లిక్ ఆడ్మినిస్ట్రేషన్)లో డిగ్రీ పూర్తి చేశారు. తన భర్త వెంకట సుబ్బారావు గారి ప్రోత్సాహంతో ఒక వైపు కుటుంబ బాధ్యతలు మరోక వైపు చదువుతో పాటు సాహిత్యం పై తన దృష్టిని నిలప గలిగారు. తన భర్త ప్రోత్సాహతోనే ఓ ప్రముఖ రచయిత్రిగా నిలిచారు.

హైమావతిగారు తన కథలలో వైవిద్య భరితమైన కథా వస్తువులను ఎంపిక చేసి మరే రచనలు చేసిన కథ ఇతివృత్తాలోన్ని కేవలం ఊహా జనితాలు కావు మన చుట్టూ ఉన్న సమాజంలో జరిగే చిన్న చిన్న సంఘటన లేదా ప్రతి కుటుంబంలో జరిగే సంఘటనలనే కథా వస్తువలుగా ఎంపిక చేసుకున్నారు. ఆమె సృష్టించిన పాత్రలు కేవలం అవి పాత్రలుగా కనిపించావు. ప్రతి నిత్యం మన చుట్టూ తిరుగుతూ మనల్ని పలకరించే వ్యక్తుల్లా అనిపిస్తాయి. ముఖ్యంగా ప్రతి సగటు మధ్య తరగతి కుటంబాలలో కుటంబ సభ్యుల మధ్య తెలేత్త సమస్యలను ఎంతో చక్కగా ఆద్భుతంగా వివరించింది. రచయిత్రి హైమావతి గారు అంతే కాకుండా భార్యా భర్తల మధ్య గల సంబధాలు వారి మధ్య తెలేత్తే చిన్ని చిన్ని తగాదాలను ఇతివృత్తాలుగా ఎంచుకుని ఎన్నో ఆద్భుతమైన పాత్రలను సృష్టించి సగటు మధ్య తరగతి సమస్యలు వ్యక్తులను ఆకర్షించే విధంగా రచించబడ్డాయి. హైమావతి గారి కథల్లో మాన సంబంధాలను ఆర్థిక సమస్యలను గురించి ఎంతో చక్కగా వివరించింది. ప్రస్తుత సమాజంలో స్త్రీ ఎదుర్కొంటున్న స్త్రీ సమస్యలు వాటి పరిష్కార మార్గాలు చూపించారు. అదే విధంగా మధ్య తరగతి కుటుంబాలలో భార్య భర్తల మధ్య వివాదాలను చాలా చక్కగా వివరించింది.

భార్య భర్త ఇద్దరు వ్యక్తులు ఒక ఆడ, మగల మధ్య పెళ్ళి అనే బంధంతో ఒక్కటవుతారు. ఒకరిని ఒకరు అర్థం చేసుకొని ఒకరి అభిప్రాయాలను మరోకరు గౌరవిస్తూ అన్యోన్యంగా, అప్యాయంగా కలిసి మెలసి జీవించాలి. ప్రేమ, అనురాగంతో ఆదర్శదంపతులుగా జీవించాలి. సంసారంలో చిన్న చిన్న మనస్పర్థాలు వస్తూ ఉంటాయి. కాని భార్య భర్తలలో ఎవరో ఒకరు సర్దుకుని పోవాలి అంతే కాని పగలు, పట్టింపులతో సంసారంను నాశనం చేసుకోవడం సమంజసంకాదని రచయిత అభిప్రాయం "ఎంత ఎంత ఎడమైతే అంత తీపి కలయికా.." కథలో శరత్ అతని భార్య ఇద్దరూ ఇష్టపడి ప్రేమించి పెద్దలను ఎదిరించి పెళ్ళి చేసుకున్నారు. భార్య భర్తలు ఎంతో అన్యోన్యంగా ఉన్నరు. ఒకరి పట్ల ఒకరు ప్రేమాను రాగంతో కలిసిమెలసి ఉన్నారు. కాని కావ్య స్నేహితురాలు కీర్తి, శరత్ స్నేహితుడు వినోద్‌ల పెళ్ళి మధ్య బేధాభి ప్రాయాలు వచ్చాయి. కీర్తి పెళ్ళికి వెళ్ళాలని కావ్య.. వినోద్ పెళ్ళికి శరత్ ఇద్దరూ పంతాలకు పోయి వారి సంసారంలో బేధాభిప్రాయాలు వచ్చాయి. ఆ సంధర్భంతో శరత్ తన భార్య కావ్య పట్ల అమానుషంగా ప్రవర్తించాడు. క్షణిక ఆవేశాలతో తన భార్యను దూరం చేసుకున్నాడు. తరువాత తన భార్య పట్ల తను ప్రవర్తించిన తీరుకు సిగ్గుపడ్డాడు. తను చేసిన తప్పును తెలుసుకోని పశ్చాతాపడ్డాడు. భార్య దగ్గరకు వెళ్ళి క్షమాపణ చెప్పుకొని తన భార్యను హక్కున చేర్చుకున్నాడు. సమాజంలో భార్యభర్తల మధ్య వివాదాలు సహజం వాటిని గుర్తించి సర్దుకుపోవడమే గోప్పదని రచయిత తన అభిప్రాయం శరత్ పాత్ర ద్వార వ్యక్తపర్చడం జరిగింది.

వివాహం స్వర్గంలో నిర్ణయించబడతాయని పెద్దల మాట. ఆదర్శ వివాహం, ఆదర్శ దంపతులు అంటే కేవలం అందం, ఐశ్వరం, చదువు కేవలం ఇవే ముఖ్యం కాదు. అందం, అణుకువ, సంస్కృతి సాంప్రదాయాలు కూడా చాలా ప్రధానమైనవి. ప్రొఫెసర్ భరద్వాజ్ గోప్ప గోప్ప చదువులు చదివి భాద్యత గల గోప్ప స్థాయిలో

ఉన్నాడు. (తాడోకరుండిన-అదే భాగ్యం) కాని తన తండ్రి, తనకు తన స్థాయికి తగ్గా అమ్మాయితో పెళ్ళి చేయ్యలేదని ఎంతో కుమిలిపోయాడు. తనకు 'లలిత'ను పెళ్ళి చేసుకోవడం ఇష్టలేదు. ఇష్టలేకుండా పెళ్ళి చేసుకున్నాడు. తల్లీదండ్రులు మాటను కాదనలేకపోయాడు. లలిత పెద్ద పెద్ద చదువులు చదవక పోయిన లోకజ్ఞానంతో పాటు సంస్కృతి,సాంప్రదాయాలు తెలిసిన అమ్మాయి. భర్త పిల్లల పట్ల ఎంతో బాధ్యతగా లలిత తన పిల్లలను తన భర్త భరద్వాజ్ కన్న ఇంకా ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దిందా. తన భార్య లలిత కృషి పట్టుద లను చూసి ఆశ్చర్యపోయాడు ప్రొఫెసర్ తన భార్య పట్ల తాను ప్రవర్తించిన తీరుకు సిగ్గుపడ్డాడు. తన భార్యకు చదువు అంతగా లేక పోయిన ధృడమైన తన సంకల్పానికి శిరస్సు వంచి సమస్కరించి ఆమెకు తన హృదయంలో స్థానం కల్పించాడు. ఆమెను విడిచి ఒక్కక్షణం కూడా ఉండలేని స్థితికి వచ్చాడు ప్రొఫెసర్ భరధ్వాజ్.

ఆనంద్ వసంత (ప్రేమించు.. ప్రేమకై)అనే అన్యోన్య దాంపత్యం ఇద్దరూ ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. చదువు సంస్కారం సంప్రదాయాలు గలకుంటుదాం. ఉన్నత విద్యావంతులు గౌరవ ప్రధమైన ఉద్యోగం వారి అన్యోన్య దాంపత్యానికి గుర్తుగా ఇద్దరు పిల్లలు వారిది చాలా ముచ్చటైన సంసారం ఇద్దరూ ఆవేశపరులే.. ఇద్దరిలోను ఆహం ఎక్కువ ప్రతి చిన్న విషయానికి పోట్లాడు కోవడం. నువ్వేంత.. అంటే నువ్వేంత.. అనే స్థాయికి వెళ్ళిపోతుంది వారిగర్వం. ఇద్దరూ తరచూ పోట్లాడుకోవడం ఆ ఇంట్లో పరిపాటి, ఒకరోజు ఆనంద్ వసంతపై చేయిచేసుకున్నాడు. వసంత పిల్లల్ని తీసుకుని తన పుట్టింటికి వెళ్ళింది. అలాంటి పరిస్థితులలో వీరి సంసారాన్ని బాగా గమనిస్తున్న ఆనంద్ తండ్రి జగన్నాధం తనకోడిక్కి సంసారం తన బాధ్యాతలను చక్కగా వివరించి తన తప్పులు తాను తెలుసుకునే విధంగా నచ్చ చెప్పాడు. తాను చేసిన తప్పులకు పశ్చాతాపంపడి తన సంసారాన్ని చక్కదిద్దుకునాడు. భార్య విలువను తెలుసుకుని అమెను మనసారా ప్రేమించాడు.

కుటుంబంలో భర్త ఎంతో బాధ్యతతో మెలగాలి. కుటుంబంలో ఓ నిర్ణయం తీసుకునే మందు బాగా అలోచించి మంచి నిర్ణయాలు తీసుకోవాలి. ఇంట్లో భార్య నిర్ణయాలకు కూడా విలువ ఇవ్వాలి. కాని సుధాకర్ తన కోడుకు నిఖిల్ చదువు విషయంలో చాలా తొందరపాటు నిర్ణయాలు తీసుకున్నడం వల్ల వారి సంసారంలో ఎన్నో సమస్యల తెలేత్తాయి. కోడుకు నిఖిల్ చదువులో అంత తెలివైన విధ్యార్ధి కాదు. కాని అతనిని కార్పోరేట్ కాలేజిలో చెర్పించాడు. లక్షలకు లక్షలు ఫీజులు కట్టాను. నువ్వు డాక్టర్ అవ్వాలని చిన్న పిల్ల వాడికి నరకం చూపిస్తున్నాడు భార్య వసుంధర ఎంత నచ్చ చెప్పిన ఆమె మాటలను గౌరవించకపోగా ఆమెను చాలా హీనంగా మాట్లాడం అవసరమైతే కోట్టడం ఆ ఇంటా ఒక దిన చర్యగా మారింది. ఇటు భార్యకు ఇటు కోడుకి నరకం చూపిస్తు న్నాడు సుధాకర్. ప్రతి రోజు కోడుకు బాధచూడలేక వసుంధర భర్తతో గోడవ పడుతూనే వుంది. చివరకు ఆ ఇల్లు ఒక నరక కూపంలా మారిపోయింది. చదువు వత్తిడి తట్టుకోలేక కోడుక నిఖిల్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ సంఘటనతో సుధాకర్ కళ్ళు తెరుచుకున్నాయి.

పెబ్బిలి హైమావతిగారు ఇలాంటి అతి చిన్న చిన్న సంఘటనలనే ఇతి వృత్తాలుగా స్వీకరించి ప్రతి సంసారంలో భార్య భర్తల మధ్య సమస్యలు వాటికి మంచి పరిషార మార్గాలు చూపించారు. ప్రస్తుత సమాజంలో ప్రతి కుటుంబంలో చిన్న చిన్న తగాదాలు సర్వ సాధారణ చిన్న చిన్న సమస్యల కోసం నూరేళ్ల జీవితను చేజేతులా నాశనం చేసుకోకూడదని రచయిత ఉద్దేశం. భార్య భర్తరిద్దరూ ఒకరి పట్ల ఒకరు గౌరవంతో పాటు సర్ధుకపోమే మనస్తత్వం ఉండాలి. కోపాలకు, పంతాలు పట్టింపులకు పోతే కుటుంబాలు ముందుకు సాగవు ప్రతి నిత్యం సంసారం నరకంలా ఉంటుంది. కావున భార్య భర్తలు అన్యోన్యంగా తన సంసారాన్ని మూడుపూలు ఆరు కాయలుగా చేసుకోవాల్సిన బాధ్యత భార్యభర్తలదే అని రచయిత ఈ సమాజానికి తెలియ పరుస్తున్నారు.

ఆధార గ్రంథాలు :

1. కథానిక సాహిత్య స్వభావాలు - పోరంకి దక్షిణామూర్తి
2. తెలుగు సాహిత్య చరిత్ర - ద్వా.న.శాస్త్రి
3. తెలుగు సాహిత్య చరిత్ర - ప్రొ.వెలమల సిమ్మన్న
4. కథా వాఙ్మయము - పొరంకి దక్షిణామూర్తి
5. ఎంత ఎంత ఎడమైతే.. అంత తీపి కలియిక - పెబ్బిలి హైమావతి
6. తోడోకరుండిన అదే భాగ్యము - పెబ్బిలి హైమావతి
7. ప్రేమించు-ప్రేమకై - పెబ్బిలి హైమావతి
8. ఆశల ఆరాటం - పెబ్బిలి హైమావతి

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 4(1), April 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఆవుల సాంబశివరావు - నవభావన

- రుత్తల శ్రీధర్, పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ, కాశీ హిందూ విశ్వవిద్యాలయం, వారణాశి, ఉత్తర ప్రదేశ్.

న్యాయశాస్త్రం చదివి తెలుగు భాషా సాహిత్యాలకు విశేషమైన సేవలతో పాటు గొప్ప రచనలు అందించిన న్యాయవాదులు, న్యాయమూర్తులు, తెలుగు నేలపై కొద్ది మంది ప్రముఖులు కలరు. వారిలో న్యాయమూర్తిగా సమాజంతో పాటు శాస్త్రానికి, శాస్త్రంతో పాటు సాహిత్యాన్ని అభిరుచిగా కలిగిన ప్రముఖ న్యాయమూర్తి జస్టిస్ ఆవులసాంబశివరావుగారు ఒకరు.

మానవ జీవితానికి సంబంధించిన అన్ని రంగాలలో వాస్తవిక జగత్తు ప్రతిబింబిస్తుంది. తద్భిన్నమైనది సాహిత్యంగా నిలువజాలదు. న్యాయశాస్త్రానికి, దాని అమలుకు, న్యాయపరిపాలనకు, న్యాయమూర్తులు కాని, న్యాయవేత్తలు కాని, వాస్తవిక జగత్తుకు దూరంగా వుండలేరు. వాస్తవిక జగత్తుకు సంబంధించిన సాహిత్యంతో సంపర్కం వుంటే న్యాయశాస్త్రానికి నిండు తనం వస్తుంది. ఉదాహరణకు సెక్స్ సమస్యలకు సంభందించినలైంగిక నేరాన్నే తీసుకుందాం. మోపాసాను, గూడిపాటి వెంకటచలాన్ని చదివితే న్యాయమూర్తుల దృక్పథం వాస్తవానికి దగ్గరగా ఉంటుంది. నిందితుడిని అర్థం చేసుకోవడానికి ఉపకరిస్తుంది. మంచి న్యాయవేత్త కావడానికి ఉపకరిస్తుంది." విప్లవకవి జ్వాలాముఖి జరిపిన ఇంటర్వ్యూలో ఆవులసాంబశివరావుగారి మాట ఇది.

బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన ఆవుల సాంబశివరావు గారు గుంటూరు జిల్లా మూల్పూరులో 16-03-1917లో ఆవులబాపమ్మ, ఆదియ్య దంపతులకు జన్మించారు. సాంబశివరావుగారు తొలినాళ్లలో సమాజంలో ఉన్న బానిసత్వం, పేదరికం, వెనుక బాటుతనం, మూఢ నమ్మకాలు ఇటువంటి ఆచారాలు ప్రజలలో తొలిగి పోవాలంటే కమ్యూనిస్టుభావజాలమే సారణ్యమని భావించి, యమ్. ఎన్. రాయ్, స్ఫూర్తితో నవ్యమానవ వాదాన్ని అవలంభించారు. "పాలేర్ల తో పాటు తననీ కూర్చోబెట్టి అన్నం పెట్టిన తల్లి మంచి మానవతావాది" అని వీరు అన్నారు.

గాంధేయుడిగా ఆరంభమైన ఆవులసాంబశివరావు గారు బుద్ధుడి విశ్వప్రేమ, త్రిపురనేని వారి హేతువాద భావాలు, వీరు ఆలోచనలకు పునాదులు అయ్యాయి. అఖిలభారత మానవవాద సంఘ అధ్యక్షుడుగా భారత హేతువాద సంఘకార్యదర్శిగా ఇండియన్ రేషనలిస్ట్ పత్రికా సంపాదకుడిగా పని చేశారు. స్టడీక్యాంపుల్లో ఉపన్యాసాలిచ్చారు. మానవవాద తత్వంపై వ్యాసాలు వ్రాశారు. వీరికి సాహిత్య అభిలాష ఎక్కువ. వీరి రచనలు: త్రిపురనేనిరామస్వామి పునరుజ్జీవనపథం, యుగ పురుషుడు కందుకూరి వీరేశలింగం, నవభావన, వీరేశ లింగం (సవనీర్), గోపీచంద్ (సవనీర్), నాటకాలు, వ్యాసాలు, ప్రజలు-రాజ్యాంగం, మనిషి కథ, టేకింగ్ రూరల్ ఇండియా ఇన్ టు ది 21 సెంచరి, నీడెడ్ ఎ కల్చరల్ రివల్యూషన్, వంటి రచనలు చేశారు.

నవభావన :

ఇది ఆవులసాంబశివరావుగారి రచన. అయితే ఇది ఒక (ఉపన్యాస వ్యాస సంపుటి.) ఈ పుస్తకానికి సంపాదకులు "వెలువోలు బసవపున్నయ్య" గారు. ఈపుస్తకం మొదట 1988వ సంవత్సరంలో వెలువరించారు. ఈ సంపుటిని సాంబశివరావుగారి మాతృమూర్తి అయిన 'ఆవుల బాపమ్మ' గారికి అంకితం చేయబడింది. ఈ పుస్తకం గురించి బసవ పున్నయ్య గారు ఇది "లోకాయుక్త ఆవుల సాంబశివరావు గారి అప్రకటిత ప్రకటిత ఉపన్యాస" సంపుటిగా వారి మాటల్లో ఒక చోట తెలియపరిచారు. అయితే ఆవులసాంబశివరావుగారు 'లోపలికి వెళ్లేముందు' అనే ముందుమాటలో ఈ క్రింది విధంగా పేర్కొన్నారు.

ఇందులోనివి చాలా వరకు ఈనాటివి కావు. చాలా కాలం నాటివి. ఎక్కువ వ్యాసాలు ఉపన్యాసాలు నేను న్యాయమూర్తిని కాకపూర్వం రాసినవి. పరిణితి చెందుతున్న ఆనాటి నా ఆలోచనలకు అద్దం పడతాయి. ఇవీ, మరి కొన్నిను. ఆరోజుల్లో ఉండే ప్రజాజీవితానికి సమస్యలకు నేను స్పందించిన రీతిని సూచిస్తాయి. ఆ అభిప్రాయాన్ని మారకుండా నాలో అలాగేగూడు కట్టుకొని లేవు. నా పరిణితిని అనుసరించి నాలోని ఆలోచన వీచికలు కూడా మారుతూ వచ్చాయి, మారుతున్నాయి.

అయితే సుమారు రెండు దశాబ్దాలకు పూర్వం ఉన్న దేశపరిస్థితిని జిజ్ఞాస గల ఒక పౌరుడు ఎలా ఆలోకనం చేశాడో చెబుతుంది. ఈ చిన్న వ్యాస సంకలనం. ఎందరో అడిగి బలవంత పెడితే తప్ప కాగితం మీద కలం పెట్టే అలవాటు లేదు నాకు, అలా ఎందరో మిత్రులు నా చేత రాయించినవీ, మాట్లాడినవి ఈ వ్యాసాలు, ఉపన్యాసాలు....'' అని తెలియచేశారు.

ఈ సంపుటిలో ఉన్న వ్యాస శీర్షికలు 1. పొరిగింటి పుల్లకూర (ఆగస్టు1971) 2. సాంస్కృతిక పునరుజ్జీవనం (మార్చి1978) 3. తెలుదనానికి తెగులు (ఫిబ్రవరి1965) 4. ఆంధ్రప్రదేశ్ పై ఎందుకీ శీతకన్ను (ఏప్రిల్1965) 5. విజ్ఞాన శాస్త్రం నాగరిక సమాజము (అక్టోబర్1973) 6. జీవ వాహిని శారద (అక్టోబర్ 19 76) 7. నేటి సినిమాలు స్థాయి8. నా డైరీ నుంచి (జూలై1965) 9. ఆంధ్రులారా ఆత్మగౌరవం కాపాడుకోండి (1959) 10. ఎక్కడికి పోతుందీ వర్ణనమాజం (జూన్1962) 11. కులం-కుటుంబం - ఆస్థి - వ్యవస్థలు (1960) 12. కట్టలుతెగిన జీవ వాహిని (అక్టోబర్1962) 13. ఈ దుస్థితికి కారకులు లెవరు (నవంబర్1963) 14. మనసుంటే మార్గాలు అనేకం (1959) 15. దేశరక్షణలో పౌరుల పాత్ర (1965) 16. ప్రజాస్వామ్యానికి ప్రత్యామ్నాయం (అక్టోబర్1962) 17. సహకార వ్యవసాయమా (నవంబర్ 1964) 18. స్థానిక సంస్థల్లో కూడా పార్టీలేనా 1962. 19. పోటీ లేని పంచాయితీలు (మార్చి1960) 20. బహుముఖ ప్రజ్ఞానిధి శ్రీ ఆవులసాంబశివరావు (ఏప్రల్1973).

తెలుగుభాష గురించి, తెలుగుప్రాంతంలో కొద్దిమందిపెద్దలు భాషాభిమానులు భాషోపాధ్యాయులందరూ నేడు గట్టిగా నిలబడి తెలుగుని అభివృద్ధి గావించడంలో కృషి చేస్తూన్నారు. నేటి సామజిక పరిస్థితుల్లో తెలుగుస్వరం తక్కువైయింది. ఈ విషయం పై అందరూ ఆలోచిస్తూనే ఉన్నారు. అయితే తెలుగురచనాప్రవంతిలో పెద్ద పెద్ద గ్రంథాలు రాక పోయినప్పటికీ భాష కవితా రూపంలో ప్రసార మాధ్యామాల్లో విరివిగా కొత్తకొత్తవి చక్కర్లు కొడుతూనే ఉన్నాయి. అయితే ఆనాడు మనం సంస్కృతాన్ని, తరువాత ఇంగ్లీషుని, ఆ తరువాత హిందీని మనం గౌరవించాం. కానీ స్వభాషని చిన్నచూపు చూశాం, అనే విషయాన్ని తెలుపుతూ సాంబశివరావుగారు ఈ విధంగా 3''ముందుగా మన సాహిత్యంలోని ఆణిపూసల లాంటి రచనలు ఇతర భాషలలోకి, ముఖ్యంగా హిందీ, ఇంగ్లీషు భాషలలోకి తర్జుమా కావాలి. మన భాషలోని ప్రత్యేకతలు సాహిత్యంలోని విలువలు వివరించే రచనలు ఇతర భాషలలో రావాలి. మన రచయితలను గురించి, మన చరిత్ర, సంస్కృతిని గురించి, మన ప్రముఖులను గురించి ఇతర భాషలలో వ్రాయాలి. అట్లా వ్రాయగలిగిన వారు వ్రాయనిచ్చగించే వారు చాలా మంది ఉన్నారు. అయితే అందుకు అనువైన అవకాశం, ప్రోత్సాహం లభించని కారణాన ఈ ఉద్యమం పెద్దగా పుంజుకోలేదు. కేంద్ర ప్రభుత్వం, కేంద్రసాహిత్య అకాడెమీ ఈ కృషిలో సహకరిస్తున్నవి. అయితే ఆంధ్ర సంస్కృతికి భారత విజ్ఞాన రంగంలో సముచితమైన స్థానము గుర్తింపు రావడానికి బృహత్తర ప్రయత్నం కొనసాగవలసి ఉంది. అందుకు ప్రధానంగా తెలుగుప్రజలు, వారి రాష్ట్రప్రభుత్వం, వారి సంస్థలే సంకల్పించాలి. ఒకరి సంస్కృతి మరోకరు అవగాహన చేసుకొన్ననాడు పరస్పర గౌరవం ఏర్పడు తుంది. సుహృద్భావం నెలకొంటుంది. దేశసమైక్యతకు మనుగడకు పుష్టిని ప్రసాదిస్తుంది.3 అంటూ అభిప్రాయ పడ్డారు.

మానవుడి ఆలోచనాభివృద్ధి వల్లనే ప్రపంచంలో ఎన్నో ఆవిష్కరణలు జరిగాయి. అయితే నేడు వైజ్ఞానికంగా అన్ని దేశాలు పరుగులు పెడుతూనే ఉన్నాయి, కాని చాలా మందిలో మరియు సామాన్య ప్రజల్లో శాస్త్రీయదృక్పథం కనబడదు. ఇప్పుడే శాస్త్రీయదృక్పథానికి అలవాటు పడుతున్నారు. గ్రామాలల్లో మరియు కొన్ని పట్టణాలలో అసాంఘిక కార్యాలకి పాల్పడటం మరియు మూఢ నమ్మకాలను విశ్వసించడం, వంటివి నేటికీ వార్తలు వస్తూనే ఉన్నాయి. ఇటు వంటి ప్రదేశాలలో మార్పు చాలా అవసరం. అలాగే విజ్ఞానరంగం అభివృద్ధి చెందడం వలన మనిషి సౌకర్యాలు అందిపుచ్చుకున్నాడు. అయినా దేశంలో పేదరికం తగ్గడంలేదు. కొన్ని సందర్భాలలో ఆకలి చావులు చూస్తూనే ఉన్నాము. వీటి బాధను తీర్చాలి అంటే వైజ్ఞానికదృక్పథం అవసరం. శాస్త్రీయ విధానాన్ని అవశ్యకతను రచయిత"ఉత్పత్తి - అవసరమైన అన్ని వస్తువుల ఉత్పత్తి - అనేక రెట్లు పెరిగితేనే తప్ప ఆర్తిగొన్న ప్రజాసమూహానికి అవసరాలు సాధ్యం కావు. ఉత్పత్తి అధికంగానే కాక, విరివిగా, బహుళంగా పెరగాలంటే, నేడు లభ్యమవుతున్న శాస్త్రీయవిజ్ఞానాన్ని అన్ని రంగంలలోను వినియోగించుకోక తప్పదు. ఆకలిబాధ తీరాలంటే ఆహారపదార్థాలు ఇబ్బడిముబ్బడిగా ఉత్పత్తి కావాలి. భూమి పెరగదు గదా! పెంచవలసింది, పెంచగలిగింది అందులో నుంచి వచ్చే ఉత్పత్తి మాత్రమే. ఆ పెరుగుదల ఒక్క శాస్త్రీయవిజ్ఞానం ద్వారానే సాధ్యమవుతుంది. ఈ శాస్త్రీయ విజ్ఞానమే నేటి సమాజంలోని నీతిని, న్యాయాన్ని పెంచగలదు. అన్నీ కరువై అనేకమంది అలమటిస్తూ ఉంటే చూసి పట్టిపట్టనట్టు ఊరుకునే తత్వంలో ఏమి నీతి ఉంది? ఏమి న్యాయం ముంది? అందరి అవసరాలు తీరే న్యాయమైన, నీతిబద్ధమైన సమాజం ఏర్పడటానికి శాస్త్రీయవిజ్ఞానం ఎనలేని సాధనం. అట్టి నీతినీ, న్యాయాన్ని గుర్తింపజేసేది కూడా శాస్త్రీయదృక్పథమే. అందుకనే సంఘానికి శాస్త్రం అందించే ఆలోచనాసరళి, విజ్ఞానం ప్రాణం వంటిదనడం అతిశయోక్తి కాదు."

"దేశమంటే మట్టికాదోయి, దేశమంటే మనుషులోయి" అన్న గురజాడ మాటలు విశ్వప్రేమకు నిదర్శనం. అయితే దేశానికి ఏమైనా ప్రమాదం సంభవించినప్పుడు పౌరులుగా మన బాధ్యతలు ఏమిటి అనేది ఒకసారి పరికించుకోవాలి. దేశానికి ప్రమాదం అంటే నిన్నమొన్న ఏర్పడిన కోవిడ్, అత్యవసర పరిస్థితి కావచ్చు. లేక ప్రపంచపటంలో ఇప్పుడు జరుగుతున్న రష్యా- ఉక్రెయిన్ దేశాల యుద్ధం లాంటి పరిస్థితి కావచ్చు. ఇటువంటి స్థితి కలిగినప్పుడు "భారత పౌరుల పాత్ర" అన్న శీర్షికతో ఉన్న వ్యాసంలో పౌరులపాత్ర, మరియు రాజ్యాంగ పరిరక్షణ, పౌరుని యొక్క బాధ్యతలు వంటివాటిని చక్కగా వివరిస్తూ... 5"ప్రజాస్వామ్యములో సఫలం కావాలంటే ప్రజల హక్కులు ఎలా చలామణి కావాలో వారి బాధ్యతలు కూడా అలాగే అమలు జరగాలి. తమ హక్కులను కాపాడుకోవడానికి పౌరులు కూడా ఎలా ప్రజాస్వామికవాదులు కాలేరో, తమ బాధ్యతలను విస్మరించే పౌరులు కూడా అలాగే నిజమైన ప్రజాస్వామిక వాదులు కాలేరు.

దేశం ప్రశాంతంగా నడుస్తున్న దినాలలో హక్కుల ప్రాధాన్యత మోడుగా వుంటుంది. అత్యవసర పరిస్థితులలో ప్రజల బాధ్యతలు ప్రాధ్యాన్యతలోకి వస్తాయి. అందుకే దేశాన్ని రక్షించడానికి, పర్యవసానంగా సాయుధ సేనల బాధ్యతలు గుర్తించిన పౌరుల దృడ సంకల్పం ఎక్కువ అవసరమని ప్రజలు గుర్తించాలి. ఎలా నిర్వర్తించాలి అని ప్రతి పౌరుడూ ఆలోచించాలి."

ఈ విధంగా వివిధ ఉపన్యాస వ్యాసాలలోని సారం వీరి బహుముఖ ప్రజ్ఞనికి అద్దం పడుతుంది. అవుల సాంబశివరావు గారు అవసరమైతే తప్ప ఆంగ్లంలో మాట్లాడే వారు కాదు. లోకాయుక్తగా వీరు తెలుగులో అందుకున్న ఫిర్యాదులకు తెలుగులోనేతీర్పులు చెప్పే విధానం ప్రవేశపెట్టారు. ఎన్.టి.రామారావుగారు ముఖ్య మంత్రి అయ్యాక తెలుగు భాషాసాహిత్యాలు, కళలు, చారిత్రక వికాసానికి ప్రత్యేకంగా ఒక విశ్వవిద్యాలయం (తెలుగు విశ్వవిద్యాలయం) ఏర్పటు వెనుక వీరి కృషి

మరువలేనిది. వీరు ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ గా మరియు అనేక ఉన్నత పదవులలో వారి సేవలందించారు. వీరు తెలుగు విద్యార్థి పత్రికలో రెండు దశాబ్దాలకు పైగా శీర్షికను కొనసాగించారు. తెలుగు విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ఆవుల మంజులత గారు సాంబశివరావుగారి కుమార్తె. ఆవుల సాంబశివరావు గారికి 88 సంవత్సరాలవయస్సులో 2003 జూలై 27న హైదరాబాద్లో కన్నుమూశారు.

ఉపయుక్త గ్రంథ సూచి :

1. నవభావన (ఉపన్యాస వ్యాస సంపుటి) సంపాదకులు -వెలువోలు బసవపున్నయ్య- రచయిత-ఆవుల సాంబశివరావు.
2. 20వ శతాబ్ది తెలుగు వెలుగులు- రెండవ భాగం- గౌరవ సంపాదకులు- ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం, సంపాదకులు - డాక్టర్. వెలాగ వెంకటప్పయ్య, డాక్టర్. ఎం.ఎల్. నరసింహారావు, పోట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణ- మే-2005.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 4(1), April 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

"అలనాటి రాయలసీమ రత్నాలు – ఒక అవలోకనం"

– డా॥ డి. సతీదేవుడు, చరిత్ర ఉపన్యాసకులు, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల (ఎ), అనంతపురము

''రాజాకాలస్య కారణం'' అని విక్రమోర్వశీయ నాటకంలో మహాకవి కాళిదాసు వచించినటుల శ్రీకృష్ణదేవ రాయల కాలంలో మన రాయలసీమ రత్నాలసీమగా విరాజిల్లెననుట జగద్విదిమే. కాని కాలక్రమమున వర్షా భావముతో కఱువు కాటకములకు గురియై ఈ సీమ రాళ్ళసీమగా దోపించెడిని. రాళ్ళలోనే రత్నాలు గలవు. కాలచక్ర పరిభ్రమణముతో మార్పులు కలిగినటుల భాగ్యచక్ర భ్రమణముతో దేశ పరిస్థితులు క్రిందు మీదులగుచుండును.

అష్టైశ్వర్యములతో తులతూగుచూ, అనదృశ వైభవములో, ఆంధ్ర కర్ణాటక భాషావేత్తలతో, సునిశిత మేధావంతులైన తిమ్మరుసాది మంత్రివర్యులతో, రామరాజాదియోధులతో దిగంత విశ్రాంతిగాంచి రాయల సీమ మహాలక్ష్మి, రిపుల దండయాత్ర పరంపరంలతో విజయనగర సామ్రాజ్య పతనముతో ''కర్ణాటకావని, కటికలపాలైపోయితే శెలవిమ్ము పోయివత్తు'' నని ఆ దేవత రాయలసీమ బాసినిష్క్రమించెను. కాని ఆనాటి మహోన్నత దివ్య సౌధరాజములు, కళాఖండములు, ఉన్నత భావములతో వైశిష్ట్యమునొందిన కావ్య ప్రబంధ రాజములు, అక్షయ ధాన్యాగారములుగా మార్చిన తటాకములు, నీటి కాలువలు, ఈ సీమ గత వైభవమును జాటు మణి దీపికలుగా వెలరారుచున్నవి.

నాటి రాయలసీమ రతనాలు :

భరత ఖండమునేగాక, ఖండ ఖండాతరములందు తర్కవేదాంతోపన్యాసకులుగా, భారతీయ తత్త్వవేత్తగా ప్రఖ్యాతిగాంచి, భారత రాష్ట్రపతి పదవిని అలంకరించిన స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ పండితులు; హూణాంధ్ర భాషలలో సమాన పాండిత్యము గడించి, శాసనసభ్యులై వివిధ ఉన్నత పదవులనధిష్ఠించి, చివరకు ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌గా పనిచేసి, కీర్తిశేషులైన కట్టమంచి రామలింగారెడ్డిగారు; బారిష్టరు పరీక్ష లోనుత్తీర్ణులై, స్వాతంత్ర్యయోధులై, ఉమ్మడి చెన్న రాష్ట్రములోను, ఆంధ్ర రాష్ట్రములోను పెక్కుసార్లు మంత్రి పదవులనధిష్ఠించి, పరిపాలనాదక్షులుగా పేరొందిన శ్రీ కడప కోటిరెడ్డిగారు వారి సతీమణి రామసుబ్బమ్మగారలు కడు ప్రశంసనీయులు.

ఆంధ్ర వాల్మీకి రామాయణాది, బహుగ్రంథ రచ యితలై, భాషావిశారదులై, సాహితీ రంగమున ధృవ తారలుగా వెలసిన న్వర్గీయులు వావిలికొలను సుబ్బారావుగారు, బ్రహ్మశ్రీ జనమంచి శేషాద్రిశర్మ గారు, రాజశేఖర శతావధానులు గారు, మరియు కావ్యరచనా వ్యాసంగములో ఉద్ధండులు గడియారం వేంకట శేషశాస్త్రులు, పుట్టపర్తి నారాయణాచార్యులు, కల్లూరు యజమాన వెంకట నారాయణరావు గారు పేర్కొనదగిన వారలు. తరిగొండ వెంకమాంబ, శ్రీమతి పుట్టపర్తి కనకమ్మ, శ్రీమతి గంటి కృష్ణవేణమ్మ సుప్రసిద్ధమైన కవయిత్రులు.

''సంగీత మపి సాహిత్యం, సరస్వత్యాస్తనద్వయం'' అని సంగీత సాహిత్యములలో సమాన పాండిత్యము గడించి, కళాకోవిదులచే శబాష్ అనిపించుకున్న మహనీయులు రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ, సంధ్యా వందనం శ్రీనివాసరావు ప్రభృతులు. వీరు సుప్రసిద్ధ వాగ్గేయకారులు, ఎంతయో ప్రశంసార్హులు.

ఆంధ్ర సాహిత్యమునందు కొండ పాండిత్యము గడించి, భాషాభిమానుడై, ఆంధ్ర కవి పండితుల కాశ్రయ మిచ్చి నత్కరించి, తన స్వగ్రామమైన హిందూ పురముననూ, అనంతపురముననూ, భువన విజయము లను జయప్రదముగా జరిపి, అనేక గ్రంథములకు

కృతిభర్తయై, భారత దాస్య విమోచనార్థము పలుమారు కారాగార వాసమొనర్చి, స్వాతంత్ర్యానంతరము శాసన సభ్యుడై, ప్రజాసేవ సల్పిన ధన్యజీవి, కల్లూరు సుబ్బారావు గారు. లేపాక్షి కళాఖండములను వెలుగుకు తెచ్చిన కీర్తి వీరికే దక్కినది. పండితుడుగా, పౌరాణికుడుగా, వక్తగా, రచయితగా ప్రఖ్యాతి గాంచుటేగాక స్వాతంత్ర్య సమరమున జైళ్ళకేగి నష్టములకు గురియై తరువాత శాసనసభ్యులై దేశ సేవ యొనర్చిన వ్యక్తి పప్పూరు రామాచార్యులు. ఈ శ్రేణికి చెందినవారే కలచవీడు వెంకటరమణాచార్యుల వారు. ఈ సీమకు విశేషించి అనంతపుర మండలమునకు సేవజేసిన మహనీయులు స్వర్గీయులు ఆదిమూర్తి రావుగారు, అమిలినేని కొండప్పగారు, బారిష్టర్ బయపరెడ్డిగార్లు.

శ్రీ కల్లూరు సుబ్బారావు గారిని రాజకీయ గురువుగా, శ్రీ పప్పూరు రామాచార్యులను విద్యాగురువుగా జేసికొని, స్వాతంత్ర్యసమరమున పాల్గొని కారాగార వాసమొనర్చి, స్వాతంత్ర్యానంతరము శాసనసభ్యులై, మంత్రియై, ముఖ్యమంత్రియై, పార్లమెంటు సభాధ్యక్షుడుగా ఎనలేని కీర్తిగడించి నేడు భారతదేశ రాష్ట్రపతిగా ఏకగ్రీవంగా ఎన్నుకొనబడి, సార్వభౌమ సింహాసనము నలంకరించి యున్న డాక్టర్ నీలం సంజీవరెడ్డి గారు ఈ సీమలోని ఇల్లూరు గ్రామము వారు. అట్టి వారు ఈ కళాశాల విద్యార్థి అగుట మన సీమ భాగ్యమనదగును.

రాయలసీమ రాజకీయవేత్తలలో చెప్పుకోదగిన వారు శ్రీ కె.వి. వేమారెడ్డిగారు. ఈయన చాలాకాలం శాసన సభ్యునిగా, కొంతకాలం ఆంధ్రప్రదేశ్ విధానసభ అధ్యక్షుడిగా (రాజ్యముఎవతీ) ఆంధ్రప్రదేశ్‌కు, ప్రత్యేకించి రాయలసీమకు సేవజేసిన నిస్వార్థ ప్రజానాయకుడు. నిరాడంబరంగా, నిజాయితీతో, వ్యక్తిత్వము నిలుపుకొని ప్రజాసేవ చేసిన నాయకుడు. అట్టి వారిలో ఈయన అగ్రగణ్యుడు.

చక్కని పాండిత్యముగల వ్యక్తగా పేరొంది, శాసన సభ్యుడై, ముఖ్యమంత్రియై, కేంద్రమంత్రిగా పరిపాలనా దక్షుడనిపించుకొని, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులై దేశ సేవజేసిన స్వర్గీయ శ్రీ దామోదరం సంజీవయ్యగారు కర్నూలు వారు చిరస్మరణీయులు.

ప్రజల నవచైతన్యమునకు కారకులు, పత్రికా రచయితలు. అట్టి వారిలో ఈ సీమకు చెందిన విద్వాన్ విశ్వం, తిరుమల రామచంద్రగారలు ముఖ్యులు.

నాటక రంగమున మహానటులని పేరొందుటేగాక, అనేక నాటకములను రచించి, ఆంధ్ర నాటక పితా మహుడని బిరుదుగాంచిన స్వర్గీయ ధర్మవరం కృష్ణమా చార్యులు, వారి మేనల్లుడు, నాటక కళాప్రపూర్ణ (తాడిపత్రి) బళ్ళారి రాఘవాచార్యులు, నాటకకర్త కోలా చలం శ్రీనివాసరావుగారలు, రాయలసీమ వాసులగుట మనకు గర్వకారణము. నటుడుగా, నాటకకర్తగా, కవిగా, విద్యార్థి దశయందే పేరు ప్రతిష్ఠలార్జించి, పార్లమెంటు సభ్యుడుగా హిందూ దేవాదాయ కమిషనరుగా, జీర్ణదేవాల యోద్ధారకుడుగా ఆంధ్రదేశమునకు అమూల్య సేవజేసి, ఆంధ్ర విశ్వవిద్యాలయము వారిచే "కళాప్రపూర్ణ" బిరుదు ప్రదానము పొందిన శ్రీ పైడి లక్ష్మయ్యగారు రాయలసీమ రత్నహారములో మణిపూసవంటి వారు.

నాటక రంగమునందును, చలనచిత్రములందును, సంగీత, నటనా, దర్శక కళానైపుణ్యమున ఖ్యాతిగాంచిన పద్మశ్రీ చిత్తూరు వి.నాగయ్య గారిని ఎరుగని వారుండరు. ప్రముఖ హాస్యనటులైన పద్మనాభంగారు ఈ సీమవాసులే. అటులనే శ్రీమతి కన్నాంబ, శ్రీమతి శాంతకుమారి మున్నగువారు ప్రఖ్యాత నటీమణులు. శ్రీ వి.ఎన్.రెడ్డి, శ్రీ కె.వి.రెడ్డి, శ్రీ బి.హెచ్.విజయరావు గారలు నటులేగాక, చలన చిత్రరంగమున, నిర్మాతలుగా, దర్శకులుగా ఎనలేని సేవజేసినవారు.

ఆంగ్ల పరిపాలనలో ఐ.సి.ఎన్. పరీక్షలో ఉత్తీర్ణుడై ఆంధ్రప్రదేశ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి విరమించిన శ్రీ ఓ.పుల్లారెడ్డిగారు, నాటి ప్రధాన కార్యదర్శి ఐ.జె. నాయుడు గారు, పోలీసు శాఖలో ఉన్నతాధికారి శ్రీ కె.రామచంద్రారెడ్డిగారు, మాజీ డి.జి.పి. రొద్దం

ప్రభాకరరావు, డి.ఐ.జి. పదవి నుండి విరమించిన శ్రీ వై.రోషన్‌సాబు గారలు ఈ ప్రాంతమువారే. ఐ.ఎ.ఎస్. ఉద్యోగులై, జిల్లా కలెక్టరులుగా పనిజేసిన, స్వర్గీయులు జి.రామిరెడ్డి, పిచ్చిరెడ్డి, బి.జూగప్పగారలు మరియు నేటికీ వదవీ విరమణజేసి ప్రజాసేవ చేయుచున్న శ్రీ యాగంటి గారలు, యువకులుగా యుత్సాహముగా, కార్యదీక్షాపరులుగా ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లై ప్రతిభావంతులు విద్యాధికులు, పరిపాలనదక్షులనిపించుకొని దేశ సేవ చేయుచున్న వారిలో నేడు రాష్ట్రపతి కార్యదర్శిగానున్న శ్రీ పి.ఎల్.సంజీవరెడ్డి, శ్రీ కె.జయభారతరెడ్డి, శ్రీ వై.వేణు గోపాల్‌రెడ్డి, శ్రీ కె.ఓబయ్య, శ్రీ జి.కుమారస్వామిరెడ్డి మున్నగు వారు ముఖ్యులు. వీరందరూ రాయలసీమవారే.

ప్రధాన న్యాయమూర్తిగా వుండి పదవీ విరమణ జేసిన శ్రీ కె.ఓబులరెడ్డిగారు, సామర్థ్యముతో విచారణలు జరిపి తీర్పులిచ్చి కీర్తిగన్న శ్రీ చిన్నపరెడ్డిగారు, శ్రీ చల్లా కొండయ్యగారు, శ్రీ పి.సి. రెడ్డిగారు, శ్రీ ఎ.డి.వి. రెడ్డి గారలు రాయలసీమ రత్నాలే.

ప్రముఖ వైద్యులుగా, పేదల పెన్నిధులుగా, ప్రజాసేవ సల్పిన హృద్రోగ నిపుణులు, శ్రీ యు.బ్రహ్మాజీరావు గారు, శ్రీ డాక్టర్ చలపతినాయుడు గారు, కంటి డాక్టర్ శివారెడ్డి గారు మన రాయలసీమలో పుట్టి పెరిగి ఉన్నత ఉద్యోగములు చేసినవారే.

చిత్రలేఖనములో అఖిల భారత ఖ్యాతినార్జించి రాయలసీమలో, ప్రత్యేకించి పెనుకొండ ప్రాంత వైభవమును కళాత్మకముగా చిత్రించిన, అపూర్వ చిత్ర కారుడు శ్రీ సి.ఎన్. వెంకట్రావుగారు మరియు సి.హనుమంతాచార్యులు, నారాయణాచార్యులు ఈ సీమ వారు.

రాయలసీమలో నాటకాభివృద్ధికి అనన్యసామాన్యమైన సేవలు చేసిన రొద్దం సోదరులగు శ్రీ రాజారావుగారు, హనుమంతరావు గారలేగాక, స్వర్గీయ భవాని శంకర్రావు, సత్యభామ పాత్రకు ప్రశంసలందుకొన్న కొండపేట కమాల్‌సాబు తదితరులు ప్రశంసార్హులు.

శాస్త్రరంగమున అపార సేవజేసిన ముఖ్యులు డాక్టర్ సి.ఆర్. రావు డైరెక్టరు, శాటిలైట్ ప్రాజెక్టు, బెంగళూరు, డాక్టర్ యు.ఆర్. రావు డైరెక్టరు ఇండియన్ స్పేస్ రీసర్చి ఆర్గనైజేషన్, బెంగళూరు, డాక్టర్ సర్దేశాయి తిరుమలరావు గారు, ఉరవకొండ వాస్తవ్యులు డాక్టర్ శాంతప్పగారలు, మహామేధావులు. పారిశ్రామిక రంగమునకు వన్నెదెచ్చిన, స్వర్గీయులు, మూలా నారాయణస్వామి, మాచాని సోమప్ప, బేతంచెర్ల శేషారెడ్డిగారలు ముఖ్యులు.

అష్టావధానమునకు ఆంధ్రప్రదేశ్‌లో ఒక విశిష్ట స్థానముండుట మనమెరింగినదే. విశేషించి రాయల సీమలో ఈ అవధాన ప్రక్రియను అత్యంత ప్రతిభతో నిర్వహిస్తున్న వారిలో శ్రీ శతావధాని శ్రీ సి.వి. సుబ్బన్న గారు, శ్రీ నరాల రామిరెడ్డిగారు, దత్తాత్రేయ శర్మగారు, స్వర్గీయ బీరం సుబ్బారెడ్డిగారు, ఆశావాది ప్రకాశరావు గారు ముఖ్యులు. ఇట్టి మహాపురుషులనేకుల అమూల్య సేవలచే రాయలసీమ నేటికిని అభివృద్ధిగాంచుచుండుట సత్యదూరము కాదు.

ముగింపు :

'రాయలసీమ ప్రాంతం అనాదిగా కరువు తాండ విస్తున్నా అది సాంస్కృతిక రంగంలో ప్రతిఫలించ వలసినంతగా ప్రతిఫలించకపోవడం పెద్ద వైరుధ్యం'.

ఆర్థికంగా వెనుకబడినను, మన సీమ సర్వరంగము లందును, నేటికిని ముందంజవేయుచున్నది. కస్తూరి కట్టిన గుడ్డ గదా! ఎంత ప్రాతదియైనను, పూర్వవాసన నెట్లు బాయగలదు? "క్షామములెన్ని వచ్చిన రసజ్ఞత మాత్రము చావలేదు" అని ఒక కవికోకిల గానము చేసినట్లు సమధి కోత్సాహముతో భారత దాస్యశృంఖలా విమోచన ఉద్యమమున పాల్గొని, స్వాతంత్ర్య సమరయోధులై, ప్రశంసలు గాంచిన మాన్యులును, సుకవి పండితులును, సర్వకళాభిజ్ఞులును, షట్శాస్త్ర పారంగతులును, రాజకీయవేత్తలును, న్యాయాధినేతలును, సర్వభంగుల,

ఈ సీమాభివృద్ధికై, సకల రంగములందు నిర్విరామ కృషి చేసినారు, చేయుచున్నారు. ఇలా అన్ని రంగాలలో రాయలసీమ ప్రతిభను నాటి రాయలసీమ రతనాలు చాటుచున్నారు.

ఉపయుక్త గ్రంథాలు :

1) వైతాళికులు - ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
2) తెలుగు వైతాళికులు - ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
3) ప్రతిభమూర్తులు - అక్కిరాజు రమాపతిరావు
4) ఆంధ్రప్రదేశ్ దర్శిని - విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 4(1), April 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

పద కవిత్వం – ఆత్మాశ్రయత్వం

– డా॥ డి.ఉదయకుమారి, అసోసియేట్ ప్రొఫెసర్ - కం డిప్యూటీ డైరెక్టర్, ప్రచురణల కేంద్రం, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

పదకవిత్వం తెలుగు సాహిత్యంలో ఒక ప్రత్యేక శాఖగా పేర్కొనబడింది. ఇందులో శృంగారం, భక్తి, వైరాగ్యం మొదలైన అంశాలతో పాటు తాత్త్విక చింతన ఇతి వృత్తాలుగా నిర్వహింపబడ్డాయి. ఇవన్నీ పదరూపంలో ఉండి, రాగతాళయుక్తంగా పాడుకో వీలయ్యేవిగా ఉంటాయి. శృంగారం, భక్తి, వైరాగ్యం, తాత్త్విక చింతన మొదలైన అంశాలు ఇతివృత్తాలుగా నిర్వహించడినా, వాటి ప్రసక్తి కొద్దిగా మాత్రమే ఉండి, ఆయా అంశాలకు సంబంధించిన పదకర్త మనోగత భావాలు ఇందులో ప్రకటితమై ఉండడంవల్ల పదకవిత్వంలో ఆత్మా శ్రయత్వం చోటుచేసుకుంది. పదకర్త భగవంతునిపై తనకున్న ప్రేమభావాన్ని కానీ, ప్రణయభావాన్ని కానీ భక్తి భావాన్ని గానీ తనపరంగానే భగవంతునికి నివేదించు కొంటాడు. అందువల్ల పద కవిత్వం ఆత్మాశ్రయత్వంగానే సాగిందని చెప్పవచ్చు.

పద కవిత్వంలో ప్రసిద్ధిపొందిన అన్నమయ్య, క్షేత్రయ్యలు ఆత్మాశ్రయ రీతిలోనే శృంగార, వైరాగ్య ప్రతిపాదనలు కావించారు. వేంకటేశుని వర ప్రసాదంతో జన్మించి జీవితమంతా ఆ వెంకటేశ్వరుని సేవలోనే గడపిన అన్నమయ్య సంగీత సాహిత్యాన్ని ఆ స్వామికే అంకితం కావించాడు. అన్నమయ్యకు వేంకటేశ్వరుడు ఆరాధ్యదైవమైనా అరమరలు లేని నెచ్చెలికాదుగా కూడా ధ్వనించినట్లు అన్నమయ్య ఆధ్యాత్మిక, శృంగార సంకీర్తనల ద్వారా తెలుస్తూ ఉంది.

అన్నమయ్య సంకీర్తనల్లో -

'నా పాలిటి ఘన నిదానమవు నీవే నన్ను
నీపాల నించుకొంటి నీవే నీవే
ఒలిసి సన్నేలేదే ఉండవు నీవే, యెందు
దొలగని నిజ బంధుడవు నీవే
పలు సుఖమిచ్చే సంపదవు నీవే, యిట్టే
వెలయ నన్నియును నీవే నీవే"

అనటంలో పరమాత్మనే సర్వస్వంగా భావించి ఉపాసించే తత్త్వం ప్రతిపాదింపబడింది. ఇక్కడ అన్నమయ్య ఆత్మలో ప్రతిబింబించే పరమాత్మ స్వరూపం తనకు సమస్తం అనే తత్వం అన్నమయ్య వ్యక్తిగత భావమై ఆత్మాశ్రయతని కలిగివుంది. ఇలాగే భగవంతుణ్ణి శృంగార పురుషుడుగా భావించి తనను నెచ్చెలిగా భావించుకొన్న సందర్భాల్లో కూడా ఆత్మాశ్రయత్వమే ధ్వనిస్తుంది.

"యింత వలపించు కొంటి విదివో నన్ను
యెంతకెంత నాయాసోదేమీ చెప్పేనయ్యా
కన్నులజూతు నిన్ను కరగుదు మనసులో
సన్నలనే నీ మోవి చవి గొందును"

అని అనడంలో భగవంతునిపైన భక్త్యావేశంతో మధురభక్తి తత్వాన్ని వెల్లడి చేయడం వ్యక్తిగతమైన అభిప్రాయం. ఇక్కడ జీవాత్మ పరమాత్మల మధ్య స్త్రీ పురుషుల సంబంధం భావింపబడి శృంగార భావం ప్రకటితమై ఆత్మాశ్రయత్వాన్ని కలిగివుంది.

త్యాగయ్య కూడా ఈ విధంగా ఆత్మాశ్రయ ధోరణిలో కృతులు రచించి పాడి తరించిన మధుర భక్తుడుగా ప్రసిద్ధి పొందాడు. సారంగపాణి పదములు కూడా ఈ కోవకు చెందిన రచనలే. త్యాగరాజు ఉపనిషత్తుల్లో ప్రతిపాదిత మైన బ్రహ్మస్వరూపాన్ని నాద బ్రహ్మంగా ఉపాసించి తరించాడు. త్యాగరాజు కీర్తనల్లో భక్తుడుగా త్యాగరాజు అనుభవించిన ఆనంద పారవశ్యం, మనోవేదన, పశ్చా త్తాపం మొదలైన భావాలు ప్రదర్శితాలయ్యాయి. భగవంతుని ఎడబాటును క్షణమైనా ఓర్చుకోలేని భక్తుడుగా త్యాగరాజు -

"నీ వాడనే గాన నిఖిలలోక నిదాన
నిముష మోర్వగ గలనా....." అంటూ
"నీవే నన్నెడ జేసితే, నేనెవరితో దెలుపుదునయ్యా
//నీ//

భావ భావ మహాను భావ శ్రీరామచంద్ర
భావ జనక నా భావము దేనియు
కోరిన కోరికలీడేరు ననుచు నిన్ను
ఆరాధించిన నన్ను అరటి బెట్టుట
మేరగాదు నాదు నేర మేమి న
న్నేలు కోర యీ లోకమున నింక"

అని ఇహలోకంలో జీవించే త్యాగరాజు పరలోక వాసియైన శ్రీరామచంద్రునికి తన భావాల్ని నివేదించుకొనేవాడట. ఇహలోకంలో ఎవరైనా తన్ను వేరుచేస్తే భగవంతునితో చెప్పుకోవచ్చు. ఆ భగవంతుడే భక్తుని వేరు చేస్తే ఇక ఎవరు దిక్కంటూ నర్వమూ తనేయైన శ్రీరామచంద్రునికి తన్ను తాను సమర్పించుకొంటూ ఏలుకోవాలని ఆత్మాశ్రయ ధోరణిలో త్యాగయ్య భక్తి భావాలను ప్రదర్శించాడు.

ఇలా పద కవిత్వంలో ఆత్మాశ్రయ కవితారీతి అధికంగా వినిపిస్తూ ఉంది. అయినా పద కవిత్వం అంతా ఆత్మాశ్రయ ధోరణిలో కొనసాగిందని చెప్పడానికి వీలులేదు. పద కవిత్వంలో ఎక్కువ భాగం భగవంతునిపై భక్తునికున్న భక్తిభావాన్ని, శృంగార భావాన్ని అలంబనగా తీసుకొని ప్రకటించడంలో ఆత్మాశ్రయత్వమే నిండివున్నా అక్కడక్కడా వస్త్వాశ్రయ రీతి కూడా ఉంది.

భగవంతుని స్వరూపాన్ని వ్యక్తం చేసేటప్పుడు భక్తుడు భగవంతుని రూపు రేఖా విలాసాలను వర్ణించటం పరిపాటిగా ఉంటుంది. ఇటువంటి సందర్భాల్లో భగవంతునికీ భక్తునికీ మధ్య ఉన్న భక్తి, అనురాగం కాక ఆయన ధరించిన ఆభరణాల్ని, ఆయన వస్తు వాహనాల్ని వర్ణించే తీరు ఆత్మాశ్రయతని కాక వస్త్వాశ్రయతని కలిగిందిగా కొనసాగింది. అంతేకాక భగవంతునితో సంబంధమున్న కథలను గానం చేయడంలోనూ, అతని మహిమల్ని వర్ణించే సందర్భాల్లోను, భగవంతుని అవతారకథల్ని చెప్పేటప్పుడూ వస్త్వాధిక్యమే అధికంగా ఉండి ఆత్మాశ్రయత్వాన్ని ప్రదర్శించేదిగా పద కవిత్వం లేదు.

కేవలం భగవల్లీలను, అవతార కథలను, వస్తువాహనాలను గూర్చి చెప్పేటప్పుడే గాక శృంగార సంబంధ విషయాన్ని చెప్పేటప్పుడు కూడా పదకవిత్వంలో వస్త్వాశ్రయతే ఉంది. తన ప్రియుడు, ఆరాధ్యదైవం అయిన భగవంతుడు తనతో కాలం గడపడానికి రాకుండా ఆలస్యం చేస్తున్నప్పుడు ఆయనకున్న ప్రియురాండ్ర విషయం, వారి కౌగిట్లో ఆయన పొందుతూ ఉండే ఆనందాన్ని గూర్చి భగవంతునిపై అక్కసు వెళ్లగక్కుతూ చెప్పబడింది. ఇటువంటి సందర్భంలో కూడా ఆత్మాశ్రయ రీతి కంటే భిన్నమైన కవిత్వ పోకడల్ని పదకర్త ప్రదర్శించడం వల్ల వస్త్వాశ్రయత్వమే కనిపిస్తుంది.

★★★

పాటపై కరోనా మహమ్మారి ప్రభావం

– డా॥ జి.వెంకట రమణ, తెలుగు ఉపన్యాసకులు, S.Ch.V.P.M.R ప్రభుత్వ డిగ్రీ కళాశాల,గణపవరం, పశ్చిమ గోదావరి జిల్లా.

పాట మనిషి యొక్క మనసుని ఆహ్లాదపరిచే, హృదయాన్ని రంజింపజేసే సాధనాల్లో అత్యంత కీలకమైనదని చెప్పవచ్చు.నేడు కరోనా వైరస్ ప్రపంచాన్ని గజగజా వణికిస్తోంది.దానిదెబ్బకి భయపడని వాళ్ళెవరూ లేరు.ఇలాంటి భయకంపిత వాతావరణంలో జీవిస్తున్న మనుషులకు కొంత ఊరటనిచ్చే మాటలు,ధైర్యం పోసే పాటలు చాలా అవసరం. కొంతమంది ఔత్సాహిక పాటలరచయితలు,వాగ్గేయకారులు కరోనావైరస్ అంశాన్ని కూడా తమ పాటల కోసం వస్తువుగా తీసుకొని గొప్ప పాటలు రాస్తున్నారు. ఇప్పుడు అలాంటివారు రాసి, పాడిన పాటలు యూట్యూబ్లలో వైరల్గా మారుతున్నాయి. ప్రజల నాలుకలపై నాట్యమాడుతున్నాయి.

నివారణతో కరోనాను ఎదుర్కోవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా పాటిస్తున్న సూత్రమిదే. లాక్ డౌన్ పాటిస్తూ, ఇంటికే పరిమితం కావాలి. తరచుగా చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. సామాజిక దూరం పాటించాలి. ఇవి పాటిస్తే కరోనా వైరస్ను తరిమేయవచ్చు అని ప్రభుత్వం చెబుతోంది. దీనిపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు పలువురు సినీతారలు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తున్నారు. కవులు, గాయకులు వీటిపై స్పందించాలని ప్రభుత్వాధినేతలు సైతం సూచిస్తున్నారు. ఇప్పటికే జానపద కళాకారులు చైతన్యం కలిగించే గీతాలను ఆలపిస్తున్నారు. చిత్ర పరిశ్రమకు చెందిన తారలు సైతం దీనిపై పదే పదే విజ్ఞప్తి చేస్తున్నారు. సామాన్యులకు సైతం త్వరగా చేరువకావడం కోసం పలువురు సంగీత దర్శకులు కూడా ముందుకు వచ్చారు. ఇప్పటికే సంగీత దర్శకుడు కోటి ఓ పాటని స్వరపరిచారు. ఇందులో ఆయనతో పాటుగా చిరంజీవి, నాగార్జున, సాయిధరమ్ నటించారు. మరో సంగీత దర్శకుడు కరోనా వైరస్ పై ఓ గీతాన్ని స్వీయ సంగీతంలో ఆలపించారు. ఈ పాటని గీత రచయిత అనంత శ్రీరామ్ రచించారు. ఈ పాట ద్వారా ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు

గద్దరన్న పాట :

తన నోటి మాటనే పాటగా మలిచే ప్రజా యుద్ధ నౌక గద్దరన్న .సమాజంలో ఏమి జరుగుతున్నా చూచిన వెంటనే స్పందించి అలవోకగా పాటను అల్లేస్తాడు.అలా కరోనాపై పాట.

ఓ నా బిడ్డలారా కరోనా యుద్ధముకు కదిలి పోతారా
ఓ నా ముద్దు సఫాయి బిడ్డా కరోన ఖతముకు కదిలి పోతావా
ఓ డాక్టరమ్మ ఓ నరుసమ్మ
ఓ దాతలారా
యుద్ధ భూమిలో మీకు సద్దులవుతాము

మలేరియా డయేరియా పెయ్యాలోపుట్టిన రోగం మానసిక రోగం అంటురోగం మొదలగు వాటిపై పాటలు రాశారు. సలి జరమొచ్చిందే అక్క సలిజరమొచ్చిందే. అంటూ సాగుతుందీ పాట.

ఆదేశ్ రవి పాట :

పొట్ట చేతపట్టుకొని పూట కూటికోసం వలసెల్లిన కూలీలు, తమ కన్నీళ్ళనీ, రక్తాన్ని దారిపొడుగునా తర్పణ చేస్తూ కరోనా కష్టాలవల్ల ,లాక్డౌన్ వల్ల తమ సొంత గూళ్ళకు చేరుకోవాలని వందల వేల మైళ్ళు నడిచి వచ్చిన దృశ్యాల్ని ఆదేశ్ రవన్న పాత కైకట్టిండు . గీ పాటను వింటే ఏడ్వనోడు పాపాత్ముడు. నన్ను కదిలించిన పాట. నన్నే కాదు మా ఆవిడనీ కూడా . ఇది ఎవరిననినా ఏడిపించే పాట.

పిల్ల జెల్లా ఇంటికాడ ఎట్ల ఉంద్రో..... నా ముసలి తల్లి ఏమివెట్టి సాదుతుందో

పూట పూట చేసుకొని బతికేటోల్లం..... పూటగడవ ఇంత దూరం ఒచ్చినోల్లం.....

దేశమేమో గొప్పదాయె..... మా బతుకులేమో చిన్నవాయే

మాయదారి రోగమొచ్చి..... మా బతుకు మీద మన్నువోసే....., ఏమి బతుకూ..... ఏమి బతుకూ... చెడ్డ బతుకు....చెడ్డ బతుకు..... చెడ్డ బతుకు.....

పేద రోగం కంటే పెద్ద రోగముందా..... అయిన వాళ్ళ కంటే పెద్ద అండ ఉందా.....

కష్ట కాలం ఇంటి కాడా ఉంట సారు..... కలిసిమెలిసి కలోగంజో తాగెటోల్లం.....

పిల్లగాన్లు కన్నులల్ల..... విడవకుండా మెదులవట్టె... ఇంటిదాని దుఃఖమెమో... ఆగకుండా తరుమవట్టె... ఏమి జేత్తు ఏమి జేత్తు ఏమి జేత్తు ఏమి జేత్తు ఏమి జేత్తు .....

బస్సులొద్దు, బండ్లు వద్దు..... అయ్యా సారూ.....

ఇడిసి పెడితే నడిసి నేను పోతసారు.....

బస్సులొద్దు, బండ్లు వద్దు..... అయ్యా సారూ.....

ఇడిసి పెడితే నడిసి నేను పోతసారు.....

ఈ లాక్డౌన్ కాలంలో నానా ఇబ్బందులు పడిన వలసకూలీల జీవితం వర్ణనాతీతం. పిల్లలు తల్లులు పిల్లలతల్లులు ముసలోల్లు ముతకోళ్ళు అందరూ దారి పొడుగునా నడుస్తూ చీమల బారుళ్ళ కనిపించారు. బతుకులు చిన్నవి. పేదఅనే పెద్ద రోగం ఉండనే ఉంది. ప్రభుత్వ వ్యవస్థల్ని సైతం కదిలింపజేసి తక్షణ సహాయ చర్యలు చేపట్టేలా చేసిన ఘనత ఈ పాటది. రచనా స్వరకల్పన గానం అన్నీ ఆదేశ్ రవన్ననే.ఈ పాటను వర్ణించాల్సిన అవసరం లేదు. తప్పనిసరిగా అందరూ వినాల్సిన చూడాల్సిన పాట. సౌండ్ ఇంజినీర్ గా పనిచేసే ఆదేశ్ రవి ఏ బాక్ గ్రౌండ్ సంగీతం లేకుండా సహజంగా ఆలపించారు.

రామ్ మిరియాల :

రామ్ మిరియాల, రచయిత-గాయకుడు-స్వరకర్త. చేతులెత్తి మొక్కుతా చేయి చేయి కలపకురా అనే పాటరాశారు. రామ్ మిరియాల ఆ పాటను గురించి తానే స్వయంగా వెలిబుచ్చిన అభిప్రాయాలను గమనిస్తే ''పాపులారిటీ కోసం చేసిన పాట కాదిది. ప్రస్తుత సందర్భంలో ప్రజలకు అవసరమని 'చేయి చేయి కలపకురా' చేశా. ఒక్క రాత్రి రెండు మూడు గంటలు కూర్చుని పాట రాసి, స్వరపరిచా. మొదట పాట రాద్దామని అనుకోలేదు. ఇన్స్టాలో నాలుగు లైన్లు పోస్ట్ చేయాలనుకున్నా. రాశాక, ఏదో వెలితిగా అనిపించి పాట చేశా. నాకు రాయడం, పాడడం, స్వరపరచడం వచ్చు కాబట్టి ఇంట్లో కూర్చుని చేయడానికి ఇబ్బంది అనిపించ లేదు. వీడియో చేసేలోపు అభిప్రాయం తెలుసుకుందామని స్నేహితులకు పంపించా. అది వైరల్ కావడంతో పాటు 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' వరకూ వచ్చింది. కరోనా తీవ్రత చాలామందికి తెలియడం లేదు. టీవీల్లో చూస్తున్నాం... బడ్డీకొట్లు దగ్గర వెనుక నుండి సిగరెట్లు కొని కాలుస్తున్నారు.స్నేహితులతో సరదాగా కబుర్లు చెబుతున్నారు. పని లేకున్నా కొంతమంది రోడ్ల మీదకు వస్తున్నారు. దీని వల్ల వాళ్లకు కరోనా అంటుకోవడమే కాదు, వాళ్ల నుండి ఇంట్లో కుటుంబానికి అంటుతుంది. ఒక్కరి ఆరోగ్యం పాడైతే వాళ్ల కుటుంబం, తర్వాత సమాజం పాడవుతుంద''ని బాధ్యతగా ఉండమంటాడు. ఇది హాస్యభరితంగా ఉంటుంది.ఈ పాత మనలోని భయాన్ని పోగొట్టి చేయవల్సిన పనుల్ని ,బాధ్యతల్ని గూర్చి ఆలోచింపచేస్తుంది.

చేతులెత్తి మొక్కుతా..... చేయి చేయి కలపకురా...
కాళ్లు కుడా మొక్కుతా ..... అడుగు బయట పెట్టకురా 2
ఉన్నకాడే ఉండరా..... గంజి తాగి పండరా.....
మంచి రోజులు వచ్చేదాకా నిమ్మలంగా ఉండరా.. 2

సిగరెట్లు... చాక్లెట్లు... రోడ్ల మీద ముచ్చట్లు...

బతికుంటే సూసుకుందాం... ఇప్పుడైతే బంద్ పెట్టు...
ప్రజలందరి ప్రాణాలు నీ చేతులో ఉన్నాయ్ రా...
బాధ్యతగా మెలిగితే నువ్వే భగవంతుడురా... 2
యుద్ధానికి సిద్ధమా... రోగం తరిమేద్దామా...
ఆయుధాలు లేవురా హృదయం ఉంటే చాలదా...2
కష్టాలు ఉండబోవు కలకాలం సోదరా...
కాలం మారేదాకా ఓపికంత పట్టారా...
నీ కోసం... నా కోసం... నీ నా పిల్లల కోసం...
పగలనకా రాత్రనకా సైనికులై సాగినారో 2
ప్రాణాలే పనం పెట్టి... మన కోసం పోరుతుంటే...
భాధ్యత లేకుండామనం వారికి బరువు అవుదామా 2
అరె! లోకం అంటే వేరు కాదు నువ్వే ఆ లోకం రా
నీ బతుకు సల్లగుంటే లోకానికి చలువర

M.M కీరవాణి :

ప్రఖ్యాత సంగీత దర్శకుడు కీరవాణి కూడా కరోనాపై ఓ పాట చేశారు. తను సంగీతం అందించిన హిట్ సినిమా స్టూడెంట్ నెం.1 చిత్రంలోని ఎక్కడో పుట్టి... ఎక్కడో పెరిగి పాటకి పేరడీగా... ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి... ఇక్కడే చేరింది మహమ్మారి రోగమొక్కటి అంటూ సాహిత్యం చేర్చి రూపొందించారు.తెలుగు రాష్ట్రాల్లో కరోనా వైరస్ అంతకంతకూ వ్యాప్తి చెందుతున్న వేళ ఈ వీడియోలు, పాటలు ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నాయి. స్వయంగా ఆయనే స్వరపరిచి పాడిన ఈ కరోనా పాటకు మంచి స్పందన లభిస్తోంది..

'ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి.. ఇక్కడే చేరింది మహమ్మారి రోగమొక్కటి..
'అదిగో పులి అంటే ఇదిగో తోక అని బెదరకండి..
విందులు వినోదాలు కాస్త మానుకోండి..
బతికుంటే బలుసాకు తినగలమని తెలుసుకోండి..
ఇంట్లోనే ఉండండి ఇష్ట దైవంను ప్రార్థిస్తూ ఉండండి..

అనుమానం వచ్చినప్పుడల్లా చేతులు కడుక్కుంటూ ఉండండి అంటూ అద్భుతమైన సాహిత్యం అందించారు కీరవాణి. ఇక ఈ భయంకరవైరస్‌ను అరికట్టడంలో డాక్టర్లు, నర్సులు, పోలీసులు శానిటైజేషన్, మెడికల్ డిపార్ట్‌మెంట్‌ల కష్టాన్ని కూడా తెలియజేస్తూ ఈ పాటలో వివరించారు కీరవాణి.

రామ్ గోపాల్ వర్మ రాసిన పాట :

అది ఒక పురుగు కనిపించని పురుగు కరోనా అనే పురుగు ని బతుకుకి ఒక చిరుగు అయినా చివరికి మంచే జరుగు ఎందుకంటే అది ఒక పురుగు కరోనా అనే పురుగు నలిపేద్దమంటే అంత సైజు లేదు దానికి పచ్చడి చేదామంటే అంత సైజు లేదు దానికి ... అంటూ ఇలా సాగిపోతుంది ఈ పాట .

రఘు కుంచె ఒక ప్రత్యేక పాట ద్వారా పాడిన ప్రదర్శించడం అన్ని తెలుగు సంగీత అభిమానులకు మహమ్మారి పరిస్థితి సమయంలో ప్రస్తుతం చుట్టూ ...

పెద్దపల్లి రోహిత్ కౌశల్ సతాజా తెలుగు ఇన్స్పిరేషనల్ సంగీతం వీడియో సాంగ్ 'లెట్స్ ఫ్కెట్ కరోనా' చెక్ అవుట్ సుంగ్ రోనా వైరస్ మీద, తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద ఆల్వాల్‌కి చెందిన **గిరెందర్ రావు** ఒక పాట రాశారు. జానపద బాణ...

భీమనాథుని సదానందం :

ఈయన కూడా కరోనాపై ఒక పాట రాశారు.10 ఏప్రి, 2020 - కరోనా వ్యాప్తి నేపథ్యంలో వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమని చెప్పే ఓ పాట ఇప్పుడు తెగ వైరల్ అవుతుంది. ... ఏది ఏమైనా ప్రస్తుతం కరోనాపై సాగుతున్న పోరాటంలో ఈ పాట తెలుగు రాష్ట్రాల ప్రజలకు మంచి స్ఫూర్తిని ఇచ్చిందని తప్పకుండా చెప్పవచ్చు

సింధూరం రమేశ్ పల్లవి :

'ఎక్కడి ఈ పాడు రోగము మనుషుల్ని వనికిస్తూ ఉంది రా ,
కరోనా వైరస్సు పేరుతో లోకాన్నే భయపెట్టుతోందిరా'

అనే పాట రాయగా సారి హారన్ ఈ పాటని ఆలపించాడు . మధురమైన సంగీతం ఈ పాటలో మనం ఆస్వాదించవచ్చు.

కోటి గారి పాట :

చిన్నదిలే మనలో ఉన్న ధైర్యం కన్నా
జాగ్రతలు పాటిస్తే ఎదిరిద్దమ్ చిన్న
ఏముంది విలువైంది మన ప్రాణం కన్నా
నీ చేతల్లోనే కదా భవిత
ని వైపుకంటూ రాదే కలత
లెట్స్ ఫైట్ దిస్ వైరస్
సింప్టంసు ఉంటే ఇసోలేషన్ మిన్న

ముగింపు :

కరోనాపై వచ్చిన ఈ పాటలన్నీ ప్రజలను విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. ప్రజల్లో చైతన్యాన్ని కలుగజేస్తున్నాయి. వంద మాటలు చేయలేని పని ఒక్క పాట చేస్తుం దనడంలో సందేహం లేదు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 4(1), April 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఆలిస్ మన్రో ఆంగ్ల కథలు: మహిళా పాత్రల చిత్రీకరణ

– డా॥. కె. రేవతి, అకడమిక్ కన్సల్టంట్, డిపార్ట్ మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ అండ్ లిటరేచర్,
శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

ఆలిస్ మన్రో కెనడా దశానికి చెందిన ప్రఖ్యాత షార్ట్ స్టోరీ రచయిత్రి. ఆమె రచనలు ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు పొందాయి. ఆమె సాహిత్య సేవలకు గాను 2013లో నోబెల్ బహుమతి వరించింది. షార్ట్ స్టోరీ రచయిత్రిగా ఆలిస్ మన్రో తన జీవిత కాలంలో 15 కథల సంపుటీలను ప్రచురించారు. మన్రోను 'మాస్టర్ ఆఫ్ షార్ట్ స్టోరీ రైటర్' అని పిలుస్తారు. ఆమె వ్యక్తిగత అనుభవాలను, మానవ సంబంధాలు, అనుబందాలను అద్భుతంగా మలచి తన కథనాలతో అంతర్జాతీయ గుర్తింపు మరియ ఆదరణ పొందారు. తను రాసిన కథలు ప్రపంచంలోని వివిధ భాషలలోకి అనువదించబడ్డాయి. ఈ పరిశోధన పత్రిక ఆలిస్ మున్రో రచించిన "షేట్ షిప్, ఫ్రెండ్ షిప్,కోర్ట్ షిప్, లవ్ షిప్, మ్యారేజ్" అను కథల సంపూటి గురించి విశ్లేషించడం జరిగింది. ఈ సంపూటిలో మొత్తం తొమ్మిది కథలు ఉన్నాయి. ప్రతి కథలోను ద్వేషం, స్నేహం, ఆప్యాయత, ప్రేమ, వివాహం అనే అంశాలను కథాంశాలుగా గమనించవచ్చు. ఇందులోని ప్రతి కథ చదువరులను ఎంత గానో ఆకట్టుకునేటట్లు ఉంటాయి. ఇందులోని అన్ని కథలు చిధ్రం అయిన వివాహ సంభంధాలను, భర్త ఆప్యాయతలు మరియు అనురాగాలు కోల్పోయిన వివాహితులు పడుతున్న అవస్తలను కళ్ళకు కట్టినట్లు మన్రో చూపారు. ఆమె కథలలోని మహిళా పాత్రలు తము ఎదుర్కొంటున్న అసాధారణ పరిస్థితులను ఎలా ఎదుర్కొన్నారు, ఆధునిక మహిళగా తమను తాము ఎలా మలచుకున్నారో అన్న విషయాలను ఈ పరిశోధన పత్రికలో చర్చించడం జరిగింది. ముగింపులో ఆలిస్ మన్రో ఎందుకు ఇలాంటి కథలను ఎన్నుకున్నారు? ఆమె వ్యక్తిగత జీవితంకు ఈ కథలకు గల సంభందం ఏమిటి అనే విషయాలను విశ్లేషించడం జరిగింది.

కీలకపద జాలము :

వివాహ సంభంధాలు, మహిళలు, వ్యక్తిగత అనుభవాలు, మానవ సంబంధాలు-అనుబంధాలు, అసాధారణ పరిస్థితులు.

ఆలిస్ మన్రో ఆంగ్ల కథలు :

మహిళా పాత్రల చిత్రీకరణ

ఆలిస్ మున్రో తన రచనలలో ఎక్కువగా స్త్రీలు తమ జీవితంలో ఎదుర్కొనే అనేక సమస్యలను, సమాజంలోని వివాహితుల వ్యథలను ఎంతోచక్కగా చిత్రీకరించారు. ఆమె కథలలోని మహిళా పాత్రలు ధైర్యంగా వారి అసాధారణ పరిస్థితులను ఎలా ఎదుర్కొన్నారో ఆధునిక మహిళగా ఎలా మారారో చక్కగా చూపారు. ఆమె రచనల వెనుక నడిచే ఇతివృత్తం స్త్రీల స్వతంత్రం మరియు స్వేచ్ఛను గురించి తెలియపరుస్తాయి. కొన్నిసార్లు ఆమె స్త్రీ పాత్రలు సామాజిక నిబంధనలకు వ్యతిరేకంగా వెళ్ళడానికి కూడా ఇష్టపడతాయి. మహిళలు తమ స్వంత నిర్ణయాలు తీసుకోవడానికి ఇష్టపడుతున్నప్పుడు వారి కుటుంబంలో పక్షపాతాలు మరియు మనస్పర్థలు ఎలా వస్తాయో ఈ కథలలో చూడవచ్చు. మున్రో తన కథలలో మహిళలు వారి కుటుంబం లేదా భర్తలతో ఎదురయ్యే సమస్యలు మరియు వాటిని ఎలా ఎదుర్కొని విజయం సాధిస్తారు అనే దానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తోంది. ఆమెయొక్క చాలా కథలలో ఇవే కేంద్ర అంశాలు. ఈ పరిశోధన పత్రిక పై అంశాలపై దృష్టి పెట్టి చర్చించడం జరిగింది.

పరిశోధనలో భాగంగా ఆలిస్ మున్రో యొక్క "షేట్ షిప్, ఫ్రెండ్ షిప్,కోర్ట్ షిప్, లవ్ షిప్, మ్యారేజ్" అను కథల సంపూటి సేకరణ నుండి తీసుకోబడ్డాయి. ఇందులో తొమ్మిది చిన్న కథలు ఉన్నాయి, అవి "ద్వేషం, స్నేహం, కోర్ట్‌షిప్, ప్రేమ, వివాహం", "ఫ్లోటింగ్ బ్రిడ్జ్", "ఫామిలీ ఫర్నీషింగ్", "కంఫోర్ట్", "నేటివ్స్", "పోస్ట్ మరియు బీమ్", "వాట్ ఈజ్ రిమంబర్డ్", "క్వీనీ", మరియు "ది బేర్ కేమ్ ఓవర్ ది మౌంటైన్", ఇందులో ప్రధాన పాత్రలన్నీ మహిళలే. అన్ని కథలు వాటి కథన నమూనాలో సారూప్యతలు ఉన్నందున ఒకే సంపుటి నుండిఎంపిక చేయబడ్డాయి. అవి ద్వేషం, స్నేహం, కోర్ట్‌షిప్, ప్రేమ మరియు వివాహ సన్నివేశాలను రచయిత ఉపయోగించిన కథనంలో గమనించబడతాయి.

మొదటి కథ "ఫ్లోటింగ్ బ్రిడ్జ్", ఇందులో ప్రధాన కథానాయకురాలు, జిన్నీ పరిచయంతో కథనం ప్రారంభ మవుతుంది. జిన్నీ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుంది, అమె ఒకరిపై ఆధారపడి బ్రతకాల్సిన పరిస్థితి దాంతో తీవ్ర నిరాశకు గురవుతుంది. అమె యొక్క ఈ పరిస్థితి ఒంటరి తనానికి దారితీస్తుంది. ఈ పరిస్థితిలో ఆమెను జాగ్రత్తగా చూసుకోవాల్సిన భర్త, నీల్ వేధింపులకు గురిచేస్తాడు. తన ముందే నీల్ తమ ఇంటి పనిమనిషి, హెలెన్‌తో సమయం గడపడానికి ఇష్టపడతాడు. అతను జిన్నీ గురించి అసలు పట్టించుకోడు. దాంతో ఆమె ఒంటరి తనంతో కుమిలిపోయేది. జిన్నీ పరిస్థితిని గమనిస్తున్న ఒక యువకుడు ఆమెను కలుస్తాడు. అతనిపేరు రిక్కీ. ఇతను నీల్‌కి వ్యతిరేకం. దాంతో కథ మలుపు తిరుగుతుంది. రిక్కీ ఆమెనుఎంతగానో ప్రెమిస్తాడు. జిన్నీ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తాడు. అది జిన్నీకి ఎంతో ఓదార్పును మరియు మనోధైర్యాన్నిస్తుంది. ఇది తన ఆరోగ్యం మెరుగుపడ్డానికి తోడ్పడుతుంది. ఈ కథ ద్వారా ఆలీస్ మన్రో జిన్నీ యొక్కహృదయ విధారకపరిస్థిని ఎంతో చక్కగా చిత్రీకరరించారు. జీవితం పట్ల నిరాశా వాదిగా ఉన్న ఒక జబ్బుపడిన స్త్రీ తనను ఎలా మార్చు కున్నది అన్న అశాన్ని చూపించారు. రచయిత్రి ఈ కథను తేలియాడే వంతెన వద్దకు తీసుకువెళ్ళి ముగుస్తుంది. అక్కడ ప్రకాశవంతంగా ప్రకాశిస్తున్న నక్షత్రాలు నడుమ జిన్నీ మరియు రిక్కీ ఎంతో ఆనందంగా పయణిస్తూ ఉంటారు. (HFCLM 83).

ఈ సంపూటిలోని మరో కథ "క్వీనీ". ఇందులో కథానాయిక క్వీనీ తన పొరుగు నివాసస్తుడు మిస్టర్ స్టాన్ వోర్గిల్లాతో పారిపోవాలని నిర్ణయించుకుని వెల్లిపోతుంది. క్వీనీ మరియు ఆమె కుటుంబ సభ్యుల మధ్య గొడవలతో కథ మొదలవుతుంది. కొన్ని కారణాల వల్ల ఆమె తల్లిదండ్రులు వారి వివాహానికి అంగీకరించరు, కాబట్టి వారు ఒక లేఖను రాసిపెట్టి ఎవరికీ చెప్పకుండా పారిపోతారు. తదంతరం ఎంజరిగిందో ఈకథ తెల్పు తుంది. ఆమె తల్లిదండ్రులు క్వీనీపై ఎంతో కోపంగా ఉంటారు మరియు ఆమెతో ఇకపై మాట్లాడకూడదని నిర్ణయించుకుంటారు. దాంతో కుటుంబంతో ఆమెకు ఉన్న సంభంధాలు తెగిపోతాయి. కాని ఆమె సవతి సోదరి క్రిస్సీ మాత్రమే క్వీనీతో సంభంధాలు కొనసాగిస్తూ ఉం డేది. క్వీనీ వివాహం అనంతరం తను ఏమాత్రం సంతోషంగా లేదు. తన భర్త ప్రతి విషయంలోనూ అనుమానం పడేవాడు. క్వీనీ ఎప్పుడు ఆవేదనతో కుమిలిపోయేది. ఆమె తన భర్త విద్యార్థులలో ఒకరైన ఆండ్రూతో స్నేహం చేసేది. ఆండ్రూ తనతో ఎంతో ప్రేమగా మాట్లాడేవాడు. దాంతో ఇద్దరిమధ్య చనువు ఏర్పడింది. ఈ చనువు ఒకరికిఒకరు ఉత్తరాలు పంపు కునేవరకు వెళ్తుంది. ఈ కథ ద్వారా రచయిత్రి గృహిణిలు వైవాహిక నిర్బంధంతో ఎలా నలిగిపోతున్నారో చూపారు. విపరీతమైన బాధాకరమైన గృహ పరిస్థితులను ఎదుర్కొనే దారిలేక మహిళలు వివాహేతరసంభంధాలే ఏకైక మార్గంగా ఎంచుకుంటున్నారు. ఇలాంటి కథా అంశమును శశి దేశ్‌పాండే రాసిన "ఇఫ్ ఐ డై టుడే"లో కూడా చూడవచ్చు. ఈ నవలలో కూడా ఒత్తిడి మరియు ఒంటరి తనం యొక్క ఫలితం కారణంగా మహిళ వివాహేతర

సంబంధం కొనసాగిస్తుంది. హాస్పిటల్ డీన్ అయిన డాక్టర్ అగర్వాల్ భార్య అయిన రాణి తన భర్త దగ్గర పనిచేసే డాక్టర్ కులకర్ణితో వివాహేతర సంభంధం కలిగిఉంటుంది. ఈ పరిస్థితి తన భర్తతో తనకు సరైన వైవాహిక సంబంధం లేక పోవడం వలన ఏర్పడుతుంది. తను ఎక్కువగా ఒంతరితనం అనుభవించదం మరియు తన భర్త తన మనోభావాలను అర్థంచేసుకోలేక పోవడం దీనికి కారణంగా చెప్పవచ్చు.

ఈ సంకలనంలోని తదుపరి కథ "పోస్ట్ అండ్ బీమ్". ఈ పదం ఆర్కిటెక్చర్ మరియు బిల్డింగ్ బ్రేడ్‌తో ముడిపడి ఉంది మరియు సమానమైన బరువైన పోస్టకు మద్దతుగా భారీ నిటారుగా ఉండే కలపలు లేదా కిరణాలను ఉపయోగించే భవనాలను ఇది సూచిస్తుంది. మరో విధంగా చెప్పాలంటే, ఒక పోస్ట్ మరియు బీమ్ భవనం దాదాపుగా మిళితం అవుతుంది మరియు ప్రకృతి దృశ్యంలో ఒక భాగమవుతుంది, అదే సమయంలో దాని స్వాభావిక సౌందర్యాన్ని కలిగి ఉంటుంది. ఈ కథ లోర్నా, ఆమె భర్త బ్రెండన్ మరియు యూనివర్సిటీలో అతని విద్యార్థి లియోనెల్ చుట్టూ తిరుగుతుంది. లోర్నా తన తల్లి మరణం గురించి తెలియగానె అక్కడకు చేరుకుంటుంది. అక్కడ లియోనెల్‌ను కలవడంతో కథ ప్రారంభమవుతుంది. లోర్నా తన తల్లితో పంచుకున్న జ్ఞాపకాలను గురించి లియోనెల్‌కు చెప్పింది. ఆమె తన తల్లి మరియు తాను ఎప్పుడూ రేడియోలో సోప్ ఒపెరా వింటూ ఉండేవారని లియోనెల్‌కి చెబుతుంది మరియు ఒక సాయంత్రం రేడియో వినడం మానేసినప్పుడు తాను అనుభవించిన ఆందోళన గురించి అతనికి చెప్పింది. ఆమె తీవ్ర ఆందోళనకు గురైంది, కథను కోల్పోవడం వల్ల కాదు, రేడియో ఆన్ చేయకపోవడం మరియు ఆమె తల్లి మరియు ఆమె వినకపోవడంతో కథలోని వ్యక్తులకు ఏమి జరుగుతుందో అని ఆమె ఆలోచించింది. సోప్ ఒపెరా లోని పాత్రల జీవితాలకు ఏదో ఒక విధంగా ఆమె లేక పోవడం హానికరం అని మరియు వారి ఉనికి గురించి కూడా ఎవరికీ తెలియనప్పుడు వాటిని కోల్పోవడం ఎంత సులభమో అని ఆమె ఆందోళన చెందుతోంది. ఆ సమయం లో తను లియోనాల్ తో గల స్నేహపూర్వక సంబంధాన్ని కూడా నెమరు వేసుకుంటూగత అనుభవాల లోకి వెళ్తుంది.

లోర్నా బ్రెండన్ మరియు ఆమె పిల్లలతో కలిసి పాలీని ఇంట్లో ఒంటరిగా వదిలి విహారయాత్రకు బయలు దేరింది. లోర్నా పాలీని ఒంటరిగా విడిచిపెట్టిందని మరియు ప్రయాణానికి ఆమెను ఆహ్వానించకుండా తన మనోభావాలను గాయపరిచిందని అర్థం చేసుకుంది. ఆమె ఇంటికి తిరిగి వచ్చినప్పుడు పాలీ చనిపోయినట్లు కనిపించవచ్చని ఆమె ఊహించడం ప్రారంభించింది. పాలీ పిల్లలుగా ఉన్నప్పుడు లోర్నా పట్ల ఎంత శ్రద్ధగా మరియు రక్షణగా ఉండేవారో ఆమెకు జ్ఞాపకం ఉంది మరియు పాలీ పట్ల ఆమె ద్వేషం మరియు క్రూరత్వానికి తనను తాను తృణీకరించుకోవడం ప్రారంభించింది. లోర్నా తనకు కలిగించిన బాధను మరియు బాధను భరించేంత ధృడత్వం పాలీకి ఉందని నిర్ధారించుకోవడానికి ఆమె దేవునితో బేరసారాలు చేయడానికి ప్రయత్నిస్తుంది. లియోనెల్ మరియు పాలీల మధ్య బలమైన బంధం ఏర్పడిందని మరియు ఆమె భయాలు పూర్తిగా అనవసరమని గ్రహించడానికి మాత్రమే ఆమె తన సెలవుల నుండి తిరిగి వస్తుంది. ఆమె పాలీని కొత్త అంతర్దృష్టితో చూస్తుంది మరియు ఆమె బలం, చైతన్యం మరియు ఆమె లొంగని స్ఫూర్తిని చూస్తుంది. ఆమె లియోనెల్‌ను వివాహం చేసుకున్నా లేదా జీవితంలో ముందుకు సాగే శక్తి ఉందా అనేది పట్టింపు లేదు. బ్రెండన్ మరియు లియోనెల్ ఇద్దరితోనూ పాలీ సుఖంగా ఉండటం చూసినప్పుడు ఇది చివరి ఎపిఫనీ క్షణానికి దారి తీస్తుంది, లోర్నా స్వయంగా పొందలేకపోయింది.

అంతేకాకుండా "ఫ్లోటింగ్ బ్రిడ్జ్" "క్వీనీ" మరియు "పోస్ట్ అండ్ బీమ్"లో ఒకే రకమైన వివాహేతర సంబంధాన్ని కనుగొనటం జరిగింది. మూడు కథల్లోని

కథానాయికలు మధ్య వయస్కులైన స్త్రీలు. కుటుంబ జీవితం గడుపుతున్నారు. అయితే, వివాహం మరియు భందం అనే ఉచ్చు నుంచి తప్పించుకోలేక పోయారు. కానీ తమ భర్తలు భార్యలను శ్రామికులుగా, వంటింటి కుందేలుగా భావించారు. వారిలోని 'స్త్రీవాద స్వభావాన్ని' గుర్తించరు లేదా ప్రోత్సహించరు. ఇక్కడ అధ్యయనం చేసిన మూడు రచనలలో హీరోయిన్లు, జిన్నీ, క్వీనీ మరియు లోర్నా తమ భర్తల అవగాహనా లోపం కారణంగా వారు మనోవేదనకు గురైనారు. పట్టించుకోని భర్తలు వారి అసభ్య ప్రవర్తన వివాహేతర సంబంధానికి దారి తీస్తుంది.

ఈ తరహా కథా అంశ్యమును భారతీయ నవలా రచయిత్రి, మంజు కపూర్ రాసిన "కస్టడీ" లో కూడా గమనించ వచ్చును. ఇందులో ప్రధాన కథానాయకుడు షగున్ చురుకైనన, కష్టపడి పనిచేసే వ్యక్తిత్వం ఉండే మహిళ. రామన్‌ను వివాహం చేసుకుంటుంది.. ఆమెకు ఇద్దరు పిల్లలు. కానీ ఆమె భర్త వైఖరి తనకు నచ్చేదికాదు. దాంతో విసుగు చెంది రామన్ యజమాని అశోక్‌తో చనువుగా ఉండతం ప్రారంభిస్తుంది. చివరికి కుటుంభాన్ని వదిలేయాల్సి వస్తుంది.

"ది బేర్ కేమ్ ఓవర్ ది మౌంటైన్" అనేది ప్రేమ, కుటుంబ సంబంధాలు మరియు మానసిక అయోమయానికి సంబంధించిన ఒక చిక్కు కథ. ఈ కథ మానసిక కుంగుబాటు మరియు శారీరక అసమర్థత ద్వారా కుటుంబ బంధాన్ని వెల్లడిస్తుంది. ఆలిస్ మున్రో యొక్క మానవ సంబంధాలు మరియు కుటుంబ బంధం యొక్క ప్రదర్శన మానసిక రోగ విజ్ఞాన దృక్కోణం నుండి కొత్త కోణాన్ని పొందుతుంది. ఇది పరిచయం లేని రెండు కుటుంబాల మధ్య ఒక విచిత్రమైన సంబంధాన్ని చూపుతుంది, వీటిలో సభ్యులు రెండు రకాల గాయాలను ఎదుర్కొంటారు. అవి మానసికంగా హిస్టీరియా మరియు శారీరకంగా అస్థిరత. బంధాలు అనుబంధాల విలువల గురించి అవి వ్యక్తులపై అలాగే సామాజంపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయో ఆలిన్ మున్రో చక్కగా చిత్రీకరించారు.

ఇక కథకు వస్తే, గ్రాంట్ ఇళ్ళంతా పసుపు కాగితాల రాతలు, చిన్న చిన్న కాగితపు నోట్లను అతికించి ఉంటాయి. దీన్నిబట్టి చూస్తే ఆమె ఒక రకమైన జ్ఞాపకశక్తి క్షీణతతో బాధపడుతోంది అని అందరికి అర్థం అవుతుంది. ఈ కథ గ్రాంట్ యొక్క జీవిత రహస్యాలు మరియు ఫియోనా యొక్క గత జీవితాన్ని వెల్లడిస్తుంది. కథ యొక్క "ది బేర్ కేమ్ ఓవర్ ది మౌంటైన్" (1999) అనే శీర్షికను ఒక చిన్నపిల్లల రైమ్ నుంచి తీసుకోబడింది. ఈ కథను సినిమాగా రూపొందించడం జరిగింది. దాని పేరు "అవే ఫ్రమ్ హర్". ఇది కేవలం చిత్తవైకల్యం ఉన్న వ్యక్తి యొక్క దృక్కోణం నుండి కాకుండా ప్రేమ అంశాన్ని కూడా ప్రస్తావిస్తుంది. అల్జీమర్స్ వ్యాధితో బాధపడుతున్న ఫియోనా అండర్సన్ (జూలీ క్రిస్టీ) పాత్ర తన భర్త గ్రాంట్ (గోర్డాన్ పిన్సెంట్)ని మరచిపోయి మరొక మగ సహచరుడితో సన్నిహిత సంబంధాన్ని ఏర్పరుచుకున్నప్పుడు ఏమి జరుగుతుంది అనేది ఈ కథ ముఖ్యాంశం.

గ్రాంట్ తన భార్య, ఫియోనా పరిస్థితి రోజురోజుకు దిగజారడంతో తనని ఆసుపత్రిలో చేర్పిస్తాడు. దాంతో అతను తరచు వచ్చి తన భార్యను సందర్శించేవాడు. అతను తన భార్య ధీనావస్త చూస్తూ తన మునుపటి జ్ఞాపకాలను నెమరువీసుకుంటాడు. తన ఉపచేతన మనస్సులోని పాత తలపులను ప్రస్తుత సన్నివేషాలతో పోల్చిచూస్తాడు. గ్రాంట్ ఒక వైపు తన కుటుంబ జీవితాన్ని కొనసాగిన్తూ, మరోవైపు మరియన్‌తో సామాజిక అనుబంధంపై దృష్టి సారిస్తాడు. ఆమె భర్త ఎల్లప్పుడూ ఆమె ఆరోగ్యం విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉండేవాడు. అయినప్పటికీ ఆమె జ్ఞాపకశక్తి కోల్పోవడం లేదా చిత్తవైకల్యం లేదా అల్జీమర్స్ వ్యాధి యొక్క అసహజ సంకేతాలను చూపడం ప్రారంభించింది. ముగింపులో ఫియోనా, తన భర్త కంటే తనకు ఎవరు ఎక్కువ కారని

తెలుసుకుంటుంది. అతనిని తన ఏకైక ఆశ్రయంగా భావిస్తుంది (HFCLM 275). ఇక అల్జీమర్స్ అనే మతిమరుపు విషయానికి వస్తే ముప్రో కూడా తన నిజ జీవితంలో ఈ జబ్బుతో కొంత కాలం బాధపడింది. తన రెండు కుక్కల మరణం మరియు ఆమె తల్లి మరణించిన నేపథ్యంలో ఆమె ఈ రకమైన అసాధారణ రుగ్మతకు లోనైనారు. ఆ సమయంలో ఆమె భర్త కూడా తనను ఒంటరిగా వదిలేయటంతో తను మానసికంగా కూడా ఒంటరిది అయ్యింది.

మరో కథ "కంఫర్ట్". ఇది లూయిస్ భార్య నీనా ఇంటికి వచ్చినప్పుడు తన భర్త తమ ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నాడని తెలుస్తుంది. దాంతో ఆమె సంఘతనా స్థలంలో తన భర్త సూసైడ్ నోట్ కోసం చూస్తుంది. దీన్నిబట్టి చూస్తే వీరిరువురిమధ్య ఎలాంటి వైవాహిక సంబంధం ఉంటుందో అర్థం అవుతుంది. భర్త చని పోయాడు అనే బాధ ఏమాత్రం కనబడదు. గతంలో లూయిస్ ఒక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా ఉండేవాడని, జీవితం పట్ల అతనికున్న విపరీతమైన దృక్పథం కారణంగా చాలా మంది విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు తన నడవడి నచ్చక పోవడంతో విద్యార్థులు తగ్గుముఖం పట్టారు. నినా మరియు లూయిస్ వైవాహిక జీవితం సంతోషంగా ఉండేదికాదు. ఎందుకంటే అతను ఆమె కంటే వయస్సులో చాలా పెద్దవాడు మరియు ఆమె ఎల్లప్పుడూ అతని దృష్టిలో తన కంటే అన్నీవిషయాలలో తక్కువ (చిన్నచూపు). వీరి భిన్నమైన అభిప్రయాల కారణంగా వారు తరచూ గొడవ పడుతుండేవారు. అయితే నినాకు తన భర్తను ధిక్కరించే ధైర్యం చేయలేదు. దాంతోఆమెవేరుగాజీవించేది. కథ మొత్తం నీనా దృక్కోణంతో చెప్పబడింది. ఆమె ఎంతో చక్కని మహిళగా వర్ణించబడింది, ఆమె ఒకసారి లూయిస్‌తో కలిసి తను భర్తతో తిరిగి కలసి జీవిస్తామని అడుగుతుంది. అయినా లూయిస్ దానిని అంగీకరిం చడు. లూయిస్ స్పియర్స్ తన భార్యకు ఒక్క నోట్ కూడా వదలకుండా ఆత్మహత్య చేసుకున్నాడు. అతను అరవై రెండు సంవత్సరాల వ్యక్తి మరియు అమియోట్రోఫిక్ లాటరల్ స్క్లెరోసిస్ (ALS) అనే జబ్బుతో బాధపడు తున్నాడు. తను ఆత్మహత్య చేసుకోవడానికి అతని అనారోగ్యమే ప్రధాన కారణం అయ్యి ఉండవచ్చు. (HFCLM 132).

తన భర్త అంత్యక్రియల సమయంలో ఆమె ఇంటి యజమాని అయిన ఎడ్ షోర్‌ని కలుస్తుంది. ఎడ్ నీనా పట్ల శ్రద్ధ చూపుతూ మాట్లాడతాడు. లూయిస్ జేబులోంచి తనకు ఒక నోటు దొరికిందని చెబుతూ నీనాకు ఇస్తాడు. కానీ అది ఆమె ఆశించిన నోటు కాదు. ఆమె లూయిస్ దహన కార్యక్రమాలు పూర్తి అవ్వగానే తాను అంతర్గతంగా ఆనందాన్ని పొందుతుంది. జీవితం ఎంతో ప్రసంతంగా ఉంది అంటూ అక్కడ నుంచి వెళ్ళి పోతుంది. ఈ కథలో కూడా ఆలీస్ మున్రో నీనా యొక్కవైవాహిక జీవిత పోరాటాన్ని చక్కగా ఎత్తి చూపారు.

లూయిస్ తన వ్యక్తిత్వాన్ని అనుమానించడం మరియు ఆమె మనోభవాలను గౌరవించకపోవడం వారి ధాంపత్య జీవితం లో ఒక పెద్ద అగాధంగా మారిందని చెప్పొచ్చు. లూయిస్ దగ్గర లేకపోవడమనేది ఆమె ఒంటరి తనాన్ని గుర్తు చేసినా ఇది తిరిగి ఒక ప్రారంభానికి పునాది అని భావిస్తుంది. ఆలీస్ మున్రో ఉద్దేశ్యం ప్రకారం ఇక్కడ మరణం అంటే ముగింపు కాదని బదులుగా అది నీనాకు కొత్త ప్రారంభాన్ని ఇస్తుంది. నినా పట్ల ఎడ్ యొక్క అందోళన ఆమెను అతని వైపు మొగ్గు చూపేటట్లు చేస్తుంది. మరియు ఎడ్ మరియు నీనా ఒకరి నుండి మరొకరు ఓదార్పు పొందడాన్ని చూస్తే వారిరువురు కలసి ఒక క్రొత్త జీవితాన్ని ప్రారంభించవచ్చు.

తదుపరి చిన్న కల్పన కథ "నెట్టిల్స్". ఇది మొదటి సారిగా 2000లో న్యూయార్కర్‌లో ప్రచురించబడింది. ఇది చాలా సంవత్సరాల తర్వాత తన చిన్ననాటి ప్రియుడిని కలుసుకున్న సంధర్భంగా చెప్పబడ్డ ఒక మధ్య వయస్కురాలైన స్త్రీ కథ. ఈ సందర్భంగా కథలో కూడా

రచయిత్రి యొక్క "నేను" అనే ప్రారంభ సంభషణను చూడవచ్చు. "నెట్టిల్స్" అనే కథ పేరుకు వెనుక గల అర్థం: అందమైన ప్రేమ అనుభవం ఎప్పటికీ బాధిస్తుంది అని సూచిస్తుంది. ప్రత్యేకించి నిజమైన ప్రేమదొరక నప్పుడు దాని బాధ అధికం అవుతుంది అని రచయిత్రి ఈ కథ ద్వారా చెబుతుంది. ఈ కథలో ప్రేమ అనేది ఒక కేంద్రఅంశం. రచయిత్రి ఒకసారి తన స్నెహితురాలి ఇంటికి వచ్చినప్పుడు తన యుక్త వయస్సులో కలుసుకున్న స్నేహితుడ్ని చూస్తుంది. దాంతో తను గత జ్ఞాపకాలలోకి వెళ్తుంది.

తరువాత కథ "ఫ్యామిలీ ఫర్నిషింగ్స్". ఇది సంపుటి లోని చిన్న విభిన్న కథ. ఈ కథలో కథనాయిక ఆమె బంధువు ఆల్ఫిడా అనే జర్నలిస్ట్ గురించి చెబుతుంది. ఇది ఆల్ఫిడా, వ్యాఖ్యాత యొక్క అత్త పేరుతో తెరవ బడుతుంది. ఆమె తన ఇంటిలో ఆకర్షణీయమైన వ్యక్తిగా కనిపిస్తుంది. ఇతర బంధువులు మరియు అల్ఫిడా సందర్శనల మధ్య వ్యత్యాసాన్ని కథకుడు గ్రహించాడు. ఇతర బంధువుల సందర్శన చాలా లాంఛనప్రాయంగా ఉంటుందిబీ ప్రతి ఒక్కరూ రాత్రి భోజనం సమయంలో టేబుల్ వద్ద చాలా అధికారికంగా ప్రవర్తిస్తారు. పట్టిక నుండి దూరంగా, వారు సాధారణంగా ఉంటారు మరియు వారి జీవితంలోని అన్ని అసమానతలను మరియు సంఘటన లను చర్చిస్తారు. అల్ఫిడా వారి ఇంటిని సందర్శించి నప్పుడు, ప్రతిదీ చాలా భిన్నంగా ఉంటుంది. అల్ఫిడా ఒక మ్యాగజైన్ కోసం పని చేస్తోంది మరియు ఆమె వార్తాపత్రిక కోసం వ్రాస్తుంది. ఆమె చుట్టూ స్వేచ్ఛా వాతావరణం ఉంది. ఆమె తన బంధువుల గురించి బాధపడకుండా తిరుగుతుంది, తన కజిన్‌తో రాజకీయాల గురించి చర్చిస్తుంది మరియు కథకుడి తల్లితో కబుర్లు చెబుతుంది. ఆమె తన అత్త, కథకుడి అమ్మమ్మకు ప్రాతినిధ్యం వహిస్తుంది. (HFCLM 86)

అయితే మున్రో తన కథలు ఆత్మకథలు కాదని పేర్కొన్నప్పటికీ అవి భావోద్వేగ వాస్తవికతను సూచిస్తు న్నట్లు పాఠకులకు అనిపిస్తుంది. కాని వాస్తవికతకు దగ్గర గాను మరియు మున్రో యొక్క వ్యక్తిగత జీవితాన్ని ప్రతి బింబించేవిగాను ఉంటాయి. కొన్ని కథలు ఆమె స్వంత జీవితం నుండి ఉద్భవించినవే అని చెప్పతం అతిశయోక్తి కాదు. పర్యవసానంగా, కథానాయిక దృక్కోణం, ఆమె చిన్న వయస్సులో ఉన్నప్పుడు ఆమె ఆల్ఫిడా మరియు ఆమె జర్నలిజం వృత్తిని బాగా ఆకట్టుకుంది. ఆమె తన శైలి మరియు వైఖరిని మెచ్చుకుంటుంది. అలా ఆమె ఉన్నత చదువులు చదివేందుకు నగరానికి వచ్చింది. కానీ ఆమె పెద్దయ్యాక ఆమె జీవిత వాస్తవికత మరియు ఆల్ఫిడా యొక్క నిజమైన వైఖరిని తెలుసుకుంది. ఇతరులతో అల్ఫిడా సంబంధాలు మరియు పురుషుల వ్యవహారాలు ఆమెకు తెలుసు. అందువల్ల మున్రో ఈ కథలో సాంప్రదాయ భావోద్వేగాలకే ప్రాముఖ్యతనిచ్చారని ఊహించబడింది.

టైటిల్ స్టోరీ "ద్వేషం, స్నేహం, కోర్ట్‌షిప్, ప్రేమ, వివాహం" జోహన్నా గురించి చెబుతుంది. జోహన్నా సాదాసీదా, పేద, అవివాహిత మహిళ, మిస్టర్ మెక్‌కాలీ మరియు అతని మనవరాలు సబితలకు హౌస్‌కీపర్‌గా పనిచేస్తోంది. సబిత తల్లి చిన్నప్పుడె చనిపోతుంది. తాత దగ్గర పెరుగుతుంది. ఆమె తండ్రి కెన్ బౌడ్రూ పేదరికంలో వేరే చోట నివశిస్తూంతారు. డబ్బు కోసం మామగారితో తరచుగా గొడవపడుతుంటాడు. సబిత కమ్మరి కుమార్తె అయిన ఎడిత్‌తో స్నేహం చేస్తుంది. వీరిద్దరు కలసి ఎన్నో చిలిపి పనులు చేస్తూంటారు. జోహన్నా ఆమె భర్త నీలి కాలర్ జీవనశైలితో విసుగు చెందుతుంది. దాంతో ఆమె భర్త నుండి దూరంగా జీవిస్తూ ఉంటోమ్ది. ఎడిత్ మరియు సబిత కలసి ఒక ప్రేమలేఖ వ్రాస్తారు. అది కెన్ జోహన్నాకు రాసినట్లు ఉంతుంది. కెన్ తనను వివాహం చేసుకుంటానని చెప్పినట్లు లేఖలో ఉంటుంది. జోహన్నాలో ఆశలు చిగురిస్తాయి. ఆమె గ్రామీణ కెనడా లోని అతని మారుమూల గ్రామానికి వెళ్లడానికి సిద్ధపడు తుంది. అందుకు అవసరమైన నగదు కోసం పొదుపు

చేస్తుంది. హట్టాత్తుగా కేన్ అనారోగ్యానికి గురౌతాడు. అది తెలుసుకున్న జోహన్నా అక్కడకు వెళ్ళి అతనికి సేవచేస్తుంది. ఎంతో ప్రేమగా ఆమె అతనికి సపర్యలు చేసి తిరిగి ఆరోగ్యవంతున్ని చేస్తుంది. చివరకు ఆ ప్రేమలేఖ కెన్ రాయలేదని తెలుసుకుంటుంది. కాని కెన్ తన జీవితాన్ని కాపాడిన జోహన్నాను అర్థం చేసుకుంటాడు. జోహన్నా బాధ్యతలు స్వీకరించి, వారు కొత్త జీవితాన్ని ప్రారంభిస్తారు. ఈ కథలో జోహన్నా యొక్క జీవితాన్ని మన్రో ఎంతో చక్కగా చిత్రీ కరించారు.

ఆలిస్ మన్రో యొక్క ఆంగ్ల కథలను ఎంతోమంది ప్రపంచం లోని పలు భాషలలో అనువాధం చేశారు. ముఖ్యంగా భారత దేశానికి చెందిన డాక్టర్ జి. లక్ష్మి నారాయనయ్య ఆలిస్ మన్రో యొక్క కథలను తెలుగులో అనువథించారు. వీరు మొదటి ప్రచురణ "డాన్స్ ఆఫ్ హ్యాపీ షేడ్స్" (1968) మరియు చివరి ప్రచురన "డియర్ లైఫ్"(2012) నుండి ఎంపికచెయబడ్డ కొన్ని కథలను తెలుగులో ప్రచురించారు. మొత్తం ఎనిమిది షార్ట్ స్టోరీలను జీ. లక్ష్మీ నారాయన గారు విశాలాంధ్ర పబ్లికేషన్స్ క్రింద 2013 డిసెంబరులో ముద్రించారు. ఇది ఎంతగానో ప్రజాదరన పొందింది. తెలుగుఅనువాదంలో భగంగా మన్రో కథల యొక్క ముఖ్యాంశలను, అందులో ఆమె యొక్క మనోభావాలను ఏవిధంగా వ్యక్తీకరించిన విషయాలను వివరించడం జరిగింది.

మున్రో యొక్క మహిళా పాత్రలు తన భర్త మరియు కుటుంబంతో తన స్థానం ఎంతో విలువైనదని నమ్మే సంప్రదాయ మహిళలు. తమ కష్టాలు ఏమైనప్పటికీ తమ భర్తను. తమ కుటుంబాన్ని విడిచిపెట్టరు. ఒక కోణంలో చూస్తే ఆలిస్ మున్రో తన కథలలో సాంప్రదాయ ఆచారాన్ని సూచిస్తున్నట్లు అనిపిస్తుంది. "ఫ్లోటింగ్ బ్రిడ్జ్", "పోస్ట్ మరియు బీమ్", "వాట్ ఈజ్ రిమెంబర్డ్", "క్వీనీ" మరియు "ది బేర్ కేమ్ ఓవర్ ది మౌంటైన్" కథలలో కథానాయకులు తమ జీవిత భాగస్వామితో బాధపడినప్పటికీ, వారు వారిని విడిచిపెట్టడానికి ఇష్టపడరు. దీన్నిబట్టి ఆలిస్ మున్రో కథలలో వ్యక్తీకరించబడిన, సానుకూల మరియు మానవీయ కోణాన్ని వెల్లడించడం గమలించవచ్చు.

ముగింపు :

ఆలిస్ మున్రో తన రచనలలో మధ్య వయస్కులైన స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను చాలా చక్కగా విశదీక రించారు. ప్రస్థుతం మహిళలు తమ కుటుంభంతో, భర్తలతో ఎదుర్కొంటున్న వైనంను కళ్ళకు కట్టినట్లు రచిం చారు. ఆలిస్ మున్రో తన కథలలో వివాహితలు తమను ప్రేమించే వారికోసం మరియు ఓదార్పుకోసం ప్రాకులా డారే తప్ప వివాహేతర సంభందం కోసం కాదు. అనారోగ్యంతో బాధపడుతున్న, అనుమానంతో వేధింప బడే, ఒంటరితనంతో కుమిలిపోయే స్త్రీలను గురించి వారి సమస్యలను గురించి ఎంతో కూలం కుశంగా చర్చించారు. పాత్రలకు ఆధునీకతను జోడించి సమస్య లను ఎదుర్కొని నిలిచే ఆధునిక మహిళలుగా అధ్భుతంగా చిత్రీకరించారు. ఈ సంకలనం యొక్క శీర్షిక "షేట్ షిప్, ఫ్రెండ్ షిప్,కోర్ట్ షిప్, లవ్ షిప్ అండ్ మ్యారేజ్", కానీ ఈ సంకలనంలో ద్వేషం, స్నేహం, కోర్ట్‌షిప్, ప్రేమ, వివాహం అను అంశాలను మున్రో ప్రతి కథలోను చూపించడం విశేషం. మున్రో యొక్క మహిళా కథా నాయకులందరూ సాంప్రదాయక స్త్రీల భార్య పాత్రలో తమను తాము తీర్చిదిద్దుకోవడానికి ప్రయత్నిస్తారు. వారు తమ భర్తల చేతిలో బాధపడటం లేదా అణచివేయబడటం వారికి ఇష్టం లేదు మరియు వారు తమను తాము పునర్నిర్మించుకోవాలని, ఆత్మ విశ్వాసంతో నిలబడాలని కోరుకుంటారు. వారి సమస్యలను ఎలా అధిగమించాలో మరియు వారి కోరికలను ఎలా నెరవేర్చుకోవాలో వారికి బాగా తెలుసు. ఈ సంకలనంలోని ప్రతి కథ దుఃఖం, ఒంటరితనం, పరిత్యాగం, నిస్పృహ, నిరాశ మరియు విడి పోవడంతో మొదలై ఆనందం మరియు సంతోషంతో ముగుస్తుంది. ఫలితంగా ప్రతి కథలోను మున్రో యొక్క రచన శైలి మరియు మహిళలకు మద్దతు ఇచ్చే నైపుణ్యం ప్రతిబింబిభిస్తుంది.

Works cited :

1. Abraham, Ancy. Politics of Sexuality and Social Reconstruction in the Short Stories of Alice Munro. Diss. U of Sagar, 2013. Print.
2. Carder, Dave, and Jaenicke, Duncan. Turn Sunder: Recovering from an Extramarital Affair. Moody Publishers, 2008.
3. Chowdhury, M. Family Bond and Traumatic Pathology in Alice Munros. The Bear Cameover the Mountain, 2015.
4. Drainie, B. Review of Hateship, Friendship, Courtship, Loveship, Marriage Quill and Quire. Duncan, Isla. Alice Munro Narrative Art. Palgrave Macmillan Publishers:
5. Gadhirau, Chaitanya Moments of Epiphany in Alice Munro Short Story Collection: Hateship, Friendship, Courtship, Loveship, Marriage Research Gate, 2016, pp. 113-123.
6. Gibson, Graeme Interview with Alice Munro In Eleven Canadian novelists interviewed by Graeme Gibson. Toronto: Anansi, 1973. https://www.books.google.co.in// Accessed. 16 Sep 2017.
7. Anna Krakus Death is Merely a Comma: Immortality in the Cinema and Literature of Tadeusz Konwicki Published By: University of Illinois Press. The Polish Review. Vol. 64, No. 4 (2019), pp. 3-27
8. Munro, Alice Hateship, Friendship, Courtship, Loveship, Marriage Toronto: Chatto and Windus 2001
9. Martin, Walter Rintoul. Alice Munro : Paradox and Parallel. Alberta, 1987. https://www.books.google.co.in//. Accessed. 30 Jan. 2017.
10. Renganathan, Mala. Indian Woman at the Cross Roads: A Study of Shashi Deshpandes Heroines.
11. Rasporich, Beverly Alice: The Woman Behind the Art 1990. PP 1-31. books.google.co.in. https://www.books.google.co.in// Accessed. 26 Sep 2017.
12. Revathi Kudumula Intricacies in Human Relationships an Exploration of Alice Munros Select Short Stories Diss. U of Sri Padmavati Mahila Visvavidyalayam, Tirupati, 2013. Print.
13. Sheshadri, Vijay. Beyond the Walls: Women in the novels of Shashi Deshpande and Margaret Laurence. Creative Books, 2003.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 4(1), April 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

రంధి సోమరాజు గారి 'సిన్నమ్మ వొచ్చింది'

– డా॥ ఐ. కోన ప్రభ, రీసెర్చ్ అసోసియేట్, మహిళా అధ్యయన కేంద్రం, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

వచన కవిత్వంలో ప్రవేశించిన ప్రక్రియల్లో వచన కవితా కథా కావ్యం ఒకటి. వచన కవిత్వంలో కథా ప్రధానంగా వెలువడిన కావ్యాల్ని వచన కవితా కథా కావ్యాలని పేర్కొంటారు. వచన కవిత్వాన్ని ఒక ఉద్యమంలా భావించి ప్రచారం చేసిన కుందుర్తి ఆంజనేయులు గారు దాని స్థిరత్వము కోసమే కథా కావ్య నిర్మాణాన్ని వచన కవితలో ప్రవేశ పెట్టారు. వచన కవిత్వంలో కథలు చోటు చేసుకున్నప్పుడే ప్రక్రియా పరంగా అది నిలుస్తుందని, దాని అస్థిత్వానికి అధిక ప్రాధాన్యతనిస్తూ కుందుర్తి గారు ఎంతో ప్రచారం చేశారు. వస్త్వాశ్రయం కాని కవిత్వం సమాజానికి దూరమౌతుందని ఆయన రాసిన ప్రతి పీఠికలోనూ పదేపదే నొక్కి చెప్పడమే కాకుండా వచన కవిత్వంలో కథా కావ్యాల రచనకు శ్రీకారం చుట్టి, కొన్నింటిని వ్రాసి మార్గదర్శకులైయ్యారు. వచన కవిత్వంలో వచ్చిన మొట్టమొదటి కథాకావ్యం 'తెలంగాణా'. 1956 లో దీన్ని కుందుర్తి ఆంజనేయులు గారు వ్రాశారు. తర్వాత కుందుర్తి గారు 'అముద్రిత కావ్యం' (1967), 'దండి యాత్ర' (1975) అనే వచన కవితా కథాకావ్యాలను మరియు సాహసయాత్ర' అనే అనువాద వచన కవితా కథాకావ్యాన్ని వెలువరించారు. కుందుర్తి గారి తర్వాత ఆయన మార్గంలో పయనించి కథాకావ్యాల్ని సృష్టించిన వారు శీలావీర్రాజు గారు. శీలావీర్రాజు గారు 'కొడిగట్టిన సూర్యుడు' (1965) మరియు 'హృదయం దొరికింది' (1969) అనే రెండు వచన కవితా కథా కావ్య సంపుటాలను వెలువరించారు. శీలా వీర్రాజు గారు చేసిన ప్రయోగానికి కవితా విమర్శకులు, కవిత్వాభిమానుల నుండి లభించిన స్పందనతో మరికొంతమంది కవులు వచన కవిత్వంలో కథా కావ్యాలను వ్రాశారు. వారిలో ముఖ్యంగా పేర్కొన దగిన వారు రంధి సోమరాజు గారు. రంధి సోమరాజు గారు 'బూర్జువా పెళ్లికూతురు' (1972), 'సిన్నమ్మ వొచ్చింది' (1973), 'రోజీ' (1976) అనే మూడు వచన కవితా కథాకావ్యాల్ని వ్రాశారు. రంధి సోమరాజు గారు అంతకు ముందే కథలు, నవలలు, గేయ నాటికలు, కవితా ఖండికలు రాసి ప్రచురించారు. 'విరిగిన కల్చర్', 'ఎదగండి' అనే రెండు కవితా ఖండికల సంపుటాలను ఆయన రాశారు.

ఇక "సిన్నమ్మ వొచ్చింది" అనే వచన కవితా కథా కావ్యాన్ని పరిశీలిస్తే ఈ కావ్యాన్ని రాయడంలో రంధి సోమరాజు గారు కొత్త పద్ధతి చూపారు. ఇందులో అటు పామర భాష అయిన వ్యవహారిక భాషను, ప్రామాణిక భాషను కూడా వాడారు. కథనం చేస్తున్నప్పుడు ప్రామాణిక భాషను, కొన్ని పాత్రల భావాలనూ, అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నప్పుడు పామర భాషను వాడారు. ఈ వచన కవితా కథా కావ్యంలో రంధి సోమరాజు గారు సామాజిక అంశానికి సంబంధించిన వస్తువునే ఇతివృత్తంగా తీసుకొన్నారు. సమసమాజ స్థాపన ఇందులోని వస్తువు.

రంధి సోమరాజు గారు అభ్యుదయ కవి. శాస్త్రీయ సామ్యవాదాన్ని విశ్వసిస్తూ, సామ్యవాద సంఘం ఏర్పడాలనీ, కథానాయిక ఐన అమరావతి పాత్ర ద్వారా తన భావాలను ఇలా వెల్లడించారు -

"చదువు వచ్చిన వారు చదువు రాని వారిని
డబ్బున్న వారు డబ్బులేని వారిని
ఉద్వాహమాడి అసమానతా రాక్షసుణ్ణి
ఆవలకు నెట్టమంది" అని అన్నారు.

ఈ వచన కవితా కథా కావ్యంలో కథానాయిక అమరావతి అభ్యుదయ భావాలు కలిగినది. ధనిక వర్గంలో పుట్టిన ఆమె "సోషలిస్టిక్ పేట్రన్ ఆఫ్ సొసైటీ"నే ఊహిస్తుంది. అమరావతిని రోజూ కళాశాలకు తీసికెళ్ళే

ముసలి రిక్షావాడు జబ్బుపడి, వాడి స్థానంలో కుర్ర రిక్షా వాడైన శివుడు అమరావతిని కాలేజికి తీసుకెళ్ళడానికి వస్తాడు. వాని మాటల ద్వారా చలించిపోయిన అమరావతి జబ్బుపడ్డ ముసలి రిక్షావాణ్ణి చూడటానికి రిక్షావాళ్ళు ఉంటున్న మురికివాడకు వెళుతుంది. అక్కడి పరిస్థితులను చూసి ఆ మురికి పేటను, అక్కడ ప్రజలను చైతన్యంలోకి తీసుకురావాలని, దాన్ని ఆచరణలో పెట్టాలంటే రిక్షావాడైన శివుణ్ణి పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకుంటుంది. దానికి అమరావతి తండ్రి మొదట కాదని, తర్వాత ఒప్పుకొంటాడు. చదువు లేని వాణ్ణి పెళ్ళి చేసుకొంటానని అమరావతి నాన్నకు చెప్పినపుడు ఆమె మనస్సులోని సంస్కరణ భావాలను కవి ఇలా వ్యక్తం చేశారు. -

'ఎవరైనా ఒకరు
అడుగు పెట్టనిదే
అడుగు జాడలుండవు
ఆ ఒకరూ నేనైతే తప్పా' అని సమాజంలోని అసమానతను తొలగించడానికి ప్రగతి శీలమైన భావాలతో ముందుకు వెళ్ళడానికి, కొత్తదారిలో నడిచి తర్వాత వారికి ఆదర్శ ప్రాయం కావాలని కవి వ్యక్తం చేశారు.

అమరావతి, వాళ్ళ నాన్నను ఒప్పించి, రిక్షావాళ్ళున్న గూడానికి వెళ్ళేందుకు సంకల్పిస్తుంది. తర్వాత ముగ్గురు స్నేహితులతో కలిసి ఆ గూడానికి వెళ్ళి, అక్కడ వారికి నిశ్చలంగా, నిర్మలంగా సేవ చేస్తుంది. పెళ్ళికంటే సమాజంలోని కుళ్ళు కడగడం ముఖ్యమని భావించి పెళ్ళి వద్దని నిశ్చయించుకొంటుంది. అక్కడ వాళ్ళ జీవన పరిస్థితులను, వారు ఎదుర్కొనే అరాచకాలను, వారి ఆందోళనలను చూసి తానొక నిర్ణయానికి వచ్చిందని రంధి సోమరాజు గారు చెబుతూ -

'ఈ సమాజాన్ని సమూలంగా నాశనం చెయ్
తీసుకపో ఇంటింటికీ విప్లవ జ్వాలలు
మండించు ఆకటి నిప్పుతో ఆకసాన్ని
పండించు సరికొత్త నవ సమాజాన్ని
బుల్‌డోజర్ తో దున్నెయ్ ఎత్తుపల్లాలు
... ...
తిరగబడు తీరం అందే వరకూ
ఒరిగి పోకు ప్రాణం ఉన్నంత వరకూ' అని పేర్కొన్నారు.

ఇంతే కాకుండా -

'ఉక్కకు పుట్టె దీపం పురుగు విప్లవాలు వద్దు
ప్రతి రక్తకణంలో ప్రేళ్ళై ప్రాకి
విజృంభించే వటవృక్ష సమాజం వాంఛనీయం'

అని అంటూ మాటమాత్రంగా వెలువడే ఉద్యమాల వలన లాభం లేదని, ఉత్సాహవంతమైన, చైతన్యవంతమైన ఉద్యమాలే మార్పుకు దారి చూపుతాయని రంధి సోమరాజు తన అభిప్రాయాన్ని వ్యక్తీకరించారు..

అమరావతి తనకు తన ఆదర్శమే ముఖ్యమని భావించి తనను పెళ్ళాడటానికి వచ్చిన ధనవంతుడైన హిప్పీ కోరికను నిరాకరిస్తుంది. హిప్పీని ఉద్దేశించి, అమరావతి ఇలా మాట్లాడిందని చెబుతూ-

'పేదలకు సేవ కాని
పెళ్ళికాదు ముఖ్యం' అని అతనిని కూడా అభ్యంతరం లేకపోతే ప్రజలకు సేవ చెయ్యమని చెప్పిందని రంధి సోమరాజు పేర్కొన్నారు. మురికివాడలో అడుగుపెట్టిన అమరావతి అక్కడ రెండు రాజకీయ పార్టీల మధ్య నలిగిపోతున్న ప్రజలను ఉద్దేశించి ఇలా మాట్లాడింది అని చెబుతూ -

'సమాజం పూర్తిగా పొట్లిపోయి ఉంది
ఎక్కడ ముట్టుకుంటే అక్కడ
పొడుమై రాలి పోతోంది' అంటూ
'ఒక్కటైన ఈ శక్తి తో
రక్తపుటేరులు కాదు పారించడం
నవ సమాజాన్ని సృష్టించే
నిండు భక్తిని పెంచడం
అనుకుంది' అని రంధి సోమరాజు వెలిబుచ్చారు.

అమరావతి సేవలకు, ఆమె సిద్ధాంతాలకు ప్రజలు ప్రభావితులయ్యారని, సమాజం లోని రుగ్మతలను రూపుమాపడానికి పూనుకొన్నారని చెబుతూ -

'సేతులన్ని కలపండి
సేరిసేరి నవ్వండి
సుట్టూత మబ్బులల్లె
సేరిసూత్తేను
సక్కిలి గింత లెట్టింది
సందమామ
సిగురు కొమ్మొచ్చింది
సిన్నమ్మ వొచ్చింది
కొరివి బుర్రల సేట్లలూ
నీలకొరై ఆర్పింది
టింగరి బుచ్చి కొప్పునా
అందాలె ముడిసింది
కులాల కడిగి సంద్రాన పోసింది
కలువ పూలల్లె అందర్ని దిద్దింది' అని

సిన్నమ్మ(అమరావతి) వచ్చి గూడెం ప్రజలలో మార్పు తెచ్చిందనీ, సమానత్వ భావాన్ని కలిగింపచేసిందని రంధి సోమరాజు వ్యక్తం చేశారు.

గూడెంలోని ప్రజలలో తనూ ఒకటై, వాళ్ళ మనస్సుల్లో సిన్నమ్మగా స్థానం ఏర్పరచుకుంటుంది. ఆమె నిజాయితీ, గూడెం ప్రజలలో ఆమెకు ఉన్న పేరు ప్రతిష్టలను చూసి తమకు నూకలు చెల్లాయని భావించిన అవినీతి పరులు కొందరు అమరావతి ఉంటున్న గుడిసెకు నిప్పు పెట్టి బయట గొళ్ళెం పెడతారు.

గూడెం ప్రజల ఉద్ధరణ కోసం తన జీవితాన్ని ధారపోసిన అమరావతి అగ్నికి ఆహుతవుతుంది. గూడెం ప్రజలు చివరకు ఆ గూండాలను పట్టుకొంటారు. మరణానికి దగ్గరైన అమరావతి ప్రాణాలను వదిలే ముందు తన మాటలతో వారిలో కూడా మార్పు తెచ్చిందని చెబుతూ-

'మనమంతా గాలి లాంటి వారం
మనలోనే ఉన్న అవలక్షణాల కుళ్ళులో
ఉన్నప్పుడా గాలి
కుళ్ళు కంపుగా మారిపోతుంది
మనలోనే ఉన్న సద్గుణాల పూల తెమ్మరల మధ్య ఉన్నప్పుడు
లోకానికది ఆహ్లాదమై నిలిచి పోతుంది" అని చక్కటి సందేశాన్ని అందిస్తూ, పేద ప్రజల సేవలో సిన్నమ్మ తనను హారతిగా చేసుకుంది అంటూ ఈ వచన కవితా కథా కావ్యాన్ని కవి ముగించారు.

ముగింపు :

సమాజంలోని అసమానతలను రూపుమాపడానికి, సమసమాజ స్థాపనకు సామాజిక చైతన్యం అవసరమని సిన్నమ్మ వొచ్చింది అనే ఈ వచన కవితా కథాకావ్యం ద్వారా రంధి సోమరాజు గారు వెల్లడించారు.

ఆధార గ్రంథాలు :

1. సిన్నమ్మ వొచ్చింది (వచన కవితా కథాకావ్యం)- రంధి సోమరాజు
2. కవిత్వంలో కథా ప్రక్రియ- ఎస్.ఆర్. పృథ్వీ
3. వచన కవిత్వం - కుందుర్తి పాత్ర - ఆచార్య ఎస్.జి.డి చంద్రశేఖర్

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 4(1), April 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

పోలి కైఫీయత్తు విశేషాంశాలు

– డా॥. పొన్నంరెడ్డి కుమారి నీరజ, తెలుగు శాఖాధ్యక్షులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరు.

కైఫీయత్తు అనేది అరబ్బీ పార్శి పదం. దీనికి విశేష వృత్తాంతం, ఉదంతం, వివరణ అని అర్థాలు. ఒక గ్రామం, మండలం, దేశభాగాన్ని గూర్చి విశేషంగా రాసిన వృత్తాంతమే కైఫీయత్తు. ఇవి స్థానిక చరిత్రలవంటివి. ప్రస్తుత మన లోకల్ రికార్డుకు ఇవి సమానం. కథ, వృత్తాంతం, హకీకతు, పారికత్తు, యాదుదాస్తు, అర్జిదాస్తు అని కైఫీయత్తుకు పర్యాయ పదాలు. హకీకత్ అంటే నిజమైన వృత్తాంతం. యాదుదాస్తు అంటే జ్ఞాపకం ఉంచుకోదగింది. అర్జిదాస్తు అంటే డైరీ వంటిది. వృత్తాంతం, గుర్తు, దినచర్యలు కలిసినదే కైఫీయత్తు.

కైఫీయత్తుల రచన ప్రబంధ యుగానంతరం విస్తృతమైంది. ఇవి గ్రామ దినచర్యలవంటివి.

భారత దేశంలో బ్రిటిష్ పాలనాకాలంలో కొన్ని సంస్కరణలు తీసుకొచ్చారు. మెకంజీ కాలంలో మండలాల చరిత్రను ప్రామాణికంగా రచించడానికి స్థానికులను, గ్రామాధికారులను, జమీందారులను, వివిధ హోదాల్లోని అధికారులను ప్రోత్సహించారు. ఆయన సర్వేయర్ జనరల్ గా ఉన్న కాలంలో ఒక సమగ్ర ప్రణాళిక రూపొందించారు. ఫలితంగా కైఫీయత్తుల రచన పుట్టుకొచ్చింది. క్రమంగా విస్తృతమైంది.

కైఫీయత్తుల్లో రాజకీయ, చారిత్రక, సాంస్కృతిక విశేషాలతో ప్రజా చైతన్యం, సాధారణ ప్రజల త్యాగాలు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తాయి.

కైఫీయత్తు విశేషాలు తెలిపే కథనం, సంగతి, పరిస్థితులు, స్థల విశేషాలు, చారిత్రక, రాజకీయ, భౌగోళిక స్థితిగతులున్న కవిలె కట్టెలు. కల్నల్ కాలిన్ మెకంజీ (1754-1821) దేశ చరిత్రకు సంబంధించిన విలువైన సమాచారం సేకరించి పెట్టాడు. అవే మెకంజీ కైఫీయత్తులుగా ప్రసిద్ధి పొందాయి.

మెకంజీకి కైఫీయత్తులు సేకరించడంలో సహాయ పడినవారు కావలి వెంకట బొర్రయ్య (1776 -1803). ఈయన భారత దేశంగురించి, ఇక్కడి సంస్కృతి గురించి, చరిత్రగురించి మెకంజీకి చెప్పాడు. ఈయన 27 సంవత్సరాల వయసులో చనిపోతే ఆయన సోదరులైన కావలి రామస్వామి, కావలి లక్ష్మయ్య మెకంజీకి సహాయకులుగా ఉన్నారు. మెకంజీ సేకరించిన రాతప్రతులు పాడైపోతుంటే సి పి బ్రౌన్ తన సొంత ఖర్చుతో నకళ్ళు రాయించాడు. సుమారు 60 సంపుటాల్లో మెకంజీ కైఫీయత్తులున్నాయంటారు.

కైఫీయత్తులు కొన్ని చిన్నవి, కొన్ని పెద్దవి. ఐదారు వాక్యాలు మొదలు పదహైదు ఇరవై పేజీలున్న కైఫీయత్తులున్నాయి.

కైఫీయత్తుల్లో కనిపించే లక్షణాలు :

- రచనా కాలాన్ని సూచించే వాక్యం లేదా ఏ గ్రామానికి సంబంధించిన కైఫీయత్తో తెల్పడం.
- గ్రామ చరిత్ర సంగ్రహంగా ఉంటుంది.
- గ్రామ చరిత్రను వారికి తెలిసినంతవరకూ ప్రాచీన కాలం నుండి చెప్పడం.
- చరిత్ర తెలియకపోతే స్థానికులు, పెద్దల వల్ల తెలిసిన విశేషాలు చెప్పడం.
- గ్రామ సరిహద్దుల వివరణ ఉంటుంది.
- చారిత్రక విశేషాల వివరణ ఉంటుంది.
- గ్రామంలోని ఆలయం, మసీదు మొదలైన వాటి చరిత్రలు చెప్పడం.
- గ్రామంలోని చెరువులు, నదులు, పర్వతాలు, అరణ్యాలు, బావులు, భౌగోళిక పరిస్థితుల గూర్చి చెప్పడం.
- మనుషులు, పాడిపశువులు, పంటలు, క్షేత్రాల వివరణ ఉంటుంది.

■ ముగింపు వాక్యం, సంతకం ఉంటాయి.

పోలి కైఫీయత్తు - విశేషాలు :

ఒక వంశాన్ని నిలిపిన 'పోలి' కథ ఈ కైఫీయత్తులో కనిపిస్తుంది. ఆమె త్యాగం, దానివల్ల ఒక గ్రామం పొందిన ప్రయోజనం ఈ కైఫీయత్తులోని విశేషాలు.

ఎనిమిది వందల సంవత్సరాల క్రితం జరిగిన యదార్థ గాథ ప్రజల నోళ్ళలో ఆ ప్రాంతంలో బతికుంది. ఆ ప్రాంతం పేరు అత్తిరాల. దానికి అరతురేవుల అనే పేరుకూడా ఉంది. ఇది కడప జిల్లా రాజంపేటకు దగ్గరలో ఉంది. దానికి దగ్గరలో శేషాచల కొండలు, తుంబురుకోన ఉన్నాయి. ఆ కొండను మత్స్యగిరి అనేవారు.కొండూరుకు దగ్గరగా ఉండటంవల్ల కొండూరు తిప్ప అనేపేరొచ్చింది. ఈ కొండూరు తిప్ప కిందే కొండూరు గ్రామముంది. ఈ గ్రామంలో అన్నికులాలతో పాటు పాకనాటి (పోకనాటి) కాపులుండేవారు.

పాకనాటి కాపులకు కాటమరెడ్డి రెడ్డిగా ఉండేవాడు. ఒకరోజు రెడ్డి దగ్గర పనిచేసే మనుషులు కట్టెలు కొట్టుకొని ఎడ్లబండి మీద వస్తుండగా పక్కూరైన ఉడుమూరుకు చెందిన ఒక ముసలావిడ దారిలో కూర్చుని రాట్నం ఒడుకుతూఉంటుంది. వాళ్ళెంత అరిచినా ఆమె పక్కకు జరగక బండిక్రిందపడి చచ్చిపోయింది. ఈ విషయం తెలిసిన ఉడుమూరు ప్రజలు కొండూరుమీద దాడి చేసి కాటమరెడ్డిని, భార్యనూ చంపేశారు. అతని ఒక్కగానొక్క కొడుకును చంపేస్తే అతని వంశం నాశనమౌతుందని మహలులో ఆ కొడుకుకోసం వెతుకుతుంటారు.

కాటమరెడ్డి భార్యతోపాటు అమ్మగారింటినుండి వంటమనిషిగా పోలి అనే స్త్రీ వచ్చింది. ఆమె తన కొడుకును, రెడ్డి కొడుకును తనవద్దపెట్టుకొని ఉంటుంది. వాళ్లొచ్చి రెడ్డి కొడుకెవరని అడగ్గానే తన కొడుకును చూపించి రెడ్డి కొడుకును కాపాడుతుంది.

రెడ్డి కొడుకు పోలి దగ్గరే పెరిగి పెద్దవాడౌతుంటాడు. అందరు అతన్ని బోనగత్తె కొడుగ్గానే చూస్తుంటారు. పోలి ఇది భరించలేక ఒకరోజు ఆ పిల్లాణ్ణి వెంటబెట్టుకొని కాటమరెడ్డి బావమరుదుల దగ్గరకు తీసుకెళ్లి జరిగింది చెప్తుంది. వాళ్ళు ఆనందంతో ఆ పిల్లాణ్ణి చేరదీసి వెంకటరెడ్డి అని పేరుపెడతారు. పోలి సహాయంతో కాటమరెడ్డి దాచిన నిధిని సంపాదిస్తారు. పోలి త్యాగాన్ని గుర్తించిన వెంకటరెడ్డి నీకేదైనా కోరిక ఉంటే చెప్పు తీరుస్తాను అంటాడు. ఆమె తనకు సంతానం లేదు కాబట్టి తన పేరుతో ఒక చెరువును నిర్మించమంటుంది.

వెంకటరెడ్డి తల్లి మాటను గౌరవించి చెరువు తవ్వించి పోలిచెరువు అని పేరు పెడతాడు. అలా వెంకటరెడ్డి ఇంటిపేరు పోలి అయ్యింది. ఆ చెరువువల్ల వందల ఎకరాల్లో పంటలుపండుతుంటాయి. ఐతే ఒకసారి కొండూరు తిప్పకు దక్షిణానున్నకట్ట తెగిపోతుంది. వెంకటరెడ్డి ఏంచేయాలని ఆలోచిస్తుంటే ఒకరోజు రాత్రి కలలో పాము కన్పించి నేను వెళ్తున్న దారిలో ఆనకట్ట కట్టమని మాయమౌతుంది. అలానే చేయడంతో కట్ట మరెప్పుడు తెగిపోలేదు.

చెరువు కట్టకు చుట్టూ కొండను కలుపుతున్న కట్ట తెగిపోతుంది. దాన్ని ఎలా పూడ్చాలని ఆలోచిస్తుంటే అతని ఇద్దరు కూతుళ్లలో చిన్నామె తాను చెరువుకు బలౌతానని చెప్తుంది. ఆమె సకలక్క. ఆ పేరుతోనే తర్వాత ఆ చెరువు ప్రసిద్ధమౌతుంది. సకలక్క ఆత్మార్పణం చేసుకున్నాక అక్కడ సకలక్క విగ్రహం, పాము బొమ్మను ప్రతిష్ఠించారు. జనులంతా ఆమెను కొలుస్తుంటారు. పిలిస్తే వచ్చి కాపాడేది ప్రజలందరూ విశ్వసించేవారు.

ఒకరోజు ఒక గొర్రెల కాపరి గొర్రెలు కాస్తుంటాడు. అతడు తన బిడ్డకు సకలక్క పేరును పెట్టుకొని ఉంటాడు. రోజూ సమయానికి భోజనం తెచ్చే కూతురు ఒకరోజు తీసుకురాకపోయేసరికి ఆకలితో సకలక్కా అని అరుస్తాడు. దేవత సకలక్క పలుకుతుంది. గొర్రెల కాపరి కోపంతో నేను నిన్ను పిలవలేదు నా బిడ్డను ఆకలితో పిలిచా నంటాడు. అప్పటినుండి సకలక్క పలకడం మానేసిందని అంటారు.

పోలి చెరువుకిందున్న కాలువల్లో గోవిందమ్మ కాలువ ఒకటి. వెంకటరెడ్డి కూతురు గోవిందమ్మ తలపైన చుండ్రు ఎక్కువవుతోంది ఈ ఊరి నీళ్లు సరిగా లేవని అత్తతో అంటే ఆమె మీనాన్నతో చెప్పి కాలువ తవ్వించమంటుంది. ఆలా తవ్వించిన కలువే గోవిందమ్మ కాలువ అనీ, అత్తా కోడళ్ల కాలువ అనీ ప్రసిద్ధమైంది.

ఈ పోలి గ్రామంలో సిద్ధేశ్వరుని గుడి, అక్కదేవతలు, పుట్టమ్మ గుడి , విఘ్నేశ్వరాలయం,శివాలయం వీటి మధ్య వెంకటరెడ్డి భవంతి, వీరగల్లు ఉన్నాయి.

పోలి కైఫీయత్తులోని విశేషాలు :

మొదటి భాగంలో గ్రామ చరిత్ర, గ్రామ విశిష్టత చెప్పారు. పౌరాణికంగా ఆ గ్రామానికున్న ప్రాశస్త్యాన్ని కిరాతార్జునీయం కథద్వారా చెప్పారు. భక్త కన్నప్ప కథను ప్రస్తావించారు. చోళ రాజుల కాలంలో కాటమరెడ్డి అనే పాకనాటి కాపు కాలంలో జరిగిన పోలి కథను వివరించారు. వెంకట రెడ్డి కాలంలో జరిగిన పనులు, కట్టిన కట్టడాల విశేషాలను ఇందులో చూడవచ్చు.

ఈ గ్రామాన్ని గురించి దొరికే శాసన విశేషాలను మనం గమనించవచ్చు. శ్రీ కృష్ణదేవరాయల కాలంలో వేయించిన శాసన విశేషాలు. కరి వరదరాజస్వామికి బలిపీఠం చేయించి ప్రతిష్ఠిం చిన విషయం.

సదాశివరాయలు, కొమర అనంతరాజు, అతని కొడుకు వెంకటరామరాజు కాలంలో జరిగిన పనులు, వేయించిన తామ్ర శాసన వివరాలు, కాలానుగుణంగా వివిధ సందర్భాల్లో ఈ గ్రామంలో జరిగిన అభివృద్ధి, దేవాలయాలకు ఇచ్చిన దానాలు ఈ కైఫీయత్తులో కనిపిస్తాయి.

ఈ గ్రామం చుట్టుపక్కలగల గ్రామాలకు ఆ పేర్లు రావడానికిగల కారణాలు ఇందులో కనిపిస్తాయి. కొందరు వారి పేరుమీద గ్రామాలను నిర్మించేవారని తెలుస్తుంది. నేడు వ్యక్తుల పేర కాలనీలు వెలసినట్లు.

చింత, నేరేడు తోటలు వేయించిన వివరాలు తెలుస్తాయి.

ఒకప్పుడు పోలి పాలంలో ఉన్న ఊరు తర్వాత ఎలా మారిందో తెలుసుకోవచ్చు.

పోలి గ్రామంలోని గుళ్ళు, గోపురాలు, పర్వతాలు, నదులు, శాసన విశేషాలగూర్చి తెలుసుకోవచ్చు.

తేదీలతోసహా వివరాలు కనిపిస్తాయి.

భాషా విశేషాలు :

వ్యాకరణ నియమాలులేని భాషాశైలి, పదాల వాడుక ఈ కైఫీయత్తులో కనిపిస్తాయి. వాడుక భాషకు అనుకూలంగా మాట్లాడుతున్నట్లు రాసే విధానమున్నట్లు ఈ కైఫీయత్తునుబట్టి తెలుస్తుంది.

కైఫీయత్తులు రాసినవారు సామాన్య భాషా జ్ఞానం కలవారైనందున తమకు పరిచయమున్న భాషనే ఉపయోగించారు. ఇందులోని భాషను వ్యవహార భాషా అనొచ్చు.

వ్యాకరణ నియమాలు లేని భాషాశైలి, పదాల వాడుక ఈ కైఫీయత్తులో కనిపిస్తాయి.

వ్యావహారిక భాషలో రాయడం చూడచ్చు.

కైఫీయత్తులు రాసినవారు సామాన్య భాషా జ్ఞానమున్న వారు కాబట్టే తమకు పరిచయమున్న భాషనే ఇందులో వాడారు.

ఆగ్నేయం = ఆజ్నేయం, దక్షిణం = దక్షణం, అత్తిరాల = హత్తిరాల , ఒకనాటి = వకనాటి, మేనమామలు = మ్యానమామలు వంటి ప్రయోగాల్లో మాట్లాడే భాషను ఉపయోగించారు.

వలపలగిలకతో రాసిన పదాలు కనిపిస్తాయి. ఉదా: అ చకుడ్ని, అ జునుడు, మాగం

బోనగత్తె, దేవళం వంటి పదాలు ప్రాంతీయతను పట్టిస్తాయి.

అరబ్బీ, పారశీ, ఉర్దూ పదాలనేకం కనిపిస్తాయి. ఉదా: మజరా, జప్తి, అలాహిదా

పౌరాణికాంశాలు చెప్పే సందర్భంలో వాక్యంలో తెలుగు సంస్కృతంతో కూడిన మిశ్రశైలి కనిపిస్తుంది.

ఉదా : ''యీ కిరాతకుడు మాంసఖండం తీసుకుని వచ్చినప్పుడు - స్వస్వరూపం ధరించి వుండినందున వక నేత్రములో నుంచి వుదకం శ్రవించినట్టుగా కిరాతకుడికి కనుపడ్డందున''.

కైఫీయత్తులు మన గ్రామచరిత్రను చెప్పే కవిలె కట్టెలు. గ్రామాధికారులు ఊరినిగురించి తెలిసిన విషయాలు భద్రపరిచేవే కైఫీయత్తులు. నేటి సమాజం అంగీకరించని అద్భుత విషయాలు కైఫీయత్తుల్లో కని పిస్తాయి. గ్రామస్తులకు గ్రామంపట్లగల నిబద్ధత, మానవ సంబంధాలపట్ల విశ్వాసం ఈ కైఫీయత్తుల్లో చూడవచ్చు. భాషలో సరళత, మౌఖిక భాషకు దగ్గరగా ఉండటం వీనిలో ప్రత్యేకత. కైఫీయత్తులు పౌరాణిక, రాజకీయ, చారిత్రక, సాంస్కృతిక విశేషాలను అందించే చారిత్రక పత్రాలు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 4(1), April 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

మరో 'మాల్గుడి డేస్' సత్యం శంకరమంచి 'అమరావతి కథలు'

– డా॥ ఎం. లోకేశ్వర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రచురణల కేంద్రం, ద్రావిడ విశ్వ విద్యాలయం, కుప్పం.

'సత్యం శంకరమంచి' అంటే తెలుగు ఆర్కే నారాయణ్. అమరావతి కథలంటే తెలుగు 'మాల్గుడి డేస్' అన్నమాట. శంకరమంచి సత్యం రాసిన అమరావతి కథల్లోని పాత్రలు ఎక్కడో వుండవు. చదువుతుంటే అరె.. ఇది ఆమె మన ఎదురింటామె కదా.. ఆయన మన పక్కింటాయన కదా. ఆ పిల్లాడు మన పక్కవీధి పిల్లాడు కదా.. అనే అనిపిస్తుంది కానీ ఎక్కడో ఓ రచయిత సృష్టించిన పాత్ర అన్న ఆలోచన కూడా మనకు రాదు. అమరావతి కథలు అంటే మన కథలే.. మన వూరి కథలే.. అందుకే 'అమరావతి కథలు' దేశవ్యాప్తంగా పేరు గాంచాయి. అందరూ తమను తాము అద్దంలో చూసుకుంటున్న భ్రాంతిని కలగజేశాయి.

సత్యం శంకరమంచి గుంటూరుజిల్లాలోని అమరావతిలో 1937 మార్చి 3న శేషమ్మ, కుటుంబరావు దంపతులకు జన్మించారు. ఆయన తల్లిదండ్రులు తన చిన్ననాడే మరణించడంతో సీతమ్మ, పెదపున్నయ్య ఆయనను పెంచిపెద్దచేశారు.

ఏలూరులోని సర్ సిఆర్.రెడ్డి కళాశాలలో బిఏ, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్బి చదివారు సత్యం. అమరావతి కథలతో పాలు, కార్తీకదీపాలు, రేపటిదారి, సీత స్వగతాలు, ఆఖరి ప్రేమలేఖ, ఎడారిలో కలువపూలు, హరహర మహదేవ వంటి అనేక రచనలు ఆయన చేశారు.

షేక్ జాన్సన్‌శాస్త్రి, శారదానాథ్, సాయిరాం అన్న కలంపేర్లతో ఆయన దిన, వారపత్రికల్లో ఎన్నో వ్యంగ్య వ్యాసాలు రాశారు.

ఆకాశవాణిలో ఉద్యోగం చేశారు. ఆయన రాసిన 'అమరావతి కథలకు 1979లో రాష్ట్ర సాహిత్య అకాడమీ అవార్డు కూడా లభించింది. 'శ్యామ్ బెనగల్' అమరావతి కథలను హిందీలో ధారావాహికలుగా రూపొందించారు. ఈ ధారావాహికలు 1994- 1995లో జాతీయ దూర దర్శన్‌లో ప్రసారమై అందరి ప్రశంసలను పొందాయి. ఈ ధారావాహికలను అమరావతిలోనే చిత్రించడం మరింత విశేషం.

తెలుగులో తరంగ ఫిల్మ్స్ బేనర్‌పై తరంగ సుబ్రమణ్యం వీటిని ధారావాహికగా చిత్రీకరించారు. ఇది రాష్ట్ర దూరదర్శన్‌లో ప్రసారమైంది.

అమరావతి గ్రామం, అక్కడి ప్రజల జీవనంతో మమేకమైన దాదాపు వంద అమరావతి కథలు 1975-77 మధ్యకాలంలో ఆంధ్రజ్యోతి వారపత్రికలో ప్రచురితం అయ్యాయి.

దీని నేపథ్యాన్ని గురించి చెబుతూ "ఓ సాయంవేళ పురాణం సుబ్రమణ్యశర్మ (అప్పటి ఆంధ్రజ్యోతి వారపత్రిక సంచాలకులు) ఉన్నట్టుండి మీరు అమరావతి కథలు అని ఎందుకు రాయకూడదు? అన్నారు. ఓ క్షణం అవాక్కయి పోయాను. ఎప్పటిమాట! పన్నెండేళ్ల క్రితం జైపూర్‌లో పనిచేసేటపుప్పుడు అమరావతి కథల పేరిట కొన్ని కథలు రాద్దామని నోట్సు రాసుకోవటమేమి, ఇప్పుడు ఎవరో చెప్పినట్లు ఈయన అడగటమేమి! తేరుకుని వరసగా నాలుగు కథలు అశువుగా చెప్పాను" అంటారు సత్యం అమరావతి కథల కృతజ్ఞతలలో...

"తెలుగులో మల్లాది రామకృష్ణశాస్త్రి, శ్రీపాద సుబ్రమణ్యశాస్త్రి, విశ్వనాథ సత్యనారాయణ వంటి మహనీయుల రచనల సరసన పెద్దపీట వేసి గౌరవించ దగినవి. వేయిపుటల వేయిపడగల కథలో సత్య నారాయణగారు చిత్రించిన తెలుగు జీవన విశ్వరూపానికి మూడు పుటలలో - మూడు వాక్యాలలో- మూడు మాటలలో ఈ కథలు అద్దంపట్టి చూపాయి" అంటారు ముళ్లపూడి వెంకటరమణ ముందుమాటలో.

''అమరావతి కథలు భావకవిత్వంలాంటి లిరికల్ కథలు'' అంటారు వావిలాల సుబ్బారావు.

''అమరావతి కథలు... విశ్వరూప సాక్షాత్కారం... ప్రతి కథలోనూ వుండే కొసమెరుపే కథలకి మకుటం.. తెలుగుదేశ చరిత్ర.. తెలుగువారికి దొరికిన మహా ప్రసాదం.... కథలన్న కథలా ఎలాంటి కథలవి... అతగాడి రాత బాపు గీత వెలుగు వెన్నెల కలనేత'' అంటారు ఎమ్వీయల్

అమరావతి కథలంటే ఒక్కమాటలో చెప్పాలంటే వ్యంగ్యం, హాస్యం కలగలిసిన దు:ఖం... ఇదే నిజమైన జీవితం... ఆ జీవితానికి దర్పణం 'అమరావతి కథలు.' ఇంతకుమించి మరేమీ లేదు. ఈ కథల్లో మనకెక్కడా నేలవిడిచి సాము చేయడం కనిపించదు.

ఇక ఇందులోని మహిళా పాత్రలను గురించి చెప్పుకోవాలంటే పెద్దగా ఏం వుండదు. వారేమీ ఉద్యమ కారులు కాదు. ఫెమినిస్టులు కాదు. బాగా చదువుకున్నవారు కాదు. పెద్దగా లోకజ్ఞానం కలిగినవారు కూడా కాదు. కానీ ఇంకేదో వారిలో వుంది. అది వారి గుండెల్లో తడి.. ఆ తడి మన కళ్లనూ, గుండెనూ కూడా చెమర్చేలా చేస్తుంది. మనింట్లో, పక్కింట్లో, పారుగింట్లో కనిపించేవారే ఇందులోనూ వుంటారంతే.. ఆ మహిళల్లోని ఆనందం, దు:ఖం, ఆగ్రహం, ఈర్ష్య, మాత్సర్యం.. అంతలోనే వాటన్నింటినీ సమూలంగా కడిగేసే కృష్ణమ్మ.. అన్నీ సమాంతరంగా నడిచే పాయలు.. అందుకే 'అమరావతి కథలు' అందులోని మహిళలు ఉత్తుంగ గంగా తరంగాలు.

'ఒక రోజెళ్లిపోయింది' అనే కథలోకి వస్తే పిచ్చయ్య గారు, ఆయన భార్య సీతమ్మ ఒక సాధారణ జంట. సీతమ్మ లేనిదే పిచ్చయ్య లేడు. నిద్రలేచినప్పటినుంచీ మళ్లీ నిద్రపోయేవరకూ ఆయనవెంటే వుండే కనిపించని నీడ సీతమ్మ. పిచ్చయ్య భోజన ప్రియుడు. వంటలో, వడ్డనలో సీతమ్మ ఆయనకు అమ్మ.

ఓ రోజు పిచ్చయ్యగారు నిద్రలోనే వెళ్లిపోయారు. అపుడు సీతమ్మ ఆయన కాళ్లదగ్గర పడుకుని నిద్రపోతున్నారు. ''ఆయన కాళ్లకట్ట నుంచి లేచిన సీతమ్మగారు పిచ్చయ్యగారు పోతే గొల్లుమనలేదు. 'బొట్టుమాత్రం చెరుపుకుని' 'ఇంతకాలం నా ఎదురుగా వుండేవారు. ఇప్పుడు నాలోనే ఉన్నారు' అనుకుంది.

ఎంతటి స్థితప్రజ్ఞత. ఇంతటి స్థితప్రజ్ఞతను కనబరచడం ఎవరికి సాధ్యం. ఎంతటి విద్యావంతులు, లోకాన్ని విస్తృతంగా చూసినవారికైనా ఈ గ్రామీణ, సాధారణ గృహిణి స్థాయి స్థితప్రజ్ఞతను సాధించడం సాధ్యమేనా! యోగులకే సాధ్యమైన ఈ సాధనను ఆ చదువురాని గృహిణి కనబరిచింది. ఇదే అమరావతి కథల్లోని మహిళల గొప్పదనం.

మరో కథ 'రాగిచెంబులో చేపపిల్ల' సుబ్బమ్మగారు డెబ్భైఏళ్ల పండు ముత్తయిదువ. నిప్పులను కూడా నీళ్లతో కడిగే ఛాందసురాలు. వొడ్డిరవాళ్లు తెచ్చిపోసిన గాబులోని నీళ్లలో మండుతున్న కట్టెపేడును తెచ్చి ముంచి శుద్ధిచేస్తుంది. ఆ నీటితో ఇంటిపని చేసుకుని వంటనీటి కోసం కృష్ణకు బయలుదేరుతుంది. రామయ్యగారి దొడ్డి దగ్గరకు వెళ్లి అక్కడ కర్రి ఆవు పంచితాన్ని తలమీద చల్లుకుని కృష్ణకు బయలుదేరుతుంది. ఆ కర్రావుకు ఈవిడ్ని చూస్తేనే చిరాకు. తలవిదిలించి బుసలు కొడుతూ ముందుకు దూకబోతుంది. సుబ్బమ్మ ఆ ఆవును బ్రతిమలాడుకుంటుంది. చివరికి పాలేరు సాయంతో ఆవు పంచితం పట్టుకుంటుంది.

కృష్ణకెళ్లి నీళ్లు సక్రమంగా తెచ్చుకుంటుందా అంటే అదీలేదు. ఎవరో ఎదురొచ్చారనో.. లేక అన్నంమెతుకు కాలికింద పడిందనో బిందెలకు బిందెలు నీళ్లు ఒడ్డున కుమ్మరిస్తుంది. చివరికి నీళ్లు తీసుకుని ఇంటికి వచ్చి శుద్ధిచేసి అన్నంవండి తినేటప్పటికి ఆమె భర్తకు నీరసం వచ్చేస్తుంది. రోజూ ఇదే తంతు.

ఒకరోజు భోజనం ముగించుకుని పీటతలకిందేసుకుని నడుంవాల్చిన సుబ్బమ్మకు దాహం వేసింది. వెళ్లి చెంబుతో

నీళ్లు ముంచుకుని సగం తాగి చెంబులోకి చూసి గావు కేకేసింది. ఆ అరుపుకు నిద్రపోతున్న భర్త సత్యనారాయణ ఏమైందో అని పరుగున వచ్చాడు. తీరా చూస్తే రాగిచెంబు నీళ్లల్లో చేపపిల్ల. చూస్తేనా మడి మసైందని వెక్కివెక్కి ఏడుస్తున్న సుబ్బమ్మ.

'పిచ్చిదానా! నువ్వు స్నానం చేసే కృష్ణలో చేపలులేవా? వొడ్డిర నాపరాయి మైలా? నువ్వు తినే అన్నం కాలికి తగిలే మైలా? నీ లోపల మైలలేదా?' అని మందలించాడు భర్త.

"ఎవర్నీ అంటకుండా ముత్యపుచిప్పలో ముత్యంలాగా బతకాలనుకుంది. నీళ్లలో చేపలా బతకాలని తెలిసింది కాదు. అందుకేనేమో రామయ్యగారి కర్రిఆవు తనని చూస్తే పొడవడానికి వస్తుంది" అనుకుంది సీతమ్మ.

సంప్రదాయాలు మనం తల్లిదండ్రులనుంచీ, తర తరాలనుంచీ స్వీకరించే వారసత్వాలు. అయితే ఇవి శృతి మించకూడదని వాతలు పెడతారు సత్యం. జీవితాంతం అర్థంలేని ఆచారాలను, మైలను పాటించిన సుబ్బమ్మ డెబ్భైఏళ్ల వయసులో జీవిత చరమాంకంలో చేపనుంచి పాఠం నేర్చుకుంది. ఇపుడు మారినమనిషి సుబ్బమ్మ. ఈ మార్పే మున్ముందు ఆమెను విస్తృత ప్రపంచానికి దగ్గర చేస్తుంది.

ఇంకోకథ 'పందిరిపట్టిమంచం' ఈ కథలో చినముత్తెం దేవదాసి. ఆమె తల్లి పెదముత్తెం. అయితే ఆ తల్లి అందర్లాంటిది కాదు. కూతురి మనసెరిగి మసలుకునే అమ్మ. చినముత్తెం రూపంలో అప్సరస. ఆమె గజ్జకడితే ఊళ్లో మగాళ్ల గుండెలు ఘల్లుమనాల్సిందే. ఆమె ఆడుతుంటే జనాలు చిత్తరువులే. ఆమె ఓరచూపు తాకితే చాలని తపస్సుచేసేవారెందరో..! అయితే చినముత్తెం మనసును గాలమేసి లాక్కున్నాడు పాటగాడు బుల్లి రామయ్య. పెద్దపెద్ద జమీందార్లను, ధనవంతులను, రూపవంతులను కాదని, పూటకు గతిలేని బుల్లి రామయ్యను చేరింది చినముత్తెం.

"ఏమే కాణీలేనివాణ్ణి కట్టుకుంటావా? పెళ్లాంబిడ్డలున్న వాడికి పెళ్లాం అవుతావా' అంది అమ్మ. "మనసు ఆయనదైన తర్వాత ఆయన కాణీ నాకెందుకమ్మా, నా కాసులు ఆయనవి కావా? ఆయన పిల్లలు నా పిల్లలు కారా? ఆయమ్మ నా అప్ప కాదా!" అంది చినముత్తెం.

బుల్లిరామయ్య కుటుంబబాధ్యతను సంతోషంగా భుజాలకెత్తుకుని వెళ్లింది చినముత్తెం. చివరి రోజులొచ్చాయి. బుల్లిరామయ్య కంట్లో కన్నీళ్లు.. తుడి చింది చినముత్తెం. నీకూ పిల్లలకూ నేను ఏవీ ఇవ్వలేదు. నేను పోయాక ఈ పట్టెమంచం మీ ఇంట్లో పడకగదిలో వేయించు. పిల్లలు పెద్దవాళ్లయ్యాక పడుకుంటారు. అంది. ఆ మంచం బుల్లిరామయ్య ఇంటి శోభనపు (శుభకార్యపు) మంచమైంది అనాటినుంచీ.

ఆడవాళ్లు ఏం చూసి ఇష్టపడతారో తెలీదు కానీ, జీవితాన్ని సంపూర్ణంగా మననుపడిన మనిషికి సమర్పించుకుంటారన్న విషయాన్ని చెబుతుందీ కథ.

'కాకితో కబురు' కథలో జువ్వి తల్లిలేని పిల్ల. తండ్రి తాగుబోతు. మనిషిలా కాకుండా మానులా బతుకు సుఖపడతావని తల్లి ఆ పేరు పెట్టిందేమో అంటారు రచయిత. అంటే ఏ రకమైన భావోద్వేగాలూ లేకుండా అన్నమాట.

జువ్వికి తండ్రంటే ప్రాణం. ఇంటిపని చేస్తూ తాగు బోతు తండ్రిని పోషిస్తోంది. ఆ ఇంటావిడ ఏం పెట్టినా సరే తండ్రికి భాగం పెడుతుంది. అలాంటి జువ్వి చింతాలును ప్రేమించింది. కానీ తండ్రి నసేమిరా అనడంతో ప్రేమను గుండెల్లోనే అదిమిపెట్టుకుంది. చింతాలు పడవలో వంటవాడిగా చేరిపోయాడు. చింతాలు కబుర్లన్నీ తన చుట్టూచేరే కాకులు, చిలకలు, ఉడతలతో పంచుకుంటుంది జువ్వి. అవే జువ్వి మనసు తెలిసిన నేస్తాలు.

ఎపుడైనా చింతాలు కనిపిస్తే జువ్వి గుండెల్లో కోటి వీణలు... కళ్లల్లో గోదారి వరద. ఇది తీరని వ్యధ. అనుభవిస్తేనే అర్థం అవుతుంది. నేను మావకోసం ఏడవలేదని, నవ్వానని వెళ్లి మావతో చెప్పండంటుంది తనచుట్టూ చేరిన కాకులతో ఆమె..

తల్లిదండ్రుల బాధ్యతారాహిత్యానికి, అనాలోచిత నిర్ణయాలకు బిడ్డల మనసుకు అయ్యే గాయం గురించి తెలిపే కథ ఇది. తాను బాధ్యత తీసుకోకపోగా జువ్వికి నచ్చిన చింతాలును కూడా ఆమెకు దూరం చెయ్యడం ఏమిటంటూ జువ్వి నాన్నమీద కోపం వచ్చేస్తుంది ఈ కథ చదివాక మనకు.

'తులసి తాంబూలం' కలిసి పంచుకుంటే కష్టాలైనా సుఖాలేనన్న విషయాన్ని మనకు చెబుతుంది. వామనాచార్లు వేణుగోపాలస్వామి గుడిలో పూజారి. హారతిపళ్లెంలో కాణీపడితేనే ఆ పూట భోజనం. లేదంటే స్వామికి కూడా నైవేద్యం లేదు. ఓ వైపు జోరున తుపాను. భక్తుల జాడలేదు. చివరికి ఒక యాత్రికుడు తట్టలో అర్ధరూపాయి వేశాడు. ఒకపూట ముద్దపెట్టాడు స్వామి అని సంతోష పడ్డాడు. అంతలో చిల్లరకొట్టు సుబ్బయ్య వచ్చాడు. ఆ అర్ధరూపాయినీ బాకీ కింద చెల్లేసుకున్నాడు.

నివ్వెరపోయిన వామనాచార్లు వర్షంలో తడుస్తూ, పడుతూ లేస్తూ నీరసంగా ఇంటికి వచ్చాడు. భార్య తాయారమ్మ తులసిపూజ చేసుకుని ఇంట్లోకి వస్తోంది. భర్త చేతిలోనూ, చెంగునా చూసింది. విషయం అర్థమైంది. భర్తదగ్గరికి వచ్చి తీర్థంఇచ్చి నాలుగు తులసిదళాలు చేతిలోపెట్టింది. తానూ ఎదురుగా కూర్చుని తులసిదళాలూ నోట్లో వేసుకుని నమలడం మొదలెట్టింది.

"వాళ్లు దళాలు ఎలా నములుతున్నారంటే సుష్టుగా పిండివంటలతో భోంచేసి తృప్తిగా తాంబూలం నమిలినట్లు నములుతున్నారు. అలా నములుతూ ఒకళ్లను చూసి ఒకళ్లు నవ్వుకున్నారు. వామనయ్య గోపాల అంటే తాయారమ్మ వేణుగోపాలా అంది. తులసి దళాలు నమలగా నమలగా వాళ్లనోళ్లు పండాయి."

ఇక్కడ పండింది నోళ్లు కాదు... వారి దాంపత్యం. లేమిలో వున్న, తిండికూడా పెట్టలేని భర్తను తాయారమ్మ నిందించలేదు. ధైర్యాన్ని ఇచ్చింది. సంతోషాన్ని నింపింది. ఇక ఆ ఇంట్లో లేమి ఎక్కడ వుంటుంది? నేటి మహిళలు ఈ కథనుంచి తెలుసుకోవలసింది, నేర్చుకోవలసింది చాలా వుందని మనకు అనిపిస్తుంది ఈ కథ చదివాక.

అగ్రవర్ణాలుగా పేరుపొందిన బ్రాహ్మల జీవితంలోని మరో కోణం ఇది. తినడానికి తిండికూడా లేక, వేరే ఉపాధిని చేపట్టలేక వారు అనుభవించిన నిత్య దరిద్రాన్ని కూడా ఈ కథ మనకు చెబుతుంది.

'నీరు నిలవదు' కథలో భర్తాపిల్లల బాధ్యతలన్నీ అయ్యాక కృష్ణరేవులోకి చేరుకుంటున్నారు ఒక్కొక్కరుగా ఆడవాళ్లంతా.

సహచరులందర్నీ చూసిన కృష్ణమ్మకు ఆనందం ఆగక తుళ్లిపడుతోంది. వారి కబుర్లు విని ముచ్చట పడుతోంది. ఊళ్లో సంగతులన్నీ కృష్ణమ్మకు వినబడేలా రహస్యంగా, బహిరంగంగా ముచ్చటించుకోవడం మొదలెట్టారు. ఊళ్లో బుల్లెమ్మ పెట్టిన అప్పడాలగురించీ, సుబ్బయ్యగారి కొడుకు పెళ్లిలో నెయ్యికి బదులు డాల్డా వడ్డించడం గురించీ, రంగమ్మ కోడలితో మజ్జిగ చేయించడం గురించీ, సీతారత్నాన్ని మొగుడు కొట్టడం గురించీ, గిరిజ బుగ్గమీద రాత్రి మగడు చేసిన గాటు గురించీ.. ఒకటేమిటి ముందురోజు ఆ వూళ్లో జరిగిన జీవిత సర్వస్వాన్ని కృష్ణమ్మ ఒడ్డున ఆరబోశారు.

ఇదిలా సాగుతుండగా, 'రాజమ్మ కూతురు పెద్దమనిషైంది' అంది మహాలక్ష్మి శ్రీదేవితో. 'రాజమ్మ కూతురు పెద్దమనిషైంది, ఇహ కార్యం లగ్నమే ఆలస్యం' అంది పక్కావిడతో శ్రీదేవి.

అది రేవంతాపాకి చివరకు వచ్చేసరికి 'రాజమ్మ కూతురు కడుపుతో వుంది'గా మారింది. కాసేపటికి ఆ రాజమ్మే రేవుకొచ్చింది. అందరూ ఏమీ తెలియనివాళ్లలా అమాయకంగా ఆమెవైపు చూశారు. తన కూతురు పెద్దమనిషైందని చెప్పింది రాజమ్మ. 'ఓస్ ఇంతేనా' అనుకున్నారు వాళ్లంతా. మళ్లీ ఆ వార్త రేవంతా పాకింది.

"పదిగంటలకల్లా రేవు ఖాళీ అయిపోయింది. అంతా నిశ్శబ్దం. మురికి బట్టలు ఉతికినట్లుగానే, నిన్న ఊళ్లో

జరిగిన మంచీచెడూ, చిన్నవిషయం, పెద్దవిషయం సర్వమూ కిష్టవొడ్డున ఉతికేసి గిలక్కొట్టి వెళ్లిపోయారు ఆడంగులు. క్రిష్ణమ్మ ఆ కబుర్లన్నీ వింది. ఆ నీళ్లు ముందుకు వెళ్లిపోతాయి. రేపు కొత్తనీళ్లొస్తాయి. మళ్లీ అవి కథలు విని వెళ్లిపోతాయి. ఏ కబురూ, ఏ కథా నిలవ వుండదు. రుచే మిగులుతుంది" అంటారు రచయిత.

ఆడవాళ్లనోట్లో నువ్వుగింజ నానదు అంటారు. కానీ వారికున్న ఆ లక్షణమే తమ అంతరాంతరాల్లోని పొరలను సునాయాసంగా వదిలించుకునే సామర్థ్యాన్ని ఇస్తుంది. కృష్ణమ్మలాగే వారిది కూడా జరజరా సాగిపోయే తత్వం. ఎక్కడ ఆగని ప్రవాహాలు వాళ్లు. కష్టమైనా, సుఖమైనా అందరితో పంచుకుంటూ, అన్నింటినీ తమలో కలుపుకుంటూ సాగిపోయే జీవనప్రవాహాలు. ఈ కథ మనకు అవిషయాన్నే చెబుతుంది.

'ముద్దేలనయ్యా-మనసునీదైయుండ' భోగభాగ్యాలిచ్చేవాడికన్నా మనసు పంచుకునేవాడినే మగువ కోరుకుంటుందని, అధికారం, అహంకారం వున్నచోట ఆమె శరీరం వుంటుందేగానీ, మనసుమాత్రం నిలవదని హెచ్చరించే కథ.

కనకాంగి కొత్తగా అమరావతికి వచ్చింది. ఎంతటి అందగత్తె అంటే ఆమె నడుస్తుంటే చూడడానికి జనప్రవాహం ఏర్పడేది. ఆమె దగ్గరికి వెళ్లలేకపోయినా గుళ్లో ఆమె తాకిన నందిని తామూ తాకితే జీవితానికి సార్థకత అని పురుషులు నమ్మేవారు. ఎట్టకేలకు ఆమె రాయుడికి దక్కింది. రాయుడు ఆమె మహా సౌందర్యానికి దాసుడైపోయాడు. నగలు, పట్టుచీరలు, పువ్వులు, తినుబండారాలు... ఒక్కటేమిటి? కొండమీది కోతినైనా సరే క్షణంలో ఆమె ముందుంచేవాడు. ఎన్నుంటే ఏంటట! స్వేచ్ఛంటూ లేకపోయాక. కనకాంగి గుమ్మందాట వీల్లేదు. అపుడపుడూ కనకాంగిమీద జులుం, అధికారం చెలాయించేవాడు రాయుడు. ఆమె మనసు చివుక్కుమనేది.

చివరికి నగలు, పట్టుచీరలు, మల్లెపూలమీద ఏవగింపు పుట్టింది కనకాంగికి. మనిషిలో జీవం తగ్గింది. ఓరోజు ఉదయం చాకలి సంగడికి బట్టలు వేయమని అమ్మ పురమాయించింది. కనకాంగి స్నానం కూడా చేయకుండా సాదాచీర కట్టుకుని వుంది. సంగడి కళ్లు కనకాంగిమీద నుంచి మరల్చలేకపోయాడు. అచూపు కనకాంగి గుండెల్లో గుచ్చుకుంది. రోజూ సంగడితో కబుర్లాడేది. పూలూ, అత్తర్లూ, నగలూ ఇచ్చే సుఖంకంటే సంగడి సమక్షంలో గడిపే ఐదు నిముషాలే ఆమెకు ఆనందాన్నిచ్చేవి.

ఓ రోజు తన చీర అంచు సాఫీగా రాలేదని, సరి చేయమంది సంగడ్ని. "పవిట సగం విప్పి చీర అంచు చేతికిచ్చింది. సంగడు సరిచేశాడు. సంగడి ముఖం కనకాంగికి చేరువలో వుంది. కళ్లలో కళ్లు పెట్టి చూసుకున్నారిద్దరూ. సంగడు ముద్దుపెట్టుకోలేదు. కనకాంగి ముద్దివ్వలేదు. ఇద్దరి కళ్లల్లో నీళ్లు."

మగువ మనసును దేనితోనూ కొనలేమని, కేవలం ఆరాధనతోనే సాధించుకోగలమన్న నగ్ననత్యాన్ని బోధిస్తుంది ఈ కథ. మగువ స్వేచ్ఛను హరించే ప్రతి మగవాడికి ఒక గుణపాఠం నేర్పుతుంది ఇది.

'పక్కవీధి జన్మంతదూరం' కథలో దేవుడు రంగమ్మ భార్యాభర్తలు. ఇద్దరికీ పొసగలేదు. ఉప్పూనిప్పూ సంసారం. దేవుడికి విసుగొచ్చేసింది. పక్కవీధిలో వున్న బాబాయి దగ్గరికి వెళ్లిపోయాడు. రంగమ్మ కూలి చేసుకుని తనను తాను పోషించుకోవడం మొదలెట్టింది. ఏడాది తర్వాత చెల్లమ్మను మళ్లీ పెళ్లి చేసుకున్నాడు దేవుడు. వలవలా ఏడవలేదు రంగమ్మ, బాధను గుండెల్లోనే అదిమేసుకుంది.

చెల్లమ్మ గడుసుమనిషి. పక్కవీధి వైపు కూడా తొంగిచూడనివ్వలేదు దేవుడ్ని. ఓ పండగనాడు దేవుడికి రంగమ్మ గుర్తొచ్చింది. 'పాపం ఏం తింటోందో' అనుకున్నాడు.

పదేళ్లు గడిచాయి. ఓరోజు గుడిలో తనపేరిట అర్చన చేయిస్తుండడం చూసి గుండెచెరువైందతనికి. రంగమ్మతో మాట్లాడబోయాడు. ఆమె ఆ అవకాశం ఇవ్వకుండా

వెళ్లిపోయింది. ఓ రోజు రేవులో బిందె ఎత్తుకుని ముందు నడుస్తోన్న రంగమ్మ కింద పడబోయింది. వెనకగా వస్తున్న చెల్లమ్మకు గుండె కలుక్కుమంది. ముందుకు ఉరికి రంగమ్మను వట్టుకుంది. బిందె లాక్కుని తన భుజంమీదకు ఎత్తుకుంది.

''అప్పా! ఒక్కదానివే వుంటావు. నా యింటికి రాకూడదా? అడిగింది చెల్లమ్మ రంగమ్మను. నాభాగ్యం దోచుకున్నదానా? నాకు గంజినీళ్లు ధర్మం చేస్తానంటున్నావా అనుకుందో ఏమో తెలియదు... కన్నీళ్లు పొంగగా అంది. వస్తానమ్మా! మళ్లీ నీ కడుపున పుట్టి నీ ఇంటికొస్తా.''

మనుషుల్లో అంతర్లీనంగా వుండే మానవత్వాన్ని చెబుతుందీ కథ. ఇందులో ఈ ఇద్దరు మహిళల తప్పూ లేదు. తప్పంతా దేవుడిది. ఆ విషయం రంగమ్మ అర్థం చేసుకుంది. అందుకే దేవుడికి మాట్లాడే అవకాశం కూడా ఇవ్వలేదు. చెల్లమ్మ ఎంత గడసరి అయినా మనిషి. రంగమ్మ కష్టం ఆమెలో మానవత్వాన్ని తట్టిలేపింది. అందుకే సవతిని తనతో వుంచుకోవడానికి, ఆమెను పోషించడానికి కూడా సిద్ధపడింది. ఇలాంటి మామూలు మనుషుల జీవితాల చిత్రణే 'అమరావతి కథలు.' నేటితరం వారికి ఇందులో మహిళల సమస్యలు చిన్నవిగా కనిపించవచ్చు. కానీ చదువూ సంధ్యా, జీవనోపాధిలేని నాటితరం మహిళలు అనుభవించిన వేదనమాత్రం మనసులోతులను స్పృశించి, కథ చదివిన తర్వాతకళ్లు చెమర్చేలా చేస్తుంది. అదే ఈ కథల గొప్పదనం.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 4(1), April 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగు సాహిత్యం – ప్రజా కవిత్వం

– డా॥. ఎం. మునిరత్నం, తెలుగు శాఖాధ్యక్షులు, సర్ త్యాగరాయ కళాశాల, చెన్నై.

ఆదికాలం నుండి నేటివరకూ వేలాది కవులు అసంఖ్యాకమయిన రచనలు చేసినట్లు తెలుగు సాహిత్య చరిత్ర ద్వారా మనకు తెలు స్తుంది. అయితే వారందరిలో ప్రజలకు అత్యంత సన్నిహితులై వారి అభిమానాన్ని పొంది ప్రజాకవులనిపించుకున్న వారు ఏకొద్దిమందో!

''ఆదికాలంలో తిక్కన, మధ్యకాలంలో వేమన, ఆధునిక కాలంలో గురజాడ మన తెలుగులో మహా కవులు'' అన్నారు శ్రీ.శ్రీ. గురజాడ ముత్యాల సరాలకు పరిచయం రాస్తూ. సుదీర్ఘమైన తెలుగు సాహిత్య చరిత్రను పరిశీలించినపుడు శ్రీ.శ్రీ. మాటలు సత్య దూరం కావనిపిస్తుంది ఎవరికైనా తెలుగు తనానికి ప్రాతినిధ్యం వహించి, తెలుగు వారి ఆలోచనలకు రూపకల్పన చేసి, తెలుగు భాషకు గల ప్రత్యేకతను ప్రదర్శించడం వల్లనే తిక్కన, వేమన, గురజాడ సిసలైన ప్రజాకవులు అయ్యారని పిస్తుంది.

అయితే '' ప్రజాకవి అంటే ఎవరు? ప్రజా కవిత్వం ఏమిటి? అన్న ప్రశ్నలపై ఈనాడు కూడా అనేక వాదోప వాదాలు సాగు తూనే ఉన్నాయి. ప్రజాకవిత్వం అంటే ప్రజల, ముఖ్యంగా అణగారిన ప్రజల, సాధారణ ప్రజల భావాలను అనుభూతులను, వారి మాటల్లోనే, వారికి ఆనందం కలిగేటట్లుగా వర్ణిస్తూ, వారికి అభ్యుదయ మార్గాన్ని నిర్దేశిస్తూ, వారి ఉన్నతికై రాయబడిన కవిత్వమే ప్రజా కవిత్వం. అటు వంటి కవిత్వాన్ని సృష్టించే కవి ప్రజాకవి. ప్రజల్లో ఒకడుగా కలసిపోయి, వారి జీవితాలను మెరుగు పరిచేందుకు తన్ను తాను అర్పించుకున్నవాడు మాత్రమే నిజమైన ప్రజా కవిత్వం రాయ గలుగుతాడు.

ఈ నిర్వచనాన్ని అనుసరించి తెలుగు సాహిత్యాన్ని పరిశీలిస్తే కేవలం వేమన, గురజాడలు మాత్రమే ప్రజాకవులుగా నిలుస్తారు. పద్య రచనలో సమాసా డంబరం లేకుండా, చిన్న చిన్న మాటల్లో కొండంత అర్థాన్ని ఇమిడ్చి తెలుగువారి నాలుకలపై నాట్యం చేసే నిక్కమైన మంచి నీలములను అందించిన ప్రజాకవి వేమన. సమాజంలోని కుళ్ళును, అగ్ర వర్ణములవారి దురహంకారాన్ని కపట సన్యా సుల బండారాన్ని ఖండించి అర్థం లేని కర్మ కాండకు, ఆడంబరాలకు, అంధ విశ్వాసాలకు వ్యతిరేకంగా కవిత్వం చెప్పిన కవి వేమన. తెలుగు దేశంలో ప్రజల జీవితంతో పెనవేసుకు పోయిన జీవభాషను, తెలుగు నుడికారాన్ని, పలుకు బడులను, సామెతలను, అచ్చమైన దేశ వాళీ ఛందస్సును తన కవిత్వానికి సాధనాలుగా చేసుకొన్న వేమన పద్యాలు రాని తెలుగు వాడుండడు.'' అనడం అతిశయోక్తి కాదు. అధిక సంఖ్యాకులకు తెలిసిన బహు కొద్దిమంది కవులలో వేమన ఒకడు. అయన్ని ప్రజాకవి అనేందుకు ఇంతకన్నా రుజువు ఇంకేమి కావాలి?

వేమన మానవతావాది. అభ్యుదయవాది. సృజనాత్మక శక్తిలో నమ్మకం ఉన్న గొప్ప ఆశావాది.

''భూమిలోనపుట్టు భూసారమెల్లను
తనువులోన పుట్టు తత్త్వమెల్ల
శ్రమములోన పుట్టు సర్వంబుతానేను.''

అంటూ మానవుని శ్రమశక్తి గొప్పతనాన్ని వివరించాడు వేమన. ''ఆకలితో అలమటిస్తున్న వారికి అన్నం పెట్టిన హరునకు అర్పితంబ గును'' అని చెప్పి

'జీవి పోకముందె జీవవస్తువులిచ్చి
జీవి నిలువవలయు జీవనముగ
జీవి తొలగు వెనుక జీవవస్తువు లేల?''

అని సూటిగా ప్రశ్నించాడు వేమన. ''మానవుడు సృష్టించు కున్న అశేష భౌతిక సంపద అందరి కొరకేగాని, ఏ వొక్కరి కొరకో కాదు'' అంటాడు వేమన. ''ఉర్వివారికెల్ల

నొక్క కంచము పెట్టి, వారిలో ఉన్న కుల విభేదాలను రూపు మాపాలి" అన్నాడు వేమన. వేమన మత భేదాన్ని ఖండిస్తూ "దర్శనములు వేఱు దైవంబదొక్కటి" అంటూ భగవంతుడు ఒకడే అని చెప్పాడు. అక్కడితో ఆగక ఆడంబరాలను మూఢనమ్మకాలను విగ్రహారాధనను ఖండించాడు వేమన -

"రాతి బొమ్మకేల రంగైన వలువలు
గుళ్ళు గోపురములు, కుంభములును
కూడుగుడ్డ తానుకోరునా దేవుడు?"

అంతేకాకుండా వేమన నిత్య జీవితానికి అవసరమయిన ఎన్నో నీతులను ఉపదేశించి ప్రజలను సక్రమ మార్గంలో పయనించేలా చేశాడు.

ఆధునిక తెలుగు సాహిత్యంలో గురజాడ అసలైన ప్రజాకవి. ఆయన ప్రారం భించిన నవ్య కవితారీతి, ఆధునిక యుగానికి ఆరంభం. ప్రాచీన కాలం నుండి పరంపరగా వస్తున్న మార్గ- దేశి కవితారీతుల్లో దేశీ కవిత్వం పట్ల గాఢాభిమానంగల వ్యక్తి గురజాడ. జానపద గేయాల్లోని కవితా శిల్పం ఆయన్ను విశేషంగా ఆకర్షించింది. వాటి భావప్రాధాన్యం గూర్చి విశేషంగా గురజాడ ఉద్ఘాటించారు. సంస్కృత పద జటిలత్వంగల మార్గరీతి ప్రజలకు సన్నిహితమైనది కాదని ఆయన చెప్పారు. ఊహలతో కసరత్తులు చేయడం, కృత్రిమమైన పద చిత్రాలు సృష్టించడం గురజాడకు గిట్టవు. కవిత్వంలో వాస్తవికతను ప్రవేశపెట్టిన కవి గురజాడ. వాస్తవికత అంటే నీరసమైన భావప్రదర్శన కాదు, శ్రీశ్రీ అన్నట్లు ఎక్స్ ఫోటాగ్రఫీ ! గురజాడవారి 'మనిషి' గేయం మానవో ద్యమానికి సిసలైన ప్రతినిధి రచన. మనిషి చేసిన రాయిరప్పకు మహిమ కలదని మ్రొక్కుచు, మనుషులనే రాయి రప్పలకన్న హీనంగా చూసే వారిని ఈ గేయంలో గురజాడ నిరసించాడు. దేవుడెక్కడనో, కొండకోనలలో లేడని, జ్ఞాననేత్రం విప్పి చూస్తే మానవ మాత్రుడిలోనే దర్శన మిస్తాడని గురజాడ ప్రబోధించాడు. ఈ గేయం ద్వారా ఆయన మానవునిలోని దివ్యాంశకు నివాళు లెత్తాడు. అలాగే ఆయన "ముత్యాల సరములు" అనే గేయంలో ముందు ముందు జాతి బంధము లనెడి గొలుసులూడి పోవునని మతములన్ని మాసిపోవునని, జ్ఞాన మొక్కటే నిలిచి వెలుగునని కొత్త యుగానికి నాంది పలికాడు. "లవణరాజు కల" లో మంచి చెడ్డలు మనుజులందిన, ఎంచి చూడగ రెండే కులములు అని చెప్పి

"మలిన దేహుల మాలలనుచు
మలిన చిత్తుల కధిక కులముల
నెలవొసంగిన వర్ణ ధర్మ మధర్మ ధర్మంబౌ!

అని మాలయన్న భేదం కులం బట్టిగాక మనస్సు బట్టి కలుగునని ప్రతిపాదించి ప్రాచీన కుల వ్యవస్థను ఖండించాడు ఆయన. హరిజన సమస్యకు, అంటరాని తనానికి గాంధీజీ హరిజ నోద్యమానికి ముందే ఆయన కావ్యత్వం కల్పించాడు. గురజాడ రచించిన దేశభక్తిగేయం శ్రీ.శ్రీ చెప్పినట్లుగా "సమస్త ప్రపంచ మహాజ నుల జాతీయగీతం" అనడం అతిశయోక్తి ఎంత మాత్రం కాదు.

గురజాడ తరువాత ప్రజాసాహిత్యో ద్యమాన్ని చేపట్టిన వారు అభ్యుదయకవులు.

"కదిలేది కదిలించేది,
మారేది మార్పించేదీ.
మనముందుకు సాగించేదీ.
పెను నిద్దర వదిలించేది
పరిపూర్ణపు బ్రతుకిచ్చేది
కావాలోయ్ నవకవనానికి"

అని శ్రీ శ్రీ క్రొత్తగొంతుతో అభ్యు దయకవిత్వపు నూతన లక్ష్యాన్ని నిర్వచించాడు. శ్రీశ్రీ కవిత్వంలో మొత్తం మనుషుల్ని శ్రమ పడేవాళ్ళు, ఉత్పత్తిని సొంతం చేసుకొనేవాళ్ళు అని రెండు వర్గాలుగా విభజించడం జరిగింది. పాలకవర్గం పాలిత వర్గం, అనే వర్గ విభజన ఈ కవిత్వానికి ప్రాతిపదిక.

పాలక వర్గం ఎప్పుడూ పాలిత వర్గాన్ని పీడిస్తూనే ఉంటుంది. 'ప్రతిజ్ఞ' గేయంలో "నాలో కదిలే నవ్యకవిత్వం

కార్మిక లోకపు కళ్యాణానికి, శ్రామిక లోకపు సౌభాగ్యానికి" అర్పణ చేస్తానని శ్రీ శ్రీ శపథం చేశాడు. అంతేకాక "పాలాల నన్నీ హలాల దున్నీ, ఇలాతలంలో హేమం పిండగ" అంటూ శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనదేదీ లేదని చాటి చెప్పాడు శ్రీశ్రీ.

శ్రీ శ్రీ ని అనుసరించి ఎంతోమంది కవులు ప్రజా కవిత్వం రాసారు. అందులో దాశరథి 'అగ్నిధార', 'రుద్రవీణ' సోమసుందర్ 'వజ్రాయుధం' అనిపెట్టి "అగ్నివీణ", రెంటాల "సంఘర్షణ"బీ ఆరుద్ర "త్వమే వాహం"బీ రమణారెడ్డి 'భువన ఘోష"బీ కుందుర్తి "తెలంగాణా"బీ తిలక్ "అమృతం కురిసిన రాత్రి" ఈ కోవకు చెందిన రచనలు - సమాజంలో గూడుకట్టుకున్న ఆకలి, లేమి, అసమానత్వాల, మొదలైన భయంకర రోగాలకు కారణం ప్రస్తుత సాంఘిక వ్యవస్థేనని, వర్గ భేదాలతో కుళ్ళిన ఈ వ్యవస్థ స్థానే మరో సరికొత్త సమాజం మొలకెత్తాలని కాంక్షించి "వృద్ధ జగతి సమాధి పై సమధర్మం" ప్రభవించునని ఈ కవులు చెప్పారు. రానున్న సమాజంలో మతాలకై మరణించే అమాయ కులు ఉండబోరని, గతానికై విలపించే మృత భావులు కన్పించరని, ఆశా సంగీతం ఆల పించారు. భవిష్యత్ సమాజంలో ప్రతివ్యక్తి ముఖం మీద లక్ష ఉదయాలు మొలుస్తాయని, పెద్ద చేప చిన్న చేపను తినే న్యాయం ఉండబోదని ఆశను వెళ్ళబుచ్చారు. "వ్యక్తులు పరిపాలించే శక్తి నశించింది నేడు, రక్తంలో అణువణువు శక్తి నశించింది నేడు, రక్తంలో అణువణువు శక్తి గడించింది నేడు" అని సమాజంలో కలిగిన పీడిత వర్గ చైతన్యాన్ని వివరించి, "పాలక - పాలిత భేదం లేని వర్గరహిత సమాజాన్ని స్థాపించడమే తమ లక్ష్యం" అని పేర్కొన్నారు వారు.

ఆధునిక సాహిత్యంలో విప్లవ కవిత్వం ఒక ప్రజా సాహిత్యోద్యమంగా వచ్చింది. విప్లవ రచయితలో కొందరి రచనలు ప్రజలకు మరింత సన్నిహితమైన పాటల రూపంలో వెలువడుతున్నాయి. శ్రీ శ్రీ రాసిన "ఊగరా! ఊగరా! ఉరికొయ్య అందుకొని ఊగరా!" పాట ఈ ప్రయత్నానికి ఉదాహరణ. ప్రజల జీవితాన్ని కష్టాన్ని - కన్నీళ్ళని ప్రతిబింబించేలా రచనలు చేసిన వంగపండు ప్రసాదరావు, గద్దర్ శివుడు వంటి కవుల పాటలు ప్రజల్లోకి చొచ్చుకు పోతున్నాయి.

"విప్లవసాహిత్యం
పోయేదారి కంటక భూ యిష్టం
దాని పునాది సాంఘిక యాథార్థ్యం
దాని ఆదర్శం వర్గరాహిత్యం."

అన్నారు శ్రీ శ్రీ. విప్లవ సాహిత్యం గూర్చి వివరిస్తూ.

"స్వేచ్ఛా జీవుల రక్తం, మాంసం
యథేచ్ఛగా తిన మరిగిన రక్కసి
శిరచ్ఛేదనం మన కర్తవ్యం
దానికి మించిన ధర్మం శూన్యం!

అని విప్లవ రచయితలు తమ ఆశయాన్ని వ్యక్తీకరించారు.

"అణగారిన జనం కోసం
అసువులర్పించే కులంమాది
కష్ట జీవుల రాజ్యాన్ని నెలకొల్పడానికి
కంకణం కట్టుకొన్న గోత్రం మాది
డబ్బుతో నిర్మించుకున్న అధికారాన్ని
డైన మైట్లతో కూల్చే వంశం మాది" అంటూ రమణారెడ్డి విప్లవ కవుల అంకిత భావాన్ని, దృఢ నిశ్చయాన్ని, విశద పరచారు.

అభ్యుదయ కవిత్వం, విప్లవ కవిత్వం రెండు పాయలుగా చీలిపోయినా ప్రజల అభ్యు దయం కోసం తనదైన రీతుల్లో కృషి చేస్తు న్నాయి. అభ్యుదయ కవిత్వం వర్గ పోరాటానికి ప్రజను సంసిద్ధ పరిస్తే, విప్లవ కవిత్వం సాయుధ పోరాటానికి పిలుపిచ్చి, సిద్ధ పడింది. ఈ పరి స్థితుల్లో ఈ దశాబ్దకాలంలో తెలుగు సాహి త్యంలో రెండు కవిత్వోద్యమాలు ఊపిరి పోసు కున్నాయి. వాటిల్లో మొదటిది స్త్రీ వాద కవిత్వం, రెండవది దళిత కవిత్వం.

స్త్రీలు తమపై జరుగుతున్న అన్ని విధాలైన దోపిడిని చైతన్యవంతంగా ఎదిరించి పోరాడాలని ప్రబోధించే కవిత్వాన్ని స్త్రీవాద కవిత్వంగా చెప్పుకోవచ్చు. దోపిడి స్పృహనుండి పోరాట చైతన్యందాకా ఈ కవిత్వం విస్తరించి ఉంటుంది. వ్యక్తిగతంగా పురుషాధిపత్యాన్ని వ్యతిరేకించే ధోరణి నుండి వ్యవస్థాగతమైన రాజకీయాలతో సంఘర్షించే వరకూ, ఈ నాటి స్త్రీ వాద కవిత్వం, విభిన్న దశల్ని ప్రతిబింబి స్తుంది.

మగకి, ఆడకీ,
శీలాన్నీ, ఆస్తినీ
సమంగా వర్తింపించండి.

కాగితాలమీదా వేదికల మీదా కాదు నిజంగా సమంగా వర్తింపించండి అంటూ "రుచించని మాట" కవితలో రేవతీ దేవి సమాజాన్ని నిలవేస్తున్నారు.

"నన్ను అబలని చేసిన
పితృ స్వామ్యపు అదృశ్య హస్తం పైట"

అంటున్నారు జయప్రభ తమ "పైటని తగలెయ్యాలి" కవితలో. సున్నితమైన ఒక మానసిక సమస్యని, ఒక సాంస్కృతిక దోషాన్ని, తిరుగుబాటు ధోరణిలో వ్యక్తీకరించిన ఈ కవిత పాఠకుని గుండెల్లో ముల్లులా గుచ్చు కుంటుంది. ఆలోచింప జేస్తుంది.

"తరతరాలుగా దోపిడీకి గురవుతున్న జాతి స్త్రీజాతి తప్ప మరొకటి కాదు. ఈ దోపిడికి స్వస్తి చెప్పండి ఇకనైనా" అని పురుషాధిక్యతతో విర్రవీగుతున్న సమాజాన్ని నిలదీస్తున్నారు స్త్రీవాదకవిత్వంలో కవయి త్రులు. వారు ఒక ప్రక్క స్త్రీ జాతిని చైతన్య పరుస్తూ పురుషాధిక్యత కలిగిన వ్యవస్థపై తిరుగుబాటు చేస్తున్నారు. జయప్రభ, రేవతీ దేవి, ఈశ్వరి, ఘంటసాల నిర్మల వంటి వారు ఈ 'కవితోద్య' మాన్ని తమ కవిత్వం ద్వారా ముందుకు నడిపిస్తున్నారు.

దళితులకు సంపూర్ణ న్యాయం జరగాలి అంటే దళితులంతా మేల్కొనాలి. సాహిత్య పరంగా కూడా దళితులకు న్యాయం జరగడం లేదు. పీడితుల పట్ల మనకవులు, రచయితలు చూపించేది కేవలం పెదవులపై విరిసే సానుభూతి మాత్రమే! సామాజిక న్యాయం కోసం దళితులు పోరాటం ప్రారంభించాలి. అందుకోనం దళితులు సిద్ధంకావాలి. 'దళి తుల్ని చైతన్యవంతం చెయ్యడంకోసం దళితులే సాహిత్యరచనకు పూనుకోవాలి' అన్న వాదం బయలుదేరింది. దాని ఫలితమే దళిత సాహిత్యం. దళిత ప్రజలను చైతన్యవంతం చేసే ప్రయత్నంలో ఈ దళిత సాహిత్యం చైతన్యవంత మయింది. దళితుల్లో అమాయ కత్వం, అజ్ఞానం ఉండటం కారణంగా దోపిడీకి గురి అవుతున్నారు. ఆ దోపిడీకి ఇకపై సాగదంటున్నారు దళితులు.

దళితుడు ఒకప్పుడు అమాయకుడు కావచ్చు. ఈ రోజు ఆ పరిస్థితి లేదంటూ

"ఏలుకోసివ్వడానికి
ఈ రోజు
నేను పిచ్చి ఏకలవ్యుణ్ణనుకున్నావా?"

అని ప్రశ్నించాడు కవి.

అన్ని ఉద్యమాలు, పార్టీలు దళితులను కేవలం సేవకులుగా, పనిముట్లుగానే వాడుకున్నా యని దళిత కవులు భావం -

"నేను జెండా మోసి
నేను పార్టీని పెంచి
జీవితాంతమింత సేవ జేయ
నాయకత్వ మెప్పుడూ నాకు దక్కక పోయే"

అంటున్నారు శంబుక

"తరతరాల కర్ర పెత్తనాన్ని తృణీకరించడమే
ఎవర్నీ దేబిరించకుండా ఎక్కిరావడమే!"

అంటున్నాడు పి.సి. రాములు "గాయం కొత్తకాదు" గేయంలో

అగ్రకుల ప్రగతివాదుల్ని, పెత్తందారీ తనాన్ని, స్వార్థాన్ని వదలి తముతో కలసి నడవమని పిలుపు

నిస్తున్నారు దళిత కవులు

దమ్ముంటే కిందికొచ్చి నాతో నడు
పగ్గాల్ని బెత్నాల్ని ఒదిలి
పచ్చని నవ్వుతోరా
ఇద్దరం కలిసి
ఎక్కుదాం ఈ శిఖరం"

ఈ విధంగా దళిత కవులు సమాజ అభ్యుదయం కోసం కృషి చేస్తున్నారు.

ఆధునిక కాలంలో వెలువడినంత సమృద్ధిగా ప్రజలకోసం, సజీవమైన ప్రజల భాషలో కవిత్వం ఇంతకు ముందెప్పుడూ వెలువడలేదు. తెలుగు సాహిత్యాన్ని విమర్శ నాత్మకంగా పరిశీలించినప్పుడు వేమన తెలుగులో మొదటి ప్రజాకవి అనిపిస్తుంది. ఆధునిక కాలంలో ప్రజా కవిత్వోద్యమాన్ని ప్రారంభించింది గురజాడ అయితే అది అభ్యుదయ కవులవల్ల వృద్ధి చెంది విప్లవ కవిత్వం, స్త్రీ వాద కవిత్వం, దళితవాద కవిత్వోద్యమాల ద్వారా ప్రజలకు మరింత చేరువయింది.

ఆధార గ్రంథాలు

1. మహాప్రస్థానం - శ్రీశ్రీ, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్
2. 'కవితా! ఓ కవితా' - భాషాశైలి - ఎం.ఫిల్ సిద్ధాంత గ్రంథం. - మానమ మునిరత్నం, మద్రాసు విశ్వవిద్యాలయం,2004.
3. బ్రౌణ్య (తెలుగు - ఇంగ్లీషు నిఘంటు)- పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు, 2007.
4. సాంఘిక విప్లవ రచయితలు - కత్తి పద్మారావు, లోకాయత ప్రచురణలు, నిడబ్రోలు, 1983.
5. గోపి, ఎన్- ప్రజాకవి వేమన సిద్ధాంత గ్రంథం, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజ్ఞాన్ భవన్, 4-1-435, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్ - 500 001.
6. నాగయ్య.జి- తెలుగు సాహిత్య సమీక్ష, మొదటి సంపుటం, నవ్య పరిశోధక ప్రచురణలు, 18-1-699, భవానీ నగర్, తిరుపతి, ఐదవ ప్రచురణ: ఆగష్టు, 2004.
7. రంగనాదాచార్యులు, కె.కె. - ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు, చార్మినార్ ప్రింటర్స్, 4-4-57, గంజ్ బజార్, సికింద్రాబాదు - 500 003.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 4(1), April 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

బంజారా భాషపై మరాఠి భాష ప్రభావం

- డా॥. కుంట్రి శ్రీనివాస్, పరిశోధకుడు, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

మానవుడు భూమిమీద మనుగడ సాధిస్తున్నాడంటే అందుకు మూలకారణాల్లో భాష ఒకటి.భాష లేకుంటే ఒకరి భావాలు ఇంకొకరికి తెలియవు. ప్రపంచమంతా ఒక నిశ్శబ్దం రాజ్యమేలుతుంది. అందుకే శబ్దాన్ని లక్ష్మీదేవితో పోలుస్తారు. నిశ్శబ్దాన్ని ఛేధించి శబ్దమయం చేసేందుకు జీవులకు కంఠాన్ని ప్రసాదించింది ప్రకృతి. ప్రకృతి ఇచ్చినకంఠం చేసే ధ్వనుల్ని తన భావాలకు ఆపాదించి భిన్న స్వరాలను, శబ్దాలను సృష్టించి వాటిని అనుసంధానిస్తూ పదాలు, పదాలనుండి వాక్యాలు అల్లి తనకంటూ ఒక ప్రత్యేకమైన భావ ప్రసార మాధ్యమాన్ని సృష్టించుకున్నాడు మానవుడు. అదే భాషగా అవతరించింది. అదే భాష మనిషిని అన్ని జీవులనుండి వేరుచేసి ప్రత్యేక స్థానంలో నిలిపింది. ఇలా ఉద్భవించిన భాష ప్రాంతాలు, దేశాలు, జాతులను బట్టి అనేక భాషలుగా రూపాంతరం చెందింది. ప్రపంచ వ్యాప్తంగా నేడు ఏడువేల కంటే అధికంగా భాషలు మాట్లాడబడడం ఇందుకు ఒక తార్కాణంగా చెప్పవచ్చు.

ప్రపంచంలో మాట్లాడబడే భాషలపై చేసిన అధ్యయనంలో భాగంగా భాషా శాస్త్రవేత్తలు భాషా విభిన్నతను, దాని ఏక రూపతను గమనించి వాటిని కుటుంబాలుగా విభజించారు. అట్టి భాషా కుటుంబాల్లో భాగంగా భారతదేశంలో మాట్లాడే భాషల్ని నాలుగు భాషా కుటుంబాలుగా విభజించడం జరిగింది. భారతీయ భాషల్ని 1. సీనో టిబెటన్ భాషాకుటుంబం 2.ఇండో యూరోపియన్ భాషా కుటుంబం 3.ఆస్ట్రో ఏషియాటిక్ భాషా కుటుంబం 4. ద్రావిడ భాషాకుటుంబం అని విభజించడం జరిగింది . భారతీయ భాషలపై సర్ జాన్ గ్రీయర్సన్ పరిశోధనలు చేశారు. ఈ భారతీయ భాషా కుటుంబాల్లో ఇండో యూరోపియన్ /ఇండో ఆర్యన్ భాషా కుటుంబం అత్యంత ప్రముఖమైనది.ఇందులో ఉత్తరభారత దేశానికి చెందిన అనేక భాషలు మాట్లాడ బడుతున్నాయి. అందులో ఒకటి బంజారా భాష (గోర్ బోలి).

బంజారా భాష ఇండో ఆర్యన్ భాషల్లో అత్యంత విలక్షణమైన భాష. పదాల పొందిక, వాటి సొగసు, సంగీతత ఆ భాషకు ఆ విలక్షణతను ప్రసాదించింది. బంజారాలు రాజపుత్రులు రాజ్యమేలిన రాజస్తాన్ ప్రాంతానికి చెందినవారు. రాజాస్థానాల్లో పెద్ద పెద్ద పదవుల్లో ఉన్నవారు. సైన్యాధిపతులుగా, వ్యాపార వాణిజ్యాలు నిర్వహించిన వారిగా వేరిని చెప్పవచ్చు. వీదేశీ దండయాత్రలు ఒకవైపు, మొగలుల సామ్రాజ్య విస్తరణ ఒకవైపు వేరిని స్వస్థానం నుండి వేరు చేశాయి. అలా వేరు కాబడ్డ వీరు వనచరులుగా వనాలలో తండాలు నిర్మించుకొని నివసించారు. ఒకచోట ఉండక సంచార జీవనం చేస్తూ దేశమంతా విస్తరించారు. ఈ విస్తరణలో భాగంగా దక్షిణాపథ సమీప రాష్ట్రమైన మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ లలో స్థిరపడ్డారు. ఈ క్రమంలో ఆయా ప్రాంతాల ప్రజలతో సహజీవనం చేస్తూ అక్కడి భాష, సంస్కృతి, సంప్రదాయాల ప్రభావానికి లోనయ్యారు. ఈ పరిణామమే బంజారా భాషపై ఇతర భాషల ప్రభావానికి కారణమైంది.

మహారాష్ట్ర ప్రాంతం భారత దేశంలో మధ్య ప్రాంతంగా ఉండి ఇటు దక్షిణాపథానికి అటు ఉత్తరాపథానికి అనుసంధానిక లాగ ఉంటుంది. ఇక్కడి సంస్కృతి, ఆచార వ్యవహారాలు, పండుగలు, క్రతువులు అన్ని రాష్ట్రాలకంటే కొంత భిన్నంగా ఉంటాయి. బంజారా ప్రజలు ఇక్కడ ఎక్కువ సంక్యలో కనిపిస్తారు. సంత్ సేవాలాల్ మహారాజ్ తన పరివారంతో అధిక కాలం మహా

రాష్ట్రలోనే ఉన్నారు. ఇక్కడి బంజారాలపై అడుగడుగునా మహారాష్ట్ర సంస్కృతి, మరాఠి భాషా ప్రభావం కనిపిస్తుంది. మరాఠి భాష నుండి బంజారా భాషకు వెళ్ళిన ఎన్నో పదాలు బంజారాల భాషలో కనిపిస్తాయి. ఈ సందర్భంగా బంజారా భాషపై మరాఠి భాష ప్రభావం ఎంత మేరకు ఉన్నదో చెప్పడమే ఈ వ్యాసం ఉద్దేశ్యం.

బంజారాల సాహిత్యం అధికంగా మౌఖికంగానే మనకు దర్శనమిస్తుంది. ఈ మౌఖిక సాహిత్యాన్ని వచన సాహిత్యం, గేయ సాహిత్యం అని రెండు రకాలుగా విభజించవచ్చని తన "తాంద్గి" బంజారా సాహిత్య సమాలోచనం అన్న వ్యాస సంపుటిలో ఆచార్య సూర్యాధనం జయ్ పేర్కొన్నారు. మౌఖిక సాహిత్యంలో ఒకటైన గేయ సాహిత్యంలో ఆచార సంబంధ గేయాలు, వృత్తి సంబంధ గేయాలుంటే, వచన సాహిత్యంలో మౌఖిక కథలు, పొడుపు కథలు, సామెతలు మొదలగునవి ఉంటాయని ఆచార్య సూర్యా ధనంజయ్ పేర్కొంటారు. వీటితో పాటు సాధారణ జీవనంలో వినిమయ విషయంలో ఉపయోగించే పదజాలంలో బంజారా పద సంపదలో మరాఠీ పదాల వెల్లువ మనకు కనిపిస్తుంది.

బంజారా మౌఖిక గేయాలలో మరాఠి భాష :

బంజారా భాషకు లిపి లేనందువల్ల వీరి సాహిత్యమంతా మౌఖికంగానే ఉండిపోయింది. ఇప్పుడిప్పుడే కొంత లిఖిత సాహిత్యం బయటికి వస్తోంది, బంజారాల జీవనంపై ,సాహిత్యంపై పరిశోధనలు వచ్చాయి కాని కవిత్వం, కథలు ఇతర సాహిత్యం రాలేదు అది ఇప్పుడిప్పుడు బయటికి వస్తోంది. ఇది హర్షణీయమైన విషయం. జానపదులవలెనే గిరిజనులు కూడా సందర్భోచితంగా ఆశువుగా తమ సాహిత్యాన్ని సృష్టించుకుంటారు, ఆది ఆ నోట ఈ నోట తిరుగుతూ మౌఖిక సాహిత్యంగా తనదైన స్థానం సంపాదించుకుంటుంది.

బంజారాల జీవనం పాటతో పెనవేసుకొని ఉంటుంది. పాటలోనే తన మనుగడను ప్రపంచానికి పంచుతుంది. పాటను వారి హృదయలయగా చెప్పుకోవచ్చు. పుట్టిననాటి నుండి గిట్టే నాటిదాక ప్రతీ సందర్భాన్ని పాటమయం చేస్తూ తమదైన సంస్కృతిని లోకం ముందు ఉంచుతారు. బంజారాల అస్థిత్వాన్ని పాట సజీవంగా ఉంచుతుంది. అటువంటి పాటపై మరాఠి భాష ప్రభావం ఎంతగానో ఉన్నాడని చెప్పవచ్చు.

బాలగేయాలు :

బంజారాలు పాడే గేయాలలో బాలగేయాలు అత్యంత విశిష్టమైనవి. తల్లి బిడ్డను పడుకోబెడుతూ నిద్రపుచ్చేటప్పుడు ఈ బాలగేయాలు చోటు చేసుకుంటాయి. బంజారా తల్లి తన బిడ్డను సేవాలాల్ గా భావించి తనను తానూ ధర్మణీ యాడిగా భావించి ఉయ్యాలలో ఉన్న బిడ్డ త్వరగా నిద్ర పోవాలని పాట పాడుతుంది.

"ఉజళ్ యా భాగ్యే వారలియా చింతా (నాంది వాక్యం)
గోర్ మాటిరో భాగ్య ఉజళ జాలోరే
సేవాలాల్ జళమేన ఆయోచరే
జగేతి జన సారు దేఖేన ఆయోరే
ఏన ధర్మణీన మోటో ధన బిసరా
ఓన డోహళ చాలు ఆవేగో తాండేమా ....."

అంటూ పాడుతుంది బంజారా తల్లి. మొదట సాకిని వచనంలో చెప్పి పాటను పాడడం మొదలు పెడుతుంది తల్లి. అది పాటకి నాందివాక్యం. మరాఠి అభంగాల సంప్రదాయంలో చెప్పబడే నాంది వాక్యాన్ని పాటిస్తూ బంజారాల బాలగేయం మొదలవడం ఇక్కడ చూడవచ్చు. ఇట్టి సంప్రదాయం మరాఠి సంస్కృతిలోనే మనకు దర్శనమిస్తుంది.

ఈ వాక్యానికి మా భాగ్యం ఉదయించింది ఎన్నో ఏళ్ల చింత దూరమైంది అని అర్థం. మరాఠి భజన సంప్రదాయాల్ని అనుసరిస్తూ రోజువారి దైనందిన కార్యక్రమాలు నిర్వహించడం మహారాష్ట్ర బంజారాల్లో చూడవచ్చు. ఈ పాటలో గోర్ బంజారాల భాగ్యోదయం జరిగింది. సేవాలాల్మానవ జన్మను ఎత్తాడు. ఆయన్ని చూడడానికి

జగతిలోని జనులంతా వచ్చి పోతున్నారు. ధర్మణీ మాత కన్నా గొప్ప దానం సేవాలాల్. అయన జన్మను పురస్కరించుకొని అన్నదానం జరుగుతున్నది అని చెప్పబడుతున్నది. బంజారా తల్లి తన బాలుడిని గూర్చి పాడిన ఈ పాటలో

ఉజళ జాలోరే , జళమ్ , జన్ , మోటో ధన్ , డోహళ అన్నవి మరాఠి భాషోద్భావాలు అని చెప్పవచ్చు.

ఉజళ్ అన్న మరాఠి పదానికి వెలుగు, ఉదయం అన్న అర్థాలు ఉన్నాయి. ఈ పదాన్ని ఉజళ అన్న కించిత్ స్వర మార్పుతో బంజారా భాషలో వాడబడింది. ఇక జళమ్ (జన్మ) , జన్ (జనం) మోటో ధన్ (అధిక సంఖ్యాకులు) అన్నవి మరాఠి భాషలోను బంజారా భాషలోను ఏకరూపం గానే వాడబడుతున్నాయి. మోటోధన్ అన్నది మాత్రం మరాఠిలో ద్విరుక్తమై మొట్టధన్ అని పిలువబడుతుంది.

అదే హిందీలో ఈ పదాలు వాడబడవు ఇదే మరాఠికి బంజారా భాషకున్న ఏక రూపత. హిందీలో అయితే జన్మ , బడా ధన్ , ప్రజా అని పై మూడు పదాలను పలకడం చూడవచ్చు. బంజారాలు రాజస్తాన్ లో ఉన్నప్పుడు ఈ భాషాపరమైన మార్పు సంభవించకపోవచ్చు. వారు సంచార జీవనం చేస్తూ మహారాష్ట్రలో స్థిరపడ్డాకే ఈ మార్పు సంభవించిదని అర్థం అవుతున్నది. అదేవిధంగా డోహళ అన్న పదం బంజారా భాషలో ఎక్కడా కనిపించదు. ఎందుకంటే ఇది మరాఠి పదం. "డోహళ" అన్న పదానికి సహపంక్తి భోజనాలు అని అర్థం. బంజారాలు సహపంక్తి భోజనాలని "ఖావో పీవో" అని సంభోదిస్తారు. వీరి ఈ ఖావో పీవో కి బదులుగా మహారాష్ట్రలో డోహళ అన్న మరాఠి పదాన్ని అధికంగా ఉపయోగిస్తున్నారంటే ఎంతగా బంజారా భాషపై మరాఠి ప్రభావం ఉన్నదో అర్థమవుతున్నది.

తమబిద్దల బారసాల ఉత్సవాలప్పుడు .....
"దేఖో భాగ్య అసో ధనియామా కేనలా ఘనో
యాడి జగదంబా ఆలావచ పాళనో పాళనో
బాళనో పాళనో పాళనో పాళనో
ఘుద్ ఘుద్ హాస బాళ జోళిమా
సారి లోకేచ ఖుషి ఖుషి దృశ్య దేఖనో ఈ దృశ్య దేఖనో
యాడి జగదంబా ఆలావాచ్ పాళనో పాళనో ....."

అంటూ పాట పాడడం జరుగుతుంది. బారాసాల అన్నది ప్రతీ బాలుని జీవితంలో జరిగె తొలి సంస్కారం. బారసాల అన్న పదం బాళజాల అన్న మరాఠీ పదం నుండి ఆవిర్భవించినదే. బాళ అంటే బాలుడు లేదా బాలిక అని జాల అంటే కలిగింది, కలిగాడు అని అర్థం.బాలుడు పుట్టాడు కాబట్టి అతని జీవితంలో చేసే తొలి ఉత్సవం అన్నది బారసాల అన్న పదం చెబుతుంది.

తండా స్త్రీలంతా కలిసి పాడుతూ ఉయ్యాల ఉపుతూ పాడుతున్న ఈ పాట ధర్మణీ మాత గొప్ప భాగ్యాన్ని పొందింది. సేవాలాల్ జగదంబ ఇచ్చిన నోముల పంట. ఈ బాలునికి జోలాలి పాడుదాం. ఉయ్యాల ఊపుదాం. గలగలా నవ్వుతున్నాడు బాలుడు. తన తండ్రి ఒడిలో ఒదిగి నవ్వుతున్న ఆ బాలుని నవ్వుల్నీ చూసి సమస్త జగత్తు సంబరంతో తూలుతున్నది. రండి ఈ జగదంబా ప్రసాదునుకి జోలాలి పాడుదాం, ఉయ్యాల ఊపుదాం. అన్న భావాన్ని చెబుతుంది.

ఈ పాటలో పాళనా అన్నది మరాఠీ పదం ఉయలను సంభోదిస్తూ పలకబడే పదం ఇది. జోళి అన్న బంజారా పదం ఉయలను సంభోదిస్తూ వాడబడేది. కాని నేడు బంజారాలు తమ మూల పదాన్ని వీడి మరాఠీ పదం అయిన పాళన అన్న పదాన్ని వాడుతున్నారంటే అర్థం చేసుకోవచ్చు మరాఠీ భాష ఎంతగా బంజారా భాషను ప్రభావితం చేస్తోందో.

బాళా అన్న పదం పసిబాలకులను సూచిస్తూ పలకబడే మరాఠి పదం. అలాగే ఘుద్ ఘుద్ హాసో అన్న పదాన్ని కుడా ఈ పాటలో గమనించవచ్చు. గలగలా నవ్వుతుంటే ఆ నవ్వులని గురించి చెప్పడానికి ఘుద్ ఘుద్ అనే మాటను మరాఠీ ప్రజలు వాడుతారు. అదే మాటను తమ పాటల్లో

బంజారాలు ఉన్నది ఉన్నట్టుగా వాడుతున్నారు. ఇలా బంజారాల జీవనంలోని సంస్కారాలదుల్లో మరాఠీ భాష తనదైన ప్రభావం చూపుతున్నదని చెప్పవచ్చు.

బంజారాల పెండ్లి గేయాలు మరాఠి భాష :

ప్రతీ వ్యక్తి జీవితంలో పెండ్లీ అనేది ఒక గొప్ప ఘట్టం. ఇరు హృదయాలు ఆలుమగలుగా ఒక కొత్త జీవితాన్ని ఆరంభిస్తాయి ఈ పెండ్లి ద్వారా. ఇదే భారతీయ గృహస్థ ధర్మానికి మొదటి మెట్టు. బంజారాల జీవితాల్లో పెండ్లి అనేది ఒక మహత్తర సందర్భంగా చెప్పవచ్చు. పెండ్లి సందర్భంగా సుమారు నెలరోజుల ముందునుండే కార్యక్రమాలు మొదలవుతాయి. డప్పుల మోతలకు పాడే పాటలకు అనుగుణంగా అందరూ నృత్యాలు చేయడం చేస్తారు. ఒకవైపు ఆనందం వెల్లివిరుస్తుంటే మరోవైపు కనీ పెంచిన అమ్మాయిని అత్తవారింటికి పంపిస్తున్నామన్న బాధ ఒకవైపు కనిపిస్తాయి. ఈ సందర్భంగా వధువు తల్లి ఇతర బంధువులు ఆమెకు ఏడుపు పాటను నేర్పుతారు. ఈ ఏడుపు పాటను డాప్లో అంటారు. ఆడపిల్లను అత్తవారింటికి పంపే సన్నివేశాన్ని ముందే ఊహించుకొని పిల్ల తల్లి ఇతర బంధువులు ఏడిస్తే, పెళ్లి కూతురు తానూ పుట్టి పెరిగి పెద్దయిన ఇంటిని తన పరివారాన్ని వదిలి పోతున్నందుకు ఏడుస్తుంది.

"చాలియే బేటి సాస్ రేన ఛోడన గణ్ గోత్ దూర్
యాడి బాబ్లేరే నేవే మాహితి అసోరే చాలరోచ ఫూల్
భాయి భేన్ దేఖరన భరణ తోన భూలసే బాయి హమేన"

అంటూ తల్లి బిడ్డను సంభోదిస్తూ పాటను పాడుతుంది. ఈ పాటకు అర్థం ఏమిటంటే ఇన్నాళ్ళు అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతురు తన పరివారాన్ని వీడి అత్తవారింటికి వెళ్ళిపోతోంది. తల్లిని తండ్రిని, అన్న దమ్ములను పెద్దలందరిని వీడి అప్పుడే పూసిన పూవులా వెళుతోంది. ఓతల్లి మాఇంటి మహాలక్ష్మి అక్కడికి వెళ్లి మమ్మల్ని మర్చిపోకు అని. ఈ పాటలో సాసర్ - అత్తవారిల్లు, గణ్ గోత్ - పరివారం, బాయి - ఆడబిడ్డ, మాహితి - అర్థం చేసుకొని అన్నవి మరాఠీ పదాలుగా గుర్తించవచ్చు. అక్కను, ఆడ బిడ్డను బాయి అని పిలుచుకోవడం మరాఠీ ప్రజల ఆనవాయితి. అదే ఆనవాయితి బంజారా ప్రజల్లోనూ గమనించవచ్చు ఇది సాంస్కృతిక ఆదానానికి సూచికగా చెప్పవచ్చు.

పెండ్లి సందర్భంగా తల్లి పాడే పాటకి బదులుగా పెండ్లి కూతురు .....

"పూలజే పాలేలియా , జీవేడాన పగరే మాయి
మాతె ఘాలో యాడీయో! ఎఎ ఆహియా ఎఎ
పూలడారో పోసెనే కాగాదేరో ఆచో జీవడా ॥ఆహియా॥
ఆనబోళే జీవడాన పగరేమా మతె ఘాలో యాడియో
॥ఆహియా॥"

ఈ పాటలో పూవులాగా నన్ను పెంచి పెద్ద చేశారు. ఇంకా పసి మనసే నాది. అప్పుడే నన్ను ఇతరుల ఒడిలోకి ఇచ్చేయద్దు అమ్మా. కాగితంలాంటి ప్రనంనాది నన్ను పరాయి ఒడికి చేర్చవద్దు అమ్మా . అని పెండ్లి కూతురు తన తల్లిని వేడుకుంటుంది. ఈ పాటలో జీవడా అన్న పదంలో మరాఠీ భాష మూలాలు దర్శనమిస్తాయి.

జీవ్ అన్న పదం సంస్కృతంలోని "జీవ" అన్న పదం నుండి వచ్చింది. హిందీలో ఈ పదాన్ని 'జియా" అన్న మాటగా వాడతారు. అలాగే మరాఠీ లో "జీవ్" అంటారు. జీవ్ అంటే ప్రాణం అని అర్థం. అలాగే పగర్ అన్న పాదంలోనూ మరాఠీ మూలాలు దర్శనమిస్తాయి. పదర్ అనే మరాఠీ పదం నుండి పగర్ అన్న మాట పుట్టు కొచ్చింది. పదర్ అంటే కొంగు,పైట,ఒడి అని అర్థం. ఈ పదం ఒక్క మరాఠి మరియు బంజారా భాషల్లోనే కనబడడం విశేషం. హిందీలో ఆచల్ అన్న మాటలో పగర్ అన్నదాన్ని ఉపయోగిస్తారు.

బంజారాల హోలీ గీతాలు - మరాఠి భాష :

బంజారాల పండుగలలో మొదట నిర్వహించేది శీత్లా మాత పండుగ. ఈ పండుగ తర్వాతా చేసే పండుగ తీజ్ పండుగ. అయితే హోలీ వీరి పండుగలలో అత్యంత ఉత్సాహంతో చేసుకునే పండుగగా చెప్పవచ్చు. హోలికి

బంజారాల జీవితంలో ప్రత్యేక స్థానం ఉంది. వీరు హోలీ ఆడుతున్నప్పుడు అలనాడు హోలీ పండుగను హుషారుగా జరుపుకున్న బృందావన వాసులు కళ్ళముందు నిలుస్తారు. ఆనాటికే ప్రత్యేకమైన పాటలు నృత్యాలు చేస్తూ ఈ ఉత్సవాన్ని జరుపుకుంటారు. యువకులు కన్నెపిల్లల్ని రంగుల్లో ముంచుతూ డప్పు వాయిస్తూ నృత్యం చేస్తే, చిన్నా పెద్దా తేడాలేకుండా రంగులు చల్లుకొని పాడుగా చేసుకుంటారు. రాజపుత్రులకు శ్రీ కృష్ణుడంటే ఎనలేని భక్తి. అతన్ని ఠాకూర్ జీ అని పిలుచుకొని ఆయన్ని తమలో ఒకడిగా భావిస్తూ పూజిస్తారు. అదే భక్తితో హోలీనాడు తమనుతాము గోకులవాసులుగా భావించి వసంతోత్సవం చేసుకుంటారు. అదే ఆనవాళ్ళు బంజారాల్లోను కనిపిస్తాయి. ఈ సందర్భంగా .....

''చాలయే గోరియా మా జతరేన జావా
జతరేన జావా కాయి కాయి లావా
మిస్ కాల్ కర్ మారే ఫోన్ పర్
కాయి ఛమ్ ఛమ్ వాజ్ తారో ఘూగారియా''

అంటూ యువకులు అమ్మాయిలను (కన్నెపిల్లలు) సంభోదిస్తూ పాటలు పాడుతారు. ఓ తెల్లని పిల్లా పదవే జాతరకు పోదాం. నీ పరికిణి తలుక్కున మెరుస్తోంది. ఒక మిస్ కాల్ చెయ్ నా ఫోన్ కి నేను నిన్ను జాతరకు తీసుకెళ్తాను. అని ఈ పాటకు అర్థం. ఈ పాటలో జత్ర, ఛమ్, ఛమ్ అన్నవి మరాఠి పదాలుగా చెప్పుకోవచ్చు. తలుక్కున మెరియుతను ఛమ్ ఛమ్ అన్న పదంతో మరాఠీలు పిలవడాన్ని గమనించవచ్చు. అలాగే యాత్రా అనే శబ్దం నుండి ఉద్భవించిన జాత్ర, జాతర అన్న పదం మరాఠీలో జత్ర అన్న మాటతో పిలుస్తున్నారు. అదే పదాన్ని యధాతధంగా బంజారాలు తమ భాషలో ఉపయోగిస్తున్నారు. ఉత్తర తెలంగాణాలోని నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల , నిజామాబాద్, కామారెడ్డి వంటి జిల్లాల బంజారాలపై కుడా ఈ మరాటి పదం ప్రభావం కన బడడం మనం చూడవచ్చు. ఈ విధంగా హోలీ గీతాల్లోనూ మరాఠీ పదాలు కనిపిస్తున్నాయి అంటే బంజర భాషపై మరాఠి భాష ప్రభావం ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

బంజారా జానపదాలు - మరాఠి ప్రభావం :

బంజారాలు హుషారెక్కించే జానపదాలు కుడా కవి కట్టి పాడుకుంటారు. ఇందులో బావ మరదళ్ల పాటలు, వదినా మరుదుల పాటలు, భార్య భర్తల పాటలు, సరస గీతాలు ఉంటాయి. అన్ని గిరిజన తెగలలో ఉన్నట్టుగానే బంజారా తెగలోను ఆశువుగా కట్టబడిన పాటలుంటాయి. అవి రోమాంచకంగా ఉండి ఎదుటి వారి హృదయాన్ని రసభరితం చేస్తాయి. అటువంటి పాటల్లో .....

బావ మరదళ్ల పాట :

వరసకు బావ అయిన యువకుడు మరదలు వరస అయిన అమ్మాయిని సంభోదిస్తూ పాటలు పాడడం ఈ బావ మరదళ్ల పాటల్లో కనిపిస్తుంది. బావ వరస అయిన వాడి పాటలోని మాటకు మాట ఇస్తున్న మరదల్లను ఈ పాటల్లో గమనించవచ్చు.

అబ్బాయి : భోళి సజనీయే దేద హతేమా హాత్ 2
భోళి సజనీయే దేద జమ్మేరి సాత్

అమ్మాయి : భారి బాయ్ మాన్ రే రాచ్చా చోరారి జాత్

అబ్బాయి : యే కోట్ పేనూ కమీజ్ పేనూ కేచన్ బాంధు పట్టా
వాయా మోతే కర్ లా ఛోరి మజా తేరో బేటా

అమ్మాయి : హాంస్ ఘూళు వావేల్ ఘూళు కేచన్ బాంధు వాటి
వాయా కోని ఛోరా మాజా తేరి బేటి
భారి బయ్ మాన్ రే రాచ్చు ఛోరారి జాత్
.....

అంటూ బావా మరదళ్ళు పాటలు పాడుకుంటారు. డప్పులు, మువ్వలు, లేజిమ్స్, బ్యాండ్ బాజాలు మోగుతుండగా ఇలాంటి పాటలు పాడుకుంటారు.

ఈ పాటలో భోళి (అమాయకురాలు), బయ్ మాన్ (నమ్మకద్రోహి), జాత్ (జాతి), కోట్, కమీజ్ (అంగి /నెహ్రూ

షర్ట్), మజా (నేనే) వంటివి మరాఠి పదసంపదగా చెప్పుకోవచ్చు. బంజారాలు అమాయకురాలు అన్నపదాన్ని భోళి అన్న మాటతోనే చెబుతారు. అదే హిందీలో అయితే భోలా అంటారు. కాని ఒక్క మరాఠి మరియు బంజారా బాషలో మాత్రమే భోళి అన్న పదాన్ని ఉపయోగిస్తారు. బేఈమాన్ అన్న హిందీ పదం మరాఠిలో బయ్ మాన్ అనే పదంగా ఉచ్చరించబడుతుంది. అలాగే బంజారా భాషలోనూ బయ్ మాన్ గానే ఉపయోగిస్తున్నారు.

జాత్ అన్నది సంస్కృత పదం అదే పదం మరాఠి, బంజార భాషలోనూ ఒకే రీతిన ఉపయోగించడం మనం చూడవచ్చు. మజా అన్నది అచ్చమైన మరాఠి పదం. బంజారా భాషలో మజా అన్నపదాన్ని మారో అని పలుకుతారు. కాని మహారాష్ట్ర నివాసం ఉన్న బంజారాల్లో మజా అన్న పదం స్థిరపడినట్టుగా గమనించవచ్చు. అలాగే కోట్, కమీజ్ అన్నవి హిందీ, మరాఠి , బంజారా భాషల్లో ఒకే విధంగా వాడతారు. ఈ పరిణామాలను గమనిస్తే మరాఠీ భాష ప్రభావం బంజారా భాషపై ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

వదినా మరుదుల పాట :

వదినను ఆటపట్టిస్తూ మరిది పాడే పాటకు వదిన సమాధానమిస్తూ పాటను పాడుతుంది. వదినను తల్లిగా భావిస్తూనే వదిన చేసే వరాచాకాలకు మరిది స్పందించడం ఈ పాటల్లో కనబడుతుంది. వదినను జాతరకు వెళ్దాం రమ్మని పాడుతూ మరిది .....

"మరిది : మారి భౌజాయి మారేలార్ జతరా యేతి కాయి
మారి భౌజాయి మారే లార్ జతరా యేతి కాయి

వదిన : మారో దేవరియా తారో భాయి భాండియాతో కాయి కరియా

మరిది : మారో వహిని మారో భియా తోనా కాయి కేని"

అంటూ పాడతాడు. ఓ వదిన నాతోపాటు జాతరకు వస్తావా అంటూ మరిది పాడితే వెంటనే వదిన ఓ మరిది మీ అన్నయ్య తిడితే ఏం చేయను అంటుంది. దానికి సమాధానంగా మరిది ఓ మా ప్రియమైన వదినా మా అన్నయ్య నిన్ను ఏమి అనడు పద పోదాం అన్న భావాన్ని ఈ పాటలో చూడవచ్చు.

ఈ పాటలో భౌజాయి (వదిన), జత్రా (జాతర), భాండియా (గొడవపడడం), వహిని (వదిన) అన్నవి మరాఠీ పదాలుగా పేర్కొనవచ్చు. వదినను భావుజయి అని మరాఠిలో పిలవడం చూడవచ్చు అబే పదం స్వల్పమైన ఉచ్చారణ భేదంతో భౌజాయి అని పిలుస్తున్నారు బంజారాలు. హిందీలో వదినను భాబి అంటారు కేవలం మరాఠిలో మాత్రమే ఈ భౌజాయి అన్న పేరుతో పిలవడం గమనించవలసిన విషయం.

అదే విధంగా జత్ర అనే పదం కుడా బంజర భాషలోకి తరలివెళ్లి అక్కడ తనకంటూ స్థిరనివాసం ఏర్పాటు చేసుకుంది. భాండియా అని బంజారాలు వాడుతున్న పదం గొడవను సంబోధిస్తుంది. భాండ్ అన్న మరాఠి పదం నుండి ఉద్భవించిన పదంగా ఈ భాండియా ను పేర్కొనవచ్చు. వహిని అన్నది అచ్చమైన మరాఠీ పదం ఈ పదానికి వదిన అని అర్థం. మరే ఇతర భాషల్లో ఈ పదం కనిపించదు. కేవలం మరాఠి భాషలోనే ఈ పదం కనిపిస్తుంది. ఈ పదం యధాతధంగా మహారాష్ట్రలో స్థిరపడ్డ బంజారా ప్రజల పలుకుల్లో కనిపిస్తుంది.

ఇలా బంజారాల జానపద గేయాలలో కూడా మరాఠీ పద సంపద కనబడడం చూస్తే బంజారాల భాషపై మరాఠి ప్రభావం ఎంతగా ఉందో స్పష్టమవుతోంది. నేటి ఆధునిక కాలంలో ఈ మార్పు వేగంగా జరగడం మనం చూడవచ్చు.

బంజారాల ఖవ్వాలి :

ఎంతో విశిష్టత కలిగిన సాహిత్య గాన ప్రక్రియ ఖవ్వాలి. ఈ ప్రక్రియను మహారాష్ట్ర బంజారాలు తమదైన

శైలిలో గానం చేస్తూ అక్కడి సంస్కృతి సంప్రదాయాలకు దీటుగా తమదైన దారిలో పయనిస్తున్నారు. ఖవ్వాలిలో ఒక ప్రధాన గాయకుడు ఉండి ఆటను పాడిన ఖవ్వాలి గీతాన్ని వంతలు ఒకటికి రెండుసార్లు గానం చేస్తూ ఖవ్వాలికి అందాన్ని తెస్తారు. ఇంకొకచోట ఒకవైపు స్త్రీ గాయని గానం చేస్తే పురుష గాయకులూ ఆమెకు వంత పాడడం గమనించవచ్చు. ఈ ప్రక్రియలో మరో అంశం ముఖాబులా. ముఖాబులా అంటే ఒకరికి పాటకు ఒకరు ఎత్తుకు పైఎత్తు వేసేట్టుగా పాడడం. ఈ ముఖాబులాలో రెండు వర్గాలుగా గాయకులూ వంటలు విడిపోయి పాటలు పాడతారు.

ఒక ఖవ్వాలిని చూస్తే.....

"లోకూర్ మజూరీ కరన్ యెన్ కత్ర ప్లాన్ ఘాలు /
పిలేన్ డుల్ త యి ఘర్ ఆవ్ చ్చు
పాఛ్ఛర్ సుద్ధా బాజీన్ లాయిని ఆలూ /మూసళేన్
ఘరేర్ భార్ కాడ్ దీవు కరన్
మన్ దురేతిచ్ కఛ / ఏ షాలు ఏ మారి షాలు .....
పిదాడ్ బాయి పతి మారో పద్రేమా పడ్ గోయా
నసీబ్ పుట్ గోయా మారో నసీబ్ పుట్ గోయా"
-కె. గణేష్ కుమార్ , సోనియా రాథోడ్ ఖవ్వాలి
(మారో బంజారా యూట్యూబ్ చానల్)

ఈ ఖవ్వాలిలో ఒక బంజారా భార్య తనకు దొరికిన భర్త అసమర్థతకు బాధపడుతూ "లోకుల దగ్గర కూలికి వెళ్లి వచ్చిన డబ్బులతో పుల్లుగా తాగి ఒక పథకం ప్రకారం ఇంటికి వస్తాడు. కనీసం కూరకు ఆలుగడ్డలు కూడా తేడు పైగా ఇంటిలోని పేదరికాన్ని తొలగిస్తానంటాడు. ఆని మరిచి ప్రేమగా షాలు ఏ షాలు అంటూ నన్ను పేరు పెట్టి పిలుస్తూ ప్రేమను ఒలకబోస్తాడు. పనికిమాలినవాడు నా మొగుడు నా కొంగులో పడ్డాడు. నా అదృష్టం పగిలి ముక్కలైందమ్మా" అంటూ ఏడుస్తుంది.

ఈ ఖవ్వాలిలో లోకూర్ (లోకులదగ్గర), మజూరి (కైకిలి), డులత్ (ఉగుతూ), పాఛ్ఛర్ (పావుకేజీ), భాజీ (కూర), మూసళ్ (దుడ్డు), పిదాడ్ (అసమర్థుడు), బాయి (అక్క), పద్రేమా (కొంగులో), నసీబ్ (అదృష్టం). ఈ పదాలన్నింటి మూలాలు మరాఠీలో ఉన్నాయి. లోక అన్న మరాఠి పడంనుడి లోకూర్ అన్నపదం , మంజోరి అన్న మరాఠి పదం నుండి మజూరి అన్న బంజారా పదాలు ఉద్భవిస్తే, భాజీ, ముసళ్, పిదాడ్, డులత్, పాఛ్ఛర్, బాయి, పదర్ అన్నవి అచ్చమైన మరాఠి పదాలుగా గుర్తించవచ్చు. ఇవి ఉన్నవి ఉన్నట్టుగా బంజారా భాషలో వాడబడుతున్నాయి. ఒక్క నసీబ్ అనునది మాత్రం హిందీ, ఉర్దూ భాషాపదంగా గుర్తించవచ్చు.

బంజారా సామెతల్లో మరాఠి పదాలు :

సామెతలు బంజారా బాషకు అదనపు హంగును తీసుకువస్తాయి. సామెత జీవితాన్ని నేర్పు శక్తిని కల్గి ఉంటాయి. అటువంటి సామెతల్లో మరాఠి భాష ప్రభావం కొంత కనిపిస్తుంది.

1. దాన్ ఖావు ధణి రోన్ గీద్ గావు విరారో (అన్నం భర్తది తిని పాటేమో ఇతరులది పాడుతుంది)
2. సో సోనారేర్ అన్ ఏకజ్ లవారేర్ (వంద దెబ్బలు అవసలివి ఒక్క దెబ్బ కంసాలిది)
3. జవానిమా జాత్ కళేని నిందేమా రాత్ కళేని (యవ్వనంలో జాతి తెలియదు నిద్రలో రాత్రి తెలియదు)
4. లాబారేర్ మూ0డో మా లాకేర్ ఖజీనో (అబద్ధాల ఖోరు మాటలన్నీ మూటలే)
5. యాడి లడో బేటా సారూ బేటా లడో తా0డ్రి సారూ

అన్న పై సామెతల్ని గమనిస్తే వీటిలో పలకబడిన ధణి , సోనార్ , కళేని , రాత్ , లబారేర్, లడో అన్న పదాలు మరాఠి పదాలనుండి ఉద్భవించి బంజరాలచే తనదైన ఉచ్చారణలో పలకబడుతున్నాయని అర్థం అవుతోంది. ధణి అన్న పదానికి దొర, ధనవంతుడు అన్న అర్థం మరాఠిలో ఉండి అదే పదాన్ని బంజారాలు భర్త అన్న అర్థంతో ఈ పదాన్ని వాడుతారు. సోనార్ అన్న పదం

హిందీ, మరాఠి భాషలోను పలకబతున్నది అలాగే బంజారా భాషలోనూ వాడబడుతున్నది. కళలయ్ అంటే మరాఠీలో తెలిసింది అని అర్థం. కళ్ ళనాహి అంటే తెలియలేదు అని అర్థం. లబాడ్ అన్న పదానికి మరాఠి అర్థం అబద్దం అని. అదే పదాన్ని స్వల్ప భేధంతో బంజారాలు వాడడం మనం గమనించవచ్చు.

ఇలా ఎంతో పద సంపద మరాఠి భాషనుండి బంజారా భాషకు తరలివెళ్లిందని చెప్పవచ్చు. అడుగడుగునా బంజారాల సంస్కృతి సంప్రదాయాలతో పాటు వ్యవహారాదులపై మరాఠి సంస్కృతి, మరాఠి భాష తనదైన ప్రభావాన్ని చూపిందని చెప్పవచ్చు. ఆదాన ప్రధానాల ఈ భాషా సామీప్యత ఇరు భాషల స్నేహబంధాన్ని నిరూపిస్తున్నది. కాని బంజారా భాష తన మూలపదాలని కోల్పోతున్నది ఇది కొంచెం భాదించదగ్గ విషయం. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో బంజారాలు తమదైన భాషను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నది.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 4(1), April 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

పారిజాతాలను పరిమళింప చేసిన పూలతోట 'దార్లమాట'

– డా॥. పి. విజయకుమార్, వైస్ ప్రిన్సిపాల్ & తెలుగుశాఖాధ్యక్షులు, ఎన్.ఎమ్.ఎల్. ప్రభుత్వ కళాశాల, ఎమ్మిగనూరు, కర్నూలు జిల్లా.

పద్యవిద్యను సుజన హృద్యంబుగా చేయడానికి మాటలను పూలతోటగా మలచిన పద్యతోటమాలి దార్ల వెంకటేశ్వరరావు. శతక సాహిత్య వికాసంలో భాగంగా కొత్త దారిలో వెళ్లి పద్యపూలతోట పూయించిన శతకకారుడు దార్ల. 'దార్లమాట' శతకం ఆధునిక యువకవులకు పద్యం పట్ల అభిమానాన్ని పెంచిందనవచ్చు. పద్యం ఎంత హృద్యంగా చెప్పవచ్చో; ఆధునిక వ్యవహారంలో మనస్సుకు హత్తుకునేటట్లు ఎలా రాయవచ్చో 'దార్లమాట' శతకం ఒక మార్గదర్శిగా భావించవచ్చు. ఈ పద్యాలను పరిశీలిస్తే నవతరానికి పద్యం పట్ల ప్రోత్సాహాన్ని పెంచే విధంగా ఉన్నాయి. నిష్కల్మషంగా, ముక్కుసూటిగా, హుందాగా ప్రవర్తించే దార్ల వ్యక్తిత్వం ప్రతి పద్యంలో పరిమళించింది. శక్తి, ముక్తి కలగడానికి శతకం ఒకటే చాలు అంటూ 'శతక' సాహిత్యవిశిష్టతను తెలియజేసిన విశిష్టుడు దార్ల.

త్రాగి కారు నడుప తప్పయినప్పుడు
ఓటు వేయునపుడు నోటు నిచ్చి
తనకు వేయుమనుట తప్పుకాదందురా
దార్ల పూలతోట దార్ల మాట

మద్యం తాగి కారు నడిపితే తనకే కాక ఇతర ప్రయాణికులకు పెనుప్రమాదం కల్గుతుంది. ప్రజా స్వామ్య పతాక ఓటును నోటుతో కొని తనకే ఓటు వేయమనడం తప్పుకాదా! అని ప్రశ్నిస్తూ హెచ్చరించడం పై పద్యంలో ప్రతిధ్వనించింది. సామాజిక కర్తవ్యబోధ ప్రధానంగా దార్ల ప్రతి పల్కులో ప్రస్ఫుటమవుతుంది.

అమ్మ యనెడు మాట అమృతంబు కురిపించు
అయ్య యనెడు మాట హాయి నిచ్చు
మమ్మి డాడి యనెడు మాటలింకేరా
దారిపూలతోట దార్లమాట

మాతృభాషను మాతృమూర్తి కంటె అమితంగా ప్రేమించే అమృతమూర్తి దార్ల. వేణియనాద వినోదంలా వీనులవిందైన అమృతభాష మన మాతృభాష. కాని నేడు అమృతవాక్కులైన, ఆత్మీయవారధులైన అమ్మ, అయ్య లను వదలి మమ్మి, డాడీల సంస్కృతి పట్ల ఆవేదన వ్యక్తం చేయడం కనిపిస్తుంది.

తినకలిగిన నాడు తిండిదొరకని పరిస్థితి, తినడానికి ఉన్ననాడు తినలేని అనారోగ్యస్థితి. శివుడు బిచ్చమెత్తి అనాడే తిండి విలువ చెప్పాడంటాడు. పుణ్యఫలాలనిచ్చే పుణ్యభూమి రాయలసీమ అని, ఆ నేలలోనే తిరుమలలో శ్రీనివాసుడు, కాణిపాకంలో గణపతి సిరులు కురిపిస్తున్నా రని నేలమహిమను కొనియాడాడు. లేపాక్షి బసవన్న లేచివచ్చునేమో అన్న విధంగా తరచిచూస్తే లేపాక్షిలో అద్భుతాలు కనిపిస్తాయి. లేపాక్షిలో వ్రేలాడే 'శిల' లాంటి అద్భుతాలను గూర్చి వ్యక్తం చేశాడు. రాయలసీమ కేవలం కరువునేల కాదు కళలకు పుట్టినిల్లంటాడు. బంగారు, వజ్రాలకు నెలవైన వనరులున్న ప్రాంతంగా అభివర్ణిం చాడు. ప్రత్యేకంగా చెప్పుకునే 'రాగి సంకటి' రుచి రాయల సీమదే అని గుర్తు చేస్తాడు. రాయలసీమ రాళ్ళసీమకాదు. రతనాలసీమ అని, తత్వజ్ఞాని ఊటలూరు పోతులూరి, రాజ్యమేలిన రాయలు. రాయలసీమ వారే అని రాయలసీమరాజసాన్ని వ్యక్తం చేశాడు.

సమకాలీన విషయాలను పద్యంలో అక్షరబద్ధం చేయగల నేర్పరి, కూర్పరి దార్ల. గుప్తనిధులు, ఘనులను గుర్తించగలిగినది గూగులమ్మ మాత్రమేనని ఇలాంటి పెద్ద మనుషులు మనసువిప్పి నిజం చెప్పరని, గూగుల్‌ని నిజం చెప్పే తల్లిగా గూగులమ్మగా పరిగణించి వాస్తవిక కోణాన్ని ఆవిష్కరించారు. ఈనాడు ప్రజలు వయసు

పెరిగేకొద్ది అనారోగ్యం పాలవుతున్నారని, నిద్రలేచిన దగ్గర నుండి నిద్రపోయేంత వరకు మాత్రలు మింగుతూనే ఉంటున్నారని, మాత్రలతోనే బొజ్జనిండుతుందని వ్యంగ్య ధోరణిలో ప్రస్తుత జీవన స్థితిగతులను వ్యక్తం చేశారు. అవసానదశలో వరాలు వద్దు షుగర్ మానితే చాలు అని ప్రాధేయపడుతుంటారని, మనలను చంపేసఖి 'మధు మోహనాంగిరా' అని వ్యంగ్యంగా షుగర్ వ్యాధితో ఇబ్బంది పడుతున్న వైనాన్ని ఏకరవు పెట్టాడు. 'మృత్యువు' అంటేనే మనిషి అనునిత్యం భయపడతాడని మనిషి ఏనాడైనా మరణించక తప్పదు కాని ముందే మనిషి ఏనాడైనా చనిపోతానని తెలిస్తే ముందుగానే నరకాన్ని అనుభవిస్తా రంటాడు. మనిషికి 'కరుణ' సహజలక్షణంగా ఉండాలి. కాని, కార్పోరేట్'లో 'కరుణ' అనే మాట తరచిచూసిన కనపడదని వాపోతాడు.

ఇంటివద్ద చూడు ఇల్లాలి ముచ్చట్లు
ఇంటిచుట్టు కట్టు ఇంకు గుంత
ఇంటి పొదుపు తెలుపు ఇంకుడు గుంతలే
దారి పూలతోట దార్ల మాట

ఇంకుడు గుంతల విశిష్టతను చాకచక్యంగా తేట తెల్లం చేశాడు. రాయలసీమ నీకు నీళ్ల విలువ తెలుపు తుంది. కోనసీమ నీకు కోరినంత ఇస్తుంది. "తెచ్చి పంచునెపుడదే భాగ్యనగరము" అంటాడు.

"విత్తనమును బట్టి వికసించు బుద్ధులు
మట్టి యొక్కటైన మానువేరు
మనుషులంత యొకటి మర్మంబువేరయా" అంటాడు. మనుషుల్లోని మర్మం గురించి సూటిగానే ఆవిష్కరించిన తత్త్వం దార్ల వేంకటేశ్వరరావుది. మనకు తెలియకుండానే మన పేరు ప్రచురిస్తున్న వైనం సమాజంలో కనిపిస్తుంది. ఆ వివరాలను పరిశీలిస్తే విస్తుపోయే పరిస్థితి ఉందని వాపోతారు.

కులము, మతములన్ని కుత్సితబుద్ధులు
కలపవలయుగాని కలహమేల
మంచికన్న మించు మానవత్వము లేదు.

మంచి గంధంలాగే పరిమళించే మానవత్వం దార్ల వెంకటేశ్వరరావుకి సహజ అలంకారం. కులం, మతం పేరుతో కుత్సితబుద్ధుల్లాగా కొందరు వ్యవహరిస్తున్నారని, నిత్యం కలహాలతో విభేదించుకుంటున్నారని 'మంచి' కంటే మించిన మానవత్వమే లేదంటారు. మతం అంటే హితం, మంచి అనే భావన వెలిబుచ్చారు.

కలిమిలేములన్ని కష్టసుఖాల్లాంటివని, కుటుంబా లలో రక్తబంధానికి సాటి మరేది లేదని ఆ విలువలు కాపాడుకోవాలని హితవు పలికాడు.

ప్రక్కనున్న వారి పలుకుల కన్నను
ప్రొద్దుపోక చేయు ఫోనుముద్దు
దగ్గరున్న నేమి దౌర్భాగ్యమిద్దిరా
దారిపూలతోట దార్లమాట"

ప్రస్తుతం ఇల్లల్లో వింత పరిస్థితులు దర్శన మిస్తున్నాయి. ప్రక్కనున్న వారి పలుకులకన్నా ప్రొద్దుపోక చేసే ఫోను ముద్దుగా భావిస్తున్న దౌర్భాగ్యపరిస్థితులను దుయ్యబట్టాడు.

"శిలను చెక్కి శిల్పి శిల్పముగ మలుచు
కఠినహృదయమైన కరుగునట్లు
సహృదయతను నింపు సాహిత్య పఠనంబు"

శిల్పి శిలను శిల్పంగా మలుస్తాడు. సాహిత్య పఠనం కఠిన హృదయాన్ని కరిగించి సహృదయతను నింపు తుందని, సత్త్వగుణం నేర్పుతుందని, సాహిత్య పఠనం యొక్క ఆవశ్యకతను, పరమార్థాన్ని నొక్కి వక్కాణించాడు. 'రచన' ఎవరిదైనా ఉన్నతంగా ఉంటే కీర్తించగలం, కాని మనవాడే కాబట్టి. మనసు చంపుకొని పొగడలేమని, మంచి రచన మనసులో చిరస్థాయిగా నిలిచిపోతుందని, అటువంటి రచనలను మరచిపోలేమంటాడు. సమాజంలో తెల్లదొరలు పోయి నల్లదొరలు వచ్చారని, మనిషి మనసు ముందు మారాలని హితవు పలికాడు.

జీవితం నీటిబుడగలాంటిదంటాడు. ఉన్నవాటి విలువ ఉన్నప్పుడు ఎరుగరు. లేనినాడే దాని విలువ

తెలుస్తుంది. తిండిలేనినాడే తిండి విలువ తెలుస్తుంది. అరగనపుడే ఆరోగ్యం విలువ తెలుస్తుందంటాడు. మహనీయుడు ఎక్కడున్నా మంచి పుష్పంవలే పరిమళిస్తాడంటాడు. ఏదీ శాశ్వతం కాదు ఊపిరున్న వరకు సంతోషంగా ఉండమంటాడు. ఉన్నంతలో ఉన్నంతకాలం ఆనందంగా జీవించడమే ఉత్తమ జీవన ధర్మం అని ప్రబోధిస్తాడు. ఇలా సమకాలీన సమాజంలో ఎన్నో పార్శ్వాలను తన అనుభవాలతో వివేచించి పద్యపారిజాతాలను పరిమళింపజేసి కొత్తదారి వేసిన దీర్ఘదర్శి, దార్శనికుడు దార్ల.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 4(1), April 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జ్వలించే దళిత హృదయం 'ఊరబావి'

- డా॥ ఎల్లి కృష్ణ, తెలుగు ఉపన్యాసకులు, సియన్‌యన్‌ఆర్ & యన్‌ఆర్‌ఆర్‌యమ్ డిగ్రీ మరియు పిజి కళాశాల, కమలాపురం, కడప జిల్లా.

ఆధునిక తెలుగు సాహిత్యాన్ని దుక్కి దున్ని వ్యవసాయం చేసి, కవిత్వం, కథ, నవల, నాటకం, విమర్శ వంటి పంటలను పండించిన కవి, కథకుడు, నవలా కారుడు, నాటక రచయిత, విమర్శకుడు మరియు విద్యావేత్త అయిన ఆచార్య 'కొలకలూరి ఇనాక్'గారు మంచి పరిశోధకులు, సహృదయులు కూడా. ఆచార్య కొలకలూరి ఇనాక్ గారు గుంటూరు జిల్లా వేజండ్ల గ్రామ నివాసి. 1939లో శ్రీమతి విశ్రాంతమ్మ, శ్రీరామయ్య దంపతులకు జన్మించారు. 42 సంవత్సరాల పఠన, పాఠన, పరిశోధన పరిపాలనానుభవం పొందారు. తెలుగు సాహిత్యంలో బహుముఖ ప్రజ్ఞాపాటవాలు గల పండితులు కీర్తి గడించారు. వీరి రచనలు ఆంగ్ల, కన్నడ, తమిళ, హిందీ, ఫ్రెంచ్, జర్మన్ భాషల్లోకి అనువాదిత మయ్యాయి. వీరి పర్యవేక్షణలో ఎంతో మంది పి.హెచ్.డిలు, ఎం.ఫిల్. డిగ్రీలు చేశారు. వివిధ విశ్వవిద్యా లయాల్లో వీరి రచనలపై చాలా మంచి పరిశోధనలు వెలువడ్డాయి.

మనిషి మార్పుకులోనైనట్లుగానే సాహిత్యంలోనూ మార్పులు వచ్చాయి. కేవలం నీతులు చెప్పడానికే కాదు సాహిత్యం. సమాజంలో సమూలనైన మార్పులు తేవచ్చని రచయితలు భావించారు. సమాజాన్ని యధాతథంగా చిత్రించడమేకాదు, చర్చకు పెట్టి దాని స్వరూపం మార్చ వచ్చని భావించారు. దానితో కథా వస్తువు మారింది. ఆకాశంలో సంచరించే పాత్రల్ని నేలకు దించి తన చుట్టూ ఉన్న మనుషుల్ని పాత్రలుగా స్వీకరించడం జరిగింది.

మంచితనం మరుగునపడి జీవితంలో అలజడి నిండి తాత్విక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మారుతున్న జీవనసరళితో మార గల్గిన నాడే జీవితంలో గెలుపు చవిచూడగల్గుతారని రచయితలు గుర్తించారు. సామూ హిక చైతన్యం పురికొల్పి, పురివిప్పితేతప్ప ఉద్యోగాల్లోనో, చదువుల్లోనో చోటు కల్పించినంత మాత్రాన దళిత జీవితాలు గట్టెక్కవని రచయితలు ఆలోచన. పాశ్చాత్యీ కరణ, పరాయీకరణల పెనుతుఫానులో ఇరుక్కుని వేళ్ళతోపాటు పెకల్చబడి విసిరివేయబడుతున్న పల్లె జీవితాలు, పంటలు శిథిలం అవుతుండడం వంటి అంశాలు రచయితలు కథావస్తువుగా స్వీకరిస్తున్నారు. ఈనాడు కథంటే మానవకథ. మాన్యతగన్న సామాన్యుని కథ. అతనిచుట్టూ ఉన్న సమాజశక్తుల పరస్పర వైరుధ్యంలోంచి పుట్టిన బాహ్యాభ్యంతర సంఘర్షణల కథ. అందువల్ల కథాగత పాత్రలు మానవ సహజమైన ఆశ నిరాశలనూ, సాఫల్య వైఫల్యాలనూ, రాగద్వేషాలనూ, స్వార్థ నిస్వార్థాలనూ అత్యంత స్వాభావికంగా ప్రదర్శి స్తాయి.

సమకాలిక జీవితంలోని వాస్తవికత సంపూర్ణంగా ప్రదర్శించే స్వభావం కేవలం ఆధునిక కథలలోనే ప్రతి బింబిస్తుంది. ఆధునిక తెలుగు సాహిత్యంలో ఎన్ని ప్రక్రియలు ఉన్నా సాహిత్యంలో ఆధునికతకు, సులభ గ్రాహ్యతకు ప్రతినిధి కథానిక. అందుకే దానికి పాఠకు లెక్కువ. అలాంటి కథానిక ప్రక్రియను తనదైన శైలితో సుసంపన్నం గావించారు ఇనాక్‌గారు. వీరి కథానికలకొక ధ్యేయం ఉంది. సామాన్య ప్రజానీకం నుంచి అసాధారణ మేధావి వరకు దూసుకుపోయే చొరవ ఉంది. ఆత్మీయత ఉంది, అవగాహనకు అనువుగా, చైతన్య స్రవంతితో, క్లుప్తతతో, నిబద్ధతతో రచించడం వల్ల వీరి కథానికలు వివిధ భాషల్లోకి అనువాదం చెంది విస్తారంగా పాఠక లోకాన్ని సంపాదించి పెట్టాయని చెప్పవచ్చు. ఆచార్య

కొలకలూరి ఇనాక్ గారి కథాసంపుటాలలో ఊరబావి కథల సంపుటి విశిష్టమైన రచన.

''ఊరబావి'' అనే కథల సంపుటి ఆచార్య కొలకలూరి ఇనాక్ గారు 1966-72 కాలంలో రాసిన కథానికలుగా తెలియజేశారు. ఇందులో నుండి ''ఊరబావి'' అన్న కథను పరిశీలించినప్పుడు - గ్రామీణ జీవితాన్ని గురించి చాలా అద్భుతంగా చిత్రించారు. గ్రామీణుల జీవన విధానం, ఆర్థిక పరిస్థితులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు అనుభవించే కష్టాలు, నాటి మానవ సంబంధాలు, ముఖ్యంగా అంటరానితనం వంటి అంశాలను కళ్ళకు కట్టినట్లు వర్ణించారు.

ఒక వ్యక్తి, ఒక సమాజం, ఒక అలవాటు, ఒక దృక్కోణం, ఒక సంఘటన, ఒకసమస్య, ఒక పరిస్థితి, ఒక వ్యవస్థ, ఒక ఆలోచన, ఒక సవరణ, ఒక సంఘర్షణ - ఇలా కొలకలూరి ఇనాక్‌గారి కథలకు ఇతివృత్తం అనేది బహుముఖీనం. సమాజంలో ఎక్కువ మందికి పరిచయమై ఎక్కువ మంది ఆలోచనల్లో నుళ్ళు తిరుగుతున్న విషయాన్ని స్వీకరించి దానికి ఒక పరిష్కారాన్ని సూచిస్తూ కొంత వెలుగును ప్రసరింపచేస్తారాయన.

పుట్టిన ప్రతి మనిషిని సమస్యలు స్వాగతిస్తూనే ఉంటాయి. ఆ సమస్యల నుడిగుండం నుండి బయట పడి, నిలబడడం మానవధర్మం. సమస్యలను చూసి భయపడటం, బాధపడటం, బలికావడం, బ్రతుకు చాలించడం వంటి బలహీనతలకు లొంగిపోక తన కర్తవ్యాన్ని ధర్మం తప్పకుండా పాటిస్తూ జీవించడమే నిజమైన మనిషి లక్షణంగా ఇనాక్‌గారి ''ఊరబావి'' కథానిక మనకు దర్శనమిస్తుంది.

మనిషి మనిషిగా బ్రతకడం మరచి సాటి మనిషిని మనిషిగా గుర్తించకపోవడం ఈ కథానికలలో మనకు కన్పిస్తుంది. కులమతాల గోడలక్రింద నలిగిన జీవితాలు, అహంకార జ్వాలలకు బుగ్గిపాలైన బ్రతుకులు, ధనస్వామ్య కుర్చీలక్రింద నలిగిన దళితుల వ్యధలు ఈ ఊరబావి కథానిక.

శతాబ్దాలుగా దళితులు అనుభవిస్తున్న, ఎదుర్కొంటున్న కష్టాలు, కన్నీల్లు ప్రజల జీవనవిధానం ఒక విషాద దృశ్య కావ్యంగా కళ్ళముందు కదలాడుతుంది. సమాజంతో గాఢ పరిచయం, స్పందించే హృదయం, నిజాయితీ, చిత్తశుద్ధి, విశిష్టమైన వ్యక్తిత్వం, అనుభూతుల్ని, ఊహల్ని, వ్యక్తీకరించే నేర్పు ఇనాక్‌గారికి ఉండడం చేత ఊరబావి కథానిక గతానుగతికం కాక రచయితయొక్క ఒక ప్రత్యేకమైన గొంతు, విభిన్నంగా చెప్పేతీరు ఆద్యంతం కన్పించి ఆ కథ సహృదయుల మనస్సులకు దగ్గరయింది. కథలో జీవం, జీవితం ఉండడం కన్పిస్తుంది.

ఇది వరకు దళిత నేపథ్యంతో ఎన్నో కథానికలు వచ్చినప్పటికీ, దళితుల వృత్తుల గురించి మరియు వారి జీవితాలను గురించి ఇంత నిశితంగా, బలంగా తెలిపిన ప్రత్యేక కథ 'కొలకలూరి ఇనాక్'గారు రచించిన ''ఊరబావి'' కథానిక అని చెప్పవచ్చు.

'ఊరబావి' కథానికను పరిశీలిస్తే ఒక మంచి కథానికకు ఉండవలసిన లక్షణాలన్నీ ఈ కథానికలో కన్పిస్తాయి. ఈ కథానికలో సంభాషణలు, వర్ణనలు కూడా సందర్భానికి తగిన విధంగా ఉండి ఆకట్టుకుంటాయి. కథానిక ప్రారంభంలోనే ''ఊరబావి చుట్టూ జనం మూగారు. తొంగి చూచిన వాళ్ళు ముఖాలు చిట్లించుకొని వికారంగా కనిపిస్తున్నారు. బారెడు పొద్దెక్కినా బావి గచ్చుమీద నీటి చెమ్మలేదు. బావి పక్క మురుగు గుంటలో బ్రతుకు తెల్లవార్చుకొంటున్న కప్ప ఒకటి కుంట వెలుపలకు వచ్చి, తల బైటికి వెళ్ళబెట్టి చూస్తూ ఉంది.'' - అంటూ మర్మగమ్యంగా సహజ వర్ణనతో కథ ప్రారంభించారు రచయిత. ఊరబావికి అటువైపు ఊరు, ఇటువైపు పల్లెలు ఉన్నాయి.

ఊరబావి కథలో ప్రధాన పాత్రలు మునసబు, రాముడు, రాముడి కొడుకూ, చిదంబరం, చిదంబరం భార్యా, లా చదివిన సత్యనారాయణ, రైతు నాంచారయ్య ప్రధాన పాత్రదారులు. మునసబు పల్లెవాళ్ళు తమ కోసమే పుట్టినట్లుగా తమ బానిసలు భావించే స్వభావం గల

వ్యక్తి. రాముడు పాత తరం మనిషి. ఊళ్ళోని పెద్దల పట్ల, రైతుల పట్ల విశ్వాసంతో మసలుకొంటూ వారు ఏం చెప్పినా చిత్తం దొర! అంటూ వారు తిట్టినా, కొట్టినా శాంతంగా సర్దుకు పోయే స్వభావం గల సగటుజీవి. కానీ రాముడి కొడుకు చిదంబరం అలా కాదు దుడుకు స్వభావంగల వ్యక్తే అయినా చిన్నతనం నుంచీ తండ్రి పోసిన పిరికి మందు తాగి, ఆరడుగుల శరీరంతో బలంగా పెరిగినా ధైర్యంగా ఎదిరించలేని వ్యక్తి. ఇక చిదంబరం భార్య చిదంబరం లాగే భర్తకు తగిన శరీర సౌష్ఠవంతో బలంగా ఉండడమే కాకుండా, చురుకుదనం, పట్టుదల, ధైర్యసాహసాలు కల్గిన స్త్రీ మూర్తిగా రచయిత పాఠకులకు పరిచయం చేస్తారు.

అలాగే నాంచారయ్య ఒక మంచి రైతు. రాముడి కుటుంబం నాంచారయ్యకే పని చేస్తుంది. ఇక సత్య నారాయణ ఊళ్ళోని పెద్దింటోడే అయినా మంచి ఆదర్శ భావాలు గల ఉన్నత వ్యక్తి. లా చదివికూడా అందరితోను కలిసి పోయే వ్యక్తి. ఇలా కథలోని పాత్రలను చాలా పొదుపుగా, పొందికగా మలిచారు ఆచార్య కొలకలూరి ఇనాక్ గారు.

రచయిత నాటి పరిస్థితిని చెబుతున్నట్లు - భయం ప్రాతిపదిక మీద బతుకుతున్న ఈ ఊరు, ఈ దేశం, ఎంత కాలం జీవిస్తాయి? ప్రేమ ప్రాతిపదికమీద బతికే సమాజం, వ్యవస్థ ఏ రోజు పుడతాయి? పోని, నిర్భయంగా జీవించే మానవ జీవితం ఎంత దూరంలో ఉంది ? అని ప్రశ్నించడం గొప్పగా ఉంది.

కథలో ముఖ్యంగా మనకు అనేక అంశాల ప్రస్తావన కన్పిస్తుంది. పల్లె జనుల అమాయకత్వం, నిరక్షరాస్యత, బానిసత్వం, మూఢత్వం వంటివి నాడు ఎంత బలంగా ఉన్నాయో తెలియజేస్తుందీకథ. మొత్తంగా దళితులు తమకోసమే పుట్టారనుకునే పెత్తందారి సమాజం వారిని దేవుని దర్శనానికి కూడా దూరం చేసి, స్వేచ్ఛా రహితులుగా, బొమ్మలుగా ఆడించే వైనం కన్పిస్తుంది.

భాషా విషయానికి వస్తే చక్కటి మాండలికాన్ని పాత్రోచితంగా ఉపయోగించారు. ఉదాహరణకు -

"నేనెత్తేదేంది, సెప్పు !"

"నువ్వెత్తేదేంది దొరా ! నువ్వేందెత్తేది ?"

"పొట్టు, ఎత్తుతా, పొట్టవే"

"ఆళ్ళ నోళ్ళలో పురుగులు బడతా యెపుడన్నా సరే !"

"ఎమికలిరగదన్నే వోళ్ళేక, సన్నాయిసీ అడుగుతావంటారా ?"

"ఎన్నాళ్ళేం దీళ్ళ దవురుజెన్నెం ?"

వంటి మాండలిక భాషాపదజాలంతో ప్రతి సంఘన లోనూ సందర్భోచితంగా సామాన్య వ్యవహార భాషతో పాటు తమదే అయిన ఒక ప్రత్యేకమైన భాషాశైలిని ప్రవేశపెట్టినట్లుగా కన్పిస్తుంది.

ఒక అంశాన్ని స్వీకరించి దానికి కథారూపం ఇచ్చినప్పటి నుండి ఆద్యంతం రచనలో అంతస్సూత్రంగా ఒక విధానం లేదా ఒకే విధానం సాగుతుండడం శైలి అవుతుంది. శైలి రచయిత భావనకు, భాషకు, వర్ణనలకు, ప్రతిభకు సంబంధించిన రచనా అంశం. ఆలోచనలను శబ్దంలోకి, వాక్యంలోకి విశిష్టంగా మార్చేది శైలీ - అంటారు 'ఎం.హెచ్. అబ్రమ్స్' తన 'గ్లోసరీ ఆఫ్ లిటరరీ టర్మ్స్'లో.

శైలీ అనేది వ్యక్తి నుండి వ్యక్తికి విభేదిస్తుంది. ఇది రచనకు సంబంధించిన అంశం కనుక రచయిత యొక్క ప్రతిభా పాటవాలు, వ్యుత్పత్తి, అభ్యాసాలకు అతని ఆలోచనలకు, వ్యక్తిత్వానికి, భావ తీవ్రతకు సంబంధించి ఉంటుంది, కనుక ఒకరితో మరొకరికి పోలిక ఉండదు. "పాఠకుణ్ణి తనవైపుకు లాక్కుని, లొంగదీసుకుని రచయిత అంతరంగ జగత్తులోకి ప్రవేశింప చేయడం శైలీ లక్ష్యం" అంటాడు 'బుచ్చిబాబు'. అటువంటి శైలీ విన్యాసాన్ని రచయిత ఈ కథలో ఉపయోగించినట్లు మనకు కన్పిస్తుంది.

ఇక ముగింపు విషయానికి వస్తే - "ముగింపు విషయంలో చాలామంది రచయితలకూ స్థిరమైన అభిప్రాయాలున్నాయి" అంటాడు 'వల్లంపాటి వెంకట

సుబ్బయ్య' తన 'కథాశిల్పం'లో. "ముగింపులో పాఠకుణ్ణి విస్మయ చకితుణ్ణి చేసే అంశం నెలకొని ఉండడం సాధారణంగా మంచి కథల లక్షణం" అంటాడు 'మధురాంతకం రాజారామ్'.

'ఊరబావి'లో కూడా ఆచార్య కొలకలూరి ఇనాక్ గారి ముగింపు అలానే ఉండి పాఠకులను రంజింపచేస్తుంది. రచయిత ముగింపులో చిదంబరం భార్య తెగువను పనితనాన్ని చక్కగా వర్ణిస్తూ...

'దున్నలకు పట్టెళ్ళు బెట్టింది. అదిలించింది. బావివైపు వైళ్ళాయి. చీర తిప్పి గోచి పెట్టింది. చేంతాడు బావిలోకి వేసింది. పైకొన గిలకల పట్టెకు కట్టింది. మెట్ల మీదుగా బావిలోకి దిగింది. ఎద్దుదట్టెం కాళ్ళకు కట్టి ఉన్న మోకుల కొసలు చేతబట్టుకొంది. పైకి వచ్చింది. ఇక పక్క ఉన్న రెండు మోకులు ఒక పక్క గిలకల పట్టెకు కట్టింది. పట్టెళ్ళు బిగించింది. వడిగల రెండు దున్నల్ని రెండు చేతులతో చాచికొట్టింది. చేయి మీద వేస్తే ఆగని దున్నలు ఒక్క దూకులో ముందుకు వెళ్ళాయి. క్షణంలో దట్టెం పైకి వచ్చింది.' అంటూ ఒక మగువ తలుచుకుంటే ఏదైనా సాధిస్తుందని, మగవాళ్ళకు ఏ మాత్రం దగ్గదని నిరూపించారు.

అదేవిధంగా ఊరిలో తమ జనం పడుతున్న అగచాట్లకు పరిష్కారం స్త్రీ ద్వారా చూపించడం ఈ కథానిక స్థాయిని మరింత పెంచిందనవచ్చు.

ఒక మంచి కథకు ఉండవలసిన క్లుప్తత, అనుభూతి ఐక్యత, సంఘర్షణ, నిర్మాణసౌష్ఠవం వంటి అన్ని లక్షణాలను ఈ కథానిక ద్వారా ఆచార్య కొలకలూరి ఇనాక్ గారు మనకు అందించడం గర్వించదగ్గ విషయం.

"కథానిక జీవిత సత్యాన్ని తెలిపేదిగా ఉండాలి, తద్వారా జీవిత సత్యాలు కళల ద్వారా సార్వజనీన మవుతాయి" అంటాడు రా.రా. కథానికా - దాని శిల్పమూ - అనే వ్యాసంలో. ఈ కథానిక కూడా మనకు మంచి జీవిత సత్యాన్ని తెల్పుతుందనడంలో సందేహంలేదు.

చివరగా ఈ కథానిక ప్రత్యేకతను గురించి -

స్వాతంత్ర్యానంతరం తెలుగులో వచ్చిన ఒకే ఒక ఉత్తమ కథానిక చెప్పాలంటే 'ఊరబావి' అని శ్రీ.బి.యస్. శ్రీరాములు అభిప్రాయపడటం ఆనందకరమే !-అని ఇనాక్ గారు తమ 'ఊరబావి' కథానికల సంపుటిలో 'ఇంకోమాట'లో అన్నారు.

అదేవిధంగా కేంద్ర సాహిత్య అకాడెమీ కోసం స్వాతంత్ర్యానంతరం వెలువడ్డ 60 కథానికల్ని సంకలనం చేసి ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి సంపాదకత్వంలో వెలువరించిన 'బంగారుకథలు'లో 'ఊరబావి' కథానికకు చోటు దొరికిందని కూడా తెలిపారు. అందులోని 30 కథానికల్ని అనువదింపచేసి వాళ్ళే ప్రచురించిన "Golden Nuggets"లో 'ఊరబావి' కథానిక చేరడం, జర్మన్, స్పానిష్, ఫ్రెంచి భాషల్లోకి భారతీయ కథానికల్ని తర్జుమా చేయించదలచి అంబెసీ కేంద్ర సాహిత్య అకాడెమీని కోరినప్పుడు, తెలుగు నుంచి మూడు కథానికలు కావలసిరాగా, మూడింటిలో ఊరబావిని ఆయనే చేర్చి పంపటం ముదావహమన్నారు.

ఊరబావిని 'గావ్ కా కువా'గా తర్జుమా చేసి ఆచార్య వై.వేంకటరమణారావు 'యుద్ధరత్ ఔర్ ఆద్మీ' సంకలనంలో చేర్చటం సంతోషదాయకం అన్నారు.

ఈ విధంగా ఆచార్య కొలకలూరి ఇనాక్ గారి ఊరబావి కథానిక మన తెలుగు కథానికల స్థాయిని పెంచిందని చెప్పవచ్చు. మనలో నిద్రానమై పోతున్న చైతన్య స్రవంతిని తట్టిలేపే కథానికల్ని తెలుగు పాఠకులే కాదు వివిధ భాషీయులు కూడా ఆదరిస్తారని తెలియ జేయడానికి ఇలాంటి కథానికలు తలమానికంగా నిలుస్తాయని చెప్పవచ్చు.

ఆధార గ్రంథాలు :

1. ఆచార్య కొలకలూరి ఇనాక్ - ఊరబావి కథానికల సంపుటి. 2. వల్లంపాటి వెంకట సుబ్బయ్య - కథాశిల్పం.

BHAVAVEENA
Vol. 19, Issue. 4(1), April 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జానపద భాషా సాహిత్యం

- డా॥. వి. గోపాల్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రచురణల కేంద్రం, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

ఆదిమానవుని కాలం నుంచి నేటి నాగరిక మానవుని వరకు ఆయా కాలాల్లో మనిషి తన అభ్యున్నతి కోసం చేసిన కృషి "సంస్కృతి". ఈ సంస్కృతిలో జానపదుల జీవనానికి సంబంధించిన గేయాలు, కథలు, సామెతలు, భాష, నమ్మకాలు, దుస్తులు, ఆటలు, వంట, వైద్యం, కళలు, సంగీతం మొదలైనవన్నీ జానపద విజ్ఞానంలో భాగాలు.

జానపద విజ్ఞానం (Folk Lore) అత్యంత ప్రాచీన కాలానికి చెందిన సాంప్రదాయిక జ్ఞానమేకాక సజీవ శిలాజం (Living fossil) జానపద విజ్ఞానం ఒక ప్రత్యేక అధ్యయన విభాగమై విశ్వవిద్యాలయాల్లో కూడా ప్రవేశించింది.

ఒకప్పుడు జానపద సాహిత్యమంటే కేవలం పల్లె పదాలు మాత్రమే, కొందరు జానపద విజ్ఞానాన్ని జానపద వాఙ్మయానికి పర్యాయపదంగా వాడడం జరిగింది. జానపద విజ్ఞానాన్ని ఇంగ్లీషులో "ఫోక్‌లోర్" (Folk Lore) అని వాడుతున్నాం. ఫోక్‌లోర్ అనే పదాన్ని డబ్ల్యు.జె.థాంస్ (W.J.Thoms) 1846లో రూపొందించాడు. "ది ఆథనీయం" అనే పత్రికకు రాసిన ఒక ఉత్తరంలో థాంస్ 'ఫోక్‌లోర్' అనే పదాన్ని సూచిస్తూ జానపదులకు చెందిన ఆచారాలు, నమ్మకాలు, కథా గేయాలు, సామెతలు మొదలైన విజ్ఞానమే 'ఫోక్‌లోర్' అని వివరించాడు.

జానపదులు :

ప్రసిద్ధ, జానపద విధ్వాంసుడైన 'అలన్ డండెస్' ప్రకారం జానపదులంటే ఏదైనా ఒక్క విషయంలోనైనా భావస్వామ్యం కలిగిన జనసముదాయం. వీరు ఒక భాషకు సంబంధించిన వారు కానీ, ఒక ప్రదేశంలో నివసిస్తున్న వారు కానీ, ఒకే జాతికి, మతానికి, వృత్తికి సంబంధించిన వారు కానీ కావచ్చు. అయితే ఈ జన సముదాయం తమదే అని చెప్పుకోగలిగిన కొన్ని సంప్రదాయాలను కలిగి ఉండాలి.

జానపద విజ్ఞానం :

బున్‌వాండ్ జానపద విజ్ఞానాన్ని "Those materials in culture that circulate traditionally among members of any group in different versions, whether in oral from or by means of customary exaple" అని నిర్వచించారు.

ప్రాచీనకాలం నాటి విభిన్న సాంస్కృతిక సమూహాల సంస్కృతీ వికాసాలను గుర్తించడానికి, వారి ఆచార వ్యవహారాలు, విశ్వాసాలు, సంప్రదాయాలు, కళలు, సాహిత్యాది విషయాల్ని గమనించడానికీ మనకు ద్వివిధాలైన సామాగ్రి లభిస్తోంది. ఒకటి తరతరాలుగా గ్రంథస్థం కాక కేవలం మౌఖిక సంప్రదాయంలో (Oral Tradition) నిలిచిపోయిన విజ్ఞానం. మరొకటి నాగరికతా ప్రవాహానికిలోనై గ్రంథస్థ రూపం పొందిన విజ్ఞానం. మొదటిది సాంప్రదాయిక విజ్ఞానం. దీన్నే జానపద విజ్ఞానమని (Folk lore) అంటాం. రెండోది గ్రాంథిక విజ్ఞానం (Book Lore). Folklore అనేది సమస్త పదం 'Folk' మరియు 'Lore' అనే పదాలసమ్మేళనం. Thoms అర్థంలో 'Folk' అంటే Unlettered peasantry. అంటే నిరక్షరకుక్షులైన కర్షకులు. వాళ్ళు నిరక్షరకుక్షులైన కర్షకులనడంకంటే ప్రాచీన సంప్రదాయాన్నీ తరతరాలుగా నిలుపుకుంటూ వస్తున్న ప్రజా సమూహమనడం సమంజకమనిపిస్తుంది. 'Lore' అంటే పాండిత్యం లేక విజ్ఞానం.

జానపద విజ్ఞానాన్ని పలువురు పండితులు పలు రకాలుగా నిర్వచించారు. William R. Bascom జానపద విజ్ఞానాన్ని "శాబ్దిక కళ" లేదా 'వాగ్రూప కళ' (Verbal Art) అని పేర్కొని మానవ శాస్త్ర పరిభాషలో జానపద

విజ్ఞానమంటే మౌఖిక ప్రచారంలో ఉన్న పుక్కిటి పురాణాలు, ఐతిహ్యాలు, జానపద కథలు. సామెతలు, పొడుపు కథలు, కవిత్వం మరియు కళాత్మక వ్యక్తీకరణం ఉన్న అనేక ప్రక్రియలు అని తెలిపారు. జానపద విజ్ఞానం ఏ జాతి ప్రజలందైనా తన ఉనికిని స్థిరపరుచుకోగలదు. ఇక్కడ 'జాతి' అనేది 'నాగరిక', 'అనాగరిక' సంఘాలకు ఉద్దేశింపబడ్డది. కారణము ఈ విజ్ఞానం కేవలం పల్లెపట్టులందు నివసించు అనాగరిక లేదా నిరక్షరాస్యుల మధ్యనేకాక నవనాగరిక నగరాల్లో స్థిరపడిన జనులు చెంతా, ఉదర పోషణార్థమై గ్రామసీమలను వదలి నగరాల్లో కూలీ నాలీ చేసుకొని జీవితం గడుపుతున్న కార్మికుల మధ్య కానవస్తుంది. George Herzog కూడా ఈ అభిప్రాయాన్నే వెలిబుచ్చాడు.

జానపదుల భాష :

భాషను భావ వినిమయానికి ప్రధాన సాధనంగా చెబుతారు. భాషావేత్తల ప్రకారం మానవుడు తన మనస్సు లోని భావాన్ని వెల్లడించడానికి నోటి ద్వారా చేసే ధ్వనుల సముదాయమే భాష. దాదాపు ప్రతి జీవి భావాన్ని ధ్వనుల రూపంలోనే వ్యక్తం చేయడం జరుగుతుంది. మానవుడికి బాష పుట్టుకతో రాదన్నది అందరూ అంగీకరించవలసిన విషయం. కేవలం మాట్లాడే శక్తి మాత్రమే పుట్టుకతో వస్తుంది. భాష మాత్రం అభ్యాసంతో నేర్చుకోవలసిందే. శిశువు అర్థంలేని ధ్వనులు చేస్తూ క్రమంగా పెరుగుతున్న కొద్ది తన చుట్టూ ఉండే కుటుంబ సభ్యులు, పరిసర వ్యక్తుల ధ్వనుల్లోని అర్థాన్ని గ్రహిస్తూ భాష మాట్లాడటం నేర్చుకుంటాడు. ఇలా అభ్యాసంలో అలవడే బాష భావ వినిమయం. ఆలోచన, అనుభూతి, ప్రతిస్పందనల పరంగా ప్రాధాన్యత చాటుతూ, సమస్త మానవ జీవితంలో అల్లుకొనిపోయి సంస్కృ తిని ప్రభావితం చేసే స్థాయికి ఎదిగిందని చెప్పవచ్చు. సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, జీవన విధానాలు, సాహిత్యం, కళా రూపాలు అనేవి సంస్కృతిలో భాగంగా గుర్తిస్తే వీటన్నిటితో ఉన్న అవినాభావ సంబంధం మేరకు భాషను కీల కాంశంగా గుర్తించడంతో పాటు జాతి ప్రత్యేక లక్షణాల్లో మొదటి అంశంగా పరిగణించాల్సి ఉంటుంది. అంతే గాదు జాతులను వేరుచేసి చూపడంలో భాష ప్రథమమే కాక ప్రధానం కూడా అవుతుంది. ప్రతి జాతి భాషను కలిగి ఉండటమే కాక జాతిపరంగా భాష కూడా కొన్ని ప్రత్యేకతలు సంతరించుకోవడం జరుగుతుంది. ఈ ప్రత్యేకతల వెనుక జాతేతరులతో అవినాభావ సంబం ధాలు, సాంస్కృతికాంశాల ప్రసారం, భౌగోళిక స్థితిగతులాంటి అంశాల ప్రభావాన్ని పరిగణలోకి తీసుకోవలసి ఉంటుంది.

అంగ్లంలోని "Language" అనే పదానికి తెలుగులో సమానార్థక శబ్దం "భాష'. Language అన్న పదాన్నే 'Speech అని కూడా వ్యవహరించడం ఉంది. ఈ రెండూ ఒక విధమైన అర్థాన్నిస్తున్నా రెండింటికీ భేదం లేకపోలేదు. 'Sentence is the unit of speech and the word is the unit of language' అని A lanlt. Gardinar అభిప్రాయం. ఈయనే 'Language is the mother of all speeches' అని కూడా అభిప్రాయపడ్డాడు.అమెరికన్ ఇంగ్లీషులో మూడు విధాలైన భాషా వైవిద్యాలను గమనించవచ్చు. అవి Cultivated speech, Common speech and Folk Speech వీటిలో చివరిది ప్రాచీనమైంది. నిరక్షరాస్యులకు సంబంధించింది. జానపద కవిత్వానికి జానపద భాషే మూలాధారం. గ్రంథ గతమైన భాష 'గ్రాంథిక భాష' గాను, వ్యవహారంలో ఉన్న భాష. 'వ్యావహారిక భాష' గాను పిలువబడుతుంది. గ్రాంథిక భాష 'కావ్య భాష'గాను పిలువబడి ఒక ప్రామానికతను పొంది ఉంది. అందువల్లే దీన్ని 'ప్రామాణిక భాష' అంటున్నాం. కావ్య భాష మార్గ సాహిత్య సంప్రదాయాన్ని కలిగింది కాగా వాడుక భాష దేశీ సాహిత్య సంప్రదాయన్ని పొంది ఉంది. ఈ దేశీ సంప్రదాయాన్ని కలిగిన వాడుక భాషే "జానపదుల భాష' కాబట్టి ఈ ద్వివిధాలైన భాషా భేదాలు ఒకే భాషకు ఉన్న భిన్న రూపాలు.

నేటి కాలంలో 'మాండలిక భాష'పైన పరిశోధనలు అధికంగా జరుగుతున్నాయి. ఒక మండలంలో వాడుకలో ఉన్న భాషా భేదాన్ని 'మాండలికం' అంటారు. ఇది ఆయా ప్రాంతాల్లో ఉన్న జనుల వ్యవహార భాష. ఈ భాష ఒక మాండలానికీ మరో మండలానికీ వ్యత్యాసంతో కూడుకొని ఉంటుంది. మాండలిక భేదం శబ్దకోశం, ఉచ్చారణ, యాసలలోగాని ఉంటుంది. ఇది భౌగోళిక, సామాజిక పరిస్థితుల మీద ఆధారపడి ఉంటుంది. జానపదుల భాషను నిశితంగా పరిశీలిస్తే భాషా శాస్త్రజ్ఞులకు ఈ కింది పరిశోధనాంశాలు తెలిశాయి.

1. ద్రావిడ భాషా కుటుంబంలో భాషా పరిణామ క్రమంలో తెలుగు భాషకు ఇతర భాషలతో ఉన్న సంబంధం.
2. తెలుగులో మాండలిక భేదాలు - మారుమూల పదాల స్వరూప నిర్ణయాలు
3. ధ్వనుల మార్పు
4. అన్యదేశ్యాలు
5. జానపద విరుక్తి
6. శిష్టోచ్చారణాభాసంలేదా నగరీకరణం.

మన దేశంలో రాజకీయంగాను, సాంస్కృతికంగాను, వాణిజ్య సంబంధంగాను అన్య భాషీయుల ప్రభావం తెలుగు వాళ్ళ మీద పడింది. అందువల్లే ఆంధ్రభాష సునంపన్నమైన భాషగా అలరారుతోంది. మహమ్మదీయుల సంపర్కం వల్ల అరబ్బీ, పారశీక, ఉర్దూ పదాలు, ఆంగ్లేయుల పరిపాలన వల్ల ఆంగ్లభాషాపదాలు, కన్నడం, తమిళం సరిహద్దు ప్రాంతాల్లో ఉండడం వల్ల కన్నడ, తమిళ భాషా పదాలు తెలుగు జానపద భాషకు నిండుతనం చేకూర్చాయి.

ఉర్దూ : కచేరీ, తారీఖు, ముస్తాబు, షోకు ఇత్యాది

ఆంగ్లం : ఇరుంగు, (Hearing) ఎండి సెయనాలు (వెండిచైను), కరెంటు దీపాలు, సమన్లు (Sommons) ఇత్యాది.

కన్నడం : ఉత్పుత్తి పండ్లు (కర్జూరపు పండ్లు), ఊదుకడ్లు (అగరత్తులు), గోళాడు (వ్యథ చెందు), బాలెపండు (అరటిపండు).

జానపద విరుక్తి (Folk Etymology) :

Folk Etimology నే Popular etimology అని కూడా అంటారు. జానపదులు తమకు అర్థం కాని పదాలను కూడా పరిచయం ఉన్న పదాలుగా మార్చుకుంటారు. లోకనిరుక్తి అర్థ పరిణామానికి చెందింది. వక్త తనకు బాగా పరిచయమైన పదాంశాన్ని తనకు పరిచయం లేని పదాంశస్థానంలో చేర్చి వ్యవహరించడం జరుగుతూ ఉంటుంది. క్రమంగా అదే ప్రాచుర్యం పొందుతుంది. కొత్తపదం ఏర్పడుతుంది. ఒక పదాన్ని కాని పదభాగాన్ని కాని జానపదులు గుర్తులో ఉంచుకొని దాని మాదిరిలో కొత్త పదాలను సృష్టించుకోవడం జానపద నిరుక్తి లక్షణం. వ్యుత్పత్తి స్పష్టంగా నిరూపించలేని పదానికి సామాన్యులు ఒక అర్థాన్ని ఊహించడం, తదనుగుణంగా ఆ పదంలోని ఒకటి రెండు వర్ణాలను మార్చడం లోకనిరుక్తి లేదా జన నిరుక్తి అవుతుంది. దీనికి ఉదాహరణ 'ఆకాశరామన్న'.

శిష్టోచ్చారణాభ్యాసం (Hyper Standardization):

జానపదులు కొన్ని పదాలను ఉచ్చరించడంలో శిష్టుల్ని అనుకరించపోయి తప్పులు చేయడం పరిపాటి. దీన్నే నాగరీకరణం అని కూడా అంటారు.

ఉదా : కోయిల - కోవెల, నాగసరం - నాగస్వరం, అంగది - వంగడి, ఎగతాళి - వెగతాళి, సృష్టి-శ్రిష్టి, ఆకు-వాకు, బనసరము - బిన్నస్వరం ఇలా పలికిస్తూపోతే జానవద బాష విశేషాలను ఎన్నింటినైనా వెలికి తీయవచ్చు. కొన్ని పదాలకు అర్థాలను నిర్ణయించడం కష్టతరమే అయినా, వాటికి నిఘంటువుల సాయంతో అర్థం రాబట్టుకోవడం సమంజసం కాదు. జానపదుల భాషలో జాతీయాలు, నానుడులు, సామెతలు, శబ్దాంకారాలు చోటుచేసుకొన్నాయి. ఇవన్నీ భాషకి నిండుదనాన్నిస్తాయి. ఏమయినా జానపద భాష శిష్టుల భాషకు పునాది వంటిదని చెప్పక తప్పదు.

ఆధార గ్రంథాలు :

1. తెలుగు భాషా చరిత్ర - భద్రిరాజు కృష్ణమూర్తి
2. భాషాశాస్త్ర నిర్మాణం - చిలుకూరి నారాయణరావు
3. జానపద విజ్ఞానాధ్యయనం - డా.జి.ఎస్.మోహన్
4. తెలుగు భాషాధ్యయనంలో లంబాడీ విద్యార్థుల సమస్యలు - పరిష్కారాలు - డా.వన్నె గోపాల్

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 4(1), April 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

అల్లం రాజయ్య కథలు – స్త్రీ జీవిత చిత్రణ

– డా॥. వేల్పుల కుమారస్వామి, అసిస్టెంట్ ప్రొఫెసర్ (సి), తెలుగు శాఖ, నిజాం కళాశాల, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

తెలుగు సాహిత్యంతో పాటు ప్రపంచ సాహిత్యాన్ని విస్తృతంగా అధ్యయనం చేసిన ప్రముఖ తెలుగు కథకులు అల్లం రాజయ్య. ఏదైనా ఒక రచన సాహిత్యంలో చిరకాలం నిలిచిపోవాలంటే దానికి వాస్తవికత పునాదిగా ఉంటూనే, కళాత్మక విలువలు పుష్టిగా ఉండాలి. మానవ జీవిత గమనాన్ని, సామాజిక చలనాన్ని అత్యంత సూక్ష్మదృష్టితో చూసి, అర్థం చేసుకొని, ఆ అనుభవానికి సజీవమైన కళాత్మక విలువలు జోడించి, కథలుగా మలిచిన వారు రాజయ్యగారు. అందుకే ఆయనను తెలుగు సాహిత్యంలో మాక్సిం గోర్కీ అంటారు. ఒక వైపు సాహిత్య కృషి నలువుతూనే, దానికి అవసరమైన మూల ధాతువులను ప్రజలతో మమేకమైపోయిన జీవితం నుండి పొందాడు. ప్రజా జీవితంతో, వారి ఆరాట పోరాటాలలో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉండడం వలన అల్లం రాజయ్య సాహిత్యం నిండా రోజూవారి జీవితంలో మనకు ఎదురయ్యే మనుష్యులే పాత్రలుగా తారసపడతారు. స్థూలంగా చూసినప్పుడు అల్లం రాజయ్య, తెలుగు సాహిత్యంలో నిబద్ధత, నిమగ్నత కలిగిన ప్రజా రచయిత.

తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతం, సుదీర్ఘకాలం ప్రజా ఉద్యమాలు నడిచిన ప్రాంతం, కాలికింది మట్టి ఎగిసి దొరల కన్నుల్లో దుంకిన ప్రాంతం కరీంనగర్ జిల్లా. సామాజిక అంతస్థుల్లో బహుజన కులం. ప్రజలను ప్రేమించే నెనరున్న ఆత్మ. ఇది అల్లం రాజయ్య సాహిత్య నేపథ్యం. కనుక సహజంగానే వారి కథల్లో ప్రధానంగా అణగారిన ప్రజల ఆత్మను, దు:ఖాన్ని తన రచనల్లో విస్తృతంగా ఆవిష్కృతమయ్యాయి. పీడిత ప్రజానీకం మధ్యలోనే నిత్యం జీవించడం వలన, వారిని లోతుగా అర్థం చేసుకోవడం వలన, అణగారిన ప్రజల్లోనే గొప్ప ఆత్మ సౌందర్యం ఉంటుందని బలంగా నమ్మాడు. కనుకనే తన సాహిత్యం నిండా సాధారణ ప్రజలే, వారి జీవితాలే ఆక్రమించాయి.

విస్తృతమైన అల్లం రాజయ్య సాహిత్య ప్రపంచంలో కథాసాహిత్యం చాలా ముఖ్యమైన భాగం. అందులో వారు స్త్రీ జీవితంలోని బహుముఖీనమైన కోణాలను ఆవిష్కరించారు. అయితే, పురుషాధిపత్య సమాజంలో స్త్రీ వివిధ స్థాయిల్లో, వివిధ రూపాల్లో ఎదుర్కొనే హింసను గురించి బండారు అచ్చమాంబ కథలు రాసిన కాలం నుండే వర్ణించడం కనిపిస్తుంది. ఒక గుణాత్మక పరిణామంగా సిమోన్ ది బవూర్, క్లారా జెట్కిన్ లాంటి వారు అంతర్జాతీయ స్థాయిలో మొదలు పెట్టిన స్త్రీవాద రాజకీయ చర్చలు, వాటి సారాన్ని అందుకున్న తెలుగు నేల మీది స్త్రీవాద రచయిత్రులు కూడా స్త్రీ జీవితంలోని హింసను వర్ణించే ప్రయత్నం చేశారు. కానీ, అల్లం రాజయ్య జీవితాన్ని సూక్ష్మస్థాయిలో దర్శించే రచయిత కావడం మూలంగా, స్త్రీ జీవితంలో ఎదుర్కొనే హింసలోని విభిన్నమైన ఒక నిప్పురవ్వ కథ - ఇతివృత్తం.

నిప్పురవ్వ కథలో వస్తువు పురుషాధిపత్యంలో నలిగిపోయిన స్త్రీ స్వేచ్ఛ. ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని ఒక దొర గడీ. చిన్న వయసులో ఉన్న అమ్మాయిని పెళ్లి చేసుకొన్న పెద్ద వయసులోని దొర. వారిద్దరి మధ్యనా ఉండాల్సింది అన్యోన్య దాంపత్యం. సామాజికంగా దొర అవలంబించే పద్ధతులు ఏవైనా ఉండొచ్చు గానీ, తను స్వయంగా పెళ్లాడిన భార్యను సుఖంగా చూసుకోవడం ప్రాథమిక కర్తవ్యం. కానీ భిన్నంగా వయసులో ఉన్న తన భార్యను వదిలిపెట్టి, దొరగడీలోకి రోజుకొక పర స్త్రీని తెచ్చి భార్య కళ్లముందే అనుభవిస్తుంటాడు. తన

కళ్లముందే పరస్త్రీలతో గడపడం ఒక కష్టం అయితే, కనీసం తనతో ఒక్క రోజు కూడా గడపక పోవడం మరొక విషాదం. ఈ రెండు విభిన్నమైన మానసిక క్షోభల మధ్య ఒక స్త్రీగా స్వరాజ్యం నిమిషాలను లెక్కబడుతూ జీవితాన్ని సాగిస్తుంది. మనిషికి సహజాతంగా ఉండే లక్షణాలు సామాజిక విలువలకు లోబడి వ్యక్తం అయినప్పుడు ఎటువంటి సమన్య ఉండదని ఒక భావన. కానీ స్వరాజ్యంకూడా మనిషే. తనకూ ఒక శరీరం ఉంటుంది. ప్రాకృతిక స్పందనలు దానికీ ఉంటాయి. కానీ వాటిని అధిగమించడం కోసం ఆమె వక్కలు నములుతూ, రేడియో వింటూ, పుస్తకాలు చదువుతూ గడిపినప్పుడూ అవన్నీ తాత్కాలిక ఉపశమనాలుగా మిగిలాయే తప్ప పరిష్కారం చూపలేక పోయాయి. కారణం, శరీర సహజ స్పందనగా వ్యక్తమయ్యే వాంఛ. దానికి ఎవరూ మినహాయింపు కానట్లే స్వరాజ్యం కూడా. దొర కామవాంఛలను తీర్చుకోవడం కోసం చేసే ప్రయత్నాలకు సామాజిక విలువలూ, కట్టుబాట్లు అడ్డంకిగా నిలబడవు. కారణం తానొక పురుషుడు. మనుధర్మం పురుషుడికి వేల సంవత్సరాల కింద ఇచ్చిన స్వేచ్ఛ అనూచానంగా, సాంస్కృతిక ప్రసరణంగా కొనసాగుతూ వస్తోంది. కనుక దొర తన శరీరం కోరిన కోరికలను అన్నింటినీ అవసరానికి మించి తీర్చుకున్నాడు. మరి ఏ రకమైన స్వేచ్ఛ లేని సాధారణ మహిళగా గడీ పంజరంలో బంధించబడిన స్వరాజ్యం శరీరం కూడా సుదీర్ఘకాలం భర్తకోసం ఎదురు చూసినప్పటికీ ఎటువంటి స్పందనా లేకపోవడంతో అనివార్య పరిస్థితుల్లో ఇంకొక వనరును అన్వేషించడం మొదలు పెట్టింది. దానికి కూడా దొరకు ఉన్నన్ని వెసులు బాట్లూ, అవకాశాలు ఉండవు. కనుక తన పరిధిలోనే అంటే, గడీ లోపలే తన శారీరక వాంఛను తీర్చగలిగే వ్యక్తి సాన్నిహిత్యం కోసం, ప్రేమ కోసం వెతికింది. దొరగడీకి బానిసగా ఉన్న మల్లయ్య ప్రత్యామ్నాయంగా ఆమెకు కనిపించాడు. అడిగింది, మొదట నిరాకరించినా తరువాత 'దొరసాని' మాటను కాదనలేకపోయాడు. సంబంధం ఏర్పడింది. కానీ చివరికి అది బహిర్గతం అయ్యింది. దొరకు దొరసాని మీద కోపం రాకుండా మల్లయ్య మీద కోపం వచ్చింది. మల్లయ్య హతుడిగా మిగిలాడు. దొరసాని దొరసానిగానే మిగిలిపోయింది.

ఇలాంటి హత్యలు కూడా ప్రజల్లో దొరలపై తిరుగుబాటుకు కారణాలయినవి. జగిత్యాల జైత్ర యాత్రకు మల్లయ్య హత్య ఉదంతం అగ్గిని రాజేసింది. ఇది యదార్థ గాథ.

దొరల భార్యలే కాదు దొరల కూతుర్లు కూడా అనేక సాంఘిక, ఆర్థిక కారణాలతో వేదనకు గురి అవుతుంటారు. బిడ్డ పెళ్ళికి సంబంధం చూడడమనేది ఒక హోదాకు సంబంధించినదిగా దొర భావిస్తుంటారు. ఆ వేటలో ఏళ్లు గడుస్తాయి. ఆ సమయంలో దొర కూతురు పడే వేదనను, బాధను "చిలుకా! నువ్వెటు వెళ్ళావు" కథలో అల్లం రాజయ్య చిత్రించాడు. ఈ కథలో దొరతనం వల్ల ఊర్లోని ప్రజలే కాదు, ఇంట్లోని కుటుంబ సభ్యులు కూడా ఏ విధంగా ఇబ్బందుల పాలు అవుతారో తెలుస్తుంది. ఒక వైపు దొర కూతురు ఆరాటం, మరో వైపు పాలేరు ఆక్రందన కళ్ళకు కట్టినట్టు ఈ కథలో కనబడుతుంది.

పురుషాధిక్య సమాజం పెట్టే చిత్రహింసలను భరించలేక, వీటి పరిష్కారం ఉద్యమంలో ఉందని గ్రహించిన స్త్రీలు విప్లవ పార్టీలోకి వచ్చారు.

అట్లా వచ్చిన కథే 'కమల' కథ. ఇందులో భూస్వామ్య సంబంధాలలో స్త్రీ ఏ విధంగా నలిగిపోతుందో కనబడుతుంది. స్వయంగా కమల వీర నారాయణ ఇంట్లో బందీగా కాలం గడుపుతుంది.

నలభై ఏళ్ళ వీర నారాయణకు, పదిహేడేళ్ళ కమలకు పెళ్ళి జరగడం కథలో ప్రధానంగా కనబడుతుంది. ముఖ్యంగా వీరనారాయణ రెండవ భార్యగా కమలకు చాకిరీ తప్ప ఏమీ దొరకదు. అత్తపెట్టే ఇబ్బందులు, భర్త అనాదరణ, రోజంతా వంగిన నడుము ఎత్తకుండా చేసే పనిభారం వల్ల, ఆమె కుటుంబం పట్ల వ్యతిరేక భావనను పెంచుకుంటుంది. తిరుగుబాటు ధోరణిని అలవరచుకుంటుంది. మొదటిసారిగా కమల తన తల్లిదండ్రులపై

ఈ విధంగా విరుచుకుపడుతుంది.

జొన్న కుప్ప దగ్గర కూర్చున్న తండ్రిని ఇంట్లోకి పిలిపించి, తిట్టింది తిట్టకుండా తిట్టింది. కన్నబిడ్డను అమ్ముకునే కసాయోడన్నది. బిడ్డను రెండెకరాల పొలానికి అమ్ముకున్నడన్నది. అక్కడ ఉన్న వాళ్లందరూ తనకు పిచ్చి లేసిందేమో అన్నట్లుగా ఉన్నాయి వారి చూపులు. అలా తనకు, తల్లిదండ్రులకు మధ్యగల సంబంధాల్ని ప్రశ్నించింది. పెళ్లి చేయలేని తల్లిదండ్రుల నిస్సహాయ స్థితి వల్లే తనకు ఈ స్థితి సంభవించిందని తలపోసింది.

కనీసం మనిషిగా నైనా చూడని ఆ కుటుంబంలో ఆమె ఒక మర మనిషిలాగా పని చేయడం తప్ప మరొకటి లేదు. కనుకనే కమల కుటుంబానికి దూరంగా ఉండాలని ప్రయత్నిస్తుంది. దీనికి తోడు సంతానం లేకపోవడంతో అత్త అనే మాటలకు హద్దు ఉండదు.

పొద్దున లేచింది మొదలు రాత్రయ్యేదాక చిత్రమైన స్థితిలో బతుకుతుంది కమల. నాటి గురజాడ "కష్ట కమల" నుండి మొదలుకొని నేటి ఈ కమల వరకు ప్రతి ఇంట్లోను ఒక కమల ఉంది. పురుషాధిక్య ప్రపంచంలో స్వంత ఆస్తి లేని, స్వయం నిర్ణయాధికారం లేని స్థితిలో ఒక పక్ష నీతి సూత్రాల కింద అంతరించి పోతున్న "కమల"లు ఎందరో?

అల్లం రాజయ్య గారు రాసిన మరొక అద్భుతమన కథ 'పంజరం'. ఇది లక్షెట్టి పేట తాలూకా లోని వెంకట్రావు పేట గ్రామంలో జరిగిన యదార్థ సంఘటనను సృజనాత్మక కళారూపంగా మార్చడంలో రచయిత నేర్పరితనం కనిపిస్తుంది. నీలమ్మ అనే ఒక పల్లెటూరు స్త్రీ సింగరేణి లాంటి ప్రాంతానికి పెండ్లి చేసుకొని వస్తుంది. అక్కడ ఆమె అనుభవించిన చిత్రహింసను రాజయ్య 'పంజరం' (1987) కథ ద్వారా తెలియజేశాడు.

నీలమ్మ సారంగపాణిని పెళ్ళి చేసుకొని సింగరేణి కాలరీస్‌కు వస్తుంది. వీరితోపాటు మామ పోశాలు కూడా ఉండేవాడు. భర్త బాయికి (సింగరేణి పనికి) పోగానే మామ ప్రవర్తన అదో రకంగా ఉండేది.

"నీలమ్మ జెరిన్ని ఉడుకు నీళ్ళు బెట్టినావే...." మామ పోశాలు ఓరగంట నీలమ్మ కేసి చూస్తూ బొంగురు గొంతుతో అంటాడు. ఆమెను లైంగికంగా వేధిస్తాడు. భర్త అర్థం చేసుకునే స్థితిలో లేదు. నీలమ్మ ఈ వాతావరణానికి భయపడి నేను మా ఇంటికి పోతానని భర్తను అడుగుతుంది. 'నేనిడవుండగ ఆడెవడన్న మిండడు ఉన్నాడా?" అప్పుడు నీలమ్మ భర్త ముఖంలోకి చూసింది. భర్త కండ్లు మామ కండ్లలాగే కన్పించినాయి. మామ లైంగిక వేధింపులను తల్లిదండ్రులకు, భర్తకు చెప్పినా ఎవరు వినిపించుకోరు. చివరికి పోశాలు నీలమ్మను లొంగదీసుకుంటాడు. ఈ దృశ్యాన్ని భర్త సారంగపాణి చూస్తాడు. నీలమ్మ మీద పడి కొడ్తాడు. నీలమ్మ తేరుకొని "నువ్వు మీ అయ్య, మా అయ్య అంతా లచ్చలు నా నెత్తురు తాగిండ్లు" కాండ్రకిచ్చి సారంగపాణి మీద ఉమ్మేసి చంటి పిల్లను తీసుకొని ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. స్త్రీ జీవితంలో అనుభవించే కుటుంబ హింసనంతా ఈ కథలో చూడవచ్చు.

తల్లిగారింటికి పోయిన నీలమ్మను తీసుకు రావడానికి మామ పోశాలు వెళ్లిన సందర్భంలో తమ్ముడు, చెల్లెలు, తండ్రి కోడి పుంజును దొరకబట్టడానికి దాని వెంటబడి పరుగెత్తుతున్నారు. అది ప్రాణం మీద తీపి కొద్ది ఆ మూలకు, ఈ మూలకు ఎగురుతుంది. సరిగ్గా నీలమ్మ మానసిక స్థితి ఇట్లాగే ఉంది.

అల్లం రాజయ్య కథల్లో ఎక్కువగా స్త్రీలు అనుభవించిన హింస వల్ల తిరుగుబాటు ధోరణి అలవడుతుంది. చివరికి పోరాటమార్గమే శరణ్యమని తలుస్తారు. అల్లం రాజయ్య కథలంటే 'తెలంగాణ జీవితం'. ఎందుకంటే సమాజంలో జరిగిన యదార్థ సంఘటనలు, సన్నివేశాలు సందర్భాలను సూక్ష్మంగా పరిశీలించి కళ్లకు కట్టినట్లు సమాజం ముందు ఉంచుతున్నాడు. ఈ కథల్లో స్త్రీ అనుభవించే హింస కూలీ పని చేసే కుటుంబాలలోనూ మరియు దొరల కుటుంబాల్లో కూడా ఉంటుందని, స్త్రీలపై జరిగే హింసకు అంతరాలు లేవని రాజయ్య గారు స్పష్టం చేశారు.

ఆధార గ్రంథాలు :

1. సృష్టికర్తలు కథలు - ఏప్రిల్, 2011
2. తల్లి చేప కథలు - ఏప్రిల్, 2017
3. అల్లం రాజయ్య సాహిత్యం-1 - జనవరి, 2008
4. అల్లం రాజయ్య సాహిత్యం-2 - ఏప్రిల్, 2011
5. కొమురం భీం నవల - జనవరి, 2013
6. వసంతగీతం - డిసెంబర్, 2013

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 4(1), April 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

నవలానాయకునిగా డా॥ అక్కినేని పాత్రల విశ్లేషణ

– జి.ఎ.జె. ప్రకాశిని, పరిశోధన విద్యార్థిని తెలుగు మరియు ప్రాచ్యభాషావిభాగము, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు.

డా॥. అక్కినేని నాగేశ్వరరావుగారు నవలానాయకుడుగా మంచి పేరు తెచ్చుకున్నాడు. ఇంకా చెప్పాలంటే నవలా నాయకునిగా అక్కినేని మాత్రమే అలరిస్తాడని ప్రఖ్యాతిని పొందాడు. కొన్ని సాంఘీక చిత్రల్లో కొన్ని పాత్రలను చూద్దాం.

డా॥శ్రీదేవి రాసిన ''కాలాతీతవ్యక్తులు'' అను నవలను 1963లో అన్నపూర్ణకు సంస్థవారు ఈ నవలను ''చదువు కున్న అమ్మాయిలు'' అను పేరుతో తెరకెక్కించారు.

చదువు విజ్ఞానానికి, వినోదానికి, విషయ పరిజ్ఞానానికి, హృదయ స్థైర్యానికి త్యాగానికి తోడ్పడాలనే సత్యాన్ని బుజువు చేసింది ఈ చిత్రం. చదువుల వల్ల మహిళలు చెడిపోతారనే అపోహలకీ చిత్రం చక్కని సమాధానం. ఎంతో ఆలోచనాత్మకంగా పాత్రలను సృష్టించింది శ్రీదేవి. మానసిక, శాస్త్రపరిచయం ప్రాభవం తెలిసిన త్రిపురనేని గోపిచంద్ మాటలు ఈ సినిమాకు వెన్నదన్ను. ఈ చిత్రంలో చాలా వరకు హృదయాలుకు మాట్లాడాయి కాని పెదవులు కాదని తెలుస్తుంది.

ఈ చిత్రంలో ఇద్దరు నాయికల చేత ప్రేమించబడ్డ యువకుడు శేఖర్ (అక్కినేని) అతడు పేదవాడే. ఒక ధనికురాలుగా సావిత్రి ఉంటుంది. మరొక పాత్రలో పేదరాలుగా కృష్ణకుమారి ఉంటుంది. శేఖర్ పేదవాడే కాని హృదయధనంలో కుబేరుడు అని చెప్పవచ్చు. ఇరువురి ప్రేమలో పడి తేరుకోగలిగిన శక్తి అతనిలో ఉంది. చివరకు పేద అమ్మాయినే వరించాడు. ''పేదరికమే మనసుల్ని పెనవేసింది'' అని చెప్పగలిగాడు.

ఈ పాత్రలో అక్కినేని అతినునాయాసంగా నటించాడు. ఏకత్వంలో భిన్నత్వం చూడగలిగినా చివరకు ప్రేమైకే హృదయానికి ఏకత్వమే గాని భిన్నత్వం లేదని గ్రహించి భోగాలను నిగ్రహించి తన ప్రేమకు సమగ్ర స్వరూపం చిత్రించుకొగలిగిన పాత్ర ఇది. ఈ చిత్రంలో అక్కినేని చాలా హుందాగా, అందంగా కన్పిస్తాడు కళా జీవన రహస్యం తెలిసిన నటుడు ఆయన.

మునిపల్లె రాజు రచించిన ''పూజారి'' నవలను దర్శక మేధావి బి.ఎన్.రెడ్డి ''పూజా ఫలం'' పేరుతో దర్శకత్వం వహించాడు. ఇందులో అక్కినేని జమీందారు పాత్రలో నటించాడు. ఒంటరితనానికి అలవాటు పడిన ఒక జమిందారు కొడుకు సంగీతంలో సేదతీరుతూ ఉంటాడు. అతని జీవితంలో ఎంతో ఉదాత్తమై ఎలాంటి లోపంలేని పాత్రల అభినయం పెద్ద సమస్య కాదు. ఎంతో దుర్మార్గులై ఎలాంటి సుగుణం లేని పాత్రల అభినయం కూడా సమస్య కాదు. ఈ రెండు రకాల పాత్రలు నలుపు తెలుపులో ఉంటాయి. కనుక వాటిలో సంఘర్షణకు తావులేదు కనుక అది నటుని ప్రతిభకు సవాలుగా పరిణమించ లేవు. కానీ ఔన్నత్యంతో పాటు బలహీనతలు కూడా ఉన్న పాత్ర నటుడి బుద్ధికి పదును పెడుతుంది. అనుభవాన్ని పరీక్షిస్తుంది. ఇటువంటి పాత్రలను సమర్థవంతంగా పోషించి, మెప్పించడం కష్టసాధ్యం అక్కినేని వంటి నటులకు మాత్రం సాధ్యమే.

నవలా ఆధారంగా చిత్రం నిర్మించడం తెలుగు వారికి కొత్తకాదు. కానీ ఇంతకు పూర్వం చిత్రాలుగా వచ్చినవన్నీ బెంగాలీ నవలలు వాటిలో కథానాయకుడు అక్కినేని. తక్కిన నటుల కంటే ఎక్కువగా నవలా నాయకుడిగా పాత్రలకు అక్కినేని ధరించడం వెనుక కారణమేదైనా ఉందా? అని ప్రశ్నించుకున్నపుడు అక్కినేని నటనా విధానమే దానికి కారణమని చెప్పవచ్చు. నాగేశ్వరరావు నటనలో ప్రధానంగా రెండు లక్షణాలున్నాయి. 1. ఎడాప్టిబిలిటీ. ఏ పాత్రకైనా అనుగుణంగా తనను తాను మలచుకోగల స్వభావం. 2. ఔచిత్యం అక్కినేని నటనలోని

ప్రత్యేక లక్షణం. తాను అభినయిస్తూ పాత్రలలో తాను కనబడాలని తాపత్రయం లేకపోవడం. అక్కినేని నటనలో అక్కినేని కనిపించడం అరుదు పాత్రే కనిపిస్తుంది. అక్కినేని ఇమేజ్ పాత్రను మింగేసిన సందర్భాలు దాదాపు మృగ్యం. దానికి కారణం ఆయన నటనలోని ఔచిత్య సృహే. ఔచిత్యపు సరిహద్దులను ఎన్నడూ దాటనందువల్లే అక్కినేని తన పాత్రలకు న్యాయం చేకూర్చగలిగారు. అండర్‌ప్లేతో ఆకట్టుకునే మంచి నటుడిగా గుర్తింపు పొందగలిగారు.

కోడూరి కౌసల్యా దేవి రాసిన "ప్రేమ నగర్" ధారావాహిక నవలను సురేష్ ప్రొడక్షన్స్ అదే పేరుతో చిత్రంగా నిర్మించింది. ఈ సినిమా మొత్తం ఎ.ఎన్.ఆర్. చుట్టూ తిరుగుతుంది. ఈ చిత్రం ద్వారా ఎ.ఎన్.ఆర్. మాస్‌కు బాగా దగ్గర య్యాడు. తాగుబోతు కళ్యాణ్ వర్మన్ త్యాగశీలిగా మార్చి లత అనే ఒక యువతి పెళ్ళి చేసు కోవడమే ఈ చిత్రకథ.

ఈ సినిమాలో అక్కినేని జమీందారు బిడ్డగా హుందా తనాన్ని, తరతరాలుగా రక్తంలో జీర్ణించుకు పోయిన అహంభావాన్ని చాలా బాగా చూపాడు. సినిమా పతాక సన్నివేశాల్ని ఆయన తప్ప మరొకరు చేయలేరన్నంత గాఢత కనిపిస్తుంది.

అక్కినేని-వాణిశ్రీ కాంబినేషన్ సూపర్ సక్సెస్ అన్న రూఢిని దర్శక నిర్మాతలకు, ఇటు ప్రేక్షకులకు కలిగించిన చిత్రమిది. కథ పటుత్వం చిత్రీకరణలో అందం, కథ నడపడంలో వ్యక్తిత్వం చిత్రాల్లో మృగ్యమైన రోజుల్లో వాణిశ్రీ వచ్చింది. అక్కినేనితో కలిసి అసాధారణంగా నటించింది. పాఠకుల హృదయాలలో ఎదిగిన నవలా నాయకులు వీళ్ళిద్దరూ.

మొత్తానికి సినిమా ఆధునిక కళాఖండం "దేవదాసు" ప్రేమాభిషేకం వీటిన్నింటిలోనూ నాగేశ్వరరావు తాగు బోతుగా దర్శనమిస్తారు. తాగుడు మీద ఆయనకు మనసు లేదనే సంగతి తెరవెనుక కథ ముఖకవళికలతో పాటు తదితర అంగాలను తగిన రీతిలో అనుసంధానం చేసేవారే మహానటులు, తారలు. ఈ అంశాలు ఈ సినిమాలో పుష్కలం. నాగేశ్వరరావు "లెజెండ్" అనేది అభిప్రాయం.

యద్దనపూడి సులోచనారాణి రాసిన " ఆత్మీయులు" పేరుతో రాసిన నవలను అదేపేరుతో చిత్రంగా తీశారు. ఆ సినిమాలోను యద్దనపూడి నవల ఆధారంగా నిర్మించిన చిత్రం జై జవాన్. ఇందులో కథ చైనావార్ తో ప్రారంభించి పాకిస్థాన్ వార్‌తో ముగిస్తూ రెంటి మధ్య చక్కని కుటుంబ గాధ. ఇందులో అక్కినేని పోలీసు, సైనికుడిగా బాగా నటించాడు. ఈమె రాసిన విజేత నవల ఆధారంగా తీసిన విచిత్ర బంధం సినిమాతోను, బంగారు కలలు నవల అదే పేరుతో వచ్చిన సినిమాలోను కథానాయకుడుగ అక్కినేని నటించాడు.

సులోచనారాణి నవలలో ప్రసిద్ధమైంది "సెక్రటరీ" చక్కటి మలుపులతో సౌందర్యం చెడని వాడుక భాషలో, హృదయానికి హత్తుకొనే సంఘటనలతో లాజిక్ మరియు డ్రామా రెండూ మేళవించి తయారు చేసిన అద్భుతమైన స్క్రీన్‌ప్లే సెక్రటరీ, ఈ చిత్రంలో రాజశేఖర్ పాత్రలో అక్కినేని అద్భుతంగా నటనను ప్రదర్శించాడు. ముళ్ళపూడి వెంకట రమణ రచించిన "జతనా ఎక్స్‌ప్రెస్" నవలికి ఆధారంగా నిర్మించిన అందాల రాముడు లో నాయకుడిగా అక్కినేని నటించాడు. మాదిరెడ్డి సులోచన నవల ఆధారంగా తీసిన ప్రేమలు - పెళ్ళిళ్ళు చిత్రంలోను అక్కినేనికి మంచి పేరు తెచ్చిపెట్టాయి.

నవలా చిత్రాల నాయకుడి చిత్రాలెన్నో వెండి తెర నవలలుగా విడుదలై అప్పటి పాఠకుల్ని విశేషంగా ఆకట్టుకున్నాడు. తోడికోడళ్ళు, నమ్మినబంటు, ఇద్దరు మిత్రులు, మాయాబజారు, దేవదాసు ఇత్యాది వెండితెర నవలలు అనేకం వచ్చాయి. అక్కినేని తెలుగు వెండితెర మీద చెక్కు చెదరని మూర్తి పాత్రల నాశ్రయించిన నవరసాలకు నవవనంగా ప్రదర్శించి గలిగిన ప్రజ్ఞామూర్తి కూడా. ఈ ఎనభైఎళ్ళ తెలుగు చిత్రాల్లో నవరసాలను తాను అనుభవిస్తూ ప్రేక్షకులచే కూడ అనుభవింప చేసే

అనువైన అందమైన కళాప్రపూర్ణమైన హావభావాలు అక్కినేని ముఖంలో అమరినంతగా మరే సినీనటునిలో మనం చూడలేం. అది ఆయన కచ్చిన భాగవద్దత్తమైన గొప్పవరం. అభిమానానికి దక్కిన అపూర్వ సామాగ్రి.

నటుడి పాత్ర పోషణలో మొదటి గమనించదగినది ఆ నటుడు సహజంగా నవ్వగలగడం, ప్రేమను ప్రదర్శించ గలగడం, కన్నీటిని ఆర్ద్రంగా కార్చగలగడం హాస్యాన్ని, విషాదాన్ని తెచ్చి పెట్టుకున్నట్లుగా కాకుండా పుట్టుకొచ్చినట్లుగా అభిమానించ గలగడం, అన్నిటికీమించి భక్తిరసాన్ని పవిత్రంగా ఆవిష్కరించ గలగడం, భావాల్లో స్వాతిక భావాల అభివ్యక్తి, సహజ నటులకు అలంకారం. ఆ అలంకారం అక్కినేనికి సాధనతో వచ్చిన కవచం.

ఇన్ని గుణాల్ని మహానీయంగా ప్రదర్శించడానికి బలమైన సాధనం ఆయన ఆంగికం, అందులో మొదట చెప్పుకో దగింది ఆయన ముఖం. అందులో మొదట లెక్కింప దగినవి ఆయన కళ్ళు, ఆ తర్వాత ముఖ కవళికలు రసానికి తగ్గ నేత్రాభినయం, సహజ రమణీయంగా చేయగల తెలుగు సినీ కథానాయకుల్లో అక్కినేని అగ్రగణ్యుడు.

ఎలాంటి విశిష్ట, సంక్లిష్ట, క్లిష్ట, అపూర్వ పాత్రల నైనా ఛాలెంజగా తీసుకోవడం అక్కినేని అభిరుచి, చేపట్టింది బంగారం చేయడం ఆయన సామర్థ్యం, మానవ పాత్రల్లో భక్తుల పాత్రలు, మహా కవుల పాత్రలు ఎంతటి నటుడినైనా పట్టి పరీక్షిస్తాయి. కవులలో భక్తులతో కూడా తామస, రాజస పాత్రలు పోషించేవారు ఎందరైనా ఉండవచు సాత్విక భక్తి, కవితా శక్తి ప్రధానమైన పాత్రలు వేసి వాటి కళాపూర్ణత్వాన్ని కళ్ళకు కట్టించ గలిగిన ఏకైక నటుడు తెలుగు తెర మీద అక్కినేని మాత్రమే.

ఏది ఏమైనా నవలా నాయకుడిగా అక్కినేని సంపాదించిన పేరు ప్రఖ్యాతులు అజరామరాలు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 4(1), April 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ప్రాచ్య పరిశోధనసంస్థలోని అముద్రిత తెలుగు శతకాలు – రాతప్రతులు అధ్యయనం

- కె. సంతోష్ కుమార్, పరిశోధక విద్యార్థి, ప్రాచ్యపరిశోధన సంస్థ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్యపరిశోధనసంస్థ ఆంధ్రదేశంలో వెలసిన అతి ప్రాచీన విశిష్ట సంస్థ. ఎందరో పరిశోధకులకు, విద్యావేత్తలకు చేదోడు వాదోడూగా నిలిస్తూన్న సంస్థ. శతకాలు, కావ్యాలు, పురాణాలు, ఉపనిషత్తులు వంటి అపూర్వమైన విజ్ఞాన సంపదకు నిలయం. ఇందులోని అముద్రిత శతకాలను అధ్యయనం చేయడం పరిశోధనకు అత్యంత అవసరం. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ప్రాచ్యపరిశోధన సంస్థ అతి పురాతనమైన అముద్రిత శతక రాతప్రతులకు నిలయంగా ఉందనే విషయం చాలా మందికి తెలియదు. అనేక మంది పరిశోధకులు, గొప్పపండితులు ప్రాచ్యపరిశోధన సంస్థలో ఉద్యోగరీత్యా, పరిశోధనారీత్యా సత్సంబంధాలు కలిగినవారే ఉదా॥ మానవల్లి రామకృష్ణ కవి, వేటూరి ప్రభాకరశాస్త్రి , రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ,

డి.టి తాతాచార్యులు మొదలైనవారు విశేషంగా కృషిచేసినవారే. తాళపత్రాల సంరక్షణలో ఆంధ్రదేశంలోనే పేర్కొనదగిన ప్రసిద్ధ సంస్థ ఈ ప్రాచ్యపరిశోధనసంస్థ. తెలుగు శతక సాహిత్యానికి సంబంధించిన శతకాలు మొత్తం సుమారుగా 300 వరకు ఈ సంస్థలో కలవు. అందులో కాగితపు రాతప్రతుల సంఖ్య 103. తాళపత్రాల సంఖ్య 183. చాలా శతకాలు ముద్రించబడలేదు. అందులో ప్రధానమైన అముద్రిత శతకాలను నా పరిశోధనాంశంగా తీసుకొని పరిశోధన చేస్తున్నాను. అముద్రిత శతకాలలో తాళపత్రాలు(రాతప్రతులు), కాగితపు రాతప్రతులు అని రెండు రకాలు. ఈ ప్రతులలో శతక పద్యాలు, అందులోని అంశాలు మరియు ఇతర విషయాలకు సంబంధించినవి ఉన్నాయి. ఈ తాళపత్ర శతకప్రతులను మన పూర్వీకులు ఏ విధంగా రాసి భద్ర పరిచారో, మన సంస్కృతిని, సంప్రదాయాలను భావి తారాలకు చేరువ చేయడంలో ఎలాంటి పాత్రను పోషించారో తెలపడమే ఈ వ్యాసం ముఖ్య ఉద్దేశ్యం. ఈతరం యువతకు ఇటువంటి విషయాలు విధితంకావు కారణం కంప్యూటర్ యుగం. ఏ యుగం లోనైనా మనిషికి జ్ఞానసంపద ఎక్కడ నుండి వచ్చింది అంటే ఈ ప్రాచీన రాతప్రతుల నుండేనని సగర్వంగా చెప్పవచ్చు. నేడు ప్రభుత్వాలు ఈ తాళపత్రాల ప్రాముఖ్యత గుర్తించి వాటికి విశేషమైన ప్రాచుర్యాన్ని కలిగిస్తున్నాయి. ఈ సంస్థలో అనేక అముద్రిత శతక రాతప్రతులున్నా, వాటిలో కేవలం కొన్నింటి మాత్రమే పరిశోధనపత్ర పరిధి నిమిత్తం తెలపడమైనది.

తెలుగు సాహిత్యంలోనే శతక సాహిత్యానికి ఒక ప్రత్యేక స్థానం. మిగిలిన సాహిత్య ప్రక్రియల్లాగ ఉత్తాన పతనాలు లేకుండా, ఉరుకులు, పరుకులు లేకుండా, హుందాగా, పెద్దరికంగా, మార్గదర్శిగా ముందుకు సాగుతున్న ప్రక్రియ ఇది. దాదాపు 12వ శతాబ్దం శివకవియుగం నుంచి నేటి అత్యాధునిక యుగం దాకా పండిత పామరులనే తేడా లేకుండా అందరిచేత వల్లెవేయబడే ప్రక్రియ కూడా ఇదే. శతకానికి సంస్కృత, ప్రాకృత సాహిత్యం మూలమైనా, కన్నడ సాహిత్యం తెలుగు శతక ప్రక్రియకు ప్రేరణ అయింది. తెలుగులో శతక ప్రక్రియకున్న ఆదరణ గానీ, విశిష్టత కానీ పై భాషల్లో లేవు. వీరశైవ సాహిత్య వారసత్వ సంపదతో శతక సాహిత్యం తెలుగులో అడుగు పెట్టిందనే చారిత్రాక సత్యాన్ని వంగూరి సుబ్బారావు ''శతక కవుల చరిత్ర''లో వివరించారు. ఎప్పుడో, ఎవరో కవులు రాసిన

శతకాలు తాళపత్ర భాండాగారాల్లో ఇంకా అముద్రితంగానే మిగిలిపోయి ఉన్నాయనే విషయాన్ని గమనిస్తే అందరి ఇళ్ళల్లో దేవుడు గదుల్లోను, అటకలమీద, దేవలయాలల్లో శిథిలావస్థలో ఉన్న శతకాన్ని సేకరించి, పరిష్కరించి, ముద్రించి సమాజానికి అందించిన పరిశోధకులు గురించి ముందుగా తెలుసుకోవాలి. శతక సాహిత్యంపై పరిశోధన తొలిదశగా దీన్ని చెప్పుకోవాలి. సి.పి.బ్రౌన్, వేటూరి ప్రభాకరశాస్త్రి, మల్లంపల్లి సోమశేఖరశర్మ, కొమర్రాజు లక్ష్మణరావు, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, నేదునూరి గంగాధరం, వేదం వెంకట కృష్ణశర్మ, శేషాద్రి రమణ కవులు వంటి మహనీయులను శతక వాఙ్మయ పరిశోధనకు శ్రీకారం చుట్టిన తొలితరం పరిశోధకులుగా స్మరించు కోవాలి.

ఇక అముద్రిత శతకాలపై జరిగిన పరిశోధన విషయానికొస్తే శతక కవులచరిత్ర రాసిన వంగూరి సుబ్బారావు దానికి విపుల పీఠిక రాసిన నిడదవోలు వెంకటరావులను తొలిదశ పరిశోధకులుగా చెప్పుకోవాలి.

నిడదవోలు వెంకట్రరావు శతక కవుల చరిత్రకు రాసిన పీఠిక ఆ గ్రంథానికే నిండుదనాన్నిచ్చింది. 1990 తరువాత వచ్చిన శతకాలను, ఆధునిక పరిశోధనల వల్ల శతక సాహిత్యంలో వెలుగు చూసిన అంశాలను ప్రస్తావించడమే కాకుండా, కొన్ని అముద్రిత శతకాలను గురించి విలువైన విషయాలను వివరిస్తూ దాదాపు 140 మంది శతక కవుల గురించి విషయాలు ఇచ్చారు. తరువాత వేదం వెంకట కృష్ణశర్మ తన "వాఙ్మయ సర్వస్వం"లో దాదాపు 80 శతకాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఆ శతక కర్తలను గురించి వివరాలతో పాటు ప్రతి శతకం విశిష్టత ఏమిటో విశ్లేషించి చెప్పాడు. కె. గోపాలకృష్ణ తన "ఆంధ్ర శతక సాహిత్య వికాసం"లో కూడా శతక కవుల గురించి క్షుణ్ణంగా వివరించారు.

కవిపేరు - అముద్రిత శతకం :

అంతర్వేది నృసింహ శతకం :

తాళపత్రంలో లభిస్తున్న అముద్రిత అసమగ్ర శతకం. ఈ శతకం రాసిన కవిపేరు వివరాలు లభించలేదు. ఈ శతకం గోదావరి ప్రాంతంలో గల అంతర్వేది నృసింహ స్వామి పేరుతో రచించబడింది. స్తుతి పరమైన ఈ శతకం అంతర్వేది నృసింహస్వామికి అంకితమిచ్చి ఉండవచ్చు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధన సంస్థ గ్రంథాలయంలో తాళపత్ర ప్రతి సంఖ్య డి -1467, డి-1468, డి- 1410.లో ఈ శతకం లభిస్తున్నది. రాత బాగుంది. ప్రతి చాలా పాతది. ఈ శతకంలో 100 సీసపద్యాలు కలవు. 'భవ్యగుణధామ నరసింహభవని రామ'! అనే మకుటం కలదు.

సీ॥ కరిరాజునవ్వుడు గాచి రక్షించెను
దశకంఠు నెవ్వుడు ధరణిగ్రూల్చె
రాతినాతిగజ్రేసి రక్షించనెవ్వుడు
అలదానవుల గర్వమణ చ్రెనెవుడు
కడు పాండవులనాడు గాపాడానెవ్వుడు
బాణాసురని భంగపఱిచె నెవుడు
కడలివానరుల చేగట్టు నెవ్వుడుగట్టె
శిశుపాలునెవ్వుడు శిక్షచేసే.

తే॥ వానిధ్యానింతు నుతియింతువరసనెంతు
తలతుజింతింతు సేవింతు దగభజింతు
విమలరభాస! అంత వేదినాస
భవ్యగుణధామ నరసింహభవనిరామ.

సీ॥ గుసగుసలాడిలోకుల కొంపదీనెడి కొండె
గాండ్రను నెల గ్రూల్వ రాదొ
దాతృ వాదమ పెట్టి ధర్మాత్ములను నేచు
మాతృగానములముగ్గు మాపరాదు
స్వామి కార్యముదప్పి సంచరించెడిద్రోహి
లంచగొండిని బొట్టచించ రాదొ
మిత్రని వలెబ్రైలమెలగ్రుచు భంగించు
వంచకుశిరముత్తరించరాదొ

తే॥ సతతదుర్జన భర్జన వ్రతముగల్గి ఖలుని
శిక్షింపకున్న నిశ్చలతవింత

విశతకౌశెయ అంతరవేదిరాయ శ్రితవిజిత రంహ! విజయలక్ష్మీనృహ!

ఈ మూడు ప్రతులోని పద్యాలు అంతర్వేది లక్ష్మీ నృసింహస్వామిని స్తుతి చేస్తూ రాయడం, ఒకే ఛందస్సులో ఉండటం, అసమగ్రంగా లభించుట కారణంగా ఈ రెండింటి కర్త ఒకరే అయి ఉండవచ్చు.

అల్లమ ప్రభు శతకం :

ఈ శతకానికి సంబంధించి రెండు ప్రతులు లభిస్తున్నాయి. అందులో ఒకటి తాళపత్ర ప్రతి (అసమగ్రం) ప్రతి సంఖ్య డి - 1475. మరొకటి కాగితపు రాతప్రతి (సమగ్ర) ప్రతి సంఖ్య డి - ఆర్ 2371. పేజీలు = 14. మొత్తం పద్యాలు = 99. డి - 1475 ప్రతి సంఖ్య గల తాళపత్రప్రతిలో మొదటి 28 పద్యాలు మాత్రమే లభ్యమౌతున్నాయి. రచయిత - దెందులూరి పద్మనాభుడు. 'అల్లమప్రభూ' అని మకుటం గల చంపక ఉత్పలమాల పద్యాల గల వృత్తశతకం. యజుశ్శాఖ, కౌశికగోత్రేయుడైన, ఈశ్వరారాధనకు సంబంధించిన అంశాలు కలవు. శివయోగి అయిన అల్లమ ప్రభువుకి అంకితమిచ్చాడు.అల్లమ ప్రభువు బసవపురాణంలోని 76 మంది శివభక్తులలో ఒకడు. అల్లమ అనే శబ్దము కన్నడ భాష లోనిది. చేతిరాత బాగుంది. కొన్ని తప్పులున్నాయి. శిదిలావస్థలో ఉన్నది. గ్రంథపాఠాంతరములు కలవు.

ఉ॥ శ్రీ శివచంద్ర మౌళిసుర సిద్ధమునీంద్రనుతా
మహేశస
ర్వేశయనంత కేశహర విష్ణుసఖారజతాచలేశ భో
గీశ విభూషణ శంకర నగేంద్ర సుతాధిప
చిత్ప్రకళ భూ
తేశ రతీశభంగ ప్రమథేశ దయానిధి యల్లమ ప్రభూ

చ॥ సుకపులు సంతసిల్లగ్రడు సొంపుగ శ్రీకరమొప్ప భక్తి కో
రికలలర ధరాస్థలిని బ్రేమదలిర్పగ్ర సూర్య చంద్రతా
రకమగు చుండ నేను మదిరంజలి చెప్పిన వృత్త పద్యముల్
ప్రకటిత మొప్పగైకొని శుభంబుగ బోవుమి యల్లమ ప్రభూ
కడపటి పుట పై " నాదమలర వేణువూదెను" అను పాట కలదు.

కంచి వరదరాజ శతకం :

ఇది కాగితపు ప్రతిలో లభిస్తున్న, అసమగ్ర అముద్రిత శతకం. ప్రతి సంఖ్య ఆర్ - 1027 ఇందులో లభిస్తుంది. ఇందులో మొత్తం పద్యాలు 102. రాత బాగుంది. తప్పులున్నాయి. ఇది సీసపద్య శతకం. విష్ణుమాహాత్మ్యకము, కంచి వరదరాజస్వామిని స్తుతి చేస్తూ, రచించబడింది. ఈ శతకం కంచి వరదరాజస్వామికి అంకితం చేయబడింది. కవిపేరు గానుగుపాటి కోటయ్య. క్రీ॥శ 1850 ప్రాంతానికి చెందినవాడుగా "శతక కవుల చరిత్ర"లో వంగూరి సుబ్బారావు తెలియజేశారు. "శ్రీ కంచి వరదరాజ!" అనే మకుటం కలదు. శతక రచన కాలమును కవి ఒక సీస పద్యము ద్వారా తెలిపాడు.

సీ॥ వెయ్యిన్ని యేన్నూరు వెలయంగ నెనబది
యగు శాలివహన యమరశకము
నందు సిద్ధార్థయునయమెప్ప మఱియింక
భాద్ర పదంబున బహుళమందు
వరదరాజేశ్వర వరున కంపితముగా
పరగంగ శతకంబు భక్తితోడ
బరువడి గానుగపాటి కోటయ చేత
సలుపంగ బ్రడియెను చతురతముగ
దీని పఠియించు వారలు తేజమరల
తప్పకెప్పుడు ముక్తినిత అచుగాగ్ర
నొప్పియుందురు భూమిలోన నొక్క మొగిన
నలుగుసాయజ్యమప్పుడు గణుతి కెక్క
(పుట - 805 శతక కవుల చరిత్ర)

కవి తన కాలమును గురించి పై పద్యంలో తెలిపేడు.

సీ॥ శ్రీకరనరసింహ శ్రీకంచిపురవాస
భానుకూడి ప్రభాభాసమాన
కమనీయ నరత్న కంకణకేయూర
మణియమయండన మహితశోభ
కరిరాజరక్షక ఖగరాజవాహన
నిరుపమ గంభీర నీలవర్ణ
వాసవసన్నుత వరదాసపోషక
భవబంధనాశక పరమపురుష

ఆ॥ నీదు నామాంకితముగాగ
నిక్కముగడు జలువబూనెద శతకంబు
జలజనయన
నాదువిన్న పమంతయు నాదరించి
వరములొసగుము శ్రీకంచి వరదరాజ ॥

సీ॥ ఇలగ్రాంచిపురమందుఁజెలువొందవెలసిన
యేకాంబరేశ్వరుఁబాకటముగ
గరమొప్పవేగమే కామాక్షితాయిని
బ్రీతిలోనెప్పుడుఁబ్రెంపు మీర
సేవించుకున్నను శ్రీకంచి వరదుని
మనమున కెంతయు మానంక
సంతుష్టమును బొంది సమ్మతితోడుత
మోక్షమొసంగునే మోదమలర

ఆ॥ వారివీరిలో భేదంబు వరుసజేలగ
లేదటంచును దెలియుచు లేక మెంత
గణగి సేవించకున్నను గలదె ముక్తి
వశమె ననుబ్రోవు శ్రీకంచి వరదరాజ!

దేవచూడామణి శతకం :

ఈ శతకం సమగ్ర కాగితపు రాతప్రతిలో ఆర్ - 606 సంఖ్యలో లభిస్తుంది. ఇది అముద్రిత శతకం. కొటికల పూడి కోదండరామ కవి కలం నుండి జాలువారిన శతకాల్లో ఇది ఒకటి. "రామా దేవచూడామణి" అనేది శతక మకుటం. 102 శార్దూల, మత్తేభ వృతాలతో శతక రచన జరిగింది. ఈ శతకం చివర పద్యంలో కవి తన గురించి విశేషాలను క్రింది విధంగా చెప్పుకున్నాడు.

మ॥ గుణవత్కొట్కెలవూడ్రి వంశ భవుడన్
కోదండరామాఖ్యుడ్రన్
గణితజ్ఞుండడ్ర గవీశ్వరుండ నిగమాంతజ్ఞుడ్ర
సత్కీర్తి భూ
షణుడ్రన్ బొబ్బిలిపూర్ని వాసుడ్రను యుష్మ
త్పాద భక్తుండ బ్రూ
హ్మణుడ్రన్ నన్ను దయార్ద్ర దృష్టి గ్రను రామా!
దేవచూడామణీ !

ఈ పద్యాన్ని బట్టి కవి గొప్పతనం మనకు తెలుస్తూ ఉంది. కవీశ్వరుడైన కోదండరామకవి గణితజ్ఞుడు, నిగమాంతజ్ఞుడు, సత్కీర్తి భూషణుడు, రామభక్తుడు. ఈ కృతి రాయసకాడు కోటికలపూడి వేంకటాచలం. ప్రతి లేఖన కాలం కాళయుక్తి సంవత్సరఆషాడ శుద్ధదశమి జయవారం (మంగళ వారం).

శివకామ సుందరీ శతకం :

ఈ శతకం తాళపత్రంలో లభిస్తున్న అసమగ్ర అముద్రిత శతకం రాత మంచిదే కానీ, తప్పలున్నాయి. "శివకామసుందరీ" అని మకుటం గల ఉత్పలమాలికా వృత్త పద్య శతకం చిదంబరక్షేత్రమున వెలసిన శవకామ సుందరీ దేవీస్తుత్యాత్మకము. కర్త పేరు లభించలేదు. తాళపత్ర ప్రతి సంఖ్య డి - 1778, డి - 1779 అసమగ్రముగా ఉన్నది.

ఉ॥ శ్రీధర పద్మజేంద్ర సురసేవితపాద సరోజ మేచకాం
భోధర భాసురాంగి హిమ భూధర కన్యరచింతు
నీపయిన్
మాధవు సోదరి కొనుము, మన్ననచేశతపద్య
వృతముల్
వేధలువాపి ప్రోవు మరవిందముఖీ శివకామసుందరీ!

ఉ॥ కంటి ఱ్రిదంబరంబు పొడగంటిని మంటప
గోపురంబులున్
గంటి ధ్వజంబు నంది శివగంగ పతంజలి
వ్యాఘ్రు పాదులన్

గంటి నభావతీశ్వరుని గ్రంటి మదంబ పదాంబులన్
గంటి శుభంబు లివ్వడును గంటిగ్రదే శివకామసుందరీ !

శ్రీకాళహస్తి లింగశతకము :

ఇది అసమగ్ర శతకం కర్త శ్రీ గిరి విరూపాక్షుడు ఈ శతకము సీసపద్య శతకం. ఇది సి.పిబ్రౌన్ కాలము నందు ముద్రించబడింది. సుమారు 200 సంవత్సరముల క్రితమే రాసిన తాళపత్రాలు లభిస్తున్నాయి. కవి ఎప్పటి వాడో సరిగ్గా తెలియదు. కానీ చాలా ప్రాచీనుడై ఉండవచ్చు. కాళహస్తీశ్వరునిపై ధూర్జటి " శ్రీ కాళహస్తీశ్వరా" అనే మకుటంతో శ్రీ కాళహస్తీశ్వర శతకం రాశాడు. బాణాల వీరశరభేంద్రుడు అనే కవి కూడా 'సాంబ శివా! మహాప్రభో" అను మకుటంతో కాళహస్తిసాంబశివశతకం రాశాడు. బొడ్డపాటి కొండయ తిరుకాళహస్తిలింగశతకాలు ప్రాచీనమైనవిగా కనబడుతున్నాయి. ఈ శతకంలో ''శ్రీకాళహస్తిలింగ'' అను మకుటము '' కలదు. రాతప్రతుల పరిశీలన బట్టి ఈ శతక కర్త శ్రీ గిరి పాపరాజు కొడుకైన విరుపాక్షుడు అనీ, క్రీ॥శ 1700 పూర్వ కాలానికి చెందినవాడనీ, 'శతక కవులచరిత్ర' లో వంగూరి సుబ్బారావు ఒక పద్యం ద్వారా తెలియజేశాడు.

సీ॥ శంకరత్రైలోక్య శంకర మోంకార కేశవప్రియ వియత్కేశవేశ
భూతేశ నిఖిలవి విభూతేశ గౌరిశ యభిలసమగ్రాగ యనుపమాగ్ర
పురవైరిన్నుత గిరివైరి మదనారి శూలిద యాశాలి సుప్రశీలదేవ పల్లవ
వామదేవ మహాదేవ పావన శ్రీ గిరిపావిభుని.

తే॥ యాత్మజాతుండు విరూపాక్షాహ్వాయండు చెలగ్రి చెప్పితి గైకొమ్ము సీసశతకము
ప్రణుత ధరళాంగ ! మౌనిహృత్పద్మభృంగ అమిత భవభంగ శ్రీ కాళహస్తిలింగ!

సీ॥ శ్రీధరార్చిత భర్గచిత్తజాంతకయీశ నిర్జిత గజదైత్య నీలకంఠ
నితదివ్య కోటీర నవ్యరత్న ప్రభా భానుకరోత్ఫుల్ల పాదపద్మ
ధాత్రీ ధరేంద్ర కోదండమండితహాన్త దహనతారాధిప తరణి నేత్ర
సకలలోకాధార శాశ్వత సర్వజ్ఞ సచరాచరాకార తరణి నేత్ర
యవధరింపుము నా నేర్చినట్టునీకు నిన్నవించెద శతకంబు వేడ్కలలరఁ
బ్రణత ధవళాంగ మౌని హృతద్మభృంగ యమితభవభంగ శ్రీకాళహస్తిలింగ!!

సి.పి బ్రౌన్ ముద్రించిన ఈ శతక ప్రతిలో 100 వరకు సీస పద్యాలు సంపూర్ణంగ లేవు, కొన్ని మార్పులున్నాయి.

(అడయారు 32 - 9 - 9 ప్రతిలోను ప్రాచ్యలిఖిత గారాము (15-7-7)లోనూ ప్రాచ్యలిఖితాగారం (11-2-26) లోను మూడు ప్రతులో కనబడుతున్నందున ఈ శతక కర్త శ్రీ గిరి పాపరాజు కొడుకైన విరూపాక్షుడని స్పష్టమౌతున్నది. మరికొందరు కవులు శ్రీ కాళహస్తిలింగ శతకం అనే పేరుతో మరకొన్ని శతకాలు రాశారు. వాటిలో కొన్ని అసమగ్రంగా ఉన్నాయి. శ్రీకాళహస్తి లింగ శతకం పేరుతో లభిస్తున్న తాళపత్ర ప్రతుల సంఖ్యలు డి - 1504, ఆర్ - 2426, డి - 2941, ఆర్ - 295, 402, 1340, డి -1523, డి - 1504, 1505, 1506.వంటి ప్రతులు కలవు.

కలవాయి చెన్నకృష్ణశతకం :

తాళపత్ర మరియు కాగితపురాతప్రతుల్లో లభిస్తున్న 'కలవాయి చెన్నకృష్ణ శతకం' ఇది శృంగార శతకం. ఈ శతకం లభిస్తున్న తాళపత్ర ప్రతి సంఖ్య డి -1488 (అసమగ్రం) డి - 1490(సమగ్రం), డి - 1491 రాత ప్రతిలో సమగ్ర కలువాయి శతక కర్త డబ్బీరు నరసకవి అని రాసి ఉంది. ఇది శృంగారశతకం ''చెలియనీ వేగికలవాయి చిన్నకృష్ణ తోడుకొని వేగరాగ్రదేతో యాజాక్షి"

అను మకుటముతో100 సీసపద్యాలు రాసి ఉన్నాడు. వివాహబాధనంతా వర్ణించి చెప్పాడు. కొన్ని పద్యాలు రాధికాస్వాంతనంలో లాగా చాలా శృంగార భూయిష్టంగా ఉన్నాయి. ఈ శతకం బాలబాలికలు చదవదగినది కాదు. అని కొందరు విమ్మంచారు. డబ్బీరువారి శైలిని తెలిపే రెండు పద్యాలు క్రింది విధంగా ఉన్నాయి.

సీ॥ తిలకంబు నీటుగా దిద్ది మో మటు చూచి
బలుదర్పణముఁ ద్రిప్పి పారవైచు
కురులకొప్ప మరించి విరివిగా నటుచూచి
విడినీలములద్రిప్పి విసరివైచు
కంచుకం బమరించి కడువేడ్క నటుచూచి
పూలబంతుల దిప్పి పుడమివైచు
సొమ్ము శృంగారించి సుందరం బటు చూచి
తెప్పున రత్నమల్ ద్రిప్పివైచు

తే॥ నిన్ని విధముల నన్ను మోహించి యేలు
మచ్చికల నెట్టు మదిలోన మఱిచినాఁడొ
చెలియ నీ వేగి కలవాయి చిన్ని కృష్ణ
తోడికని వేగరాగ్రదే తోయజాక్షి.

నెల్లూరు జిల్లా ఆత్మకూరు తాలుకాలో కలువాయి అనే గ్రామం ఉన్నది. ఈ కవి అక్కడవాడేమో? కవి కాల, కుల ఆధారాలు కనబడువు. విశాఖ పట్టణంలో డబ్బీరు వారు కరణంగా పని చేశారు. కొందరు అతడు ఈ వంశానికి చెందినవాడని అంటారు. కానీ, నిజం కాదో తెలియదు. ఇది విరహ శతకముల జాతిలో చేరిన తాడిమళ్లరాజగోపాలశతకము, శ్రీశైలమల్లికార్జునశతకము లాంటిది. ఇందు దూతిక పోయి నాయకుని నాయకి పడుచున్న విరహబాధ వర్ణించి నాయకుని బ్రతిమాలి తీసికొని వచ్చును. అని ఈ శతకంలో కలదు.

అంబాశతకం :

కాగితపు రాతప్రతిలో లభిస్తున్న సమగ్ర అముద్రిత శతకం.తాళపత్ర ప్రతి సంఖ్య డి - 1469, కాగితాపు ప్రతి సంఖ్య ఆర్ - 2364 కవి బసవన్న క్రీ॥శ 1890 ప్రాంతానికి చెందినవాడు. ఇతడు విశ్వకర్మ కులజుడు, తండ్రి గురవయ్య, తాత మల్లయ్య కాంచీపట్టణంలో గల అంబికాదేవిని స్తుతి చేస్తూ, అంబికా పేరుతో చంపకోత్పల వృత్తములతో ''కాంచిపురియంబ మదంబఫలప్రదాయినీ'' అను మకుటంతో ఈ శతకం రచించాడు. ఈ శతకం లోని పద్యాలు క్రింది విధంగా ఉన్నాయి.

ఉ॥ శ్రీలు చెలంగు నామనవిచిత్తములోపలనుంచి నీవు నా
పాలనుగల్గి సంతతమునురమైన శుభంబు లియ్యు మీ
నీలగళప్రయోదకుని నిర్మల చిత్తున కీవు మేటియి
ల్లాలపునైన కాంచిపురియంబ మదంబుఫల ప్రదాయకీ !

ఉ॥ శ్వేతచలాధి నాథుకృపజ్రేప్పితి నీశతకంబులోక ప్ర
ఖ్యాతిగ నీదుపేరిటను గ్రమ్మఱనంకిత మొప్పజ్రేసినా
పాతకకోట్ల నెల్లద్రగబ్రాగ్ర ద్రోలియున్నూ బ్రూవు మీ
యాతతశక్తి గ్రాంచిపురియంబ మదంబ శుభ ప్రదాయినీ !

ముగింపు :

కేవలం తాళపత్ర ప్రతులకు, కాగితపురాతప్రతులకే పరిమితమైన అముద్రిత శతకాల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. వీటిపైన పరిశోధనలు అనుకున్నంత ఎక్కువగా జరగడం లేదు. పరిశోధకులు, పర్యవేక్షకులు అముద్రిత శతకాలపై మక్కువ చూపడంలేదు. అముద్రిత శతకాల మీద పరిశోధన చేసి, ఎందరో కవులను, వారు రాసిన శతకాలను వెలుగులోకి తీసుకొచ్చి అధ్యయనం చేసి, ముద్రించి సాహిత్యలోకానికి అందించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇందులో భాగంగానే నేను ఈ అముద్రిత శతకాలపై పరిశోధన చేస్తున్నాను. అందులో భాగంగా ఈ వ్యాసం రాయడం జరిగింది.

ఆధారగ్రంథాలు :

1. శతక కవుల చరిత్ర - వంగూరి సుబ్బారావు
2. ఆంధ్ర శతక సాహిత్య వికాసం - డా॥ గోపాల కృష్ణ
3. గ్రంథ పరిష్కరణ విధానాలు - చిట్రాజు గోవిందరాజు
4. GOML - MADRAS DISCRIPTIVE CATALOGUE OF TELUGU MANUSCRIPTS - VOL - VII

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 4(1), April 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

వి. ఆర్. విద్యార్థి కవిత్వం – శాంతి ప్రియత్వం

- పాశం శ్రీనివాస్, తెలుగు డిపార్ట్‌మెంట్, కాకతీయ యూనివర్శిటీ-వరంగల్.

విఆర్ విద్యార్థిగా సుప్రసిద్ధుడైన వేలూరి రాములు, వేలూరి నర్సయ్య, కమలమ్మ దంపతుల ఏడుగురి సంతానంలో ఒకరిగా గవిచర్ల గ్రామంలో జన్మించినాడు కాళోజీల స్ఫూర్తితో రచనా వ్యాసంగాన్ని చేపట్టి ''వాని కవిత్వమే అలగ్'' అని వారితోనే అన్పించుకున్నాడు ''కాళోజీ తమ్ములం ప్రజాకీయ వాదులం/ఖచ్చితంగా ప్రజా కవుల జాతి మాది నీతి మాది / అన్యాయాన్ని ఎదిరించిన వాడు మాకు ఆరాధ్యుడు'' అని నిక్కచ్చిగా తేల్చి చెప్పినాడు.

వి.ఆర్.విద్యార్థి తన పన్నెండవ ఏటనే సైనికుడిపై తొలి కవితను రాసి సైనికుడిగా జీవితంను మొదలు పెట్టి వందలాది కవితలు రచించినాడు. రచిస్తున్నాడు. 1965, 1971 పాకిస్తాన్, బంగ్లా విమోచన యుద్ధాల్లో మిస్సైల్స్, రాడార్ల విభాగాల్లో ప్రత్యక్షంగా పని చేసి దేశానికి సేవలందించినాడు. విశ్వ కవితల సరసన చేరదగ్గ కవితగా డా॥ ఎన్.గోపి గారు పేర్కొన్న 'అపరిచితులు'' కవితను విద్యార్థి పఠాన్‌కోట రన్వే మీద విమాన రెక్కల క్రింద కూర్చుని రాశారట. ఈ కవిత మీద నియోగి 84 పేజీలతో ఒక పెద్ద విశ్లేషణ రాశారు. 1971 లో యుద్ధ రంగం నుండి తన శ్రీమతికి రాసిన సైనికుడి ఉత్తరం కూడా ఎంతో ప్రాచుర్యం పొందింది.

ప్రపంచం మొత్తం మీద హింస మాత్రమే నిషేధించాల్సిన అంశం అని ప్రగాఢంగా నొక్కి చెప్పే ఈ కవి హింసకు మూలం స్వార్థం అని అది లేకుండా ఉన్ననాడు మానవాళి సుభిక్షంగా ఉంటుందంటాడు. యుద్ధం రకాల్ని వివరిస్తూ ''ఒక యుద్ధం బానిసల దండయాత్ర/పీడితుల తిరుగుబాటు/ఇంకో యుద్ధం నియంతల నిలకడ కోసం దళారుల రక్షణ కోసం'' అంటాడు. ఇంకా,

ఒక యుద్ధంలో/తర తరాలకు తీరని సమస్యలకు
తిరుగులేని పరిష్కారం/నూతన వ్యవస్థ ఆవిష్కారం
ఇంకో యుద్ధంలో/తర తరాలకూ తీరని సమస్యలు
మానని గాయాల సంధ్యలు/పాత రాతి యుగం జాడలు
ఒక యుద్ధంలో/కవులు జన కంఠమై మోగుతారు
నేల తల్లి చెరవీడే దాకా/త్యాగాల కత్తుల మీద నడుస్తారు
ఇంకో యుద్ధంలో కవులు ఏలిన వారి బాకాలు/
భూమాత ఉక్కు సంకెళ్ళను
తీరు తీరున వర్ణించే గూబలు
(''ఏ యుద్ధం ఎవరి కోసం''-పలకరింత -పుట:84)

ఎయిర్ ఫోర్స్ లో పని చేస్తున్న రోజుల్లో ఆయన భారత దేశంలోని అనేక ప్రాంతాల్లో పని చేశారు. పఠాన్ కోట్, జైసల్మేర్, షిల్లాంగ్, గౌహతి లాంటి సుదూర ప్రాంతాల్లో వాయుసేనలో ఒక సైనికుడిగా పనిచేస్తూ తాను పొందిన అనేక అనుభవాలను, అనుభూతులను కవితల రూపంలో వెలువరించినాడు. ఒక సైనికుడు కవి గావడం చాలా అరుదుగా జరిగే విషయం.

వి.ఆర్ విద్యార్థిలో పసి పిల్లల్లో కనిపించే ఒక స్వచ్ఛమైన అమాయకత్వం కనిపిస్తుంది. ఈ అమాయకత్వమే ఆయన కవితల్లో కుడా కనిపిస్తుంది. సైన్యంలో చాలాకాలం పని చేసి పదవీ విరమణ చేసి ఏవేవో కలలు కంటూ తన స్వగ్రామానికొచ్చిన ఓ మాజీ సైనికుడి కలలు భగ్నమై పోవడాన్ని ''మీ కోసం'' అన్న కవితలో విద్యార్థి ఇలా విశదీకరించినాడు.

'మాకు మాత్రం ఏం తెలుసు చెప్పండి
అసలు శత్రువులు దేశంలోనే ఉన్నారని
అనేక రూపాల్లో అనేక రంగాల్లో

టెర్రరిస్టు మూకలే, మాఫియా గ్యాంగులే
ప్రజా జీవనాన్ని శాసిస్తున్నాయని
స్వాతంత్ర్యానికి సరిహద్దులు గీస్తున్నాయని'

బయటి శత్రువుతో పోరాడి విశ్రాంతి తీసుకుందామని వచ్చిన ఓ మాజీ సైనికుడి ఆవేదన ఇది.

తాను షిల్లాంగ్‌లో చూసిన ఒక దృశ్యాన్ని తన కలం కుంచెతో ఇలా చిత్రించినాడు.

"ఆ వేకువలో
చిగురు లేత ఉష:కిరణం తంతులో
నాజూకుగా నేసిన శాలువా కప్పుకొని
భూతలం మీద పరచుకున్న
తుషార మౌక్తికాల మీద నడిచి వెళ్తూ
చేతనా ప్రపంచంలోకి
నువ్వు"

విద్యార్థి మేఘాలయలో పని చేస్తున్న రోజుల్లో అక్కడి ఓ గిరి కుమారిని ప్రేమించినాడు. పదవీ విరమణ చేశాక ఆమెకు ఈ కవి రాసిన ప్రేమ లేఖ-

ఆ పవిత్ర ధరిత్రి నుంచి
విడదీయ లేని లతానికుంజానివి
ఆ సుందర సరస్సు నుండి త్రెంచలేని సరోజానివి
నిన్ను ప్రేమించాను/అందుకే దురాశ పడలేదు
మాయ మాటలు చెప్పలేదు/నిన్ను నీకే వదలి వచ్చాను
నాగరికపు దోపిడి దొంగలు
మీ కొండల్నీ కోనల్నీ ఆక్రమించారట
ప్రతి పువ్వునీ, రెమ్మనీ దోచుకున్నారట
తేనేటీగనీ, జింక పిల్లనీ, సింహ కిశోరాన్నీ
బంధించారట, నిజమేనా?
నీవెలా ఉన్నావో, ఏమైపోయావోనని ఆందోళనగా ఉంది"

వి.ఆర్ విద్యార్థి కవిత్వం ఆయన మనస్సులాగే చాలా నూటిగా, సాఫీగా అమాయకంగా, అలంకారాలు, శబ్దడాంభికం లాంటి ఆచ్ఛాదనలు లేకుండా సాగుతుంది పాఠకుల్ని ఆప్యాయంగా పలకరిస్తుంది. తనను గూర్చి తాను తెలుసుకోవాలంటాడు విద్యార్థి. నీతో నువ్వు కవితలో

"ఎప్పుడైనా నిన్ను నువ్వు చదువుకున్నావా!
నీతో నువ్వు సంభాషించావా!
నీకు నువ్వు పరిచయమయ్యావా!
ఇక లోకాన్నేం తెలుసుకుంటావు!

కాలాన్నేం పడబోస్తావు" అంటాడు. నిన్ను నువ్వు తెలుసుకున్నప్పుడే ప్రపంచాన్ని తెలుసుకుంటావని ధ్వని. నిన్ను నువ్వ తెలునుకుని నీలో ఉన్న చెడును సంహరించుకొని మంచిని పెంచుకోవాలంటే నీతో నువ్వు యుద్ధం చెయ్యాలి. ఈ విషయాన్నే "నాతో నేను" అన్న కవితలో చెప్పాడు.

జీవితంలో
నన్ను నేను గెలవడానికే
కవిత్వమై పలకడం, కథలు చెప్పడం
చిత్రం గీయడం, శిల్పం తొలవడం
నాట్యం చెయ్యడం, స్వర తరంగమై లేవడం
నిరంతరం నాతో నేను యుద్ధం చేస్తూ
గెలుస్తాను, ఓడిపోతాను కానీ గెలవడానికే

సాహిత్యం, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం మొదలైన కళలన్నీ ఆయా కళాకారులు తమలోకి తాము చూసు కోవడం వల్లనే తమతో తాము యుద్ధం చేయడం వల్లనే ఉద్భవించాయని ఈ కవితలో ధ్వని.

"చింతనుడు" అనే కవితలో కుడా ఈ అంతుర్ముఖీ నతే దర్శనమిస్తుంది. ఈ కవి ఆరాటమంతా కవితా జలపాతంగా మారాలనే జనం గుండె కనుమల్లో పరిప్లవిం చాలనే. "ప్రశస్తం" అనే కవితలో సైతం ఈ తనలోకి తాను చూసుకునే గుణమే కనిపిస్తుంది.

"ఇప్పుడు నువ్వొక
నిరంతర కల్లోలినివి!
అలల దెబ్బతో

నీ రూపం బీటలు వారుతోందా!
సుడుల గునపాలతో
నీ పదముద్రలు పెకిలించబడ్తున్నాయా
ఆందోళనా జ్వాలలు
బడ బాగ్నిలా
నిన్ను చుట్టు ముట్టాయా? భీతిల్లకు" అంటూ తనకు తాను ధైర్యం చెప్పుకొంటూ సవాలక్ష ఏజెన్సీలు నమ్మకాన్ని పంచి నిన్ను నిద్రపుచ్చడానికి దుకాణాలు తెరుచుకు కుర్చున్నాయి. వాటి వైపు కన్నెత్తకు అంటూ యే ఐడియోలజీకి లొంగక నీకై నువ్వు సత్యమేమిటో తెలుసుకొని విశ్వ మానవుడిగా ఎదగమని ఈ కవితలో విద్యార్థి తనకు తాను చెప్పుకొన్నట్టు కన్పిస్తుంది. కవి అయినవాడు సహలోకాల్ని, అంతర్లోకాల్ని, అంతరాంతర లోకాల్ని వదిలించుకోవాలని, సకలానికి - అంటే అన్ని లోకాలకూ సంబంధితుడు కావాలని కూడా కవి చెబుతున్నాడు.

ప్రకృతిలో మమేకం కావడం ఏ కవికైనా ప్రియమైన విషయమే. అమెరికాలోని ఎన్నో అద్భుతమైన సౌందర్యాలతో విలసిల్లే ప్రదేశాల్ని చూసిన విద్యార్థి ఆ సౌందర్యాన్ని తన కవితల్లో బంధించడానికి ప్రయత్నం చేశాడు.

మానవ జీవిత రహస్యాన్ని నిర్వహించి సూత్రబద్ధం చేసిన తాత్వికుడుగా విద్యార్థి తన కవితల్లో దర్శనమిస్తారు. సమాజాన్ని నిండుగా ప్రేమించే ఈ కవి కష్టాలలో మగ్గుతూ కన్నీటి జడులలో నిలువెల్లా తడవడంలోని రహస్యాన్ని ఛేదించడానికి సముద్రపు నీలి ఎడారుల్లో, ఎడారి వెన్నెల సముద్రాల్లో, అడవుల్లో ఏకాంత జలపాతాల్లో మోగుల మూగనోముల్లో..... ఇంకా ఎక్కడెక్కడో స్పష్ట్యంతరాలను సైతం వదలకుండా వెతికారు.

చివరకు తన సమీపంలోనే కనుగొని-

"ఓ కవిత రహస్యామా!
నువ్విక్కడుంటావని
ఈ రాళ్ళు కొట్టే తండ్రి
ఘర్మ జలాల్లో దాగున్నావని
కలుపు తీసే తల్లి
క్షుధాగ్ని చింతనలో దాగున్నావని
విమల సహజీవన సూత్రంలో దాగున్నావని
ఇంకా వీళ్ళకు తెలిసేదెప్పుడో" (జీవిత రహస్యం - పలకరింత) అంటూ చచ్చామని నమ్మించడానికి వెల్లకిలా తిరిగి పడుకొన్న చేపల్లాంటి అతి తెలివి గాళ్ళ ప్రవర్తనకు విస్తుపోతూ దళారులు, వ్యాపారులు, పాలకులు చేస్తున్న ఉమ్మడి కుట్రలను అమాయక ప్రజలు ఎట్లా ఎదుర్కొంటారో, చీమల్లోని సహజీవనాన్ని ఐకమత్యాన్ని ఎలా అలవరుచుకొంటారో లక్ష్యం నెరవేరేవరకు గమనం ఆపని వజ్ర సంకల్పం గురించి వీళ్ళకు తెలిసేదెప్పుడోనని వెంటనే తెలిస్తే బాగుండునని తపన పడతాడు. వారు మోసపోతున్న తీరుకు తల్లడిల్లుతాడు. చివరగా కరుణ రసార్ధ్ర జలపాతమై ప్రవహిస్తూ మనలనందరినీ ముంచెత్తుతారు. ఒక భావశకలపు ఒరిపిడి నుండి తేరుకోకముందే మరో భావ శకలంతో బలంగా ఢీకొడతారు.

విద్యార్థి నీటి బుడగ జీవితమే అంటూ జిడ్డు కృష్ణమూర్తి ఆత్మ జ్ఞానాన్ని ఔపోసన పట్టిన జ్ఞానంతో ఎన్నో కవితలు రాశాడు. జీవితాంతం పోరాడాల్సి వస్తే రానీ, రాలిపోవాల్సి వస్తే రానీ, జీవితానికర్థం స్వేచ్ఛే కదా అని స్వేచ్ఛా బావుటాని ఎగురవేశాడు. "జీవితం" అనే కవితలో జీవితమంటే ఏమిటో తేటతెల్లం చేశాడు.

"నువ్వనుకొనే,
నవ్వుల వెన్నెలా కాదు;
నేననుకొనే,
బాధల చీకటీ కాదు;
జీవితం!
అంచనాలకు మించిన
అతీతమైన అనుభవం" అనటం ద్వారా జీవితంలో కష్టసుఖాలు ఏవీ శాశ్వతం కాదని పరిభ్రమణం చెందుతుంటాయన్న సత్యాన్ని తెలియజేశాడు.

ఒక ఉద్యమ కవిగానో, విప్లవ కవిగానో ముద్ర వేయించుకోవటం ఇష్టపడని వి.ఆర్. విద్యార్థి మానవీయ సమాజంలో తప్పిపోయిన శాంతి గురించి, చేజారిపోతున్న విలువల గురించి ఆరు దశాబ్దాలుగా కలంతో యుద్ధం చేస్తూనే ఉన్నాడు.

ఏడు సంపుటాలలో 400 పై చిలుకు ఉన్న వి.ఆర్. విద్యార్థి కవితలలో విశ్వ జనీనత, సర్వమానవాళి సమానత్వ ఆవశ్యకతా గుర్తింపు, తెలంగాణ స్థానికత ప్రాధాన్యత చాటింపు కన్పిస్తాయి. వి.ఆర్.విద్యార్థి కవిత్వాన్ని చదవటం కాదు, అధ్యయనం చేయండి. విద్యార్థిని "విశ్వకవి" గా అంగీకరిస్తారు.

ఉపయుక్త గ్రంథాలు :

1. విద్యార్థి కవిత్వం (వి.ఆర్.విద్యార్థి కవితా సర్వస్వం)
2. అద్దంలో విద్యార్థి (వి.ఆర్.విద్యార్థి కవితా సమాలోచన)

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 4(1), April 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ప్రజాకవి సుంకర సత్యనారాయణ గేయ సాహిత్యం

- పాత శ్రీనివాసరావు, పరిశోధక విద్యార్థి, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

సుంకర సత్యనారాయణ అనేక గేయాలను రచించారు. వాటిలో ప్రబోధ గేయాలు, విప్లవగేయాలు, అభ్యుదయ గేయాలు వివిధ పత్రికల్లో ప్రచురించబడ్డాయి. సుంకర రచనల్లోని గేయాలు, అహుతి (హరికథ)లతో కూడిన ఒక పుస్తకాన్ని ప్రచురించారు. దానిలో సుమారు నలభై అయిదు కవిలు ఉన్నాయి. పైగా ఈ పుస్తకంలో ఒక హరికథ అహుతి అనేది కూడా ఉంది. సుంకర రచించిన ఈ గేయాలు అనాడు ప్రజలను ఉర్రూత లూగించాయి. ఈ గేయాలలో స్వాతంత్ర్యం రాకముందు రెండో ప్రపంచయుద్ధకాలంనాడుకు చెందినవి, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రజలను మేలుకొల్పే విధంగా అనేక గేయాలతో బాటుగా పల్లెటూరు (1952) లో వచ్చిన చలన చిత్రంలో సుంకర - వాసిరెడ్డి రచించిన పాటలు, 'భూమికోసం' చలనచిత్రం కోసం రాసిన పాటలను కూడా ఇచ్చారు. ఈ పాటలను కొన్నింటిని ఒక్కొక్క దాన్ని విడిగా వివరించి చూద్దాం.

ఈ గ్రంథంలోని ఒక గేయాన్ని చూద్దాం... ఆ గేయం శీర్షిక పేరు 'జయగీతి'

'పట్టరా వడిశాల - కొట్టరా దెబ్బ
పరిగ పిట్టల మంద - పారిపోవాలి ॥పట్ట॥
పంట ధ్వంసముజేయు - పందులవిగోర
బాకునా, బల్లాన - పగల జీరుముర ॥పట్ట॥
ముందుకురికీ తగిన - పందులన్నింటిని
మందేసి కొట్టరా - కందికాయల్లె ॥పట్ట॥
కూలీలు రైతులూ - కూడికేకేస్తే
క్రూరమృగముల గుండె - జారిపోవాలని ॥పట్ట॥
రామబాణమురా నీ - రాయిదెబ్బలంటె
రమ్మురా వైరులను - దుమ్ముజేయాలి ॥పట్ట॥
శ్రామికా నీలోన - శక్తి మిగిలుంటె
సమరాన నీ కత్తి - ఝుళిపించుమోయి ॥పట్ట॥
పటపటా యీ దాస్య - బంధాల తెంచి
స్వాతంత్ర్యమును పొంది - జయగీతి పాడు ॥పట్ట॥

అనే ఈ గేయం అనాడు ప్రతి ఒక్కరినోట పలికింది. ఈ గీతం విశేషం ఏమిటంటే.. స్వాతంత్ర్యసమరాన సాయుధపోరాటం చేయమని చెప్పటమే! పట్టరా వడిశెల పట్టరా! అంటే ఆయుధాన్ని పట్టుకోమని, కొట్టరా దెబ్బ అంటూ ఆయుధాన్ని వాడమని దానితో పరిగిపిట్టలమంద పారిపోవాలని. ఆ పిట్టలు పంటలను ధ్వంసం చేస్తు దోచుకుంటున్నాయని చెపుతారు. అదేవిధంగా దేశంలో ఉన్న పంటల్ని ధ్వంసం చేస్తు దోచుకుంటున్నాయని చెపుతారు. అదేవిధంగా దేశంలో ఉన్న పంటల్ని ధ్వంసం చేసే పందలు అవిగోరా! అంటూ భూస్వాములను గురించి చెపుతారు. రైతుకూలీలు ఒక్కటై కేకపెడితే భూస్వాముల గుండె జారిపోవాలి అని భూస్వాములను క్రూర మృగాలతో పోల్చుతారు. ఓ శ్రామికుడా నీలో ఇంకా శక్తి మిగిలి ఉంటే సమరాన నీ కత్తి ఝుళిపించవోయి అంటూ దేశ సేవకై సమరం సాగించమని ఉద్బోధిస్తారు. ఈ దేశపు దాస్య శృంఖలాల్ని తొలగించి జయగీతిని గానం చేయమని చెపుతారు. ఈ గేయాన్ని సుంకర 1946లో రచించారు.

విప్లవ భావాలతో ఉన్నప్పటికీ సుంకర గేయాలు జనంలో విపరీతంగా ప్రచారం పొందాయి. ఆయన గొప్ప చదువులు చదువుకోనప్పటికీ సాహిత్యంలో ఒక విలువైన స్థానాన్ని సంపాదించుకున్నారు సుంకర సత్యనారాయణ గారు. స్వాతంత్ర్యం రాకముందు స్వాతంత్ర సముపార్జనకై పోరాడమని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలోని భూస్వామ్య వ్యవస్థ మీద తిరిగుబాటు చేయమని,

పోరాడమని, చెపుతారు. సమయానుకూలంగా ఎప్పుడు ఏ గీతాలాపన చేయాలో సుంకర కలం నుండి ఆయా సందర్భాన్ని బట్టి గీతాలు జాలువారాయి. కమ్యూనిస్టు భావాలు గల సుంకర సత్యనారాయణ రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో హిట్లరు దురాగతాలను కూడ తన గేయాలలో తెలియజెప్పారు. హిట్లరు గురించి, రష్యా విప్లవ వీరుల త్యాగాలను గురించి కూడా సుంకర తెలుపుతారు. ఇంకా కొరియా దేశం గురించి చెప్తూ దాన్ని దోచుకోవడానికి అగ్రరాజ్యాలు తమ బలాన్ని ఏవిధంగా ఉపయోగించుకుంటున్నాయో తెలియజేస్తారు.

ఆయన గేయాల్లో చాలావరకు ఇతర దేశాలకు సంబంధించిన సంఘటనలు కలసినవే ఉంటాయి. ఉదాహరణకు 'మిట్టపడే హిట్లరయ్యా'. 'అయ్యో! హిట్లరూ! 'ఎర్రసైనికుడా!, 'కోల్యా కథ, 'విజ్ఞాన ధనులార', 'ఎదురులేని ప్రజా బలం', 'జోహార్లివిగో రష్యన్ వీరుడా!', 'విప్లవ జ్యోతులు', 'మేడే', 'ఆశాజ్యోతి', 'కొరియా', వంటివి ఇతర దేశాల్లో మ్యుంగా సోవియట్ రష్యాకు చెందిన విప్లవాలు, రష్యామీద హిట్లర్ సైన్యం దాడి చేయడం, జర్మనీ సైన్యాన్ని ఎర్ర సైనికులు ఎదిరించడం, రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ పరిస్థితి... కొరియా యుద్ధం ఇలాంటివి వాటి నేపథ్యంలో ఆయన గేయాలు రాయడం జరిగింది.

మన దేశానికి చెందిన సంఘటనలు కూడా ఆయన గేయాల్లో చోటు చేసుకున్నాయి. వాటిల్లో 'బెంగాల్ కరువు', 'పంట చేను రొద', 'తుమ్మెద పాట', 'ఆక్టోబర్ 2', 'ప్రజా ఘోష', 'ముగ్గురు పెళ్ళి కొడుకులు,' 'క్విట్ ఇండియా', 'ప్రబుద్ధ తెలంగాణా', 'స్వాతంత్ర్య పతాక', 'పౌరుషము చూపించరా,' 'తెలుగు జోదుల కత్తి మలిగిపోయిందా?, 'జే గంట', 'ఆశాకిరణం', 'రాయలసీమ విషాద గాథ', 'జోహార్లు', 'తెలంగాణా', 'గుంటూరు కార్మిక వీరులు', 'విలపించు చున్నావా తెలుగు తల్లీ నీవు?' 'పాలికేక', 'ఫలితం', 'పిలుపు', 'గొలుసులను తెంచుకొన', 'విప్లవ జ్యోతి' ఇలాటి పాటలు ఉన్నాయి.

రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో జర్మన్ నియంత, ఫాసిస్టు హిట్లర్ మీద ఆయన రాసిన గేయాలు బాగా ప్రాచుర్యం పొందాయి. వాటిని ఇక్కడ చూద్దాం...

"మిట్టి పడే హిట్లరయ్యా! అనే శీర్షికతో ఈ గేయం కొనసాగుతుంది. ఈ గేయం ప్రజాశక్తి పత్రికలో 1943 ఫిబ్రవరి పదవ తారీఖు ప్రచురించబడింది.

"ఓ మిట్టపడే హిట్లరయ్యా!
ఏటికి ఎదురీదుచుంటివా? ॥ఓ॥

కూలి రాజ్యం కూలద్రోసి
నీదు రాజ్యం నిలుపబోతే
మంచి వీరులు మట్టి గలిశారా ॥ఓ॥

స్టాలినోగ్రాడ్ కాలదన్ని
యూరల్ కొండెక్కబోతే
సేనలన్ని చెదిరిపొయ్యేనా ॥ఓ॥

శీతాకాలం రాకముందే
బాకు గసులూ పట్టుకొటే
నాకె విజయమని కలలు గంటీవా ॥ఓ॥

కూలిరైతుల పాలిస్వర్గం
నేలమట్టం చేయబోయి
కాలుజారీ నేలబడితివా? ॥ఓ॥

అని గేయంలో హిట్లర్‌ను తలుస్తూ అతని నిరంకుశత్వాన్ని తెలుపుతారు. అతను మిడిసిపాటు పడుతూ ప్రపంచాన్ని జయించాలనే దురాశతో రష్యామీద దాడి చేయడం... రష్యాలోని కూలిరాజ్యం కూలద్రోసి తన దైన హిట్లర్ రాజ్యంను స్థాపించా లనుకోవడం... ఈ పరిస్థితుల్లో మంచి వీరులు చాలామంది మరణించాలని తెలియజేస్తారు. స్టాలినోగ్రాడ్ దాటి యూరల్ కొండనెక్కబోతే హిట్లర్ సేనలన్నీ చెదిరిపోయాయాని, శీతాకాలం రాకముందే బాకుగనులూ (బానెట్ ఉన్న గన్నులు) పట్టుకొంటే... చివరకు నాకే విజయమని కలలు కన్నాడని, రైతు కూలీల పాలిట స్వర్గం అయిన రష్యాను నేలమట్టం చేయబోయి చివరకు కాలుజారి బొక్కబోర్లా పడ్డాడని

ఎద్దేవా చేస్తారు. ఇదే హిట్లర్ మీద రాసిన మరొక గేయం. 'అయ్యో! హిట్లరూ!" అనే శీర్షితో రాసింది ఈ గేయం 1943 జూన్ రెండవ తారీఖున ప్రజాశక్తిలో ప్రచురింప బడింది.

"స్టాలినోగ్రాడ్ దాకా - సాగిరానిచ్చి నిన్ను
యెర్రసేన చుట్టు ముట్టి - గొర్రెకోత కోయుచుండ -
॥హిట్లరూ॥

అబ్బ! నా కళ్లు చల్లబడ్డవోయీ హిట్లరూ!
చాకచక్యంబుతోడ - దూకి ముందుకేగి నీవు
కాకసస్సు పట్టబోవ - లాగితన్నె యెర్రసేన -
॥హిట్లరూ॥

అబ్బ! నా కళ్లు చల్లబడ్డవోయీ హిట్లరూ!
నేల యీనిట్లు లేని - వేలకొలది యెర్రసేన
నీదు సేన చుట్టుగమ్మ - నిలువుగుడ్లు బడెర నీకు
॥హిట్లరూ॥

అబ్బ! నా కళ్ళు చల్లబడ్డవోయీ హిట్లరూ!
నేల యీనినట్లు లేచి - వేలకొలది యెర్రసేన
నీదు సేన చుట్టుగమ్మ - నిలువుగుడ్లు బడెర నీకు
॥హిట్లరూ॥

అబ్బ! నా కళ్ళు చల్లబడ్డవోయీ హిట్లరూ!
లెనిన్‌గ్రాడ్ వద్దవారు - లేవదీసి తన్నుతుంటె
వేలకొలది నీదుసేన - నేలపాలైనాది ॥హిట్లరూ॥

అబ్బ! నా కళ్ళు చల్లబడ్డవోయీ హిట్లరూ!
స్టాలినంతోణ్ణి బట్టి - కాలు సేతులంట గట్టి
జర్మనీకి తెత్తునన్న - జ్వరము వదల నిన్నుదన్న
॥హిట్లరూ॥

అబ్బ! నా కళ్ళు చల్లబడ్డవోయీ హిట్లరూ!
ఉచ్చులోన బడ్డ నిన్ను - తిచ్చులైన సైనికులను
చెక్కుచెదరనీయకుండ - నొక్కి నొక్కి చంపుతుంటె
॥హిట్లరూ॥

అబ్బ! నా కళ్ళు చల్లబడ్డవోయీ హిట్లరూ!
నాజీల గుంపులన్ని - నల్లమొగము వ్రేలవైన
తెల్లబోయి నీవుజూడ - యెల్ల ప్రజలు నవ్వుతుంటె
॥హిట్లరూ॥

ఓరి! నువ్వు వచ్చె నాకుచాల - హిట్లరూ!
'ఇంతబలము రష్యకున్న - అంతునాకు తెలియ' దంచు
ఇంతమోము జేసికొన్న - హంతకుణ్ణి నిన్ను జూచి -హిట్లరూ!
అబ్బ నువ్వు వచ్చెనాకు చాల హిట్లరూ!
హీనమైన నీదుసేన మానవతీమణులబట్టి
నానహింసబెట్టినందు - కానవాలు మరణమన్న హిట్లరూ!

అబ్బ! నా కడుపు మంట తీరినోయి - హిట్లరూ! ఈ విధంగా హిట్లరును వెక్కిరిస్తూ హిట్లరు మీద రచించిన గేయం ఆనాడు ఎంతో పేరు పొందింది. ఈ గేయంలో 'నా కళ్లు చల్లబడ్డవోయి', 'నిలువుగుడ్లు బడెర నీకు', 'లెనిన్‌గ్రాడ్ వద్ద వారు లేవదీసి తన్నుతుంటె', 'నీ తిక్క కుదిరిపోయినోయి హిట్లరూ!', 'నాజీల గుంపులన్ని - నల్లమొగము వ్రేలవైన', 'తెల్లబోయి నీవుజూడ - యెల్ల ప్రజలు నవ్వుతుంటె', 'ఓరి! నువ్వు వచ్చె నాకు చాల - హిట్లరూ!', నా కడుపు మంట తీరెనోయి హిట్లరూ!' ఈ విధమైన సామాజిక పలుకుబడులు పదాలతో కూడిన ఈ పాట ఒక విధంగా హిట్లరు పరిస్థితిని తెలియ జేస్తున్నది.

ప్రజాశక్తి పత్రికలో ప్రచురించిన మరొక గేయం రష్యా సైనికుని వీరత్వాన్ని శ్లాఘిస్తూ ఉంటుంది. ఎర్ర సైనికులని రష్యన్ సైనికులకు పేరు. 'శాల్యూట్ శాల్యూట్ ఎర్ర సైనికుడా! సెబాసు సెబాసో యెర్ర సైనికుడా! శాల్యూటులివె నీకు శక్తుంటే నీదేనూ!... అనే ఈ పాట రష్యాలో ఉంటే ఎర్ర సైనికుని ఉద్దేశించి పాడింది.

"స్టాలిన్‌గ్రాడు కాడ చవట ఫాసిస్టులను జూను ఇరువది రెంట... నిలిపి వేయుడంటూ చోరులౌ నాజీలు... నీచ ఫాసిస్టులను నిప్పులా బాంబులతో నిలబెట్టి నరికావా... నాలుగూ లక్షల నాజీల గుంపుల్ని కత్తి మీద వొరిగి, సుత్తి కొడవాలెత్తి... గిరివేసి మెలివేసి గిరిలోన

నిలవేసి, కార్మికుల రాజ్యాన్ని కాపాడినావయ్యా, వరికోత కోశావ తరిగావ కూరట్లు" అని ఈ గేయంలో తెలియ జేసారు. ఈ గేయాన్ని ప్రజాశక్తిలో 1943లో జూన్, 2వ తారీఖున ప్రచురించారు.

"విజ్ఞాన ధనులార! అంటూ మరొక గేయంలో సోవియట్ రాజ్యానికి మద్ధతు తెలుపమని విజ్ఞాన ధనులైన ప్రజలకు విజ్ఞప్తి చేస్తారు. అంతేగాక ఈగేయంలో సోవియట్ రాజ్యానికి ఎందుకని మద్ధతు తెలిపాలి అని కూడ చెపుతూ మనిషి మనిషిని దోచి - మాడ్చి చంపుక తినక సర్వ హక్కులు ప్రజలకు సంక్రమింపగ చేసి... సోదరత్వముగోరు రాజ్యాన్ని మిత్రమండలిని బలపర్చ మని, స్త్రీకి స్వాతంత్రాన్ని, స్వేచ్ఛను కలుగజేసి, నిరక్ష రాస్యతను నిర్మూలన చేసి, జాతి, మతాలను గోతిలో పాతేసి, ఫాసిస్టు దుండగీండ్ల గుండెలన్ని పగులగా, ప్రజా స్వాతంత్ర్యంబు గోరువారు రండిరా! అని విజ్ఞాన ధనులను పిలుస్తారు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 4(1), April 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category


రజక వృత్తి విధానం ఆధునికత పరిణామం

- డా॥. వై. సుభాషిణి
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు అధ్యయనశాఖ,
శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

- డా॥. ఖి.లక్ష్మిప్రియ
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు అధ్యయనశాఖ,
శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

సమాజంలో అనేక వృత్తులు అవలంభిస్తున్నారు. ప్రతి వృత్తికి సామాజిక అవసరం, సామాజిక ప్రతిపత్తి వుంటుంది. కులాలు, వృత్తులును బట్టి సామాజిక స్థాయి తారతమ్యాలు వున్నాయి. ప్రతి వృత్తిదారులకు తమదైన నైపుణ్యం వుంటుంది. ప్రత్యేక పదజాలం వుంటుంది. వృత్తి తద్వారా జరిగే ఉత్పత్తి వినియోగదారుల అవశ్యకతను బట్టి ఉత్పత్తికి ధరల నియంత్రణ వుంటుంది. రజక వృత్తి విధానం పల్లెల్లో మిరాశీల నుంచి పట్టణాల్లో లాండ్రీల వరకు మార్పు చెందింది. గ్రామీణ వ్యవస్థ వుండడం వల్ల నేటికీ కొన్ని ప్రాంతాల్లో మిరాశీ వ్యవస్థ కొనసాగుతూ వుంది. అయితే రజకవృత్తి విధానంలో పాటించే వివిధ పద్ధతులను ఒక పట్టిక రూపంలో వేసినప్పుడు ఒక స్పష్టమైన అవగాహన వస్తుంది.

రజక వృత్తి విధానంలోని అంశాలు



పై అంశాల వారీగా మనం చూసినప్పుడు రజక వృత్తిలో వచ్చిన వివిధ పరిణామాలు నూతన విధానాలు స్పష్టంగా అవగతమవుతాయి. నేడు ఎన్నో వృత్తులు కను మరుగైపోతూ ఉన్నప్పటికి రజకవృత్తిని అధునాతనంగా

సాగించడం అది ప్రతి ఒక్కరికి అనుభవంలోకి రావడం మనం గమనించవచ్చు. ఒకపని తరువాత మరొకపని ఎలా చేస్తారో దశలవారీగా చూస్తాము. రజక వృత్తి విధానంలో బట్టలు సేకరించడం అనే ప్రక్రియ చాలా జాగ్రత్తలతో చేయవలసిన పని ఇది. పురుషులవి, స్త్రీలవి, పిల్లలవి, కర్టన్లు, దుప్పట్లు, టవళ్లు మొదలైన అనేక వస్త్రాలు ఎన్ని ఉన్నాయి అని లెక్క వేసుకొని రజకులు యజమానుల నుండి సేకరించుకుంటారు. వీటిల్లో దుప్పట్లు ఉతకడం ఎక్కువ కష్టంతో కూడుకొని వున్న పని. ఎందుకంటే! ఆ వస్త్రాలు ఎక్కువ బరువుగాను, ఎక్కువ మాపుదనంగాను వుంటాయి. కాబట్టి సేకరించడం అయ్యాక ఈ బట్టలను వేరుచేయడం తరువాత చేసేపని. తెల్లవి, రంగువి, ఊరేవి అన్నీ విడివిడిగా వేరుచేసి బట్టలు నానబెట్టడం చేస్తారు. పాత రోజులలో చౌడుమట్టి నీళ్ళలోను నేడు రకరకాల సర్ఫులు, లిక్విడ్‌లతో వస్త్రాలను ఉతుకు తున్నారు. ఉతకడం ఒక ఎత్తు అయితే ఆరవేయడం మరో ఎత్తు. ఈ ప్రత్యేకతలను మనం రజకుల దగ్గర గమనిస్తాం. అందులోను గంజి పెట్టిన బట్టలు ఆరవేయడానికి అదనంగా ఒక మనిషి సహాయం వుంటేనే ఆరవేయగలరు. ఇలా ఆరవేసిన వస్త్రాలను ఐరన్ చేయడంలో ఏ వస్త్రానికి ఆ వస్త్రం ప్రత్యేకత తోటి తోమడం రజకులకు మాత్రమే తెలుసు. నాడు బొగ్గుల పెట్టి ఉండేది. నేడు కరెంటు పెట్టె, స్టీంతో తోమేటి మిషన్లు, సోలార్ మిషన్‌లు ఇలా అనేక రకాలు ఉద్భవించాయి. ఇంకా అనేక విషయాలని, ప్రత్యేకతలను పై పట్టికలో వివరించిన అంశాలను క్షుణ్ణంగా మనం తెలుసుకుంటాం.

స్త్రీలు బట్టలు ఉతికేటప్పుడు ఎవరైన కోపం తెప్పించే మాటలు మాట్లడితే ఆమెకి మిగతా సమయాల కంటే విపరీతమైన కోపం వచ్చి బట్టలని బండకేసి దబా దబా బాదేస్తుంది. అదే సమయంలో ఇంట్లో పిల్లలు అతి చేస్తే వీపు విమానం మోత మోగాల్సిందే అంత శ్రమ, కష్టంతో కూడుకున్నది, బట్టలు ఉతకడం. చేతులు, భుజాలు, నడుము, కాళ్ళు అన్ని అవయవాల సహాయంతో రజక పనిచేయాలి, ఈ బట్టలు ఉతికేపని కేవలం రజకమహిళ మాత్రమే చేయదు. ప్రతి స్త్రీ తన కుటుంబంలో చేసే ఒక పని బట్టలు ఉతకడం అయితే రజక స్త్రీ ఉతికే విధానం బట్టలు పిండే విధానమే ప్రత్యేకంగా వుండి త్వరగా బట్టలును శుభ్రం చేయగలుగుతుంది. అంతేకాక ప్రతి ఇంట్లో మహిళలు వారి వారి కుటుంబ సభ్యుల వస్త్రాలు ఇంటిలో వాడిన టవళ్ళు, దుప్పట్లు, మొదలగు నవి ఉతికి శుభ్రం చేసుకుంటారు. కానీ రజక స్త్రీ ఇంటివి, ఊరిలోని అనేక మందివి తప్పక ఉతికి శుభ్రం చేసి, ఐరన్ చేసి యజమానులకు అందివ్వాలి. వస్త్రాలు బరువు ఎక్కువ అయితే గాడిద సహాయంతో బట్టలను రేవుకి చేరవేసేవారు.

ఇలా అందించే క్రమంలో నూటికి నూరు శాతం మహిళకే పనిభారం అధికంగా వుంటుంది. ఉదయం ఊరికంటే ముందు లేచి తన ఇంట్లోని పనిని పూర్తి చేసుకోవాలి. వాకిలి తోయడం, ముగ్గుపెట్టడం, ఇంట్లో చెత్తలు, సామాన్లు, వంటావార్పులు, బిడ్డలకి స్నానాలు, స్కూళ్ళకి పంపించడాలు వంటి మొదలగు పనులు అయ్యాక రాత్రిళ్ళలో నానబెట్టిన బట్టల్ని తన ఇంటి బట్టల్ని శుభ్రం చేసి, తరువాత రేవుకి బయల్దేరి ఊరిలోని యజమానుల బట్టల్ని ఉతకడం మొదలుపెడుతుంది. ఇందులోను తెల్లరంగు బట్టలు విడిగా, ఎర్ర రంగు బట్టలు విడిగా, రంగు ఊరేవి విడిగా, దుప్పట్లు విడిగా, చలువ చెయ్యాలి, బట్టలు ఉతికేటప్పుడు రంగు ఊరే వాటితో చాలా జాగ్రత్తగానే వ్యవహరించాలి లేకపోతే వస్త్రాలన్నీ రంగులు అంటుకుని పాడయిపోతాయి. బట్టలు చలువచేసేటప్పుడు ప్రతి ఘట్టంలోనూ చాలా చాలా జాగ్రత్త తీసుకుని వ్యవహరించాలి లేకపోతే ఒక బట్టరంగు వేరే బట్టకి అంటుకోవడం కానీ, బట్టలు నానబెట్టే చౌడు మట్టి ఎక్కువ అయితే బట్ట చినిగిపోవడం కానీ జరుగుతుంది. భూమిలో పూసే చౌడు మట్టిని చిన్న నీటితొట్టిలో వేసి చిలక్కొట్టినప్పుడు మట్టి అడుగున

వుండిపోయి చౌడు మట్టిలోని సారం అంతా నీటిలో కరిగిపోతుంది. ఆ నీటిని వడగట్టి బట్టలు ఉతుకుతారు.

బట్టలు ఉతకడానికి వాడే పద్ధతులు :

చౌడు మట్టి.. రసాయన స్వభావం :

మన చౌడు మట్టిని ఐరోపా దేశాల్లో "పుల్లర్స్ ఎర్త్" అంటారు ఇది ఒక రకంగా ముడిదశలో వున్న సోడా కార్బొనేట్. ఇది కాస్త ముతక తెలుపులో వుండే మట్టి లాంటిది. తాము వాడే 'ఈ ఉవర్మన్'లో అధిక భాగం సోడా కార్బోబేట్ అని తమిళనాడులోని చాకలివారు చెప్తారు. స్థానిక వాతావరణ పరిస్థితులను బట్టి ఇది ఆకుపచ్చ గోధుమ రంగు, నీలం వంటి రకరకాల రంగుల్లో దొరుకుతుంటుంది. ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణా ప్రాంత చాకళ్లు ఉపయోగించే చౌడు మట్టి కాస్త ముదురు గోధుమ రంగులో గాఢమైన ఉప్పుదనంతో వుంటుంది. రసాయనికంగా చెప్పాలంటే దీనిలో ప్రధానంగా అల్యూమినా, సిలికా, ఐరన్ ఆక్సైడ్లు, సున్నం. మెగ్నీషియా, నీరు వంటివి రకరకాల మోతాదుల్లో ఉంటాయి. ఒక్క వర్షాకాలంలో తప్పించి ఏడాది పొడుగునా కూడా ఇది కొన్ని కొన్ని ప్రాంతాల్లో పేరుకుని లభ్యమవుతూనే ఉంటుంది.

ఊలు బట్టలను ఈ 'పుల్లర్స్‌ఎర్త్' తో ఉతకటమన్నది క్రీ॥పూ॥ 5000 నుంచి కూడా సైప్రస్ ప్రాంతంలో వాడుకలో వుందని కొందరు చరిత్రకారులు చెపు తుంటారు. క్రీ॥శ॥ 79 నాటి 'పాంపై' ప్రాంతంలోని (నేటి ఇటలీ) శిథిలాల్లో కొన్నిచోట్ల సబ్బుల తయారీ ప్రక్రియ కొనసాగినట్టుగా ఆధారాలు లభ్యమయ్యాయి. 'పుల్లర్' అనే ఈ ఇంగ్లీషు పదం ఫ్రెంచిలో పౌలన్, ఇటలీలో ఫిల్లోన్ 'పుల్లో' అనే లాటిన్ పదం నుంచి పుట్టింది దీనర్థం 'బట్టల జిడ్డు వదిల్చే వ్యక్తి' అని, ఐరోపాలో పుల్లర్స్ అంటే ఇక్కడి ధోబీలు, డ్రైక్లీనర్ల వంటివారే వాళ్ళు అక్కడ లభించే 'ఫ్లుల్లర్స్‌ఎర్త్' మట్టిని బాగా మెత్తగా పిసికి బట్టలకు పట్టిస్తారు. అది బట్టల మీది మరకలను, మన శరీరం నుంచి బట్టలకు అంటిన చమురునూ వదిలిస్తుంది. అప్పుడు దాన్ని దులిపేస్తే బట్ట శుభ్రంగా తయారవుతుంది. ఈ ప్రక్రియను 'పుల్లింగ్' అంటారు. బ్రిటన్లో ఈ 'పుల్లర్స్ ఎర్త్' కేవలం ఇలా బట్టలకు పట్టించటానికే కాదు మందులు, సౌందర్య సాధనాల తయారీలో కూడా ఉప యోగిస్తారు అని కంచ ఐలయ్య గారు వివరించారు (సారె తిప్పు... సాలుదున్ను పుట 70, 71)

ఇలా బట్టలకు ముందుగా చౌడు మట్టిని పట్టించి తర్వాత వాటిని పెద్దపెద్ద బానల్లో ఆవిరి మీద ఉడకెయ్యడానికి 'బట్టీ పెట్టడం' అని పేరుంది. ఇదే ప్రక్రియను తమిళంలో 'వెల్లావై' అని అంటారు.ఆవై అంటే ఆవిరి, వెల్లె అంటే తెల్లగా చెయ్యటం. ఇలా చౌడు మట్టిని తడి బట్టలకు పట్టించటం, తర్వాత ఉడికించడం వల్ల మురికి, మరకలు తేలికగా వదలటమే కాదు బట్టల్లో వుండే వ్యాధి కారక సూక్ష్మక్రిములు కూడా చనిపోతాయి.

మూత్రంలో డిటర్జంట్ :

నిల్వ ఉంచిన మూత్రం, మనిషి కనిబెట్టిన మొదటి డిజర్జంట్! బహుశా దీన్ని కాకతాళీయంగానే కనిబెట్టి ఉండొచ్చు. పిల్లలు ఉచ్చపోసిన బట్టలను కొద్దిరోజుల తర్వాత ఉతికితే... మిగతా బట్టలకంటే మూత్రంతో తడిసిన భాగం మరింత తెల్లగా వుండటం మనం చూడొచ్చు. అది గమనించిన వారికి మూత్రాన్ని బట్టలు ఉతికేందుకు వాడొచ్చన్న ఆలోచన తట్టి వుంటుంది. ప్రాచీన కాలంలో రోమ్‌లో బట్టలు ఉతికేందుకు వాడొచ్చన్న ఆలోచన తట్టి వుంటుంది. ప్రాచీన కాలంలో రోమ్‌లో బట్టలు ఉతికే ముందు వాటిని కొంతసేపు నిల్వ మూత్రంలో తడిపి వుంచేవాళ్ళు. ఈ మూత్రంలో అధిక మోతాదుల్లో అమ్మోనియా ఉండటం వల్ల బట్టలు తెల్లగా అవుతాయి. తర్వాత వాటిని పెద్ద పెద్ద పాత్రల్లో వేసి, చౌడు మట్టిలో పొర్లించి, నీళ్లలో బాగా జాడించే వాళ్లు. దీనికోసం రోమ్‌లోని పుల్లర్స్-రోడ్ల మీద అక్కడక్కడ పెద్దపెద్ద మట్టి కుండలు ఏర్పాటు చేసేవాళ్లు. ఆ దారిన పోయేవారు వాటిలో మూత్ర విసర్జన చేసిపెడితే, కుండ

నిండిన తర్వాత పుల్లర్స్ వాటిని తీసుకువెళ్ళి బట్టల ఉతకడానికి ఉపయోగించేవాళ్లు. అని కంచ ఐలయ్య గారు తెలియజేశారు (సారె తిప్పు... సాలుదున్ను పు.74).

ఇలా ఉతకడం పూర్తి అయ్యాక నీలి మందు పెట్టేటప్పుడు ఎక్కువ అయినా కష్టం, తక్కువ అయినా కష్టం. బట్ట రూపం మారిపోతుంది. అన్ని సందర్భాల్లోనూ తీసుకోవాల్సిన జాగ్రత్తలన్నీ అంచనాలతో సహా, రజక స్త్రీ, పురుషులకు తెలుస్తుంది. ఈ పనులు అన్ని పురుషులు చేయరా అంటే చేస్తారు కానీ, రజకమహిళకు మాత్రం ఇటు తన ఇంటిపని అటు ఊరిలోని మిరాశీ ఇండ్ల పని వుంటుంది. మనం గమనించినట్లయితే అపార్ట్‌మెంట్ల లోనూ, కొంతమంది వాషింగ్ మిషన్ వాడని వాళ్ళ ఇండ్లలోనూ రజక మహిళనే బట్టలు ఉతికే పని చేస్తుంటారు.

చాకిరేవు పెట్టాలి అంటే రజకులు ఎంతమంది అయినా ఒకరివి మరొకరివి మారకుండా జీడి గింజ రసం సహాయంతో రాత్రే బట్టలను వేరుచేసి గుర్తులు పెట్టి బట్టలను నానబెట్టి, ఉదయాన్నే ఇంటి పనులు అన్నీ చక్కబెట్టుకొని రేవులో దిగారంటే పాతకాలంలో సోపులు వుండేవి కావు. చౌడు నీళ్ళలో ఉతికి మంచి నీళ్ళలో అలచి (జాడించి) ఆరబెట్టేవారు ఉబ్బపెట్టేటప్పుడు వచ్చే వాసన చాలా మంది ఇష్టపడుతారు.

బట్టలపై వేసే గుర్తులు :

అందువల్ల సమాజంలో చదువుకున్న వానికంటే చాకలి వాడు గొప్ప అనే నానుడి సుపరిచితం. విద్యావంతుడు అజ్ఞానిగా మాట్లాడినప్పుడు ఈనానుడి ప్రయోగిస్తారు. అనాదిగా చాకలి విద్యకు దూరంగా మైలబట్టలు ఉతుకుతూ జీవనం సాగించేవారు. గ్రామంలో తమ తమ మిరాశీల ననుసరించి గుడ్డలు ఉతికి ఇస్తారు. ఆ కుటుంబంలోని వ్యక్తుల సంఖ్య బట్టి వారానికి నాలుగు నుంచి ఆరు విడతలుగా బట్టలు రేవుకు తీసుకెళ్ళి శుభ్రం చేస్తారు. ఒక రజకుడు 20 కుటుంబాల మిరాశీ అంటే పంచలు, చొక్కాలు, చీరలు, రవికెలు, లంగాలు, టవళ్లు, దుప్పట్లు ఒక్కొక్క కుటుంబానికి సుమారు 50 బట్టలు వేస్తే మొత్తం 10 కుటుంబాలకు 500 బట్టలు అవుతాయి.

ఈ 500 బట్టను రాశిగా పోసి చాకిరేవుకి తీసుకెళ్ళి శుభ్రపరచి 10 కుటుంబాలకు సంబంధించిన బట్టలు కుటుంబాల వారీగా ఒక్క బట్ట కూడా పొరపాటు లేకుండా విడదీసి ఆయా కుటుంబాలకు అప్పగిస్తారు. రజకులు ఇంతకు మునుపు చాలా వరకు నిరక్షరాస్యులు వృత్తి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీ వుంటుంది. ఆయా కుటుంబాల బట్టలు గుర్తు పెట్టుకోవడానికి అనుసరించే పద్ధతి ఒక్కో కుటుంబానికి ఒక్కో కొండ గుర్తు పెట్టుకుంటారు. ఆ గుర్తులను జీడిగింజ రసంతో వేస్తారు. జీడిగింజను నిప్పుపై కాల్చి గుండు సూదితో గుచ్చి అందులో వున్న నల్లటి రసాన్ని బయటికి తీసి గుర్తు బట్టకు బయటకు కనిపించకుండా వుండే ప్రదేశంలో వేస్తారు. బట్ట చిరిగిపోయినా గుర్తు మాత్రం చెరగదు. ఆధునిక కాలంలో జీడి గింజ రసానికి బదులు ఇంకులు వాడుతున్నారు. ఈ ఇంకులతో బట్టలపై 1,2,3 అంకెలను వేస్తున్నారు. ఈ ఇంకు జీడిగింజ రసం అంత నాణ్యత కలిగినది కాదు.

బట్టలపై జీడిగింజ రసంతో వేసే గుర్తులు ఈ విధంగా వుంటాయి.

గుర్తు	వ్యవహారిక నామం
I	నిలువు నాము (నాము అంటే నామం)
II	రెండు నాములు
III	మూడు నాములు
X	ఇంటు
T	ఒక నిలువు నాముపైన అడ్డునాము
o	గుండు సున్న
X	ఇంటు నాలుగు చుక్కలు
C	అర్ధ చంద్రాకారం
.	చుక్క
. .	రెండు చుక్కలు
i	ఒక నిలువు నాముపైన చుక్క

ఇలా కొండ గుర్తులను బట్టలపై వేయడం వల్ల ఒక్కో కుటుంబం గుడ్డలను గుర్తు పెట్టుకోవడం సులభ మవుతుంది. అన్ని కుటుంబాల బట్టలను ఉతికిన తర్వాత రాశిగా పోసి గుర్తులను బట్టి వేరు చేస్తారు. అందువల్ల ఒక ఇంటి బట్టలు మరో ఇంటివాళ్ళకు ఇవ్వడంలో పొరపాటు జరగడం అరుదు.

పొరపాటు వచ్చినా గుర్తును బట్టి తెలుసుకోవచ్చు. అయితే ఏ గుర్తు ఏ కుటుంబం వస్త్రాలకు అనేది చాకలి జ్ఞాపకముంచుకోవడం అవసరం. నేడు బట్టలపై వేసే గుర్తులలో తేడా కనిపిస్తుంది. గుర్తులకు బదులుగా అంకెలు వాడుతున్నారు. కాస్త బట్టను కత్తిరించి గుర్తుగా అంటిస్తున్నారు.

బట్టలను రజకుడికి ఇంటి దగ్గర వేస్తే గుర్తు వుంచుకుంటాడు. అదే అంగడికి తీసుకెళ్ళి వేస్తే డ్రైవాష్‌లు చేసేవారు కాస్త కత్తిరించి బిల్లుకి అంటించి పిన్ను చేసి ఇస్తారు. విదెమ్మ దేవత ఎవరి బట్టలు వారివి గుర్తించు కోగల వరం ఇచ్చిందంటారు.

రజకుడు గుర్తించుకుని బట్టలను అందరికి ఖచ్చితంగా అందచేస్తాడు. కాబట్టే చదువుకున్న వ్యక్తి పొరపాటుగా వ్యవహరిస్తే చదువుకున్న వాడి కంటే చాకలి మిన్న అని అంటారు.

కానీ తరువాత కొంత కాలానికే సోపులు వచ్చాయి. ఈ సోపు అయినా బట్టకి ఏఏ ప్రాంతాలలో సోపు వేయాలి, ఏవైపు బట్టను పట్టుకొని బండకేసి బాదాలి అనే విషయాలు అన్నీ జ్ఞాపక శక్తిని వరంగా పొందిన రజకులకే తెలుస్తాయి, అనడంలో అతిశయోక్తి లేదు. రజకులు బట్టలు ఉతికేటప్పుడు చేసే శబ్దాలు కూడా ప్రత్యేకంగా వుంటుంది. ఇప్పుడు శబ్దాలు మిషన్లు చేస్తున్నాయి.

ఉతకడం ఓ ఎత్తు అయితే ఈ బట్టలను ఆరవేయడం మరొక ఎత్తు, చాకచక్యంగా ఆరవేస్తారు, రజకులు, వస్త్రాలకు నడుములు, చొక్కాలకి జేబులు, గౌనులు, నైటీలకి తలభాగం సూర్యుడిని చూసేలా వస్త్రం విదిలించి ఆరవేస్తారు. దుప్పట్లు, టవళ్లు, పంచలు మామూలుగానే తిరగేసి ఆరవేస్తారు. గంజి బట్టలు అయితే ఒక్కొక్క వస్త్రం ఒక్కో ప్రత్యేకత తోటి ఆరవేయడం రజకుల ప్రత్యేకత. గంజి కాయడంలోనూ విభిన్న రకాలు వున్నాయి అని రజక వృత్తి విధానంలో మాత్రమే తెలుస్తుంది.

అన్నం వంచినప్పుడు వచ్చే నీటిని బట్టలకు వాడటం మాత్రమే పాతకాలాల్లో వుండేది తరువాత సగ్గ బియ్యాన్ని ఉడికించి బట్టలకు పెట్టే గంజిగా తయారు చేయటం, గంజి పిండిని తెచ్చి కాంచి ఆరబెట్టి బట్టలకు పెట్టించడం ఆధునిక కాలంలో పిండిలాంటి పదార్థం మంచి నీళ్ళలోనే కలిపి బట్టలకు పెట్టించడం ఇలా ఇన్ని రకాలుగా బట్టలకు గంజిపెట్టడంలోని ప్రత్యేకతల్ని ఒక్క రజక వృత్తి విధానంలో మాత్రమే గమనిస్తాం.

ఆధునిక పరిణామం :

